అనుదినం... జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
సోమవారం 10-02-2025
సమగ్ర తెలుగు దినపత్రిక
సంపుటి : 11 | సంచిక : 41 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 14 పేజీలు | వెల : 6.50



కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి అన్యాయం
నేడు ఇందిరాపార్కు వద్ద మహాధర్నా : తెలంగాణ ప్రజాసంఘాల పోరాట వేదిక పిలుపు
వివరాలు 13లో

మణిపూర్ సీఎం బీరెన్ రాజీనామా



13లో ఈశాన్య రాష్ట్రంలో కీలక పరిణామం
రెండేండ్లుగా కొనసాగుతున్న హింస
బీరెన్ సింగ్ మెడకు ఆడియో క్లిప్పుల వ్యవహారం
భద్రతా సంస్థలు అప్రమత్తంగా ఉండాలి : కేంద్ర హోంమంత్రిత్వ శాఖ ఆదేశాలు

తమిళనాడుపై ఓపెన్ బ్లాక్‌మెయిల్
కేంద్రంపై నిప్పులు చెరిగిన సీఎం స్టాలిన్



చెన్నై : జాతీయ విద్యా విధానాన్ని(ఎన్‌ఈపీ) వ్యతిరేకించినందుకు మోడీ ప్రభుత్వం తమ రాష్ట్రంపై 'ఓపెన్ బ్లాక్‌మెయిల్', నిర్బంధం, రాజకీయ ప్రతీకారానికి దిగిందని తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రానికి రావాల్సిన రూ.2,152 కోట్లను లాక్కొని, ఇతర రాష్ట్రాలకు పంచిపెట్టిందని ఆదివారం సోషల్‌మీడియా 'ఎక్స్'లో పేర్కొన్నారు. జాతీయ విద్యావిధానం-2020, మూడు భాషల పాలసీని తమిళనాడు వ్యతిరేకించడంతో కేంద్రం బహిరంగ బ్లాక్‌మెయిల్‌కు పాల్పడుతోందని వివరించారు. తమిళనాడుపై బీజేపీ అన్యాయానికి హద్దులు లేకుండా పోయాయని ఆగ్రహాన్ని వెలిబుచ్చారు. విద్యార్థులకు కేటాయించిన రూ.2,152 కోట్లు లాక్కొని, ఇతర రాష్ట్రాలకు దోచిపెట్టిందని ...13లో

ఒకే వ్యక్తి - ఒకే పార్టీ మోడీ రహస్య ఎజెండా అదే
అన్నింటా ఆయన పెత్తనాన్నే కోరుకుంటున్నారు



రాష్ట్రాల హక్కులు హరిస్తున్నారు
దక్షిణాది రాష్ట్రాలు ఏకం కావాలి
జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన సరికాదు
కాంగ్రెస్‌పార్టీగా మేమూ, మా ఆలోచనలు మారాలి
పీవీకి కాంగ్రెస్ చాలా చేసింది :
కేరళ మాతృభూమి ఇంటర్నేషనల్ ఫెస్టివల్ ఆఫ్ లెటర్స్ సదస్సులో ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో
'ఒకే వ్యక్తి-ఒకే పార్టీ' అనేదే ప్రధానమంత్రి నరేంద్రమోడీ రహస్య అజెండా అనీ, దానికే ఆయన 'ఒకేదేశం-ఒకే ఎన్నిక' అని పేరు పెట్టుకున్నారని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి అన్నారు. వార్డు, సర్పంచ్ ఎన్నికలు మొదలు జెడ్పీటీసీ, ఎంపీటీసీ, ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికల వరకు మొత్తంగా ఆయన పెత్తనాన్నే కోరుకుంటున్నారని ఎద్దేవా చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారానికి కూడా ప్రధాని మోడీ వస్తున్నారంటే దేశంలో రాజకీయ పరిస్థితులు ఏ దిశగా సాగుతున్నాయో అర్థమవుతున్నదని చెప్పారు. దేశంలో కుటుంబ నియంత్రణ పాటించాలని నిబంధన విధించింది కేంద్ర ప్రభుత్వమేననీ, దాన్ని సమర్థవంతంగా అమలు చేసిన దక్షిణాదిరాష్ట్రాలను ప్రశంసించాల్సింది పోయి, నియోజకవర్గాల పునర్విభజన పేరుతో ఓట్లు, సీట్లలో కోతలు ఎలా పెడతారని ప్రశ్నించారు. కేరళ రాజధాని తిరువనంతపురంలో మళయాళీ దినపత్రిక మాతృభూమి ఆధ్వర్యంలో ఆదివారం 'ఇంటర్నేషనల్ ఫెస్టివల్ ఆఫ్ లెటర్స్' సదస్సు నిర్వహించారు. దీనిలో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. సభికులు అడిగిన పలు ప్రశ్నలకు సమాధానాలు చెప్పారు. ఈ సందర్భంగా తెలంగాణలో ...13లో

ఛత్తీస్‌గఢ్‌లో నెత్తుటేర్లు
31 మంది మావోయిస్టులు...ఇద్దరు జవాన్లు మృతి



బీజాపూర్ అడవుల్లో భీకర యుద్ధం
వివరాలు వెల్లడించిన బస్తర్ ఐజీ సుందర్‌లాల్

దండకారణ్యంలో రక్తంచిందుతోంది. నెత్తుటేర్లు ప్రవహిస్తున్నాయి. ఆదివారం నాటి ఎదురుకాల్పుల్లో 31 మంది మావోయిస్టులు మృతిచెందగా..ఇద్దరు జవాన్లు చనిపోయారని బస్తర్ ఐజీ వెల్లడించారు. ఛత్తీస్‌గఢ్ చరిత్రలోనే ఇది రెండో భారీ ఎన్‌కౌంటర్ కావటం విశేషం. అయితే 2026 నాటికి మావోయిస్టుల్లే కుండా చేస్తామని కేంద్రంహోంశాఖ మంత్రి అమిత్‌షా ప్రకటించాక ఎన్‌కౌంటర్‌లు మరింత తీవ్రమయ్యాయి. పచ్చటి అడవులు కాస్త రక్తంతో తడిసిముద్దవుతున్నాయి. సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకున్న భద్రతబలాగాలు.. మావోయిస్టులను కోలుకోలేనివిధంగా దెబ్బతీస్తున్నాయని అధికారులు అంటున్నారు. మరోవైపు అమాయకులను తెచ్చి కాల్చి చంపేస్తున్నారని పౌరసమాజం ఆరోపిస్తోంది.



నవతెలంగాణ-చర్ల
ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా, నారాయణపూర్‌లను ఆనుకుని ఉన్న మహారాష్ట్ర సరిహద్దులోని ఇంద్రావతి జాతీయ ఉద్యానవనం ప్రాంతంలోని దండకారణ్యంలో ఆదివారం మావోయిస్టులు, పోలీసులకు మధ్య జరిగిన భీకర ఎన్‌కౌంటర్‌లో 31 మంది మావోయిస్టులు మృతి చెందారు. ఇద్దరు జవాన్లు మృతిచెందగా, మరో ఇద్దరు జవాన్లకు తీవ్ర గాయాలైనట్టు బస్తర్ ఐజీ సుందర్‌లాల్ తెలిపారు. ఛత్తీస్‌గఢ్ చరిత్రలోనే ఇది రెండో భారీ ఎన్‌కౌంటర్. గతంలో జరిగిన ఎదురుకాల్పుల్లో 41మంది మావోయిస్టులు మృతిచెందిన విషయం తెలిసిందే. కాగా, ఆదివారం ఉదయం ఛత్తీస్‌గఢ్-మహారాష్ట్ర సరిహద్దు నేషనల్ పార్క్ కీకారణ్యంలో డీఆర్జీ, ఎస్‌టీఎఫ్ బస్తర్ ఫైటర్స్ సంయుక్తంగా సుమారు 300 మంది భద్రతా బలగాలతో అడవిలో ఆదివారం తెల్లవారుజాము నుంచే గాలింపు చర్యలు చేపట్టారు. ఈ సమయంలో కాల్పులు మొదలుకావడంతో భద్రతాదళాలు ప్రతిస్పందించాయి. హోరాహోరీగా సాగిన కాల్పుల్లో 31 మంది మావోయిస్టులు మృతి చెందారని, మృతదేహాలను సైనికులు స్వాధీనపరచుకున్నారని సుందర్‌లాల్ తెలిపారు. ఈ ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు జవాన్లు కూడా మృతి చెందారని, మరో ఇద్దరికి తీవ్ర గాయాలైనట్టు చెప్పారు. చనిపోయిన సైనికుల్లో డీఆర్‌డీ హెచ్‌సీ నరేష్ ధ్రువ్, ఎస్‌టీఎఫ్ కానిస్టేబుల్ వాసిత్ రౌటే ఉన్నారు. గాయపడిన వారిలో డీఆర్‌జీ కానిస్టేబుల్ జగ్గు కల్ము, ఎస్‌టీఎఫ్ కానిస్టేబుల్ గులాబ్ మాండవి ఉన్నారు. కాగా, ఘటనాస్థలంలో పెద్ద మొత్తంలో ఆయుధాలు, మందుగుండు సామగ్రిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కాల్పుల్లో నేషనల్ పార్క్ ఇంద్రావతి కమిటీ తోపాటు తెలంగాణ మావోయిస్టు పార్టీ ఉన్నట్టు తెలుస్తోంది. ఏడాది ప్రారంభం నుంచి ఇప్పటివరకు 76 మంది మావోయిస్టులు మృతి చెందినట్టు పోలీసు ఉన్నతాధికారులు తెలిపారు. కాగా, ఇంకా కాల్పులు కొనసాగుతున్నట్టు సమాచారం. ఛత్తీస్‌గఢ్ పోలీసులు చెబుతున్న ...13లో

కాంగ్రెస్ కులగణన తప్పుల తడక
బీసీల జనాభాను కావాలనే తగ్గించారు



ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వారికి క్షమాపణ చెప్పాలి
నేటి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్


నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్
కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన కులగణన తప్పుల తడకని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ఆదివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన ఆ పార్టీ బీసీ నేతల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కులగణన శాస్త్రీయంగా జరగలేదని ఆరోపించారు. ఎన్నికల ముందిస్తామన్న 42 శాతం రిజర్వేషన్ హామీని తుంగలో తొక్కేందుకే బీసీల జనాభాను తక్కువగా చూపించి కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని వ్యాఖ్యానించారు. ఈ అంశంపై తమ పార్టీ శాసనసభ, శాసనమండలిలో నిరసన తెలిపిందని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం బేషజాలకు పోకుండా వెంటనే రీ సర్వే చేయాలని డిమాండ్ చేశారు. "కాంగ్రెస్ ప్రభుత్వ తీరుతో బలహీన వర్గాలు ఆందోళనలతో ఉన్నారు. రేషన్ కార్డుల జారీ, ఇండ్ల కేటాయింపులు, ఆరు గ్యారంటీలు తదితర ప్రభుత్వ పథకాల్లో తమ వాటా తగ్గుతుందేమోనని వారు భయపడుతున్నారు. బీసీ డిక్లరేషన్ పేరిట కామారెడ్డి సభలో కాంగ్రెస్ పార్టీ పెద్ద ఎత్తున వాగ్దానాలు చేసింది. 42 శాతం రిజర్వేషన్లను అమలు చేస్తామని హామీ ఇచ్చింది. బీసీలకు రూ. లక్ష కోట్ల బడ్జెట్ పెడతామనీ, సబ్ ప్లాన్ తీసుకొస్తామని కర్నాటక ముఖ్యమంత్రి ...13లో

కౌన్‌బనేగా ఢిల్లీ సీఎం

కుర్చీ కోసం పెరుగుతున్న పోటీ
టెన్షన్‌లో ఆశావహులు
మోడీ అమెరికా టూర్ తర్వాతే అంటూ అధిష్టానం సంకేతాలు
వివరాలు 3లో



అణు చట్టాల సవరణ



మోడీ విదేశీ పర్యటన నేపథ్యంలో కేంద్రం ప్రకటన
అమెరికా, ఫ్రాన్స్ కంపెనీలకు ఆమోదం
వివరాలు 3లో

ట్రంప్ వైఖరిని ఖండించండి
అక్రమ వలసదారుల పేరుతో భారతీయులపై అమానుషం

కాళ్లకు, చేతులకు సంకెళ్లు వేయడం దారుణం : సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు బి.వెంకట్



నవతెలంగాణ-ముషీరాబాద్
అక్రమ వలసదారుల పేరుతో భారతీయుల కాళ్లు, చేతులకు సంకెళ్లు వేసి ఇండియాకు పంపించి అవమానించిన అమెరికా అధ్యక్షులు డోనాల్డ్ ట్రంప్ వైఖరిని ఖండించాలని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు బి.వెంకట్ అన్నారు. భారతీయ వలసదారుల పట్ల అమెరికా అధ్యక్షులు వ్యవహరిస్తున్న అమానుష వైఖరిని ఖండిస్తూ ఆదివారం హైదరాబాద్‌లోని ఆర్టీసీ క్రాస్ రోడ్డులో సీపీఐ(ఎం) గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కమిటీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిటీ కార్యదర్శి ఎం. వెంకటేష్ అధ్యక్షతన జరిగిన సభలో బి.వెంకట్ మాట్లాడుతూ.. అమెరికా అధ్యక్షులు ట్రంప్ వ్యవహరిస్తున్న వైఖరి అంతర్జాతీయ న్యాయ సూత్రాలకు విరుద్ధమని అన్నారు. అక్రమ వలసదారుల పేరుతో భారతీయుల కాళ్లకు, చేతులకు సంకెళ్లు వేసి సైనిక విమానంలో కుక్కి పంజాబ్‌లోని అమృత్‌సర్ విమానాశ్రయంలో ఫిబ్రవరి 5న 104 మందిని పంపించారని తెలిపారు. భారతీయుల పట్ల వ్యవహరించిన వైఖరి యుద్ధ ఖైదీల పట్ల కూడా ఉండదని అన్నారు. అమెరికాలో అక్రమ వలసదారులు ఉంటే ఐక్యరాజ్యసమితితో పాటు ఏ దేశాల నుంచి వలసదారులు వచ్చారో ఆయా దేశాలకు సమాచారం ఇచ్చి గౌరవంగా వారిని పంపించాల్సి ఉందని ...13లో

ఏ పార్టీ అయినా భవిష్యత్తులో అధికారంలోకి రావాలన్నా...ఉన్న అధికారాన్ని నిలుపుకోవాలన్నా క్షేత్రస్థాయిలో బలం కీలకం. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయదుందుబి మోగించడానికి ఎన్ని ఎత్తుగడలున్నా..గెలుపునకు లోకల్ క్యాడరే కీలకమైనదన్నది అక్షరాల సత్యం. బేస్ కరెక్టుగా లేకుంటే బిల్డింగ్ కూలిపోవడం ఎంత నిజమో క్షేత్రస్థాయిలో పట్టులేని పార్టీ క్రమంగా దెబ్బతినటమూ అంతే నిజం. కాబట్టే, స్థానికం నుంచే క్యాడర్‌ను బలోపేతం చేసుకోవాలనే పట్టుదలలో పార్టీలున్నాయి. దానికి లోకల్ బాడీ ఎన్నికలనే అస్త్రంగా మార్చుకోవాలనే ఆలోచనలో పడ్డాయి. మార్చిలో స్థానిక సంస్థల ఎన్నికలు జరుగుతాయనే సంకేతాలు బలంగా వస్తున్న నేపథ్యంలో అన్ని పార్టీలూ ఆ దిశగా కసరత్తులు మొదలుపెట్టాయి. ఒక్కో సర్పంచి స్థానానికి రూ.30 లక్షల నుంచి కోటి రూపాయల వరకు ఖర్చుపెడుతున్న నేపథ్యంలో గ్రామంలో ఆర్థికంగా, సామాజికంగా బలమున్న నేతలపై అన్ని పార్టీలూ ఫోకస్ పెట్టాయి. ఆశావహులకు ఇప్పటి నుంచే సర్దిచెబుతూ గెలుపు గుర్రాలపై దృష్టి సారించాయి.

లోకల్ పొలిట్రిక్స్
స్థానిక ఎన్నికలపై పార్టీల దృష్టి



80 శాతం సీట్లే లక్ష్యంగా కాంగ్రెస్ అడుగులు
ఎమ్మెల్యేలకు ఏకగ్రీవాల బాధ్యత
బీసీలకు 42 శాతం సీట్లు ఖరారు?
రాష్ట్ర సర్కారు వైఫల్యాలపై బీఆర్ఎస్ ప్రచారం
యువత, ఉత్తర తెలంగాణపైనా బీజేపీ ఫోకస్
పట్టున్న ప్రాంతాల్లో కమ్యూనిస్టుల పోటీ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్
బేసిక్‌గా, అభివృద్ధి పనులకు ఎక్కువ నిధులు వస్తాయనే కారణంతో స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికార పార్టీ బలపర్చిన అభ్యర్థులు ఎక్కువగా గెలిచే అవకాశముంది. దాన్ని అందిపుచ్చుకునే దిశగా కాంగ్రెస్ అడుగులు వేస్తున్నది. 80 శాతం సీట్లను గెలవడమే లక్ష్యంగా పెట్టుకున్నది. తమ పార్టీ బలపరిచే అభ్యర్థులను ఏకగ్రీవం చేసే బాధ్యతను ఎమ్మెల్యేలకు అప్పగించింది. అందుకోసం ఇటీవల కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సీఎం రేవంత్‌రెడ్డి సమావేశాన్ని కూడా నిర్వహించిన విషయం విదితమే. అదే సమయంలో కులగణన సరిగా లేదనే విమర్శలు తిప్పికొట్టేందుకు కాంగ్రెస్ రాజకీయ ఎదురుదాడిని మొదలుపెట్టింది. సర్పంచి ఎన్నికల్లో తమ పార్టీ బీసీలకు 42 శాతానికిపైగా సీట్లు ఇచ్చేందుకు సిద్ధంగా ఉందనీ, ఇతర పార్టీలు సిద్ధమా? అని అసెంబ్లీ సాక్షిగా సీఎం రేవంత్‌రెడ్డి సవాల్ కూడా విసిరారు. లోకల్ బాడీ ఎన్నికల్లో సీపీఐ కూడా కాంగ్రెస్‌తో కలిసి నడవనున్నట్టు ప్రచారం జరుగుతున్నది.

అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో చావుదెబ్బ తిన్న తర్వాత బీఆర్ఎస్‌కు స్థానిక సంస్థల ఎన్నికలను ఎదుర్కోవడం జీవన్మరణ సమస్యగా మారింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు హామీలు అమలు చేయడంలో విఫలమైందనే బలమైన వాదనను ప్రజల్లో తీసుకెళ్లడానికి బీఆర్ఎస్ శాయశక్తులా కృషిచేస్తున్నది. సోషల్‌మీడియాను అస్త్రంగా వాడుకుంటున్నది. మొన్నటి దెబ్బ నుంచి కోలుకోవాలంటే క్షేత్రస్థాయిలో పార్టీకున్న పునాదులను కాపాడుకుంటూ బలోపేతం చేసుకోవాల్సిన ఆవశ్యకతను బీఆర్ఎస్ గుర్తించింది. అయితే, ఆ పార్టీ నుంచి కేటీఆర్, హరీశ్‌రావు తప్ప మిగతా నాయకులు గమ్మునా ఉండటం ఆ పార్టీకి సమస్యగా మారింది. కాంగ్రెస్ ప్రభుత్వ ఆరు గ్యారెంటీల అమలులో వైఫల్యమే తమను స్థానిక పోరులో గట్టెక్కిస్తుందని కొండంత ఆశతో ఉంది.

బీజేపీ కూడా తానేం తక్కువ కాదన్నట్టుగా చాపకింద నీరులా విస్తరించేందుకు లోలోపల పని చేసుకుంటూ పోతున్నది. మొన్నటి పార్లమెంట్ ఎన్నికల్లో సాధించిన 35.19 శాతం ఓట్ బ్యాంక్‌ను నిలబెట్టుకునేందుకు కసరత్తు చేస్తున్నది. ఇప్పటికే సన్నాహక సమావేశాలు నిర్వహించి మొన్నటి అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఎక్కువ స్థానాలు సాధించిన ఉత్తర తెలంగాణపై పట్టు సడలివ్వకుండా ఎలా చూసుకోవాలనే దానిపైనే ప్రధాన ఫోకస్ పెట్టింది. ఓ వైపు ...13లో

సమ్మెకు సిద్ధం

- వేధింపులతో విసిగిపోయి ఉన్నారు
- నివారించాల్సిన బాధ్యత యాజమాన్యం, ప్రభుత్వానిదే..: టీజీఎస్ఆర్టీసీ టీఎమ్‌యూ ప్రధాన కార్యదర్శి థామస్‌రెడ్డి

కార్మికులు స్వచ్ఛందంగా ముందుకొస్తున్నారు



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

ఆర్టీసీ కార్మికులు సమ్మెకు సిద్ధంగా ఉన్నారనీ, స్వచ్ఛందంగా పాల్గొంటామని జేఏసీ నేతలకు హామీ ఇస్తున్నారని టీజీఎస్ఆర్టీసీ టీఎమ్‌యూ ప్రధాన కార్యదర్శి ఎమ్ థామస్‌రెడ్డి తెలిపారు. దశాబ్దకాలంగా వేధింపులు భరిస్తూ వస్తున్న కార్మికులు కాంగ్రెస్ హయాంలో మంచిరోజులు వస్తాయని ఆశించారనీ, కానీ ఆనాటి పరిస్థితుల్లో ఇప్పటికీ ఎలాంటి మార్పు లేదన్నారు. ఆర్టీసీ కార్మికులకు సంబంధించి కాంగ్రెస్‌పార్టీ మ్యానిఫెస్టోలో పెట్టిన అంశాలనే అమలు చేయాలని తాము కోరుతున్నామని స్పష్టంచేశారు. టీఎమ్‌యూ రాష్ట్ర కమిటీ సమావేశం ఆదివారంనాడాయన అధ్యక్షతన ఇక్కడి ఓ హోటల్‌లో జరిగింది. అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో థామస్‌రెడ్డితో పాటు యూనియన్ అధ్యక్ష, కార్యనిర్వాహక అధ్యక్షులు ఏ రామచంద్రారెడ్డి, ఎన్ కమలాకర్‌గౌడ్ తదితరులు మాట్లాడారు. ఆర్టీసీ యాజమాన్యం కార్మికులు సమ్మెకు వెళ్లాలనే కోరుకుంటున్నదనీ, అలా జరిగితే సమస్య ప్రభుత్వం దృష్టికి వెళ్లి, వాళ్లే పరిష్కరిస్తారనే ధోరణితో ఉన్నారని చెప్పారు. ఎలక్ట్రిక్ బస్సులపై ఆర్టీసీ ఎమ్‌డీ వీసీ సజ్జనార్ అసత్య ప్రచారాలు చేస్తున్నారని ఆక్షేపించారు. రాష్ట్ర ప్రభుత్వమే ఎలక్ట్రిక్ బస్సులు కొని ఆర్టీసీకి ఇవ్వాలనీ, దానికోసం రానున్న బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. మరో జేఏసీ నేత అశ్వత్థామరెడ్డి యాజమాన్య కోవర్టుగా వ్యవహరిస్తున్నారనీ, ఆయనకు టీఎమ్‌యూ పేరు ఉచ్చరించే అర్హత కూడా లేదని స్పష్టంచేశారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలనీ, వేతన సవరణ బకాయిలు చెల్లించాలనీ, ఎలక్ట్రిక్ అద్దె బస్సుల్ని సంస్థలోకి అనుమతించవద్దనీ, ఆర్టీసీలో యూనియన్లను పునరుద్ధరించాలని కోరారు. కార్మికులకు సంబంధించి అనేక సమస్యలు సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్నాయనీ, రిటైర్డ్ అయిన వారికి బెనిఫిట్స్ కూడా చెల్లించట్లేదని చెప్పారు. మహాలక్ష్మి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పూర్తి సొమ్మును ప్రభుత్వం సంస్థకు రీయింబర్స్ చేయాలనీ, సీసీఎస్, ఎస్ఆర్‌బీఎస్, ఎస్‌బీటీ సొమ్మును కార్మికులకు చెల్లించాలని డిమాండ్ చేశారు. సమ్మెకు సంసిద్ధత వ్యక్తంచేస్తూ తమ సంఘం రాష్ట్ర కమిటీ తీర్మానాన్ని ఆమోదించిందని తెలిపారు. సమావేశంలో టీఎమ్‌యూ ముఖ్య సలహాదారులు ఎల్ మారయ్య, బీ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు కార్మిక శాఖ చర్చలు

ఆర్టీసీ యాజమాన్య వైఖరిపై సందేహాలు

టీజీఎస్ఆర్టీసీ కార్మిక సంఘాలు, యాజమాన్యం మధ్య కార్మికశాఖ జాయింట్ కమిషనర్ ఆధ్వర్యంలో సోమవారం చర్చలు జరగనున్నాయి. సమ్మె చేస్తామని కార్మిక సంఘాల జేఏసీ నేతలు నోటీసు ఇచ్చిన విషయం తెలిసిందే. దీనిపై కార్మిక శాఖ జాయింట్ కమిషనర్ 10వ తేదీ సాయంత్రం 4 గంటలకు సంప్రదింపులకు రావాలని ఆర్టీసీ యాజమాన్యానికి లేఖ రాసారు. ఈ నేపథ్యంలో యాజమాన్య వైఖరిపై కార్మిక సంఘాలు సందేహాలు వ్యక్తం చేస్తున్నాయి. సంస్థ ప్రతినిధులు తమకు మరికొంత సమయం కావాలని కార్మిక శాఖ జాయింట్ కమిషనర్‌ను కోరతారే తప్ప, పరిష్కారదిశగా ఎలాంటి ప్రతిపాదనలు చేయబోరని భావిస్తున్నారు. ఈ తరహా సంప్రదింపుల ద్వారా ఇప్పటి వరకు సమస్యలు పరిష్కారమైన దాఖలాలు లేవని ఉదహరిస్తున్నారు.



దల్లేవాల్‌కు వైద్యం అందడం లేదు

- ఆరు రోజుగా చికిత్సకు దూరం.. రైతు సంఘాలు

చండీగఢ్ : నిరాహార దీక్ష చేస్తున్న రైతు నాయకులు జగ్జీత్ సింగ్ దల్లేవాల్‌కు గత ఆరు రోజుల నుంచి వైద్య చికిత్స అందడం లేదని ఆదివారం రెండు రైతు సంఘాలు తెలిపాయి. చికిత్సలో భాగంగా ఇంట్రావీనస్‌ను ఇవ్వడానికి దల్లేవాల్ శరీరంలో సిరలను వైద్యులు గుర్తించలేకపోవడమే ఇందుకు కారణమని వెల్లడించాయి. 'దల్లేవాల్‌కు సిరలు మూసుకుపోయాయి. అలాగే ఇంజెక్షన్ కోసం మెడికల్ డ్రిప్‌ను అమర్చడం కోసం సిరలను వైద్యులు గుర్తించలేకపోయారు. దీంతో ఆరు రోజుల నుంచి దల్లేవాల్‌కు వైద్య సహాయం నిలిచిపోయింది' అని సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్కేఎం), కిసాన్ మజ్దూర్ మోర్చా (కేఎంఎం) ఒక సంయుక్త ప్రకటనలో తెలిపాయి.

పంటలకు కనీస మద్దతు ధరకు చట్టబద్ధమైన హామీతో పాటు, ఇతర డిమాండ్ల కోసం గత ఏడాది నవంబర్ 26 నుంచి దల్లేవాల్ నిరాహార దీక్ష చేస్తున్న సంగతి తెలిసిందే. అయితే సుప్రీంకోర్టు ఆదేశాలతో కేంద్ర సంయుక్త కార్యదర్శి (వ్యవసాయం) ప్రియా రంజన్ నేతృత్వంలోని ప్రతినిధి బృందం ఎస్కేఎం, కేఎంఎంలను చర్చలకు ఆహ్వానించడంతో వైద్య సహాయానికి దల్లేవాల్ అంగీకరించారు. దీంతో నిరసన స్థలం ఖనౌరీలో ఆయనకు చికిత్స అందిస్తున్నారు. అయితే దల్లేవాల్ నిరాహార దీక్షను విరమించలేదు. ద్రవాలను ఎక్కిస్తున్నారు. రైతుల డిమాండ్లను కేంద్రం ఆమోదించే వరకూ నిరాహార దీక్ష విరమించేది లేదని దల్లేవాల్ గతంలోనే స్పష్టం చేశారు.

ప్రజాసేవ కోసం పనిచేయాలి

- కొత్తగా ఎన్నికైన ఆప్ ఎమ్మెల్యేలకు కేజ్రీవాల్ సూచన



న్యూఢిల్లీ : కొత్తగా ఎన్నికైన ఆప్ ఎమ్మెల్యేలు ప్రజాసేవకోసం పనిచేయాలని ఆ పార్టీ చీఫ్, ఢిల్లీ మాజీ సీఎం కేజ్రీవాల్ కోరారు. ఆదివారం న్యూఢిల్లీలోని ఫిరోజ్‌షా రోడ్‌లోని తన నివాసంలో కొత్తగా ఎన్నికైన 22 మంది ఎమ్మెల్యేలు మర్యాదపూర్వకంగా కలిశారు. సమావేశం తర్వాత తాజా మాజీ సీఎం అతిశీ విలేకరులతో మాట్లాడుతూ.. ఆప్ నిర్మాణాత్మక ప్రతిపక్ష పాత్ర పోషిస్తుందని చెప్పారు. అలాగే బీజేపీ ఇచ్చిన వాగ్దానాలు అమలయ్యేలా చూస్తామన్నారు. పదేండ్ల ఆప్ ప్రభుత్వం అందించిన ఉచిత సేవలు, ఇతర సౌకర్యాలను బీజేపీ నిలిపివేయకుండా తమ ఎమ్మెల్యేలు బాధ్యతాయుతంగా పనిచేస్తారని వివరించారు. ఆప్ శాసనసభా పార్టీ సమావేశంలో ప్రతిపక్ష నాయకుడిని నామినేట్ చేస్తామని అతిశీ చెప్పారు.

ప్రతిపక్ష పాత్రను సమర్థవంతంగా నిర్వహిస్తాం : ప్రియాంక కక్కర్

న్యూఢిల్లీ : ఢిల్లీ అసెంబ్లీలో ప్రతిపక్ష పాత్రను తమ పార్టీ సమర్థవంతంగా నిర్వహిస్తుందని ఆప్‌నేత ప్రియాంక కక్కర్ పేర్కొన్నారు.

గత దశాబ్దకాలంగా తమమద్దతుగా నిలిచిన ఢిల్లీ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ కేవలం 22 స్థానాలకు పరిమితమైన సంగతి తెలిసిందే. ఆదివారం మీడియాతో మాట్లాడుతూ.. ఆప్ కన్వీనర్ కేజ్రీవాల్ కూడా ఎన్నికల ఫలితాన్ని అంగీకరించారని అన్నారు.

దేశ రాజధాని ప్రజల కోసం తమ పార్టీ పనిచేస్తుందని అన్నారు. బిజెపి ప్రజల కోసం పనిచేస్తుందని ఆశిస్తున్నామని అన్నారు.

శ్రీలంక నేవీ అదుపులో 14 మంది తమిళనాడు మత్స్యకారులు

చెన్నై : తమిళనాడుకు చెందిన 14 మంది మత్స్యకారులను శ్రీలంక నేవీ అదుపులోకి తీసుకుంది. రెండు బోట్లను కూడా స్వాధీనం చేసుకున్నట్టు సీనియర్ అధికారులు తెలిపారు. రామనాథపురం తీరప్రాంత జిల్లాకు చెందిన 14 మందిని అదుపులోకి తీసుకున్నట్లు శ్రీలంక నేవీ తెలిపింది. పాక్‌బే జలసంధిలో వేటాడుతున్నందున వారిని అరెస్ట్ చేశామని, చట్టపరమైన చర్యల కోసం వారిని నేవీ పోర్ట్‌కు తరలించినట్టు పేర్కొంది. 15 రోజుల్లోపే, 50 మందికి పైగా మత్స్యకారులను అరెస్ట్ చేశారని, సోమవారం సమావేశమై తదుపరి కార్యాచరణపై నిర్ణయం తీసుకుంటామని మత్స్యకార సీనియర్ నేత ఒకరు తెలిపారు. శ్రీలంక ప్రభుత్వంతో కేంద్ర ప్రభుత్వం చర్చలు జరపాల్సి వుందని, ఇదే సమస్యకు శాశ్వత పరిష్కారమని అన్నారు. శ్రీలంక ప్రభుత్వం మత్స్యకారులను అరెస్ట్ చేయడంతో వారి కుటుంబాలు ఆందోళన చెందుతున్నా యని అన్నారు. మత్స్యకారుల అక్రమ అరెస్టులను నిర సిస్తూ ఇటీవల రామేశ్వరం బస్టాండులో భారీ ఆందోళన చేపట్టిన సంగతి తెలిసిందే.శ్రీలంక ఉత్తర ప్రావిన్స్‌లోని మత్సకారుల సంఘాలతో తమిళనాడు మత్సకారులతో నేరుగా చర్చలు జరిపేలా ఉన్నతస్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేయాలని అన్నారు.

భారత రాజ్యాంగం నిర్వీర్యం

- ఎన్డీఏ దురాగతాలకు అంతేలేదు : వాయనాడ్ ఎంపీ ప్రియాంక గాంధీ



వాయనాడ్ : కేంద్రంలోని ఎన్డీఏ సర్కార్ భారత రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని బలహీనపరుస్తోందని కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ ఆగ్రహం వ్యక్తం చేశారు. వాయనాడ్‌లో ఆదివారం యూడీఎఫ్ బూత్‌స్థాయి కార్యకర్తలతో ఓ సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని నిర్వీర్యం చేసేలా కేంద్రం పనిచేయడం మన దేశ చరిత్రలో ఇదే మొదటిసారని అన్నారు. దీనిపై తాము పోరాడుతున్నామని తెలిపారు. తమ పోరాటం కేవలం రాజకీయ పోరాటం కాదనీ, భారత రాజ్యాంగం కోసం, ప్రజాస్వామ్య రక్షణ కోసమని ఆమె అన్నారు.

ఘోర ప్రమాదం.. 39 మంది సజీవ దహనం

- దక్షిణ మెక్సికోలో బస్సును ఢీకొన్న ట్రక్కు

కాంకూన్ : దక్షిణ మెక్సికోలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. ప్రయాణికులతో వెళుతున్న బస్సును ట్రక్కు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో 38 మంది మరణించారు. టబాస్కో రాష్ట్రంలో శనివారం తెల్లవారుజామున ఈఘటన చోటుచేసుకున్నట్టు అధికారులు వెల్లడించారు. ఈ ప్రమాదంలో బస్సులోని 38 మంది ప్రయాణికులతో సహా, ఇద్దరు డ్రైవర్లు మృతిచెందినట్టు తెలిపారు. ట్రక్కు డ్రైవర్ కూడా మరణించినట్లు వెల్లడించారు. ఇప్పటి వరకు 38 మృతదేహాలను వెలికితీసినట్లు తెలిపారు. మృతుల వివరాలు సేకరించి కుటుంబ సభ్యులకు అప్పగించనున్నట్లు వెల్లడించారు. ప్రమాద సమయంలో బస్సులో 44 మంది ఉన్నట్టు తెలిపారు. ఘటనా స్థలంలో సహాయకచర్యలు కొనసాగుతున్నాయని, ప్రమాదానికి గల కారణాలపై ఆరాతీస్తున్నట్టు అధికారులు చెప్పారు.

నమీబియా జాతిపిత సామ్ నుజోమా మృతి



(ఫైల్)

విండ్‌హోక్ : నమీబియా జాతిపిత సామ్ నుజోమా (95) మరణించారు. విండ్‌హోక్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆయన శనివారం రాత్రి మర ణించినట్లు ప్రస్తుత నమీబియా అధ్యక్షుడు నాంగోలో మ్బుంబా ఆదివారం ప్రకటించారు. జర్మనీ సుదీర్ఘ వలసపాలన, దక్షిణాఫ్రికా నుండి స్వాతంత్ర్యం కోసం యుద్ధం తర్వాత దేశాన్ని ప్రజాస్వామ్యం, స్థిరత్వం వైపు నడిపించేందుకు తీవ్రంగా కృషి చేశారు. 15 ఏళ్ల పాటు నమీబియా మొదటి అధ్యక్షుడిగా పనిచేశారు. దక్షిణాఫ్రికాకు చెందిన నెల్సన్ మండేలా, జింబాబ్వేకు చెందిన రాబర్ట్ ముగాబే, జాంబియాకు చెందిన కెన్నెత్ కౌండా, మొజాంబిక్‌కు చెంన సమోరా మాచెల్‌ల మాదిరిగానే వలసవాద, తెల్లజాతీయుల పాలన నుండి తమ దేశాలకు స్వాతంత్ర్యం తెప్పించిన ఆఫ్రికన్ నేతల్లో సామ్‌నుజోమా చివరివారు.

యువ ఎమ్మెల్యేల సంఖ్య తగ్గింది

2020లో ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో 23 శాతం మంది ఎన్నిక

ప్రస్తుతం 13 శాతానికి పడిపోయిన వైనం : పీఆర్ఎస్ లెజిస్లేటివ్ రీసెర్చ్



న్యూఢిల్లీ : ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించిన యువ ఎమ్మెల్యేల సంఖ్య గతంతో పోలిస్తే తగ్గిపోయింది. 2020 అసెంబ్లీ ఎన్నికల్లో మొత్తం 23 శాతం మంది ఎన్నిక కాగా.. అది ఈ సారి 13 శాతానికి పడిపోయింది. పీఆర్ఎస్ లెజిస్లేటివ్ రీసెర్చ్ ఈ సమాచారాన్ని వెల్లడించింది.

దీని ప్రకారం.. కొత్తగా ఎన్నికైన ఈ 13 శాతం మంది ఎమ్మెల్యేల వయసు 25-40 ఏండ్ల మధ్య ఉన్నది. గత అంసెబ్లీ ఎన్నికలతో పోలిస్తే పది శాతం తగ్గుదలను చూసింది. ఈ సారి ఎన్నికైన మొత్తం 70 మంది ఎమ్మెల్యేలలో దాదాపు సగం, అంటే 49 శాతం మంది వయసు 41-55 ఏండ్ల మధ్య ఉన్నది. గత ఎన్నికలతో పోలిస్తే ఈ సంఖ్యలో మార్పు లేదు. 56-70 ఏండ్ల మధ్య ఉన్నవారు 34 శాతం, 70ఏండ్లు పైబడినవారు నాలుగు శాతం ఉన్నారు. ఎమ్మెల్యేల సగటు వయసు 52 ఏండ్లుగా అంచనా ఉన్నది. 73 ఏండ్ల తిలక్ రామ్ గుప్తా అధిక వయస్కుడైన ఎమ్మెల్యేగా ఉన్నారు. ఉమాంగ్ బజాజ్(31) పిన్న వయస్కుడైన ఎమ్మెల్యేగా నిలిచారు. 2020 అసెంబ్లీ ఎన్నికల్లో 23 శాతం మంది ఎమ్మెల్యేల వయసు 25-40 ఏండ్ల మధ్య ఉన్నది. 56-70 ఏండ్ల వయసున్న ఎమ్మెల్యేల సంఖ్య 27 శాతం, 70 ఏండ్లు పైబడినవారి సంఖ్య ఒక శాతంగా ఉన్నది.



61 శాతం మంది వృత్తి రాజకీయాలు.. సామాజిక కార్యక్రమాలు

ఎన్నికైనవారిలో.. రాజకీయాలు, సామాజిక కార్యక్రమాలు తమ వృత్తి అని 61 శాతం మంది ఎమ్మెల్యేలు పేర్కొన్నారు. 49 శాతం మంది వ్యాపారం, 11 శాతం మంది లా, వ్యవసాయాన్ని తమ ప్రొఫెషన్‌గా చూపెట్టారు. ఈ సారి ఢిల్లీ అసెంబ్లీలో నిరక్షరాస్యుడైన ఏ ఒక్క ఎమ్మెల్యే కూడా లేకపోవటం గమనార్హం. ఐదో తరగతి వరకు చదువుకున్న రామ్ సింగ్ తక్కువ విద్యార్హత కలిగిన ఎమ్మెల్యేగా ఉన్నారు. దాదాపు 64 శాతం మంది ఎమ్మెల్యేలు గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు.

తగ్గిన మహిళా ఎమ్మెల్యేల సంఖ్య

గత అసెంబ్లీతో పోలిస్తే ఈ సారి మహిళా ఎమ్మెల్యేల సంఖ్య కూడా తగ్గింది. దశాబ్ద కాలంలో ఇదే అత్యల్పం కావటం గమనార్హం. ఈ ఎన్నికల్లో వివిధ పార్టీల నుంచి 96 మంది మహిళలు అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేశారు. ఐదుగురు మాత్రమే విజయం సాధించగలిగారు. ఇందులో బీజేపీ నుంచి ఐదుగురు, ఆప్ నుంచి ఒకరు మాత్రమే గెలుపొందారు. ఆప్ నుంచి గెలుపొందిన మహిళా ఎమ్మెల్యే తాజా మాజీ ముఖ్యమంత్రి అతిశీ కావటం గమనార్హం.

సంపన్నుడిగా బీజేపీ ఎమ్మెల్యే

బీజేపీకి చెందిన కర్నైల్ సింగ్ సంపన్న ఎమ్మెల్యేగా నిలిచారు. ఆస్తుల విలువ రూ.259 కోట్లుగా ఉన్నది. ఎమ్మెల్యే సంజీవ్ ఝా అతి తక్కువగా రూ.14.47 లక్షల విలువైన ఆస్తులను కలిగి ఉన్నారు. బీజేపీకి చెందిన కర్నైల్ సింగ్, మంజిందర్ సింగ్ సిర్సా, పర్వేశ్ వర్మలు రూ.100 కోట్లకు పైగా విలువైన ఆస్తులను కలిగి ఉండటం గమనార్హం.

పెరిగిన అతివల ఓటింగ్ శాతం

ఈ అసెంబ్లీ ఎన్నికల్లో 60.9 శాతంతో ఎక్కువ మంది మహిళలు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పురుషుల విషయానికి వస్తే ఇది 60.2 శాతంగా ఉన్నది. ఢిల్లీలో మొత్తం 72.36 లక్షల మంది మహిళా ఓటర్లు ఉండగా.. దాదాపు 44.08 లక్షల మంది ఓటు వేశారు. 1993లో ఢిల్లీ అసెంబ్లీని తిరిగి ఏర్పాటు చేసిన తర్వాత అధిక సంఖ్యలో మహిళలు తమ ఓటు హక్కును ఉపయోగించుకోవటం ఇదే తొలిసారి కావటం గమనార్హం.

కౌన్‌బనేగా ఢిల్లీ సీఎం

మోడీ అమెరికా టూర్ తర్వాతే అంటూ అధిష్టానం సంకేతాలు

- కుర్చీ కోసం పెరుగుతున్న పోటీ
- టెన్షన్‌లో ఆశావహులు



న్యూఢిల్లీ : ఢిల్లీ శాసనసభ ఎన్నికల్లో ఘన విజయాన్ని సాధించిన బీజేపీ ప్రభుత్వ ఏర్పాటుపై కసరత్తు చేస్తోంది. అయితే ముఖ్యమంత్రి పదవి కోసం పోటీ పడుతున్న నేతల సంఖ్య పెరిగిపోతోంది. కొందరు సిట్టింగ్ ఎంపీలు కూడా సీఎం పదవిపై కన్నేశారు. అయితే ఎన్నికైన శాసనసభ్యుల్లో ఎవరో ఒకరిని ముఖ్యమంత్రి కుర్చీలో కూర్చోబెట్టడానికే బీజేపీ కేంద్ర నాయకత్వం సుముఖంగా ఉన్నదని తెలుస్తోంది. ఎంపీల్లో ఒకరిని ముఖ్యమంత్రిగా ఎంపిక చేస్తే రెండు ఉప ఎన్నికలను ఎదుర్కోవాల్సి వస్తుంది. ఎంపీ పదవి కి రాజీనామా చేస్తే ఖాళీ అయ్యే స్థానానికి ఒక ఎన్నిక, ఆరు నెలల్లోగా ఎమ్మెల్యేగా ఎన్నిక కావడానికి మరో ఎన్నిక అవసరమవుతాయి. న్యూఢిల్లీలో ఆప్ అగ్రనేత కేజ్రీవాల్‌ను ఓడించి జెయింట్ కిల్లర్‌గా పేరు తెచ్చుకు న్న పర్వేష్ వర్మకే ఎక్కువ అవ కాశాలు ఉన్నాయని అంటున్నారు. మాజీ ముఖ్యమంత్రి సాహిబ్ సింగ్ వర్మ కుమారుడైన పర్వేష్ వర్మ వెస్ట్ ఢిల్లీ లోక్‌సభ స్థానం నుండి రెండుసార్లు విజయం సాధించారు. జాట్ కులానికి చెందిన వాడు. ఆ సమాజంలో ఆయనకు గట్టి పట్టుంది. శాసనసభ ఎన్నికల్లో జాట్లు బీజేపీకే కొమ్ము కాశారు. ఆప్ ప్రభుత్వ హయాంలో బీజేపీ శాసనస భాపక్ష నేతగా వ్యవహరిం చిన విజేందర్ గుప్తా కూడా సీఎం పదవికి పోటీ పడుతున్నారు. ఆయన రోహిణి స్థానంలో హ్యాట్రిక్ విజయం సాధించి శాసనసభలో ప్రవేశిస్తున్నారు. 'ముఖ్యమంత్రి పదవిపై ఇప్పుడే ఏమీ చెప్పలేము. పార్టీ నాయకత్వం తొందరపాటు నిర్ణయం తీసుకోదు. ప్రధాని నరేంద్ర మోడీ శుక్రవారం అమెరికా నుంచి తిరిగి వచ్చిన తర్వాతే ఓ నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది' అని బీజేపీ వర్గాలు తెలి పాయి. మరోవైపు అందరినీ ఆశ్చర్య పరుస్తూ కొత్త వ్యక్తిని తెర పైకి తెచ్చే అవకాశాలూ ఉన్నాయని అంటున్నారు. ఎందుకంటే బీజేపీకి ఆ చరిత్ర ఉంది.

అమిత్ షాతో నడ్డా కీలక భేటీ..

ఢిల్లీ సీఎం అభ్యర్థి ఎంపికపై కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఢిల్లీలో భేటీ అయ్యారు.అంతకు ముందు ప్రధాని మోడీ సహా పలువురు కీలక నేతలు ఇదే అంశంపై చర్చించగా.. తాజా భేటీ కీలక ప్రాధాన్యం సంతరించుకుంది.

కొత్త సీఎం ఎంపిక విషయంలో అనేక సమీకరణాలను దృష్టిలో ఉంచుకొని కమలనాథులు విస్తృత సంప్రదింపులు జరుపుతున్నట్టు లీకులు వస్తున్నాయి. అయితే, సీఎం ఎంపిక విషయంలో రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఒడిశా రాష్ట్రాల్లో అనుసరించిన రాజకీయ వ్యూహం ఢిల్లీకీ మినహాయింపు కాకపోవచ్చని పలువురు రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.





ఢిల్లీ సీఎం పదవికి అతిశీ రిజైన్

- ఎల్జీకి రాజీనామా లేఖ అందజేత

న్యూఢిల్లీ : ఢిల్లీ ముఖ్యమంత్రి అతిశీ తన పదవికి రాజీనామా చేశారు. ఆదివారం ఉదయం లెఫ్టినెంట్ గవర్నర్(ఎల్జీ) వి.కె.సక్సేనా నివాసానికి చేరుకున్న ఆమె.. తన రాజీనామా లేఖను సమర్పించారు. అతిశీ.. కల్కాజీలో బీజేపీ అభ్యర్థి రమేశ్ బిధూరిని 3,521ఓట్ల తేడాతో ఓడించి తన స్థానాన్ని నిలబెట్టుకున్నప్పటికీ.. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ ఓటమి పాలైన సంగతి తెలిసిందే. బీజేపీ 48 స్థానాలను గెలుచుకోగా, ఆప్ 22 స్థానాలకు పరిమితమైంది.

గెజిట్ నోటిఫికేషన్ విడుదల

ఫిబ్రవరి 7నాటి గెజిట్ నోటిఫికేషన్‌లో ఢిల్లీ ఏడో శాసనసభను లెఫ్టినెంట్ గవర్నర్ రద్దు చేశారు. "నేషనల్ క్యాపిటల్ టెరిటరీ ఆఫ్ ఢిల్లీ యాక్ట్, 1991 ప్రభుత్వ చట్టం సెక్షన్6లోని సబ్ సెక్షన్ (2)(బి)ద్వారా నా అధికారాలను ఉపయోగించి, లెఫ్టినెంట్ గవర్నర్‌నైన నేను.. 2020 ఫిబ్రవరి 20నుంచి అమల్లోకి వచ్చిన ఢిల్లీ ఏడో శాసనసభను రద్దు చేస్తున్నాను" అని నోటిఫికేషన్ పేర్కొన్నది.

అసెంబ్లీ స్థానంలో గెలుపుతో అతిశీ డ్యాన్స్

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ పరాజయం పాలైన విషయం తెలిసిందే. అయితే, కల్కాజీ స్థానం నుంచి విజయం సాధించిన అనంతరం ఢిల్లీ సీఎం అతిశీ పార్టీ కార్యకర్తలతో కలిసి ఉత్సాహంగా నృత్యం చేస్తున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. రాజ్యసభ సభ్యురాలు స్వాతి మాలీవాల్ దీనిపై స్పందిస్తూ.. ఆప్ ఘోర పరాజయం పొంది.. సీనియర్ నాయకులంతా ఓడిపోతే అతిశీ తనకేమీ పట్టనట్టు సంబురాలు చేసుకుంటున్నారన్నారు.

ఎంఐఎం ఎఫెక్ట్

- ఢిల్లీ అసెంబ్లీకి రెండు స్థానాల్లో పోటీ
- మైనారిటీ ప్రజల ఓట్లను చీల్చిన పతంగి
- ముస్తాఫాబాద్‌లో బీజేపీ విజయానికి బాటలు
- ఓఖ్లాలో ఆప్ మెజారిటీకి గండి



న్యూఢిల్లీ : ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్, కాంగ్రెస్‌లు వేర్వేరుగా పోటీ చేయటం బీజేపీ విజయానికి చాలా చక్కగా కలిసి వచ్చింది. దీంతో దాదాపు మూడు దశాబ్దాల తర్వాత కాషాయపార్టీ ఢిల్లీలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతున్నది. అయితే, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ పార్టీ ఏఐఎంఐఎం కూడా ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో పెద్ద ప్రభావాన్నే చూపింది. పతంగి పార్టీ రెండు స్థానాల్లో పోటీ చేయగా.. ఒక స్థానంలో ఆప్ మెజారిటీ తగ్గింది. ముస్లింలు అధికంగా ఉండే మరొక స్థానంలో ఓట్లు చీలిపోవటంతో బీజేపీ సులువుగా విజయం సాధించగలిగింది. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో రెండు స్థానాల నుంచి ఏఐఎంఐఎం పోటీ చేసింది. ఆ పార్టీ ఒక్క సీటూ గెలవలేదు. అయితే, ఈ పార్టీ పోటీ చేయటం మైనారిటీ ఓట్లు అధికంగా ఉన్న నియోజకవర్గాల్లో బీజేపీకి కలిసి వచ్చింది. మైనారిటీ ఓట్లను ఏఐఎంఐఎం చీల్చటం ద్వారా అది కాషాయపార్టీకి లాభాన్ని చేకూర్చిందని రాజకీయ పరిశీలకులు అంటున్నారు. ఈ పార్టీ ఢిల్లీ ఎన్నికల్లో ఇద్దరు అభ్యర్థులను బరిలో నిలిపింది. ఓఖ్లా నుంచి షిఫా ఉర్ రెహ్మాన్ ఖాన్, ముస్తాఫాబాద్ నుంచి తాహిర్ హుస్సేన్‌లను రంగంలోకి దింపింది. ఈ రెండు నియోజకవర్గాల్లోనూ ఏఐఎంఐఎం మూడో స్థానంలో నిలవగా.. కాంగ్రెస్‌ను నాలుగో స్థానానికి వెళ్లేలా చేసింది.



ఓఖ్లాలో ఆప్ మెజారిటీపై ఎఫెక్ట్

ఓఖ్లా నియోజకవర్గం నుంచి ఆప్ సిట్టింగ్ ఎమ్మెల్యే అమానతుల్లా ఖాన్ 23,639 ఓట్ల తేడాతో విజయం సాధించారు. బీజేపీ అభ్యర్థి మనీశ్ చౌదరీ రెండో స్థానంలో ఉన్నారు. ప్రస్తుతం తీహార్ జైలులో ఉన్న షిఫా ఉర్ రెహ్మాన్ ఖాన్ 39,558 ఓట్లను పొంది మూడో స్థానానికి పరిమితమయ్యారు. కాంగ్రెస్‌కు చెందిన అరిబా ఖాన్‌కు 12,739 ఓట్లే పోలై నాలుగో స్థానంలో ఉన్నారు. ఇక్కడ మైనారిటీ ఓట్లను ఏఐఎంఐఎం భారీగానే చీల్చింది. దీంతో ఆప్ సిట్టింగ్ ఎమ్మెల్యే ఎట్టకేలకు తన సిట్టింగ్ స్థానాన్ని నిలబెట్టుకున్నా.. మెజార్టీ 50వేలకు పైగా తగ్గటం గమనార్హం.

ముస్తాఫాబాద్‌లో బీజేపీ విజయానికి దోహదం

ఏఐఎంఐఎం పోటీ చేసిన మరో సీటు ముస్తాఫాబాద్. ఇక్కడ మైనారిటీల ఓట్లు ఎక్కువ. దాదాపు 40 శాతం మంది ముస్లిం జనాభా ఉండే ఈ నియోజకవర్గంలో మైనారిటీ ఓట్లు చీలిపోయి బీజేపీ విజయానికి దారి తీశాయి. ఆ పార్టీ అభ్యర్థి మోహన్ సింగ్ బిష్ట్ 17,578 ఓట్ల తేడాతో ఆప్ అభ్యర్థి అదీల్ అహ్మద్ ఖాన్‌పై విజయం సాధించారు. ఇక్కడ ఆప్‌కు 67,637 ఓట్లు వచ్చాయి. ఏఐఎంఐఎం నుంచి పోటీ చేసిన తాహిర్ హుస్సేన్‌కు 33,474 ఓట్లు రావటం గమనార్హం. ఇక కాంగ్రెస్‌కు చెందిన అలీ మెహదీకి 11,763 ఓట్లు వచ్చాయి.

అణు చట్టాల సవరణ

మోడీ విదేశీ పర్యటన నేపథ్యంలో కేంద్రం ప్రకటన


అమెరికా, ఫ్రాన్స్ కంపెనీలకు ఆమోదం



న్యూఢిల్లీ : అణు బాధ్యతా చట్టాన్ని, అణు ఇంధన చట్టాన్ని సవరిస్తానని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రధాని నరేంద్ర మోడీ సోమవారం అమెరికా, ఫ్రాన్స్ పర్యటనకు బయలుదేరుతున్న నేపథ్యంలో కేంద్రం ఈ ప్రకటన చేయడం గమనార్హం. ఈ ప్రకటన ఆ రెండు దేశాల అణు ఇంధన కంపెనీలకు ఉత్సాహాన్ని ఇస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదు. ఎందుకంటే వాటి ప్రాజెక్టుల విషయంలో గత పదిహేను సంవత్సరాలుగా ప్రతిష్టంభన కొనసాగుతోంది. చట్టపరమైన చిక్కులే దీనికి కారణం. 2015లో చేసిన ప్రసంగంలో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న వైఖరికి ఈ నెల 1న బడ్జెట్ సమర్పణ సమయంలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చేసిన ప్రకటన పూర్తి భిన్నంగా ఉంది. మహారాష్ట్రలోని జైతాపూర్ వద్ద ఆరు ఈపీఆర్ 1650 అణు విద్యుత్ రియాక్టర్ల నిర్మాణానికి సంబంధించి 2009తో ఎలక్ట్రిసైట్ డి ఫ్రాన్స్ (ఈడీఎఫ్)తో అవగాహనా ఒప్పందం కుదిరింది. అలాగే ఆంధ్రప్రదేశ్‌లోని కొవ్వూరులో ఆరు ఏపీ 1000 అణు విద్యుత్ రియాక్టర్ల నిర్మాణానికి సంబంధించి అమెరికాకు చెందిన వెస్టింగ్‌హౌస్ ఎలక్ట్రిక్ కంపెనీ (డబ్ల్యూఈసీ)తో కూడా 2012లో ఎంఓయూ కుదిరింది. అయితే చట్టపరమైన అవరోధాల కారణంగా రియాక్టర్ల నిర్మాణం ముందుకు సాగలేదు. ఇప్పుడు కేంద్ర ప్రభుత్వ నిర్ణయంతో అడుగు ముందుకు పడుతుందని చెబుతున్నారు. లక్ష్య సాధన కోసం ప్రైవేటు భాగస్వామ్యం తప్పనిసరి అని, అందుకే అణు ఇంధన చట్టాన్ని, అణు నష్టానికి సంబంధించిన పౌర బాధ్యతా చట్టాన్ని సవరించాలని నిర్ణయించామని ఆర్థిక మంత్రి తన బడ్జెట్ ప్రసంగంలో ప్రకటించారు. అణు విపత్తు సంభవించినప్పుడు జరిగే నష్టానికి బాధితులకు పరిహారం అందేలా చేయడం ఈ చట్టం ఉద్దేశం. అంతేకాక ఆ నష్టానికి ఎవరు బాధ్యత వహించాలో కూడా చట్టం నిర్దేశిస్తుంది. చట్టంలోని ఈ నిబంధనల కారణంగా విదేశీ కంపెనీలు మన దేశంతో ఒప్పందాలు కుదుర్చుకోవడానికి వెనుకాడుతున్నాయని ప్రభుత్వం చెబుతోంది. అందుకే వీటిని సవరించాలని నిర్ణయించామని అంటోంది. 2047 నాటికి కనీసం 100 గిగావాట్ల అణు విద్యుత్‌ను ఉత్పత్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించుకుంది. 2033 నాటికి ఐదు స్మాల్ మాడ్యులర్ రియాక్టర్ల (ఎస్ఎంఆర్)తో ఉత్పత్తి ప్రారంభించడానికి రూ.20,000 కోట్లు కేటాయించింది. మన దేశం వద్ద ప్రస్తుతం 22 రియాక్టర్లు ఉన్నాయి. వాటి ద్వారా 6,780 మెగావాట్ల అణు విద్యుత్‌ను ఉత్పత్తి చేయవచ్చు. ప్రస్తుతం రష్యాకు చెందిన రొసాటమ్ కంపెనీ మాత్రమే మన దేశంలో అణు కార్యక్రమాలు నిర్వహిస్తోంది.ప్రస్తుత చట్టంలోని నిబంధనలు ఆమోదయోగ్యం కావని పశ్చిమ దేశాలకు చెందిన అంతర్జాతీయ అణు విద్యుత్ కంపెనీలు తెగేసి చెబుతున్నాయి. అణు విద్యుదుత్పత్తికి సంబంధించిన విడిభాగాలను సరఫరా చేసే వారిపై ఈ చట్టం అధిక బాధ్యత మోపుతోందన్నది వాటి వాదన. 2012లో పార్లమెంటులో వాడి వేడి చర్చ జరిగిన అనంతరం ఈ నిబంధనను చట్టంలో చేర్చారు. అప్పుడు ప్రతిపక్షంలో ఉన్న ఎన్డీఏ సభ్యులు దీనిని వ్యతిరేకించారు. బాధ్యత నుండి పశ్చిమ దేశాలను తప్పించేందుకే ఈ నిబంధనను తెచ్చారని ఆరోపించారు. ఆ సందర్భంగా యూనియన్ కార్బైడ్-భోపాల్ గ్యాస్ లీకేజీ కేసు, జపాన్ తీరంలో సంభవించిన సునామీ కారణంగా జరిగిన ఫుకుషిమా అణు లీకేజీ ఘటన చర్చకు వచ్చాయి. అంతర్జాతీయ సరఫరాదారులు సమస్యలు ఎదుర్కొంటారని తెలిసి కూడా ప్రతిపక్షాలను సంతృప్తి పరచడానికి 2010లో చట్టాన్ని సవరించారని మాజీ విదేశాంగ కార్యదర్శి శ్యామ్ చరణ్ తెలిపారు. 'ఇప్పుడు ప్రభుత్వం ఎలాంటి సవరణలు చేస్తుందో తెలియదు. అయితే అంతర్జాతీయ భాగస్వాములను సంప్రదించి నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉంది. దీనివల్ల ప్రాజెక్టులు ముందుకు సాగుతాయి' అని అన్నారు. చట్టాన్ని కానీ, నిబంధనలను కానీ సవరించే ప్రతిపాదన ఏదీ లేదని దశాబ్దం క్రితం కేంద్ర విదేశాంగ శాఖ స్పష్టం చేసింది. అయితే ఇప్పుడు ప్రభుత్వ వైఖరిలో మార్పు వచ్చింది. ఇంధన ఎగుమతులను, అణు విద్యుత్‌ను ప్రోత్సహించాలని ట్రంప్ ప్రభుత్వం భావిస్తోంది. మరోవైపు ఎస్ఎంఆర్ ప్రాజెక్టులపై భారత్, ఫ్రాన్స్ మధ్య చర్చలు జరుగుతున్నాయి. సోమ, మంగళ వారాల్లో మోడీ ఫ్రాన్స్‌లో పర్యటిస్తారు. ఆ సందర్భంగా దీనిపై చర్చ జరిగే అవకాశం ఉంది. మోడీ బుధ, గురు వారాల్లో అమెరికాలో పర్యటిస్తారు.

ముందున్నది మొసళ్ల పండగే

- హామీల అమలుపై కమలనాథుల మల్లగుల్లాలు
- ఇప్పటికే రూ.18,000 కోట్ల రుణ భారం



న్యూఢిల్లీ : ఎన్నికలు వస్తున్నాయంటే చాలు... రాజకీయ పార్టీలు పోటీలు పడి హామీలు గుప్పిస్తుంటాయి. అది ఖర్చుతో కూడిన పనేమీ కాదు. నోటి మాటగా ఎన్నయినా ఇవ్వవచ్చు. కానీ వాటిని నెరవేర్చడానికే డబ్బు అవసరమవుతుంది. రాజధాని ఢిల్లీలో శాసనసభ ఎన్నికల ప్రక్రియ ముగిసింది. ఎన్నికల ప్రచారంలో ఆప్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ఒక దానిని మించి మరొకటి హామీల వరద పారించాయి. ప్రజానీకం అంతిమంగా బీజేపీకి పట్టం కట్టింది. ఎన్నికల మ్యానిఫెస్టోల్లో ఇచ్చిన హామీల అమలు కోసం కర్నాటక, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికే ఆపసోపాలు పడుతున్నాయి. నిధుల లేమితో సతమతమవుతున్నాయి. తాజాగా ఆ జాబితాలో ఢిల్లీ కూడా చేరబోతోంది.

ప్రస్తుత కేటాయింపులు

ఢిల్లీ ప్రభుత్వానికి 2024-25లో పన్నుల ద్వారా రూ.58,750 కోట్ల ఆదాయం సమకూరుతుందని అంచనా. గత ఆర్థిక సంవత్సరంలో పన్ను రాబడి రూ.53,680 కోట్లు. ప్రస్తుత సంవత్సరపు బడ్జెట్ రూ.76,000 కోట్లు. ఇందులో అత్యధికంగా 22 శాతాన్ని (రూ.16,396 కోట్లు) విద్యకు కేటాయించారు. ఆ తర్వాత గృహనిర్మాణం, పట్టణాభివృద్ధికి రూ.9,800 కోట్లు (13 శాతం), ఆరోగ్య రక్షణ, ప్రజారోగ్యానికి రూ.8,685 కోట్లు (11 శాతం), రవాణా మౌలిక సదుపాయాలకు రూ.7,470 కోట్లు (10 శాతం), నీటి సరఫరా, పారిశుధ్యానికి రూ.7,195 కోట్లు (9 శాతం), సామాజిక భద్రత, సంక్షేమం కోసం రూ.6,694 కోట్లు (9 శాతం) కేటాయించారు. ప్రభుత్వానికి వచ్చే ఆదాయంలో మూడింట రెండు వంతులు జీతాలు, నిర్వహణ ఖర్చులకే పోతుంది. ఆదాయ వ్యయాల్లో వ్యత్యాసం కారణంగా లోటు ఏర్పడే అవకాశం ఉన్నదని ఆర్థిక శాఖ గత సంవత్సరం మొదటిసారిగా ఆందోళన వ్యక్తం చేసింది. 2024-25 ఆర్థిక సంవత్సరం చివరి నాటికి పన్నులు, పన్నేతర వనరులు, కేంద్రం నుండి వచ్చే వసూళ్ల ద్వారా సమకూరే ఆదాయం రూ.64,142 కోట్ల నుండి రూ.62,415 కోట్లకు తగ్గవచ్చునని అంచనా.

అంచనా వ్యయం



అట్టడుగు వర్గాలకు చెందిన మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సాయాన్ని అందిస్తామని బీజేపీ తన ఎన్నికల ప్రణాళికలో హామీ ఇచ్చింది. దీని అమలుతో రాష్ట్ర ఖజానాపై పెను భారం పడుతుందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. గతంలో ఆప్ ప్రభుత్వం ఇలాంటి గ్యారంటీ ఆదాయ పథకాన్నే ప్రతిపాదించింది. అందుకోసం 38 లక్షల మంది అర్హులైన మహిళలను గుర్తించింది. పథకం అమలుకు ఏటా రూ.11,000 కోట్లు ఖర్చవుతాయని అంచనా వేసింది. ఇప్పుడు కొత్తగా ఏర్పడబోయే బీజేపీ ప్రభుత్వం దీనిపై కొత్తగా అంచనాలు రూపొందించాల్సి ఉంది. ఇక వృద్ధుల కోసం ఉద్దేశించిన పెన్షన్ పథకం విషయానికి వస్తే....ఢిల్లీలో 60 సంవత్సరాలు దాటిన వారు 24,44,476 మంది ఉన్నారని ఎన్నికల కమిషన్ వద్ద ఉన్న సమాచారం చెబుతోంది. వీరిలో 13,78,797 మంది (60-69 సంవత్సరాల మధ్య వయస్కులు) నెలకు రూ.2,500 పెన్షన్ పొందేందుకు అర్హులు. ఒక్క వీరికి పెన్షన్ ఇవ్వాలంటేనే ఏడాదికి రూ.4,100 కోట్లు అవసరమవుతాయి.

హామీలు ఇలా...

ఆప్ నుండి ఎలాగైనా అధికారాన్ని హస్తగతం చేసుకోవాలన్న లక్ష్యంతో బీజేపీ ఎడాపెడా హామీలు ఇచ్చింది. మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సాయం, వృద్ధులకు అంతే మొత్తంలో పెన్షన్ అందజేస్తామని (70 సంవత్సరాలు దాటిన వృద్ధులకు రూ.3,000) చెప్పింది. ప్రతి గర్భిణీ స్త్రీకి రూ.21,000తో పాటు ఆరు పోష్టికాహార కిట్లు, విద్యార్థులకు ఉచితంగా కేజీ టూ పీజీ విద్య, రూ.10 లక్షల వరకూ ఉచిత వైద్య చికిత్సతో ఆయుష్మాన్ భారత్‌తో పాటు ఆటో, ట్యాక్సీ, ఈ-రిక్షా డ్రైవర్లు, గిగ్ వర్కర్లు, ఇంటి పనివారికి రూ.10 లక్షల ఆరోగ్య బీమా...ఇలా చెప్పుకుంటూ పోతే బీజేపీ ఇచ్చిన హామీలు ఎన్నో.

వీటికీ నిధులు అవసరమే

బీజేపీ ఇచ్చిన మిగిలిన హామీల విషయానికి వస్తే యమునా నది ప్రక్షాళనకు భారీగానే నిధులు కావాల్సి ఉంటుంది. లోతట్టు ప్రాంతాల అభివృద్ధి కోసం ఇచ్చిన హామీ నెరవేర్చడానికి కూడా పెద్ద మొత్తంలోనే కేటాయింపులు జరపాల్సి ఉంటుంది. యమునా నదిపై ప్రభుత్వం గత కొన్ని సంవత్సరాలుగా రూ.8,000 కోట్లు ఖర్చు చేసింది. ప్రస్తుతం అమలు జరుగుతున్న, కొత్తగా చేపట్టే సంక్షేమ పథకాల కోసం ఢిల్లీ ప్రభుత్వానికి ఏడాదికి రూ.25,000 కోట్లు అవసరమవుతాయని అంచనా. ఉచిత నీరు, విద్యుత్ పథకాల కోసం ఆప్ ప్రభుత్వం ఖర్చు చేస్తున్న రూ.11,000 కోట్లు కూడా ఈ వ్యయంలో కలిసి ఉంది. కేంద్రం నుండి రాష్ట్రానికి ప్రత్యేక ప్యాకేజీ వచ్చే అవకాశం ఏమన్నా ఉన్నదా అని అడిగిన ప్రశ్నకు సీనియర్ అధికారి ఒకరు సమాధానమిస్తూ 'ఆప్ ప్రభుత్వం రూ.18,000 కోట్ల అప్పు చేసింది.

ఈ నేపథ్యంలో కొత్త ప్రభుత్వం ఆదాయ పంపిణీ విషయంలో కఠినంగా వ్యవహరించాల్సి ఉంటుంది. కొత్త సంక్షేమ పథకాల అమలు కోసం మూలధనపు వ్యయం, ఇతర రంగాల నుండి నిధులను మళ్లించాలి. కేంద్ర సాయం కోరడం రెండో మార్గం మాత్రమే' అని వివరించారు. కొత్త ప్రభుత్వం ఆరోగ్య రంగంపై కూడా తక్షణమే దృష్టి సారించాల్సి ఉంటుంది. ఇప్పటికే ఏడు కొత్త ఆస్పత్రుల నిర్మాణం, మరో 17 ఆస్పత్రుల ఆధునీకరణ కోసం రూ.10,200 కోట్లు మంజూరయ్యాయి. వీటి నిర్వహణకు బడ్జెట్‌లో రూ.8,000 కోట్లు కేటాయించారు. మూడో దశను పూర్తి చేయడానికి, నాలుగో దశ విస్తరణకు ఢిల్లీ మెట్రో ప్రాజెక్టుకు రూ.2,700 కోట్లు అవసరమవుతాయి. అంతేకాదు...ఢిల్లీని పట్టిపీడిస్తున్న కాలుష్య భూతాన్ని తరిమేసేందుకు, రోడ్ల మరమ్మతులకు నిధులు వెచ్చించాల్సి ఉంది. రోడ్లకు సంబంధించిన మౌలిక సదుపాయాలపై దృష్టి పెట్టకపోవడం కూడా ఆప్ ఓటమికి కారణమైంది. 2023-24లో ఈ పద్దుపై రూ.3,126 కోట్లు ఖర్చు చేసిన ఆప్ ప్రభుత్వం ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రూ.1,768 కోట్లే కేటాయించింది. కొత్తగా అండర్‌పాస్‌లు కానీ, ఫ్లైఓవర్లు కానీ ప్రతిపాదించలేదు.

హంగ్రీ ఫైటర్

కాలమేదైనా కావొచ్చు
కారణమేదైనా అవ్వొచ్చు
ఈ దేశం అభాగ్యులకు పురిటిశాల
పసిబాలలకు ఆకలి జ్వాల ,
బొడ్డు తాళ్లని దారపు ఉండలా తెంపి
గాలిపటంలా పసికందులను వదిలేసే
కొందరు తల్లులకసలు తెలిసుండదేమో
ఆ పసి పతంగులు ఆకలి ముళ్ల కిందనో
లోకపు నోళ్ల కిందనో ఇరుక్కుపోతారని
దుఃఖపు చెట్టు పై వాలిపోతారని.

వానకు తడిసి, ఎండకు ఎండి
ఆకలికి మండే ఆ పెదవులపై
ఎప్పుడైనా తడి ఆరిపోతే,
ప్రాణం ఆవిరై, మోడుబారినట్టు
డొక్కల్లోనో, పక్క బొక్కల్లోనో
చేయి పెట్టి తడిమి చూస్తే
బొమ్మా బొరుసుల్ల
రెండు దిక్కులా ఆకలి చిత్రమే
వారి దేహ కాన్వాసు పై కనిపిస్తుంది.

ఏ తల్లి వదిలిపోతేనేమీ
ఎప్పుడో శోక దేవత పాలు తాగిన
శ్రావణ కుమారిడిలా
కళ్లను కన్నీటి కావడిగా చేసి
చెత్త సంచులని
అట్లాసులా భుజాన మోసి
తరలిపోతారు స్ట్రీట్ చిల్డ్రన్లై
మారిపోతారు హంగ్రీ ఫైటర్లై.

- ఏ సందీప్ వొటారికారి
9390280093

సాహితీ వార్తలు

16న ముగ్గురు కవుల సప్తతి సభలు

తెలంగాణ రచయితల సంఘం జంట నగరాలు, తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంయుక్త నిర్వహణలో ఈ నెల 16న ఉదయం 10 గంటలకు హైదరాబాదులోని రవీంద్ర భారతి సమావేశ మందిరంలో 'కందుకూరి శ్రీరాములు, డాక్టర్ నందిని సిద్ధారెడ్డి, డాక్టర్ నాళేశ్వరం శంకరం' ముగ్గురు కవుల సప్తతి సభ నిర్వహిస్తున్నారు. డా. కొండపల్లి నీహారిణి ఆహ్వానంలో బైస దేవదాసు సభాధ్యక్షన దేశపతి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా, మామిడి హరికృష్ణ, దేవీ ప్రసాద్, విరాహత్ అలీ విశిష్ట అతిథులుగా ప్రారంభ సమావేశం ఉంటుంది. అనంతరం ముగ్గురు కవుల సభలు ఉంటాయి.

23న దాశరథి - ఆరుద్ర సాహిత్య సమాలోచన

దాశరథి కృష్ణమాచార్య - ఆరుద్ర శతజయంతి సందర్భంగా తెలంగాణ సాహితి ఆధ్వర్యంలో ఈ నెల 23 ఆదివారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకు దాశరథి కృష్ణమాచార్య - ఆరుద్ర సాహిత్య సమాలోచన సదస్సు ఉంటుంది. ప్రముఖుల ప్రసంగాలు, పరిశోధకుల పత్ర సమర్పణలు ఉంటాయి. వివరాలకు 8897765417, 6304078905 నంబర్ల నందు సంప్రదించవచ్చు.

- తెలంగాణ సాహితి రాష్ట్ర కమిటీ

విశిష్టాద్వైత సాహిత్య గ్రంథాలకు ఆహ్వానం

శ్రీలేఖ సాహితి ఆధ్వర్యంలో విశిష్టాద్వైత సాహిత్య గ్రంథాలకు 'చెన్నమనేని రంగనాయకమ్మ స్మారక సాహిత్య పురస్కారం' అందివ్వనున్నారు. ఎంపికైన సంకలనానికి రూ.5000/- బహుమతి అందిస్తారు. ఇందుకు పద్య కావ్యాలు, వ్యాస సంపుటాలు పంపవచ్చును. ఆసక్తి కలిగిన వారు 2020 - 24 మధ్య కాలంలో ప్రచురితమైన సంకలనాలను మార్చి 31 లోగా డాక్టర్ టి. శ్రీరంగస్వామి, అధ్యక్షులు, శ్రీలేఖ సాహితి, ఇం.నం. 27-14-53, లిటిల్ సోల్జర్స్ స్కూల్ లేన్, మండల కార్యాలయం ఎదురుగా, హసన్‌పర్తి 506371, హన్మకొండ, వరంగల్ చిరునామాకు పంపవచ్చు. వివరాలకు 99498 57955 నందు సంప్రదించవచ్చు.

కథా సంపుటాల కు ఆహ్వానం..

వెన్నెల సాహితీ సంగమం ఆధ్వర్యంలో కథా సంపుటాలకు పురస్కారాలను అందివ్వనున్నారు. ఆసక్తి కలిగిన వారు 2023, 2024 లో ప్రచురించిన కథా సంపుటాలను నాలుగు ప్రతుల చొప్పున మార్చి 31లోగా పి.యాదగిరి, ఇం.నెం.17-3-86/35, జ్యోతి నిలయం, వినాయక్ నగర్ రోడ్-2, మయూరి బార్ అండ్ రెస్టారెంట్ ఎదురు వీధి, రంగధాంపల్లి చౌరస్తా దగ్గర, సిద్ధిపేట - 502103 చిరునామాకు పంపవచ్చు. ఎంపికైన వాటికి సిద్దిపేటలో నిర్వహించే సాహిత్య కార్యక్రమంలో పురస్కారం అందజేస్తారు. వివరాలకు 9299909516, 9848261284 నంబర్ల నందు సంప్రదించవచ్చు.

సంక్షుభిత వ్యవస్థకు సజీవ సాక్ష్యాలు

డా॥ ఎ. రవీంద్రబాబు
8008636981

> కథను సూత్రాల్లో బంధించలేం. నేపథ్యం, ఇతివృత్తం, వస్తువు, రచయిత దృష్టి వల్ల కథ చెప్పే తీరు మారిపోతుంది. కథా వస్తువు ఎంపికలో రచయిత ఇష్టాయిష్టాలు ఉన్నా, చుట్టూ ఉన్న సమాజమే అతని చేత కథను రాయిస్తుంది. ఒకానొక చారిత్రక సందర్భం కథను నిర్దేశిస్తుంది అన్నది వాస్తవం. ఆ సందర్భాన్ని సరిగ్గా పట్టుకోకపోతే కథే కాదు ఏ సాహిత్య ప్రక్రియ అయినా కాలానికి ఎదురొడ్డి నిలబడదు. ఆ రచయితా సాహిత్య కారుడిగా గుర్తింపు పొందడు.

రచయిత సమాజ మార్పును ఎప్పటికప్పుడు ఒడిసి పట్టుకోవాలి, సూక్ష్మాతి సూక్ష్మంగా పరిశీలించాలి. తనదైన దృక్పథాన్ని ఏర్పరచుకోవాలి. ఆ దృక్పథం ప్రగతి శీలమైనదై ఉండాలి. వస్తు, శిల్పాల మధ్య సమన్వయ ధోరణితో కథ రాసే సత్తా ఉండాలి. నిజానికి కథే కథకుడి స్థానాన్ని నిర్ణయిస్తుంది. అతడి నిజాయి తీని బయటపెడుతుంది. నిర్దయగా కథను విమర్శకు పెడుతుంది. అంతే నిర్దయగా వదిలేస్తుంది కూడా. అందుకే కథకుడు కథా నిర్మాణం, నేపథ్యం, వస్తువులపై ఎప్పటికప్పుడు జాగురూకతతో వ్యవహరిస్తూ నవ్యత వైపు అడుగులేయాలి. ఈ దృష్టితో చూసినప్పుడు దేశ రాజు కథా సంపుటి "రొమాంటిక్ డాగ్" పాత, కొత్తల మేలు కలయిక. మానవ సంబంధాలన్నీ ఆర్థిక సంబం ధాలే అన్న సత్యాన్ని మరోసారి గుర్తు చేసే కాంతివీచిక. గ్లోబలైజేషన్ పీరియడ్‌లో బంధాల కొలతలను మానవీయ దృష్టితో తూచే సాహిత్యపు త్రాసు.

దేశరాజుకున్న బహుళత్వం ఈ పుస్తకంలోని పన్నెండు కథల్లో సుస్పష్టంగా కనిపిస్తుంది. వస్తువు ఎంపిక, శిల్పాలను బట్టి కథల మధ్య అంతస్సూత్రత లేకపోయినా, కథకుడికి సమాజంపై ప్రేమపూర్వక స్పందన ఉందనిపిస్తుంది. రాతి హృదయాలను తట్టి లేపి, ప్రేమగా బతకడం ఎలాగో నేర్పాలన్న తపన ఉంది. కోల్పోతున్న సామూహిక వ్యవస్థలోని బంధాలను పొదివి పట్టుకుని వైక్తిక పోకడలతో వెళ్తున్న అత్యాధునిక యువతకు అందించాలన్న స్పృహ ఉంది.

ఆధునికత తెచ్చిన అభివృద్ధి మంత్రంలో దాగిన గుట్టు రట్టు చేసి, మనిషి తన సహజత్వాన్ని కోల్పోతున్న తీరును బలంగా చెప్పాలన్న ఆశా ఉంది. బల్లపరుపుగా జీవించడం సౌఖ్యం కాదు, గుండ్రంగా తిరగడంలోనే మార్మిక సౌందర్యం ఉందని, దాన్ని మనుషులకు చూపించాలన్న కోరికా ఉంది. తన కథల ద్వారా భూత, వర్తమాన బతుకుచిత్రాన్ని తవ్వి, భవిష్యత్తుకు సుందర వనాన్ని నిర్మించి ఇవ్వాలనుకుంటున్నాడు. ఆ క్రమంలో అక్కడక్కడా శిల్పాన్ని వస్తువు డామినేట్ చేయొచ్చు, శిల్పం సాగి వస్తువును కప్పేయవచ్చు. ఏది ఏమైనా ఒక కథకుడిగా తన ప్రయాణాన్ని సాగిస్తున్నాడీ రచయిత. ఇంకా సాగించే ధైర్యం అతని కథలకూ ఉంది. వస్తు విస్తృతి, సారంలో సాంద్రత ఉన్న కొన్ని కథల్లో వర్తమాన ప్రపంచ వైవిధ్యంతో పాటు, భిన్నత్వమూ కనిపిస్తుంది. ఏకథకాకథ స్వయం సంవేదనతో ప్రకాశిస్తుంది.

కూతురిపైనే అఘాయిత్యం చేసిన భర్తపై కోర్టుకెక్కినా, న్యాయం జరగని ఒక స్త్రీ తీసుకునే తీర్పు ఎంత భయంకరంగా ఉంటుందో చెప్తుంది "ఓ తల్లి తీర్పు" కథ. "దణ్ణాలు పెట్టినా, అదేంటో.. ఆ మాయదారి దేవుడు మగాడివైపే నిలబడుతూ వున్నాడు. అవున్లే ఎంతైనా ఆయనా మగాడు కదా" అని మగ దేవుళ్ళపై వేసే సెటైర్, మహిళా న్యాయవాదు ల్లోనూ కనిపించే పురుష స్వభావం, "ఆడు అదురుష్టవంతుడ్రా.. తల్లీ కూతురు- ఇద్దరినీ" అని కథలో సందర్భానుసారంగా పురుషుల మనస్తత్వాలను నిప్పుల కొల్వలా కవాటాలు పగులగొట్టి మరీ గుండెల్లోకి ప్రవహింపజేస్తాడు రచయిత.

మనుషులకంటే కుక్కే మేలని, గొప్పదని నిరూపించే కథ "రొమాంటిక్ డాగ్". కామవాంఛను తీర్చుకునేందుకు మగ కుక్క, ఆడకుక్క కోసం వెతకడం, ఆ వెదకడంలో జరిగే సంఘటనలు, సంఘర్షణలు ఇందులో ప్రధాన వస్తువు. అయితే కథకుడు ఆ సంఘటనల్లో హిందూ - ముస్లిం గొడవ, ముస్లిం - క్రిస్టియన్ల తగాదా, భక్తి పేరుతో జరిగే డబ్బు, హోదా, అలంకరణల ప్రదర్శన, పేదలు, ఖరీదైన భక్తుల మధ్య ఆంతర్యాలను ఘాటైన రియలిస్టిగ్గా కూర్చాడు. గొడవల్లో మతాలు కాదు, మనుషులే మరణిస్తారన్న వాస్తవాన్ని ధృవీకరించాడు. "ఇండియా దటీజ్ భారత్ అని రాజ్యాంగంలోనే వుందని" తాగి తూలే మనిషి కుక్కను బెదిరిస్తే, అది మొరిగితేనే అతను భయపడి పారిపోయాడని కథను ముగిస్తాడు. వ్యంగ్యాన్ని అస్త్రంలా సంధించిన ఈ కథలో "ఆవులా కుక్క పవిత్రమైన జంతువు కాకపోవడంతో, అది పేపర్లు తినదు. దాంతో దానికి తాజా వార్తలేమీ తెలియవు.



> కథనపరంగా వీటిలో ఎక్కువ భాగం "పాత్రకేంద్ర" కథలు. అంటే సంఘటన, సన్నివేశం, భాషలవంటి వాటికన్నా పాత్రలేప్రధానంగా సాగుతాయి. "ఓ తల్లి తీర్పు"లో అమ్మ, "సాఫ్ట్ టార్గెట్" లో మాస్టారు, "వేషం"లో బామ్మ, "రొమాంటిక్ డాగ్"లో కుక్క, "లోగుట్టు"లో తల్లి, "రెక్కలు"లో అమ్మ.. ఇలా పాత్రలే కథను నడుపుతాయి. ప్రధాన పాత్ర స్వభావం, ఆలోచనాధోరణి, లక్ష్యం, ప్రవర్తన, సంఘర్షణలే ఇతర పాత్రలతో, వాతావరణంతో కలిసి కథకు పరిపూర్ణత తెస్తాయి.

లేకపోతే చిన్నచిన్న సంఘటన లకే మనుషులు నిట్టనిలువునా ప్రాణాలెందుకు తీసుకుంటున్నారో అని విచారం వ్యక్తం చేసేది" అంటాడు. కథలో రచయిత ప్రవేశం ఏమేరకు? అనే ప్రశ్నను పక్కన పెడితే, రచయిత దృష్టికోణాన్ని, కథ అంతరంగాన్ని ఆవిష్కరించే ఈ వాక్యాలు మనలోని చీకటి గోడల్ని బద్దలు కొడతాయి. కొంత భావాత్మక శైలిలో నడిచినా కథ ఆసాంతం చిక్కని కాఫీలా లోపలకెళ్లి, కాషాయంలా మనసుల్లో కెక్కిన మత పిచ్చి రోగాన్ని నయం చేస్తుంది.

సమాజ పరిణామంలో మంచిచెడు బేరీజు వెయ్యా లంటే మార్పు వెనకున్న గుణాత్మకతను పసిగట్టాలి. అలా పసిగట్టి ప్రేమ, పెళ్లిళ్లలో వచ్చిన అత్యాధునిక ధోరణిని వివరించే కథే "తలుపులు". మూడు తరాల స్త్రీల ద్వారా వివాహ వ్యవస్థలో వచ్చిన మార్పును వివరించాడు. "తలుపులు"ని పాత్రల ఆలోచనలు, సంఘర్షణలు, సన్నివేశాలు, హృదయాలకు ప్రతీక చేయడం ఈ కథలో దేశరాజు చేసిన గొప్ప ప్రయోగ మనే చెప్పాలి.

మరో అరుదైన కథ "రేటింగ్". వర్తమాన విపణిలో కార్పొరేట్ ఉద్యోగుల నుంచి స్విగ్గీ జొమాటోల వరకు, అధికారుల పనితీరు నుంచి ఆటో డ్రైవర్ల బతుకు వరకు నిర్ణయించేది రేటింగే. ఆ రేటింగ్‌లోని భిన్నకోణాలను, మనుషుల ఆర్థిక, హార్దిక స్థాయిలను చర్చకు పెట్టి, తీర్పు చెప్తుందీ కథ. యాప్స్ యాంత్రికమైన మనిషి జీవిత చక్రాన్ని ఎలా నిర్ణయిస్తున్నాయో నగ్నంగా నిలబెట్టి చూపుతుంది. సాఫ్ట్‌వేర్ ఉద్యోగుల జీతాల వెనుక, సంచార జాతికి చెందిన బాత్ రూమ్స్ క్లీన్ చేసే కూలీల బతుకుల వెనుక ఉన్నది డబ్బే అంటుంది. భార్యల ప్రవర్తనకు భర్తలు కూడా అంగీకార యోగ్యులుగా మారారన్న గ్లోబలైజేషన్ ఆర్థికసత్యాన్నీ వెల్లడిస్తుంది. "ఆత్మాభిమానాలు చంపేసుకోవాలి. అంగాంగాలను కోసి కాకులకు గద్దలకు వేసినట్టు.. మనలాంటి మనుషుల ముందే వెదజల్లాలి. అప్పుడే పైసలు వస్తాయ్. రేటింగ్స్ వస్తాయ్" కథలోని ఈ ఒక్క విశ్లేషణ చాలు కథకుడికి నేటి సంక్షుభిత సమాజంపై ఉన్న తీవ్ర నిరసన అర్థం చేసుకోడానికి.

ప్రకృతిలో భాగమైన మనిషి ప్రకృతినే ధ్వంసం చేస్తున్న సమకాలీనతలోంచి పుట్టిన కథే "అడవంటుకున్నాది". అందమైన అడవుల్ని మైనింగ్ మాఫియా దోచుకుంటోంది. ప్రభు త్వాలు, పెద్ద దేశాలతో కలిసి కపట నాటకాలాడు తున్నాయి. అడవే సర్వస్వంగా బతికే అడవిబిడ్డల ప్రాణాలు తీస్తున్నాయి. ప్రకృతితో కలిసి జీవించాల్సిన మనిషి, నాగరికత, అభివృద్ధి అంటూ ప్రకృతినే నాశనం చేస్తూ వికటాట్టహాసం చేస్తున్నాడు. కవితాత్మకభాషలో సాగే ఈ కథ నిండా ప్రతీకలు, భావచిత్రాలు, రూపకాలు స్వభావసిద్ధంగా ఆకట్టుకుంటాయి.

హంగులు, ఆర్భాటాల కన్నా కథకు స్పష్టత ముఖ్య మని చాటే వీటిలోని "సాఫ్ట్ టార్గెట్" మొబైల్ టెక్నాలజీ, సమాచారవ్యవస్థ మాస్టారు, విద్యార్థుల రిలేషన్ ను ఎలా దెబ్బతీసిందో వివరిస్తుంది. "వేషం" నానమ్మ, అమ్మమ్మలను నేటితరం ఎలా పాతచింతకాయ పచ్చడిలా భావిస్తుందో, ఎప్పటికప్పుడు అప్ డేట్ కాకపోతే వచ్చే కష్టాలేంటో కుటుంబ వాతావరణం లోంచి విశ్లేషిస్తుంది. ముసలివాళ్లైన తల్లిదండ్రులను పిల్లలు వదిలేసినా, ఫ్రెండ్స్ వదలరంటుంది "సిగ్నల్స్" కథ. ప్రపంచీకరణ వలలో చిక్కుకున్న మనిషి ఆశ నుంచి సంపాదననే దురాశవైపు పరుగులు పెడితే జీవితం ఎలా దుర్భరమైపోతుందో కళ్ల ముందు నిలబెడుతుంది "బుద్ధుడి నవ్వు".

కథనపరంగా వీటిలో ఎక్కువ భాగం "పాత్రకేంద్ర" కథలు. అంటే సంఘటన, సన్నివేశం, భాషలవంటి వాటికన్నా పాత్రలేప్రధానంగా సాగుతాయి. "ఓ తల్లి తీర్పు"లో అమ్మ, "సాఫ్ట్ టార్గెట్"లో మాస్టారు, "వేషం" లో బామ్మ, "రొమాంటిక్ డాగ్"లో కుక్క, "లోగుట్టు"లో తల్లి, "రెక్కలు"లో అమ్మ.. ఇలా పాత్రలే కథను నడుపు తాయి. ప్రధాన పాత్ర స్వభావం, ఆలోచనాధోరణి, లక్ష్యం, ప్రవర్తన, సంఘర్షణలే ఇతర పాత్రలతో, వాతావరణంతో కలిసి కథకు పరిపూర్ణత తెస్తాయి. రచయిత దృష్టికోణంలో సాగే కథల్లో రచయిత చొరవే కథను చెప్తుంది లేదా చూపిస్తుంది. అలాగే కథలో రచయిత ప్రవేశించి తను అనుకున్న సందేశాన్నో, కథా ర్థాన్నో, పాత్ర ప్రవర్తన వెనకున్న అంతరార్థాన్నో చెప్తుంటాడు. పాఠకులకు రచయిత కథోద్దేశ్యం అందుతుందో లేదో అన్న మీమాంసతోనో, కథను రక్తికట్టించడంలోని రసైక్యతను పంచడం కోసమో కథ మధ్యలో పాఠకులతో సంభాషిస్తాడీ కథకుడు.

"అడవంటుకున్నాది" కథ ఓపెన్ ఎండింగ్‌తో ముగిస్తే, "కొత్త రెక్కలు" చెమటతో తడిసిన వాళ్ల చరిత్ర ను మారుస్తారు అని పాత్ర నిర్ణయంతో క్లోజ్డ్ ఎండింగ్ తో ముగుస్తుంది. అలాగే "రేటింగ్" పాత్ర ఆలోచనలో వచ్చిన మార్పుతో క్లోజ్ అవుతుంది. దేశరాజులో రాయా లనే తపనతో పాటు ఇతివృత్తాల ఎంపిక, వైవిధ్యంగా పాత్రలను తీర్చిదిద్దేవిధానం, భాషలో వ్యవహారిక, పాత్రోచిత ఔచిత్యం గొప్పగా అనిపిస్తుంది. అదే సమయంలో కొన్ని కథలు చదువుతుంటే నేటితరం కథకుల సరసన నిలబడాలంటే పాతపోకడలు వదిలేసి, ఇతివృత్తాల ఎంపిక, కథన పద్ధతుల్లో కొత్తదనం కోసం ఇంకా కొంత సాధన అవసరమనిస్తుంది. ఏది ఏమైనా నేటి సమాజ తీరుకు ప్రత్యక్షసాక్ష్యాలు ఈ కథలు.

హృదయాన్ని ద్రవింపజేసే ఎరుకల కథలు

> తన ఊరి పేరును ఇంటి పేరుగా చేసుకుని 1991 నుంచి సాహిత్య సృజన చేస్తున్న రచయిత పలమనేరు బాలాజి. కవిత్వం, కథ, నవల, వ్యాసం ఇలా భిన్నమైన ప్రక్రియల్లో తనదైన శైలిలో సాహిత్యాన్ని అందిస్తున్నారు. "మాటల్లేనివేళ, ఇద్దరి మధ్య లోపలేదో కదులుతున్నట్టు" వీరి కవితా సంపుటాలు. "గదిలోపలి గోడ, చిగురించే మనుషులు, ఒక సాయంత్రం త్వరగా ఇల్లు చేరినప్పుడు" ఇప్పటివరకు మూడు కథా సంపుటాలు వెలువరించారు. వీరి రచనలు ఇప్పటికే సాహిత్యంలో సుపరిచితం. తాజాగా 18 కథలతో "ఏకలవ్య కాలనీ ఎరుకల జీవన గాథలు" అనే పేరుతో తెలుగు సాహిత్యంలో తొలి ఎరుకల కథా సంపుటిని వెలువరించారు. ఈ కథల నిండా ఎరుకల వారి జీవన విధానం, కష్టాలు, బాధలు, ఆరాటాలు, పోరాటాలు, ఆత్మగౌరవ కోసం పోరాడిన పాత్రలు కండ్లకు కట్టినట్టుగా చిత్రీకరించారు.

ముఖ్యంగా తెలుగు సాహిత్యంలో ఎరుకల జీవితాన్ని నేపథ్యంగా చేసుకొని వెలువడిన రచనలు చాలా తక్కువ. ఇదే విషయాన్ని ముందుమాటలో డా. ఎ.కె. ప్రభాకర్ స్పష్టం చేశారు. "ఎరుకుల కుటుంబాల్లో సాంస్కృతిక జీవన వైవిధ్యాన్ని స్త్రీ పురుష సంబంధాలను ఆవిష్కరించిన అరుణ "ఎల్లి", "నీలి" నవలలు, ఆర్థికంగా ఎదిగి తద్వారా సామా జికంగా సైతం upward mobility సాధించడానికి ఒక కుటుంబం చేసిన జీవన సమరాన్ని చిత్రించిన శిరంశెట్టి కాంతారావు "వాళ్ల గెలవాలి" నవల, సెటిల్మెంట్ నుంచి చెర నుంచి నేరస్థ ముద్ర నుంచి బయటపడి గౌరవప్రదమైన జీవితం కోసం తపించే అభద్ర జీవుల బతుకు ఆరాటాన్ని అక్షరీకరించిన సలీం "లోహముద్ర" ఇలా తెలుగులో పరిమితమైన ఎరుకుల సాహిత్యం వెలువడింది.

ఈ క్రమంలో ఎరుకల అస్తిత్వానికి, ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన కథలు "ఏకలవ్య కాలనీ ఎరుకల జీవన గాథలు" ను చెప్పుకోవచ్చు. రచయిత తన కండ్ల ముందు నిరంతరం జరిగిన సంఘటనలను, సన్నివేశాలను ఎప్పటి కప్పుడు నిక్షిప్తం చేసుకుంటూ రాసిన కథలు ఇవి. నేటికీ ఒక స్థిరమైన నివాసం, ఉపాధి, సామాజిక భద్రత వంటి వాటి కోసం పాలకులతో పోరాటం చేస్తున్నవారు ఎరుకల వారు. వారి ఎస్టీ కాలనీ కాస్తా ఏకలవ్య కాలనీగా మారడంలో ఉన్న కష్టాలు అక్కడ శాశ్వత నివాసాలు ఏర్పరచడంలో వారు ఎదుర్కొన్న సమస్యలు ఈ కథల నిండా కనిపిస్తాయి. వీరు ప్రధానంగా ఊరూరు తిరుగుతూ గాడిదల మీద ఉప్పు అమ్మేవాళ్ళు, పచ్చబొట్లు పొడిచే వాళ్ళు, వెదురు దబ్బలతో బుట్టలు అల్లేవాళ్ళు, సోది చెప్పే వాళ్ళు, పందులు పెంచే వాళ్ళు రకరకాల జీవనోపాధులు చేసుకునే జీవితాలు ఈ కథల నిండా కనిపిస్తాయి.

తల్లిదండ్రులు బిడ్డలపై చూపించే అవ్యాజమైన ప్రేమకు ప్రతీకగా 'ఎర్రమన్ను, ముగ్గు పిండి' కథ నిలుస్తుంది. ఈ కథలో పిల్లలు తల్లిదండ్రులను తక్కువ చేసి చూడడం, తమ కులం బయట ప్రపంచానికి తెలిసిపోతుందేమోనని తల్లి దండ్రులను తమ ఇంటికి రావద్దని చెబుతారు. నిజానికి నేటి సమాజంలో కూడా ఇలాంటి వాళ్ళు నిరంతరం కనిపిస్తూనే ఉన్నారు. తమ కులం, మతం, ప్రాంతం చెప్పుకోవడానికి చిన్నతనంగా భావించేవాళ్ళు ఎక్కడకక్కడ ఉండనే ఉన్నారు. అలాంటి వారి మానసిక స్థితిని రచయిత కండ్లకు కట్టినట్లుగా చిత్రించారు. **'మగపిల్లల్ని సాకే బదులు గమ్మున నాలుగు పందుల్ని పెంచి ఉంటే బాగుండేది'** ఈ ఒక్క వాక్యం కథ సారాన్నంతా లోకానికి తెలియజేస్తుంది.



ప్రకృతితో మనిషి జీవన ప్రభావాన్ని చిత్రించడంలో బాలాజి కలం ప్రత్యేక మైంది. చిత్తూరు జిల్లాలో కౌండిన్య అభయారణ్యం ప్రాంతంలో ఏనుగుల దాడుల గురించి ఇప్పటికే, చాలా కథలు రాసిన పలమనేరు బాలాజి ఏనుగుల నేపథ్యంలోని ఒక ఎరుకల స్త్రీ రైతు పడే బాధ గురించి రాసిన కథ ప్రత్యేకమైనది. 'ఏనుగుల రాజ్యంలో...' కథలో కట్టెలమా కథ చివర్లో చెప్పే మాటలు ఎరుకల జీవితాల్లోని దైన్యాన్ని, ధైర్యాన్ని చెబు తాయి. ఊర్లో ఉండకూడదు అంటారు. పొలాల్లోకి దిగకూడదు అంటారు. చనిపోతే ఊర్లో పూడ్చ డానికీ కుదరదు అంటారు. అలాంట ప్పుడు ఎరుకల వాళ్లు ఎక్కడ బతకాలి, ఎక్కడ చావాలి? అని ఆమె ప్రశ్నిస్తుంది. **'ఈ భూమ్మీద బతికేదానికీ మా కులం అడ్డమే. సస్తే భూమి లోపల మన్నులో మన్నుగా కలిపేదానికీ మా కులం అడ్డ మేనా? అలా బతక్కుండా ఇలా సావకుండా ఎరిక లోల్లం ఇంక ఏం కావల్లంటారు సామీ? ఏం చేయమంటారు దొరా?'** అని వారి దయనీయ స్థితి కథ ఎరుక పరుస్తుంది.

పెత్తందారి కులాల ఆర్థిక లైంగిక దౌర్జ న్యానికి ఎదురు నిలిచిన పాత్ర నీలమ్మ. "వెదుర్లు" కథలో నీలమ్మ తన పొలానికి సాగునీరు అరువు తెచ్చుకొని నాయుడు ఊడిగం నుంచి తప్పించుకొని వడ్డీకి దుడ్లు తెచ్చి పొలంలో సేద్యం చేసుకుంటూ గౌరవంగా బతకాలనుకుంటుంది. తమ పొలంలో టమోటా పంట చేతికి అందే సమయంలో ఏనుగులు వచ్చి తొక్కేస్తాయి. **'ఇదంతా మా ఖర్మ. ఆ దేవుడికే మా మీద దయలేదు. వడ్డీకి దుడ్లు తెచ్చి సేద్యంచేస్తాందా. బిడ్డల్ని సాగినట్లు సాకినాం. ఈ దినంతో మాకూ భూమి తల్లికీ రుణం తగ్గి పోయింది. కన్నగసాట్లు పడి పంట చేసినాం. మా కడుపులో బాధ ఎవరికని చెప్పుకునేది తల్లో. మా బాధలెప్పుడు తీరుతాయి తంద్రో..'** అంటూ నీలమ్మ శోకాలు పెడుతుంది. అక్కడ యుద్ధం జరిగినట్లు ఉంది. మృత కళేబరాల్లా పడి ఉన్నాయి మొక్కలు. సైనికుల దండయాత్ర జరిగినట్టు పొలమంతా నానా బీభత్సంగా కనిపిస్తుంది. టమోటా మొక్కలు చితికిపోయి, నలిగిపోయి ఉన్నాయి. ఎకరా పొలంలో ఎక్కడా ఒక్క మొక్క బతకలేదు. ఒక్క టమోటా కూడా మిగల్లేదు. ఇదంతా గమనించిన నీలమ్మ చుట్టుపక్కల పొలాలన్నీ బాగానే ఉన్నాయి కానీ, ఒక్క తమ పొలం లోనే ఎందుకు ఇలా అయ్యింది అని ఆలోచిస్తుంది. ఇది ఏనుగుల దాడి కాదు దానికి కారణం నాయుడు అని ఇట్టే పసిగడు తుంది. నాయుడికి ఎదురుతిరిగి నీలమ్మ వ్యవసాయం చేసినందుకు పర్యవ సానంగా పంటనంతటినీ కోల్పోతుంది.

> ఒక తరం మరొక తరాన్ని తయారు చేసుకునే క్రమం గురించి, పదిమంది కలిసి కాలనీని అభివృద్ధి చేసుకునే క్రమం గురించి, వ్యక్తి సామాజిక కార్యకర్తగా మారే సందర్భం గురించి, ఇప్పటికీ ఎదుర్కొంటున్న వివక్షతల నుండి బయటపడే మానసిక యుద్ధాల గురించి, సాటి మనుషుల గురించిన మనుషుల బాధ్యతల గురించి, ఆత్మగౌరవ పోరాటం గురించి ఈ కథలు సున్నితంగా ఎన్నో విషయాలను చెబుతాయి.

"కబాబ్ కపాలి" కథలో వంట మాస్టర్ కపాలి అస్తిత్వానికి, ఆత్మ గౌరవానికి ప్రతీకగా కనిపిస్తాడు. నేటి సమాజంలో కులం పేరు చెప్పుకోవడా నికి సిగ్గుపడే వారికి కపాలి ఒక ఆత్మగౌరవం కలిగిన వ్యక్తిగా కనిపి స్తాడు. తన కులం పేరు చెప్పుకోవడా నికి ఏమాత్రం సంకోచించకుండా తాను ఎరుకల వాడినని ధైర్యంగా



ఇరగ రెడ్డిశేఖర్
8142591227

ప్రకటి స్తాడు. కపాలి తాతది బాతులు వ్యాపారం. తండ్రిది పందుల వ్యాపారం. కబాలి ఆ రెండు వృత్తులు చెయ్యకుండా వంట మాస్టర్‌గా మంచి గుర్తింపు పొందుతాడు. ఏ కార్యక్రమం జరిగినా కపాలి వంట ఉండవలసిందే అన్నంతగా పేరు సంపాదిస్తాడు. **'నేనూ ఖాయంగా నిజమే చెప్తా. ఎరికిలోడనే చెప్తా. చెప్తే ఏమి పోతాది అన్నా'** అని ఆత్మగౌరవానికి ప్రతీకగా కపాలి ఈ కథలో కనిపిస్తాడు.

"గురి" కథలో మంజుల, మునిరాజు భార్య భర్తలు. వీరికి రెండు ఎకరాల పొలం ఉంది. తమ పొలం చుట్టూ బోర్లు ఎక్కువై గుండుబావిలో నీళ్లు అడుగంటి పోతాయి. చెరుకు తోట మొత్తం కండ్ల ముందరే ఎండిపోయింది. ఈ విధంగా జరగడంతో మునిరాజు ఎప్పుడూ అలవాటు లేని తాగుడుకు బానిసగా మారిపోతాడు. గుండుబావి ఎండిపోయాక సేద్యం కుంటుపడుతుంది. ఒకప్పుడు రెండు ఎకరాల పొలం లో బంగారం పండినచోట ఇప్పుడు పిచ్చి మొక్కలు పెరుగు తున్నాయి. బావిలో నీళ్ల అడిగింటి పోయేదాకా ఎరుకల మునిరాజు అంటే ఎస్టీ కాలనీలో పెద్ద మనిషి. ఇప్పుడు బావిలో నీళ్ళు లేకపోవడంతో చేతిలో పనిలేక సేద్యం లేక దిక్కుతోచని పరిస్థితికి చేరింది. జీవ నోపాధి కోల్పోయి దిక్కుతోచని స్థితి మునిరాజుది. కానీ మంజుల ధైర్యంగా కోళ్లను పెంచసాగింది.

ఇంకా ఈ వ్యాసంలో ప్రస్తావించని కథలెన్నో ఏకలవ్య కాలనీ కథా సంపుటిలో ఉన్నాయి. ఆసక్తిగా చదివించే ఈ పుస్తకం అన్ని ప్రధాన కేంద్రాల్లో లభ్యమవుతుంది. గిరిజన కులాలకు చెందిన వారి నుంచి వచ్చిన సాహిత్యం చాలా తక్కువ. అయితే ఎరుకల కులానికి చెందిన రచయిత నుండి వచ్చిన తొలి కథా సంపుటిగా ఏకలవ్య కాలనీ తెలుగు సాహిత్య చరిత్రలో ఒక ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉంటుంది.

ఒక తరం మరొక తరాన్ని తయారు చేసుకునే క్రమం గురించి, పదిమంది కలిసి కాలనీని అభివృద్ధి చేసుకునే క్రమం గురించి, వ్యక్తి సామాజిక కార్యకర్తగా మారే సందర్భం గురించి, ఇప్పటికీ ఎదుర్కొంటున్న వివక్షతల నుండి బయట పడే మానసిక యుద్ధాల గురించి, సాటి మనుషుల గురిం చిన మనుషుల బాధ్యతల గురించి, ఆత్మగౌరవ పోరాటం గురించి ఈ కథలు సున్నితంగా ఎన్నో విషయాలను చెబుతాయి. అసమానత, వివక్షతల పట్ల రచయిత వ్యక్తపరిచిన ధర్మాగ్రహం, హెచ్చరికలు ఎరుకల తెగలో ఇంకా రావాల్సిన అస్తిత్వ చైతన్యం ఆవశ్యకతను చెబుతాయి.

ఆటలే దాడి చేస్తే !?

చిన్నప్పుడు తుపాకీ, యుద్ధ విమానాలు,
బాంబులంటూ ఆటలాడుకున్నాను
పోలీసు, మిలట్రీ వాడిలా నటిస్తూ నాన్నను
ఏమార్చి గోడ చాటు దాగి భయపెట్టేవాణ్ణి
భయాన్ని నటిస్తూ నాన్న, ధైర్యాన్ని ప్రకటిస్తూ నేను
మా ఇద్దరి మధ్య యుద్ధం ఆటకు అమాయకమైన
అమ్మ ముసిముసి నవ్వులే ప్రేక్షకులయ్యేవి
ఇప్పుడు -
కళ్లెదుటే నిజమైన యుద్ధవిమానాలు
గగన విహారం చేస్తూ దాడులు చేస్తున్నాయి
శత్రు సైనికుల చేతుల్లోని తుపాకులు బెదిరిస్తున్నాయి
నాన్న నిజమైన బాంబు దాడిలో ప్రాణాలు కోల్పోయాడు
ఆటలో నాన్నను భయపెట్టడానికి నాన్న లేడు
చాటు వెళ్ళడానికి ఇంటి గోడలు కూలిపోయాయి
అమ్మ నవ్వులు మాయమయ్యి
కన్నీళ్లు ప్రేక్షకులుగా మిగిలిపోయాయి
ఆకాశమంత ధైర్యాన్నిచ్చే నాన్న
చిటికెన వేలును యుద్ధం మింగేసింది
కొండంత మనిషి తెల్లటి కఫన్ గుడ్డలో మూటలా పడి వుంటే
కూలిన కప్పులకింద, గుట్టలుగా పడివున్న శిథిలాల మధ్య
ఇక ఏ జ్ఞాపకాలను వెతుక్కోను!
దాగుడుమూతలాటలో శాశ్వతంగా కనబడని
నాన్నను ఎక్కడని వెతకను !
జీవం లేని కళ్ళతో, కూలిన ఇంటిగోడల శిథిలాల్లో
నాన్నను, చెల్లిని వెతుక్కుంటూ..
అమ్మ!
'గాజా' నేలపై రేపటి భవిష్యత్తు మాంసపు ముద్దలుగా
రక్తపు మడుగులో కాగితప్పడవలై తేలుతూ వుంటే..
ఇక ఆటలంటే సరదాలకు మారుగా భయం మేఘాలు కమ్మేసాయి
పాలస్తీనా, పాలస్తీనా.. ఇంతవరకు నీ మట్టిలో ఎదిగిన
చెట్లగాలి పీల్చి ఆటలాడుకున్నాను
ఇక నీ మట్టి పొరలను కఫన్‌గా కప్పుకొని సేద తీరుతాను
ఆట పూర్తి కాకుండానే, నేను అలసిపోక ముందే
ఆట బొమ్మలు లేని నా ఖాళీ పిడికిలితో సమాధిలోకి వెళ్ళిపోతాను
ఇప్పుడు గోడచాటు అక్కర లేదు, నటనలు అక్కరలేదు
కడుపులో దాచుకునే అమ్మ కడుపుకోతలతో కూలిపోయింది
అమ్మ లెక్కకందని గాయాలతో ఏ ఆస్పత్రిలోనో..
అమ్మ కళ్లలో అన్ని లోకాలు నా కోసం తహతహలాడేవి
ఇప్పుడు ఏ ఒక్కరూ నా వైపు కన్నెత్తి చూడటంలేదు
అనాథగా... ఒంటరిగా మిగిలాను...
పాలస్తీనా -
ఆటలోని కుట్రలు తెలియని పసి కూనలం
నీ మట్టిలో చిన్నప్పుడు పూల మొక్కల విత్తనాలను నాటాను
ఇప్పుడు నా చిట్టి చెల్లిని నాటుతున్నాను
రేపటి కాలంలో ఈ మట్టిలోనే
అందమైన పూల మొక్కలా ఎదగాలని..
ఈ నేలను పరిమళింపజేయాలని ...

- డా. రూప్ కుమార్ డబ్బీకార్, 9177857389

తునికాకు సేకరణ పనులను చేపట్టాలి



తక్షణమే టెండర్లు పూర్తి చేయాలి : సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తునికాకు సేకరణ పనులను చేపట్టి, తక్షణమే టెండర్లు పూర్తి చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆదివారం ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ ఒక ప్రకటన విడుదల చేశారు. గిరిజనులు, గిరిజనేతర పేదలకు ఉపాధిని కల్పిస్తున్న తునికాకు సేకరణ పనులను ప్రతి ఏడాది జనవరి నాటికే టెండర్ల ప్రక్రియను అటవీశాఖ పూర్తిచేస్తుందని గుర్తు చేశారు. ఈ ఏడాది ఎందుకు తాత్సారం చేసిందని ప్రశ్నించారు. టెండర్ల పనులు పూర్తికానందున ఆదివాసీలు ఆందోళనలో ఉన్నారని తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం టెండర్ల ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 14 జిల్లాల్లో తునికాకు సేకరణను అటవీశాఖ చేపడుతుందని తెలిపారు. దాదాపు 10లక్షల మంది దీనిపై ఆధారపడి లబ్దిపొందుతున్నారని వివరించారు. లోడింగ్, అన్‌లోడింగ్ తదితర పనులతో పరోక్షంగా వేలాది మందికి ఉపాధి లభిస్తున్నదని తెలిపారు. ప్రతి ఏటా టెండర్ల ప్రక్రియ పూర్తి చేసిన తర్వాత ఫిబ్రవరిలో ఫ్రూనింగ్ చేస్తారని పేర్కొన్నారు. ఫలితంగా ఎక్కువగా దిగుబడి వస్తుందని తెలిపారు. కానీ ఈ పని సకాలంలో జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అటవీశాఖ స్పందించటంలో నిర్లక్ష్యముందని విమర్శించారు. ఈ సీజన్ ద్వారా వచ్చే ఆదాయంలో గిరిజనులు అనేక ఆర్థిక కార్యకలాపాలను, శుభకార్యాలను నిర్ణయించుకుంటారని తెలిపారు. జాప్యం జరుగుతున్నందువల్ల గిరిజనులు ఆందోళన చెందుతున్నారనీ, ఏజెన్సీ ప్రాంతాల్లో తునికాకు దొరికే ఏరియాల్లో కార్మికులు, గిరిజనులు ఉపాధి కోల్పోకుండా తక్షణమే చర్యలు చేపట్టాలని కోరారు. టెండర్లు నిర్వహించకపోతే అటవీశాఖ ద్వారానైనా సేకరించటానికి తగిన ఆదేశాలివ్వాలని జాన్‌వెస్లీ డిమాండ్ చేశారు.

కరేబియన్ సముద్రంలో భారీ భూకంపం

రిక్టర్‌స్కేల్‌పై తీవ్రత 7.6గా నమోదు

హోండురాస్ : కరేబియన్ సముద్రంలో భారీ భూకంపం సంభవించింది. హోండురస్‌కు ఉత్తరాన రిక్టర్‌స్కేల్‌పై తీవ్రత 7.6గా నమోదైంది. కొలంబియా, కోస్టారికా, నికరగువా, క్యూబా దేశాలపై దీని ప్రభావం కనిపించింది. అమెరికాకు చెందిన జియోలాజికల్ సర్వే సంస్థ సునామీ హెచ్చరికలు జారీ చేసింది. అమెరికా ప్రధాన భూభాగంపై దీని ప్రభావం ఉండదని పేర్కొన్నది. క్యూబా తీరంలోని కొన్ని ప్రాంతాల్లో 1-3 మీటర్ల ఎత్తు వరకు అలలు ఎగిసిపడే అవకాశం ఉందని అమెరికా నేషనల్ ఓషియానిక్ అండ్ అట్మాస్మియరిక్ అడ్మినిస్ట్రేషన్ తెలిపింది.

చిలుకూరు బాలాజీ దేవాలయం అర్చకులు

సీఎస్ రంగరాజన్‌పై దాడి

రామరాజ్యం పేరుతో 20 మంది దాడి

ఆలస్యంగా వెలుగులోకి ఘటన



నవతెలంగాణ-మొయినాబాద్

రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకులు సీఎస్ రంగరాజన్‌పై రామరాజ్యం పేరుతో 20 మంది దాడి చేశారు. ఈ ఘటన ఆదివారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సీఎస్ రంగరాజన్ చిలుకూరు బాలాజీ దేవాలయం అర్చకునిగా పనిచేస్తున్నాడు. తాను ఇంట్లో ఉన్న సమయంలో రామరాజ్యం పేరుతో 20 మంది వచ్చారు. ఇటీవల ఆలయంలో జరిగిన ఓ ఘటనపై వారు రంగరాజన్‌తో గొడవకు దిగారు. దేవాలయానికి చెందిన గోవును ఇతర మతస్తులకు ఇవ్వడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆలయ బాధ్యతలు తమకు అప్పగించి రామరాజ్యంలో చేరాలని డిమాండ్ చేశారు. దాంతో అర్చకునికి, వచ్చిన వారికి మధ్య వాగ్వివాదం జరిగింది. ఈ క్రమంలో అర్చకునిపై దాడికి దిగారు. ఈ ఘటనపై రంగరాజన్ తండ్రి సౌదర్య రాజన్ పోలీసు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. రంగరాజన్ మొయినాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దాంతో ఘటన వెలుగులోకి వచ్చింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు విచారణ చేపట్టారు. సీసీ కెమెరాల ఆధారంగా ఆంధ్రప్రదేశ్‌కు చెందిన రామరాజ్యం సంస్థ వ్యవస్థాపకులు వీరరాఘవరెడ్డిని అదుపులోకి తీసుకున్నారు. పూర్తి విచారణ అనంతరం వివరాలు వెల్లడిస్తామని సీఐ తెలిపారు. ఈ ఘటనపై స్పందించడానికి అర్చకులు సీఎస్ రంగరాజన్ నిరాకరించారు. అయితే అర్చకునిపై దాడి చేసినప్పుడు తీసిన వీడియోలు సోషల్ మీడియాలో రామరాజ్యం పేరుతో వైరల్ అవుతున్నాయి.

పన్నుల ప్రకారం నిధులు అడగడం తగదు

తెలంగాణ వంటి రాష్ట్రాలు డిమాండ్ చేయటం దురదృష్టకరం : కేంద్ర మంత్రి పీయూశ్ గోయల్

ముంబయి : పన్నులు చెల్లించిన దామాషా ప్రకారం కేంద్ర నిధులు కావాలని కొన్ని రాష్ట్రాలు, కొందరు నేతలు డిమాండ్ చేయడం అల్పమైన ఆలోచన, దురదృష్టకరమని కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పీయూశ్ గోయల్ అన్నారు. ముంబయిలో ఏబీవీపీ ఆధ్వర్యంలో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. దేశం వృద్ధి చెందాలంటే ఈశాన్య రాష్ట్రాలతో పాటు బీహార్, పశ్చిమ బెంగాల్, ఒడిశా, జార్ఖండ్ కూడా కచ్చితంగా అభివృద్ధి చెందాలనేది ప్రధాని మోడీ ఆలోచన అని చెప్పారు."తెలంగాణ, కర్నాటక, తమిళనాడు వంటి రాష్ట్రాలు పన్నుల ప్రాతిపదికన నిధులు అడుగుతున్నాయి. కానీ మహారాష్ట్రలో గతంలో అధికారంలో ఉన్నవారు కేంద్రానికి చెల్లించిన పన్నుల సొమ్ము మొత్తం కేంద్ర నిధుల కింద తిరిగి రాష్ట్రాలకు రావాలని అడుగుతుంటారు. ఇంతకంటే అల్పమైన ఆలోచన మరొకటి ఉండదు. ఇంతకంటే దురదృష్టకరం ఇంకోటి ఉండదు" అని ఆయన వ్యాఖ్యానించారు.

యూజీసీని కీలుబొమ్మలా ఆడిస్తున్న కేంద్రం



ప్రొఫెసర్ హరగోపాల్

వర్సిటీల ప్రమాణాల్ని దిగజార్చే నిర్ణయాలు : ఓయూ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కాశీం

ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో జాతీయ సదస్సు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) చట్టబద్ధమైన స్వతంత్ర సంస్థ అనీ, దాన్ని కేంద్రం తన సొంత ఎజెండా అమలుపరిచేందుకు కీలు బొమ్మలా ఆడిస్తున్నది. వర్సిటీల ప్రమాణాల్ని దిగజార్చే నిర్ణయాలు చేస్తుందనీ, ఇది ప్రజాస్వామ్యానికి పెను ప్రమాదం. యూనివర్సిటీల స్వయం ప్రతిపత్తిని నిర్వీర్యం చేస్తూ తీసుకువచ్చిన యూజీసీ నూతన మార్గదర్శకాలను వెంటనే ఉపసంహరించుకోవాలని ప్రొఫెసర్ హరగోపాల్, ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కాశీం డిమాండ్ చేశారు. ఆదివారం హైదరాబాద్ బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి అధ్యక్షతన 'యూజీసీ 2025 నిబంధనలు-విశ్వవిద్యాలయాల స్వయం ప్రతిపత్తిపై దాడి' అనే అంశంపై జరిగిన జాతీయ సదస్సులో వారు మాట్లాడారు.

ఈ సందర్భంగా ప్రొఫెసర్ హరగోపాల్ మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం ప్రజాస్వామ్య వ్యవస్థను దెబ్బతీసే విధంగా పాలన సాగిస్తోందని ఆగ్రహం వ్యక్తంచేశారు. విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేయాలని సంస్కరణల పేరుతో కుట్రలు చేస్తూ విద్య కాషాయికరణకు పూనుకున్నారని ఆరోపించారు. యుజీసీ 2025 సవరించిన నియమాలు వైస్ ఛాన్సలర్ల ఎంపికలో రాష్ట్ర గవర్నర్లకు ఎక్కువ అధికారాన్ని ఇస్తున్నదనీ, ఇది అత్యంత ప్రమాదకరమని తెలిపారు.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షులు విరాజ్ దేవాంగ్, జాతీయ ప్రధాన కార్యదర్శి దినేష్ సిరంగరాజ్, ఏఐఎస్ఎఫ్ జాతీయ మాజీ అధ్యక్షులు రామకష్ణ పాండ, జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస్ రావు, ఏఐఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు ఎస్.ఎ.స్టాలిన్ మాట్లాడుతూ యూజీసీ ముసాయిదా ప్రతిపాదనలు ఉన్నత విద్యలో పూర్తిస్థాయి కార్పొరేట్ సంస్కృతిని చొప్పిస్తుందని విమర్శించారు. భారతదేశంలో విశ్వవిద్యాలయాల సైద్ధాంతిక నియంత్రణ కార్పొరేట్ శక్తులు లాభదయాక సాధనగా, హిందుత్వ ప్రచార సాధనలాగా మారకుండా ఉద్యమించాల్సిన అవసరం ఉందని తెలిపారు. యూజీసీ ముసాయిదా మార్గదర్శకాలు వ్యతిరేకంగా ఉద్యమించడానికి విద్యార్థులు సమయత్తం కావాలని వారు పిలుపునిచ్చారు. ఈ సదస్సులో ఏఐఎస్ఎఫ్ జాతీయ ఆఫీస్ బేరర్స్ ఎన్.ఎ.స్టాలిన్, సంఘమిత్ర జెనా, కే.శివారెడ్డి, కబీర్, హమీమ్ హంజా, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్టా లక్ష్మణ్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అణుశక్తిని బలోపేతం చేయండి

ఉత్తరకొరియా అధ్యక్షుడు కిమ్ ఆదేశాలు




ప్యాంగ్‌యాంగ్ : అణ్వాయుధాల తయారీని బలోపేతం చేయాలని ఉత్తరకొరియా అధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్ తన అధికారులను ఆదేశించినట్టు తెలుస్తోంది. కిమ్ ఇలాంటి ఆదేశాలను గతంలో అనేకసార్లు చేశారు. అయితే, జపాన్ ప్రధాని ఇషిబా, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ల మధ్య తాజాగా ద్వైపాక్షిక భేటీ జరిగిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే ఆదేశాలు జారీ చేసినట్టు తెలుస్తోంది. శనివారం కొరియన్ పీపుల్స్ ఆర్మీ 77వ వ్యవస్థాపక దినోత్సవంలో కిమ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ "న్యూక్లియర్ ఫోర్స్ సహా ప్రత్యర్థులను భయపెట్టే అన్ని రకాల ప్లాన్లను బలోపేతం చేయాలి. అత్యాధునిక అణ్వాయుధాల అభివృద్ధికి పూర్తిస్థాయిలో కట్టుబడి ఉన్నాం" అని కిమ్ తెలిపారు. ఈ సందర్భంగా రష్యాకు తన మద్దతును పునరుద్ఘాటించారు. మాస్కో ప్రజలు, దళాలు వారి దేశ సార్వభౌమాధికారం, భద్రత, ప్రాదేశికతను కాపాడుకునేందుకు కృషి చేస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. గతంలో ట్రంప్ అధికారంలో ఉన్న సమయంలో కిమ్ విషయంలో కొన్ని సందర్భాల్లో కఠినంగా ఉన్నా.. మరికొన్నిసార్లు చూసీచూడనట్టు వ్యవహరించారు. 2019లో వియత్నాంలో జరిగిన భేటీలో అణ్వాయుధాలు వదిలేసే విషయంలో ఉత్తర కొరియా వెనక్కి తగ్గలేదు. దీంతో నాటి చర్చలు విఫలమయ్యాయి.

బైడెన్ అధికారంలోకి వచ్చాక ఇరు దేశాల మధ్య దూరం మరింత పెరిగింది. మరోవైపు.. ఇటీవల దక్షిణ కొరియా, జపాన్‌లతో ప్యాంగ్‌యాంగ్ సంబంధాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. గతేడాది ఉత్తర కొరియా వరుసగా క్షిపణి పరీక్షలు నిర్వహించింది. దక్షిణ కొరియా, అమెరికా నుంచి తమకు ముప్పు పొంచి ఉందని ప్యాంగ్‌యాంగ్ ఆరోపించిన సంగతి తెలిసిందే. తమపై దాడికి పాల్పడితే ఎదుర్కోవడానికి అణ్వాయుధాలు సిద్ధంగా ఉన్నాయని హెచ్చరించింది.

సన్నపు వడ్ల బోనస్ వెంటనే చెల్లించాలి

షరతులు లేకుండా పండిన కందులను కొనుగోలు చేయాలి



సన్ ఫ్లవర్ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి
బీఆర్ఎస్‌ది జగమంత పాలన.. కాంగ్రెస్‌ది సగమంత పాలన
ఎన్నికల ముందు హామీల కోతలు.. ఎన్నికల తర్వాత వాగ్దానాల అమలులో కోతలు : మాజీమంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు

నవతెలంగాణ-సిద్దిపేట

48 గంటల్లో కొనుగోలు చేసిన వడ్లకు డబ్బులు ఇస్తున్నామని బోగస్ మాటలు మాట్లాడుతున్న మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి.. చేతలు మాత్రం చేదుగా ఉన్నాయని, రాష్ట్రవ్యాప్తంగా సన్నపు వడ్ల కొనుగోలుకు రావలసిన రూ 432 కోట్ల బోనస్‌ను వెంటనే రైతుల అకౌంట్‌లో జమ చేయాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు డిమాండ్ చేశారు. సిద్దిపేట పట్టణంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బోనస్ డబ్బులు చెల్లించాలని, ఇతర సమస్యలపై సీఎం రేవంత్ రెడ్డికి లేఖ రాసినట్టు తెలిపారు. అన్ని పంటలకు బోనస్ అన్న మాట బోగస్ అయిందని, సన్న వడ్లకు బోనస్ బోగస్, రైతు భరోసా బోగస్, పంటల బీమా బోగస్ అని అన్నారు. ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఉత్తర కుమారుని మాటలు మాట్లాడుతున్నారని, రైతులకు క్షమాపణ చెప్పాలని, పాలాభిషేకాలు ఎందుకని ప్రశ్నించారు. గట్ల మల్యాలలో రైతులు ఆదివారం ఉదయం తనను కలిసి బోనస్ డబ్బులు పడలేదని చెప్పడంతో తన నియోజకవర్గంలోనే కాదు, రాష్ట్రవ్యాప్తంగా సన్నపు వడ్లకు బోనస్ పడలేదన్న విషయం తెలిసిందని తెలిపారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులు గ్రామాల్లోకి వెళ్తే రైతులు, ప్రజలే అభిషేకాలు చేస్తారని ఎద్దేవా చేశారు.

అలాగే, రైతులు పండించిన కందులను ఎలాంటి షరతులు లేకుండా కొనుగోలు చేయడానికి సీఎం అనుమతివ్వాలని కోరారు. మంత్రి పొన్నం ప్రభాకర్ సిద్దిపేటలో కందుల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారని, కానీ ప్రభుత్వం ఎకరాకు మూడు క్వింటాలు మాత్రమే కొనుగోలు చేస్తానని చెప్పడం రైతులను ఇబ్బందులకు గురి చేయడమేనన్నారు. ఎకరాకు 6 నుంచి 10 క్వింటాళ్ల వరకు కందులు పండుతాయన్నారు. కాంగ్రెస్ తన మేనిఫెస్టోలో కందులకు రూ 400 బోనస్ అని చెప్పిందని, మద్దతు ధర రూ 7500 ఉందని, బోనస్‌తో కలుపుకొని రూ 7900కి కందులను కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ అధికారులు రైతుల పంటలను ఆన్‌లైన్ పొందుపరచకపోవడంతో కొంతమందివి మిస్ అయ్యాయని తెలిపారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్వయంగా రైతు అని, ఈ విషయంపై ఆయన స్పందన లేదని ఆరోపించారు. సన్ ఫ్లవర్ కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ప్రారంభించకపోవడంతో రైతులు తక్కువ ధరకే బయట అమ్ముకుంటున్నారని, వెంటనే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని కోరారు.

బీఆర్ఎస్‌ది జగమంత..కాంగ్రెస్‌ది సగమంత

బీఆర్ఎస్‌ది జగమంత పాలన అయితే.. కాంగ్రెస్‌ది సగమంత పాలన అని హరీశ్‌రావు అన్నారు. కాంగ్రెస్ తాను తవ్వుకున్న గ్యారంటీల గోతిలో తానే సమాధి అవుతుందని తెలిపారు. ఎన్నికల ముందు అనేక వాగ్దానాలు చేసి, కోతలు కోసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. ఇప్పుడు రైతు బంధు ఇవ్వడంలో కోతలు, రెండవ దశ గొర్రెల పంపిణీలో కోతలు, మత్స్యకారులకు చేపల పంపిణీలో కోతలు, కందుల కొనుగోళ్లలో కోతలు, బోనస్ కోతలు అమలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సిరిసిల్లకు చెందిన రైతు కనకవ్వకు 31 గుంటల భూమి ఉంటే రైతుబంధు రూ 4650 రావాల్సి ఉండగా రూ 1650 మాత్రమే పడిందని అన్నారు. 6 గ్యారంటీలు అని చెప్పి అర గ్యారెంటీలు అమలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, నాయకులు రాజనర్సు, వేణుగోపాల్ రెడ్డి, సంపత్ రెడ్డి, సుందర్, రవీందర్, గుండు భూపేష్ తదితరులు పాల్గొన్నారు.

బీజాపూర్ ఎన్‌కౌంటర్ దుర్మార్గం

- సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన ఎన్‌కౌంటర్ దుర్మార్గమైందని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ రాష్ట్ర కమిటీ విమర్శించింది. ఈ మేరకు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. అక్కడ నరమేధం యదేచ్ఛగా సాగుతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివారం బీజాపూర్ ప్రాంతంలో జరిగిన ఘటనలో 31 మంది మావోయిస్టులు చనిపోయారనీ, ఇద్దరు జవాన్లు కూడా చనిపోయారని బస్తర్ రేంజ్ పోలీస్ అధికారులు ప్రకటించారని తెలిపారు. మృతుల సంఖ్య ఇంకా పెరగొచ్చని పోలీసు అధికారులు తెలిపినట్టు పేర్కొన్నారు. అందులో మావోయిస్టులు ఎందరో, ఆదివాసీ జనాలు ఎందరో వివరాలు ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఆపరేషన్ కగార్ పేరుతో విదేశీ శత్రువుల మీద యుద్ధం ప్రకటించినట్టుగా ప్రధాని మోడీ, కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ప్రభుత్వం బస్తర్ మీద, మావోయిస్టు ఉద్యమం మీద ప్రకటించటమేంటని ప్రశ్నించారు. 70 వేలమంది రకరకాల పారా మిలటరీ బలగాలతో, స్పెషల్ ఆపరేషన్ టీంతో అడవిని జల్లెడ పడుతున్నదనీ, ఆదివాసీ గిరిజన గ్రామాలను తగులబెడుతున్నదనీ, కోవర్టులను, ఆధునిక టెక్నాలజీనీ వాడుకుని విదేశీ భూభాగాన్ని ఆక్రమించుకున్నట్టు అబూజ్‌మడ్‌నీ ఆక్రమిస్తున్నదని తెలిపారు. నక్సలైట్ ఉద్యమం సమస్యను సాంఘిక, ఆర్థిక , రాజకీయ సమస్యగా కాకుండా అంతర్గత భద్రతా ప్రమాదంగా చిత్రించటం దుర్మార్గమన్నారు. మావోయిస్ట్ పార్టీ కూడా తాము యుద్ధం చేస్తున్నామనే, తమ భూభాగంలో విముక్తి ప్రాంతం ఏర్పడిందనే అతివాద అవగాహన నుంచి బయటపడాలని విజ్ఞప్తి చేశారు. ఆదివాసీ ప్రజల కోసం, వారి హక్కుల కోసం ప్రజాస్వామిక, ప్రజా ఉద్యమాలకు పూనుకోవాలని కోరారు.

పీఆర్‌టీయూటీఎస్ అధికారిక అభ్యర్థులకు ఆరు సంఘాల మద్దతు



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

పీఆర్‌టీయూ టీఎస్ అధికారిక అభ్యర్థులకు ఆరు సంఘాలు మద్దతు తెలిపాయి. వరంగల్, నల్లగొండ, ఖమ్మం ఉపాధ్యాయ శాసన మండలి నియోజక వర్గ పీఆర్‌టీయూ టీఎస్ అభ్యర్థి పింగిలి శ్రీపాల్‌రెడ్డి, కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ ఉపాధ్యాయ శాసన మండలి అభ్యర్థి వంగ మహేందర్‌రెడ్డి గెలుపును కాంక్షించాయి. ఈ మేరకు ఆదివారం పీఆర్‌టీయూటీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ స్టేట్ గెజిటెడ్ హెడ్‌మాస్టర్స్ అసోసియేషన్, రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ తెలంగాణ, ఫిజికల్ ఎడ్యూకేషన్ టీచర్స్ అసోసియేషన్ తెలంగాణ స్టేట్, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్స్ అసోసియేషన్ తెలంగాణ, ఉర్దూటీచర్స్ అసోసియేషన్ తెలంగాణ కేజీబీవీ ఫిజకల్ టీచర్స్ అసోసియేషన్ పీఆర్‌టీయూ టీఎస్‌కు మద్దతుగా లేఖలు సమర్పించాయి. పీఆర్‌టీయూటీఎస్ అభ్యర్థులు పింగిలి శ్రీపాల్‌రెడ్డి, వంగ మహేందర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బి మోహన్‌రెడ్డి సమక్షంలో ఆ ఆరుసంఘాల బాధ్యులు రాజా గంగారెడ్డి, తుకారం, తిరుమల కాంతి కృష్ణ, రాఘవరెడ్డి, కృష్ణమూర్తి, విజయసాగర్, నాగరాజు,ఖాతాకుత్బుద్దీన్, షకీల్‌అహ్మద్, గాంధారి, అనిత, కరుణ మద్దతు లేఖలను అందజేశారు.

14 ఎకరాల చెరకు తోట దగ్ధం

- దాదాపు రూ.8 లక్షల నష్టం
- సంగారెడ్డి జిల్లా పెద్దారెడ్డిపేటలో ఘటన



నవతెలంగాణ-పుల్కల్

చేతికొచ్చిన చెరకు పంటలో ఒక్కసారిగా మంటలు చెలరేగి.. పంట మొత్తం దగ్ధమైంది. ఓ పక్క సోమవారం నుంచి పంట కోత చేపట్టాలని కూలీల వద్దకు రైతు వెళ్లగా.. మరోపక్క పంటలో మంటలు చెలరేగి పూర్తిగా దగ్ధమయ్యింది. దాంతో ఆ రైతు కన్నీటిపర్యంతమయ్యాడు. ఈ ఘటన సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండల పరిధిలోని పెద్దారెడ్డిపేట గ్రామంలో ఆదివారం జరిగింది. బాధిత రైతు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన కుమ్మరి లింగయ్య ముద్దాయిపేట గ్రామ శివారులోని తన 14 ఎకరాల సొంత భూమిలో చెరకు పంటను సాగు చేశాడు. పంట కోతకు వచ్చినా.. లేబర్ కొరత కారణంగా ఆలస్యమైంది.

అయితే నేటి నుంచి పంటను కోయడానికి లేబర్‌తో ఒప్పందం చేసుకుని ఎడుపాయల వనదుర్గ మాత దర్శనానికి ఆదివారం వెళ్లాడు. కాగా అంతలోనే చెరకు పంటలో మంటలు చెలరేగాయి. ఈ విషయం తెలియగానే జోగిపేట ఫైర్ స్టేషన్‌కు బాధిత రైతు సమాచారం అందించాడు. ఫైర్ ఇంజన్ సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేయడానికి ప్రయత్నాలు చేసినా అదుపు కాలేదు. దాంతో దాదాపు రూ.8 లక్షల నష్టం వాటిల్లిందని రైతు లింగయ్య వాపోయాడు. ప్రభుత్వం తనను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశాడు.

పేకాట స్థావరాలపై పోలీసుల దాడి

- రూ.4లక్షల పైగా నగదు, కారు, బుల్లెట్ బండి, 15 మొబైళ్లు స్వాధీనం
- 16 మందిపై కేసు నమోదు
- సంగారెడ్డి జిల్లా మర్వెల్లి గ్రామ శివారులో ఘటన



నవతెలంగాణ-వట్‌పల్లి

పేకాట స్థావరాలపై పోలీసులు దాడి జరిపి రూ.4లక్షల పైగా నగదును స్వాధీనం చేసుకొని 16 మందిపై కేసు నమోదు చేసిన ఘటన సంగారెడ్డి జిల్లా వట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని మర్వెల్లి గ్రామ శివారులో శనివారం రాత్రి జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరువు కేంద్రంగా ఆర్గనైజింగ్ టీమ్ అడ్వైజర్ ఆధ్వర్యంలో చాలా ప్రాంతాల్లో పేకాటను నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో శనివారం మర్వెల్లి గ్రామ శివారులో పేకాట నిర్వహిస్తున్నారనే సమాచారంతో.. సంగారెడ్డి జిల్లా ఎస్పీ రూపేష్ ఆదేశాలతో ఇద్దరు డీఎస్పీ లు, సీఐలు, వట్‌పల్లి పోలీసులు పేకాట స్థావరంపై దాడులు జరిపారు. పేకాట ఆడుతున్న 16 మందిని పట్టుకుని వారిపై కేసు నమోదు చేశారు. వారి వద్ద నుంచి రూ.4,07,855 నగదుతో పాటు, ఒక జైలో వాహనం, ఒక్క బుల్లెట్ బండి, 15 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. ఆర్గనైజింగ్ టీమ్ లీడర్ తప్పించుకొని పారిపోయినట్టు పోలీసులు తెలిపారు. అతన్ని కూడా త్వరలో పట్టుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో వట్‌పల్లి పీఎస్ నుంచి ఏఎస్ఐ విటల్, రైటర్ ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

ఆప్ ఫిర్యాదులు బుట్టదాఖలు

జాబితాల్లో అవకతవకలపై నోరెత్తని ఈసీ | ఢిల్లీలో అనూహ్యంగా పెరిగిన ఓటర్లు

నాలుగేండ్లలో నాలుగు లక్షలు
ఏడు నెలల్లోనే మరో నాలుగు లక్షలు



న్యూఢిల్లీ : ఢిల్లీ శాసనసభ ఎన్నికలు ముగిశాయి. అపజయమన్నదే ఎరుగని ఆప్ ఓటమి పాలైంది. అయితే ఓటర్ల జాబితాల రూపకల్పనలో అనేక అవకతవకలు జరిగాయని ఆ పార్టీ ఎప్పటి నుండో ఆరోపిస్తోంది. 2020 శాసనసభ ఎన్నికలు-గత సంవత్సరం జరిగిన లోక్‌సభ ఎన్నికల మధ్య కాలంలో...అంటే నాలుగు సంవత్సరాల వ్యవధిలో ఢిల్లీలో 4,16,648 మంది కొత్తగా ఓటర్లుగా నమోదయ్యారు. అలాగే లోక్‌సభ ఎన్నికలకు, శాసనసభ ఎన్నికలకు మధ్య....అంటే కేవలం ఏడు నెలల వ్యవధిలో 3,99,362 మంది ఓటర్లుగా చేరారు. చేరారు అనడం కంటే చేర్చారు అనడమే సబబుగా ఉంటుంది. ఓటర్ల జాబితాలో చేర్పులు, తొలగింపులపై ఎన్నికల కమిషన్ చేసిన కసరత్తుపై ఆప్ తన ప్రచారంలో తీవ్రంగాఅభ్యంతరం వ్యక్తం చేసింది. బీజేపీ అభ్యర్థులకు అనుకూలంగా ఓటరు జాబితాలను తారుమారు చేశారని ఆరోపిస్తూ ఎన్నికల కమిషన్‌కు పలు లేఖలు కూడా రాసింది. అయితే దీనిపై కమిషన్ ఎలాంటి చర్యలు తీసుకోలేదు.

2020 శాసనసభ ఎన్నికల నాటికి ఢిల్లీ ఓటర్ల సంఖ్య 1,47,97,990. గత సంవత్సరం జరిగిన లోక్‌సభ ఎన్నికల నాటికి అది 1,52,14,638కి చేరింది. తాజా శాసనసభ ఎన్నికలకు 1,56,14,000కు పెరిగింది. ఆప్ అధినేత కేజ్రీవాల్ పోటీ చేసిన న్యూఢిల్లీ స్థానాన్నే తీసుకుందాం. 2020 అసెంబ్లీ ఎన్నికలతో పోలిస్తే లోక్‌సభ ఎన్నికల నాటికి ఆ నియోజకవర్గంలో ఓటర్ల సంఖ్య 39,757 తగ్గింది. అదే లోక్‌సభ ఎన్నికలతో పోలిస్తే శాసనసభ ఎన్నికల నాటికి ఓటర్ల సంఖ్య 2,209 పెరిగింది. అంటే గత శాసనసభ ఎన్నికలతో పోలిస్తే న్యూఢిల్లీలో నికరంగా తగ్గిన ఓటర్లు 37,548. మరో మాటలో చెప్పాలంటే ఓటర్ల సంఖ్య 27.2 శాతం తగ్గింది. ఇంకోలా చెప్పుకోవాలంటే 2020లో ఓటు వేయడానికి అర్హులైన ప్రతి నలుగురిలో ఒకరిని ఈ ఏడాది ఓటర్ల జాబితా నుండి తొలగించారు. తాజా ఎన్నికల్లో కేజ్రీవాల్ కేవలం నాలుగు వేల ఓట్ల తేడాతో పరాజయం పాలైన విషయం తెలిసిందే.

ముండ్కా స్థానానిది వేరే కథ. 2020-2024 మధ్య చేరిన ఓటర్లతో పోలిస్తే గత ఏడు నెలల్లో చేరిన ఓటర్ల సంఖ్యే అక్కడ అధికంగా ఉంది. 2020-24 మధ్య ఓటర్ల సంఖ్య 14,230 పెరిగితే చివరి ఏడు నెలల్లో 17,549 ఓట్లు పెరిగాయి. అంటే నికరంగా 31,779 ఓట్లు పెరిగాయన్న మాట. ఇక్కడ గెలిచిన బీజేపీ అభ్యర్థికి వచ్చిన మెజారిటీ 10,550 ఓట్లు. అదే విధంగా బడ్లీ స్థానంలో నాలుగు సంవత్సరాల్లో 5,684 ఓట్లు పెరగ్గా చివరి ఏడు నెలల్లో 13,145 ఓట్లు పెరిగాయి. అంటే మొత్తంగా 18,829 ఓట్లు పెరిగాయి. అక్కడ బీజేపీ అభ్యర్థికి వచ్చిన మెజారిటీ 15,163 ఓట్లు. షాదారా నియోజకవర్గంలో నాలుగేండ్లలో 4,564 ఓట్లు పెరగ్గా ఏడు నెలల్లోనే 7,387 ఓట్లు పెరిగాయి. ఈ స్థానం నుండి బీజేపీ అభ్యర్థి 5,178 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. బీజేపీ కార్యకర్తలు చేర్పులు, తొలగింపుల కోసం పుంఖానుపుంఖాలుగా దరఖాస్తులు అందజేశారని ఆప్ ఆరోపించింది. నంగ్లోయ్ జాట్ స్థానంలో నాలుగు సంవత్సరాల్లో 13,992 మంది ఓటర్లు తగ్గారు. అదే ఏడు నెలల్లో 16,413 మంది పెరిగారు. కొన్ని నియోజకవర్గాల్లో భారీగా ఓటర్లను చేర్చారు. బురాలీ శాసనసభ స్థానంలో ఏడు నెలల కాలంలో అత్యధికంగా 24,759 మందిని ఓటర్లుగా చేర్చారు. గత శాసనసభ ఎన్నికలకు, లోక్‌సభ ఎన్నికలకు మధ్య కొత్తగా చేరిన ఓటర్ల సంఖ్య 39,798. అంటే మొత్తంగా 64,557 మందిని ఓటర్లుగా చేర్చారన్న మాట. ఓటర్లను అధిక సంఖ్యలో చేర్చిన మరో నియోజకవర్గం బవానా. గత శాసనసభ ఎన్నికలతో పోలిస్తే ఇక్కడ ఓటర్ల సంఖ్య 65,290 పెరిగింది. ఇక్కడ బీజేపీ అభ్యర్థికి వచ్చిన మెజారిటీ 31,475. వికాస్‌పురి స్థానంలో కూడా ఓటర్ల సంఖ్య 2020-2025 మధ్య 61,745 పెరిగింది. ఇక్కడ బీజేపీ అభ్యర్థి 12,876 ఓట్ల మెజారిటీతో ఎన్నికయ్యారు. కిరారి, బాదర్‌పూర్, ముండ్కా, కరవాల్ నగర్ నియోజకవర్గాల్లో కూడా ఓటర్లను గణనీయంగా చేర్చారు. దీనిపై ఆప్ ఎన్ని ఫిర్యాదులు చేసినా ఎన్నికల కమిషన్ ముందు చెవిటి వాని ఎదుట శంఖమూదిన చందమే అయింది.

కాటేదాన్ ప్లాస్టిక్ పరిశ్రమలో అగ్ని ప్రమాదం

- రంగారెడ్డి జిల్లా మైలార్‌దేవ్‌పల్లి పరిధిలో ఘటన



నవతెలంగాణ-రాజేంద్రనగర్

కాటేదాన్ పారిశ్రామిక ప్రాంతంలోని ఓ ప్లాస్టిక్ పరిశ్రమలో అగ్ని ప్రమాదం సంభవించింది. ఈ ఘటన రంగారెడ్డి జిల్లా మైలార్‌దేవ్‌పల్లి పోలీసుస్టేషన్ పరిధిలో ఆదివారం జరిగింది. పోలీసులు, కార్మికులు తెలిపిన వివరాల ప్రకారం.. కాటేదాన్‌లోని ప్లాస్టిక్ పరిశ్రమలో మధ్యాహ్నం కార్మికులు పనిచేస్తుండగా ఒకవైపు నుంచి ప్లాస్టిక్‌కు మంటలు అంటుకున్నాయి. క్షణాల్లో కంపెనీ మొత్తం మంటలు వ్యాపించాయి. వెంటనే కార్మికులు భయంతో బయటకు పరుగులు తీశారు. స్థానికులు ఫైర్ సిబ్బందికి సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న ఫైర్ సిబ్బంది సుమారు రెండు గంటలు కష్టపడి రెండు ఫైర్ ఇంజన్ల సహాయంతో మంటలను అదుపులోకి తెచ్చారు. సకాలంలో ఫైర్ సిబ్బంది మంటలు ఆర్పి వేయడంతో పక్కనే ఉన్న పరిశ్రమలకు మంటలు వ్యాపించకుండా తగిన చర్యలు తీసుకున్నారు. దాంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ఈ ఘటనలో ఆస్తి నష్టం వాటిల్లింది. అయితే ఈ ఘటనకు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణమా.. లేదా మరే ఇతర కారణాలు ఉన్నాయా అన్న కోణంలో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

స్టడీ మెటీరియల్ కోసం ఫోన్ ఇవ్వలేదని..

- ఉరేసుకుని విద్యార్థిని ఆత్మహత్య



(ఫైల్)

నవతెలంగాణ-కౌటాల

స్టడీ మెటీరియల్ కోసం సెల్ ఫోన్ ఇవ్వలేదని మనస్తాపానికి చెందిన పదవ తరగతి విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న ఘటన కుమురం భీం-ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండల కేంద్రంలో ఆదివారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన బొమ్మకంటి స్ఫూర్తి(16) ఓ ప్రయివేట్ పాఠశాలలో పదవ తరగతి చదువుతోంది. శనివారం మధ్యాహ్నం కాగజ్‌నగర్‌లోని ఫాతిమా పాఠశాలలో నవోదయ పరీక్షరాసి తిరిగి ఇంటికి వచ్చింది. అనంతరం మండల కేంద్రంలోని ప్రయివేట్ పాఠశాలకు వెళ్లి తిరిగి ఏడున్నర గంటలకు స్ఫూర్తి తండ్రి సదానందంతో ఇంటికి వచ్చింది. కూతురిని ఇంట్లో వదిలి అతను బయటికి వెళ్లాడు. స్టడీ మెటీరియల్ ఫోన్‌లో పీడీఎఫ్ ఉందని ఫోన్ ఇవ్వాలని అమ్మ రామదేవిని అడిగింది. ఫోన్ ఇస్తే గేమ్స్ ఆడి సమయం వృథా చేస్తావని నీకు కావాల్సిన మెటీరియల్ జిరాక్స్ కాపీ తీసుకువస్తానని రామదేవి జిరాక్స్ సెంటర్‌కి వెళ్ళింది. దాంతో మనస్తాపానికి గురైన స్ఫూర్తి ఇంట్లో ఎవరూ లేని సమయం చూసి చీరెతో ఫ్యాన్‌కు ఉరేసుకుంది. జిరాక్స్‌తో తల్లి ఇంటికి వచ్చే సరికి ఫ్యాన్‌కు ఉరేసుకున్న బిడ్డను చూసి వెంటనే తండ్రి సదానందంకి కాల్ చేసింది. అతను వచ్చి స్ఫూర్తిని కిందకు దింపి వెంటనే కౌటాల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకి తీసుకెళ్లారు. అక్కడ నుంచి సిర్పూర్-టి ప్రభుత్వ దవాఖానకు తీసుకెళ్లగా అప్పటికే మృతి చెందిందని వైద్యులు తెలిపారు. ఈ మేరకు పోలీసులు పంచనామా నిర్వహించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు ఎమ్మెల్సీ అభ్యర్థులు కరువు

- కేంద్ర మంత్రి బండి సంజయ్



నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

రాష్ట్రంలో ప్రస్తుతం జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికలకు అధికార పార్టీ కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్‌కు అభ్యర్థులు కరువయ్యారని కేంద్ర మంత్రి బండి సంజయ్ తెలిపారు. ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్లగొండ జిల్లాల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా నల్లగొండ జిల్లా కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో ఆదివారం వర్క్‌షాప్ నిర్వహించారు. వర్క్‌షాప్ అనంతరం ఆదివారం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థితో కలిసి బండి సంజయ్ మీడియా సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలోని 3 ఎమ్మెల్సీ ఎన్నికల్లో బలమైన అభ్యర్థులతో గెలవబోతున్నామని, తమ పార్టీ నుంచి అభ్యర్థులను ముందే ప్రకటించామని తెలిపారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య లోపాయికారి ఒప్పందం కుదిరిందని, జైలుకు పంపకపోవడం, కేసులు మూసివేయడంపై ఎమ్మెల్సీ ఎన్నికల్లో సహకరించేలా ఇరు పార్టీలు ఒప్పందం చేసుకున్నారని ఆరోపించారు. అందుకే కాళేశ్వరం, ఫోన్‌ట్యాపింగ్, ఫార్ములా రేస్ వంటి కేసులే ఇందుకు నిదర్శనమన్నారు. నిరుద్యోగ భృతి, ఏడాదిలో 2లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి మోసం చేసిన కాంగ్రెస్‌కు ఎందుకు ఓటు వేయాలని ప్రశ్నించారు. రాష్ట్రంలో విద్యార్థులకు రూ.8వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్స్ రావాలని, యాజమాన్యాలన్నీ కాంగ్రెస్‌పై కోపంతో ఉన్నాయని అన్నారు. రాష్ట్రంలో ఉద్యోగ విరమణ చేసిన 8వేల మందికి రిటైర్డు బెనిఫిట్స్ రూ.20వేల కోట్లు బకాయిలు ఉన్నాయని, వాటిని ఎగ్గొట్టేందుకు విరమణ వయస్సు 64ఏండ్లు చేస్తామని చెప్తున్నారని తెలిపారు. 317 జీవోతో అనారోగ్య మరణాలు, ఆత్మహత్యలు జరిగితే పోరాటం చేసింది మేమేనన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకానికి పేర్లు మారిస్తే పేదలకు ఇండ్లు ఎలా ఇవ్వాలో తాము ఆలోచన చేస్తామన్నారు. గత ప్రభుత్వం కేంద్రానికి పేరు రావొద్దనే ఉద్దేశంతో పదేండ్లలో కేసీఆర్ ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదన్నారు. సమగ్ర కుటుంబ సర్వే కూడా తప్పుల తడకగా చేసి బీసీలను తక్కువ చేసి చూపించిందన్నారు. ఎంఐఎం ఒత్తిడికి తలొగ్గి ముస్లిమ్‌లను బీసీల్లో కలిపివేశారని తెలిపారు. దీనివల్ల నిధులు, ఉద్యోగాలతో పాటు రాజకీయంగా బీసీలకు తీరని అన్యాయం జరుగుతుందన్నారు. ప్రజల తరపున పోరాడేందుకు సిద్ధంగా ఉన్నామని, అందుకే మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో కూడా బీజేపీ బలపరిచిన అభ్యర్థులనే గెలిపించాలని కోరారు.

కాంగ్రెస్ పాలనలో రియల్ ఎస్టేట్ విధ్వంసం

- మాజీ మంత్రి హరీశ్‌రావు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కాంగ్రెస్ ఏడాది పాలనలో రాష్ట్రంలో రియల్‌ఎస్టేట్ రంగం విధ్వంసమైందని మాజీ మంత్రి హరీశ్‌రావు ఒక ప్రకటనలో విమర్శించారు. రైతన్నలు, నేతన్నలు, ఆటో డ్రైవర్లతో మొదలైన ఆత్మహత్యల పరంపర రియల్ ఎస్టేట్ రంగానికి చేరడం ఆందోళన కలిగిస్తుందని వ్యాఖ్యానించారు. మొన్న కొంపల్లిలో వేణుగోపాల్ రెడ్డి, నేడు ఆదిభట్లలో నరసింహగౌడ్ ఆత్మహత్యలు ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు. రాష్ట్రంలో రియల్ రంగం తెలంగాణ గ్రోత్ ఇంజిన్ అయిన హైదరాబాద్ అభివృద్ధిని కాంగ్రెస్ సర్కార్ కాలరాసిందని ఆరోపించారు. క్షేత్ర స్థాయిలో పరిస్థితులు అధ్వాన్నంగా ఉన్నా, రియల్ ఎస్టేట్ రంగం అభివృద్ధి దిశలో వెళ్తుందంటూ తప్పుడు ప్రకటనలుల ఇస్తున్నారని విమర్శించారు. "హైదరాబాద్ బాగుంటేనే, తెలంగాణ బాగుటుంది. హైడ్రా, మూసి, ఫార్మా సిటీ, మెట్రో లైన్ మార్పు తదితర అనాలోచిత నిర్ణయాలు ఈ రంగాన్ని సంక్షోభంలోకి నెట్టాయి. ఇప్పటికైనా నష్ట నివారణకు చర్యలు చేపట్టండి" అని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. ఆత్మహత్యకు పాల్పడిన నరసింహగౌడ్ కుటుంబాన్ని ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

'నాక్' లంచం కుంభకోణం

- అనుకూల గ్రేడ్ కోసం ఏపీలోని కెఎల్ యూనివర్సిటీ నుంచి రూ.1.8 కోట్లు డిమాండ్
- కెఎల్ యూనివర్శిటీకి అక్రిడిటేషన్ నుంచి ఐదేండ్ల నిషేధం
- పది మందిని అరెస్టు చేసిన సీబీఐ
- యూజీసీ చైర్మెన్ రాజీనామా చేయాలి : ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

విద్యా రంగంలో బయటపడ్డ బీజేపీ, ఆర్ఎస్ఎస్ అవినీతి

దేశ ఉన్నత విద్యా వ్యవస్థలో జరిగిన భారీ అవినీతి బయటపడింది. ఉన్నత విద్యా సంస్థలకు ఇచ్చే నేషనల్ అసెస్‌మెంట్ అండ్ అక్రిడిటేషన్ కౌన్సిల్ (ఎన్ఏఏసీ) అనుకూల గ్రేడ్ ఇచ్చేందుకు లంచం డిమాండ్ చేయడం వెలుగులోకి వచ్చింది. ఇప్పటికే డబ్బులు తీసుకుని నీట్ ప్రశ్నాపత్రం లీకేజీ వంటి ఘటనలు మరవక ముందే మళ్లీ నాక్ గ్రేడ్ కోసం కోట్ల రూపాయాల డబ్బులను డిమాండ్ చేయడం బయటపడింది. జనవరి 26న దేశ గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటున్న సమయంలో జేఎన్‌యూ ప్రొఫెసర్ రాజీవ్ సిజారియా ఒక ప్రయివేట్ యూనివర్సిటీకి నాక్ తనిఖీ నివేదికను తారుమారు చేయడానికి క్యాంపస్‌లోని తన నివాసంలో లంచం కోసం చర్చలు జరిపారు.

అనుకూలమైన అక్రిడిటేషన్ గ్రేడ్ ఇవ్వడానికి నాక్ బృందం సభ్యులు ఆంధ్రప్రదేశ్‌లోని కోనేరు లక్ష్మయ్య ఎడ్యుకేషన్ ఫౌండేషన్ (కేఎల్ఈఎఫ్) నుంచి రూ.1.8 కోట్లు డిమాండ్ చేశారు. చర్చల తర్వాత, రూ.28 లక్షలకు ఒప్పందం ముగిసింది. ప్రొఫెసర్ రాజీవ్ సిజారియా ప్రధాన వాటాను సొంతం చేసుకున్నారు. సీబీఐ.. సోదాలు నిర్వహించి కేసు నమోదు చేసింది. ప్రొఫెసర్ సిజారియాతో సహా మొత్తం పది మందిని దర్యాప్తు సంస్థ అరెస్టు చేసింది. ఈ నెల ప్రారంభంలో నాక్ కమిటీ చైర్మెన్, రామచంద్ర చంద్రవంశీ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ సమేంద్ర నాథ్ సాహా, నాక్ సభ్యులు రాజీవ్ సిజారియా, భారత్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ లా డీన్ డి. గోపాల్, జాగ్రన్ లేకెసిటీ విశ్వవిద్యాలయం డీన్ రాజేష్ సింగ్ పవార్, జీఎల్ బజాజ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్‌మెంట్ డైరెక్టర్ మానస్ కుమార్ మిశ్రా, దావణగెరె విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్ గాయత్రి దేవరాజా, సంబల్‌పూర్ విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్ బులు మహారాణా, కెఎల్ యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ జీపి సారధి వర్మ, మరో ఇద్దరు ఆఫీస్ బేరర్లతో సహా మొత్తం పది మందిని సీబీఐ అరెస్టు చేసింది.

యూజీసీ చైర్మెన్ రాజీనామా చేయాలి : ఎస్ఎఫ్ఐ

నాక్ గ్రేడ్ కోసం లంచం కుంభకోణాన్ని ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు ఎస్ఎఫ్ఐ అఖిల భారత అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు విపి సాను, మయూక్ బిశ్వాస్ ప్రకటన విడుదల చేశారు. అనుకూల గ్రేడ్‌ల కోసం లంచం ఇవ్వడం, తీసుకోవడం దారుణమైనదన్నారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్ పాలనలో పెంచి పోషించిన అవినీతి వ్యవస్థ ప్రత్యక్ష ఫలితమే ఈ ఉదంతమని ఆరోపించారు. అర్హత లేని పార్టీ విధేయులు ఉన్నత విద్యా సంస్థల్లో కీలకమైన స్థానాల్లో చొరబడ్డారనీ, సంస్థలను మోసం, పక్షపాత కేంద్రాలుగా మారుస్తున్నారని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు.



"ప్రొఫెసర్ రాజీవ్ సిజారియా లంచం కేసులో పట్టుబడిన ప్రొఫెసర్ మాత్రమే కాదు. ఆయన చాలా కాలంగా ఆర్ఎస్ఎస్, ఏబీవీపీ వ్యక్తి. ప్రస్తుత యూజీసీ చైర్మెన్, జేఎన్‌యూ మాజీ వైస్ ఛాన్సలర్ మామిడాల జగదీశ్ కుమార్ వ్యక్తిగతంగా నియమించుకున్నారు. విద్యారంగంలో అకస్మాత్తుగా ఎదగడానికి ముందు, సిజారియా కిర్లోస్కర్ జనరేటర్లకు సేల్స్‌మ్యాన్‌గా ఉన్నాడు. తర్వాత ప్రయివేట్ బిజినెస్ స్కూల్స్‌లో చేరాడు. 2020లో మామిడాల జగదీష్ కుమార్ ఆయనను జెఎన్‌యులో ఫ్యాకల్టీ సభ్యుడిగా నియమించారు. 2023 నాటికి ప్రస్తుత విసి శాంతిశ్రీ ధూళిపూడి పండిట్ ఆధ్వర్యంలో డీన్ పదవికి ఎదిగాడు. ఆయన విద్యాపరమైన ప్రతిభ ఆధారంగా కాకుండా రాజకీయ ప్రోత్సాహం ఆధారంగా ఎదిగారు.

ఎందుకంటే ఆయన 2016లో యూపీలోని మీరట్‌లో ఏబీవీపీ అధ్యక్షుడిగా కూడా ఉన్నారు. మామిడాల జగదీశ్ కుమార్.. సిజారియాకు జేఎన్‌యూలో పదోన్నతి కల్పించడమే కాకుండా బీహెచ్‌యూ కోర్టు, ఏఐసీటీఈ సలహా కమిటీ, నిట్, ఐఐఈఎస్‌టీ శిబ్‌పూర్, ముఖ్యంగా నాక్‌లో కూడా పదవులు పొందారు. ఆయన ఇప్పుడు అవినీతికి పాల్పడుతున్నట్టు పట్టుబడ్డాడు. ఈ కేసు ఆర్ఎస్ఎస్, ఏబీవీపీ విద్యా సంస్థలలోకి చొరబడిందని నిస్సందేహంగా రుజువు చేస్తుంది. వాటిని మెరుగుపరచడానికి కాదు. వాటిని అవినీతి, సైద్ధాంతిక నియంత్రణ కేంద్రాలుగా మార్చడానికి" అంటూ విమర్శించారు.

నాక్, యూజీసీ అధిపతిగా ఉన్న మామిడాల జగదీశ్ కుమార్ ఈ కుంభకోణానికి పూర్తి బాధ్యత వహించి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. బీజేపీ, ఆర్ఎస్ఎస్ పాలనలో అదుపు లేకుండా పనిచేస్తున్న ఈ లంచం నెట్‌వర్క్‌లో పాల్గొన్న ఇతరులందరినీ అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. నాక్ అక్రిడిటేషన్ ప్రక్రియపై వెంటనే దర్యాప్తు చేయాలని, అవినీతి అధికారులను తొలగించి శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇది కేవలం ఒక అవినీతి ప్రొఫెసర్ కేసు కాదని, ఇది భారతదేశ విద్యా వ్యవస్థ విశ్వసనీయతను దెబ్బతీసిన ఒక క్రమబద్ధమైన స్కామ్ అని వివరించారు. "సంస్థలు అనుకూలమైన అక్రిడిటేషన్ రేటింగ్‌లను కొనుగోలు చేయగలిగితే, విద్యార్థులు మోసపోతున్నారని, విద్యా ప్రమాణాలను తారుమారు చేస్తున్నారని, ప్రజల నమ్మకాన్ని నాశనం చేస్తున్నారని అర్థం చేసుకోవాలి" అని అన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న మొత్తం విద్యార్థి సమాజం, ప్రగతిశీల శక్తులు ఐక్యంగా ఉండి విద్యారంగంలో ఈ కాషాయీకరణ అవినీతిని ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు. ఆర్ఎస్ఎస్ మద్దతుగల శక్తులు మన విశ్వవిద్యాలయాలను రాజకీయ పక్షపాతం, లంచం, మోసానికి కేంద్రాలుగా దిగజార్చడానికి మనం అనుమతించలేమని వివరించారు. పారదర్శక, న్యాయమైన, మెరిట్ ఆధారిత విద్యా వ్యవస్థ కోసం పోరాటం భారతీయ విద్యార్థుల భవిష్యత్తు కోసం పోరాటమని స్పష్టం చేశారు.

కెఎల్ యూనివర్శిటీకి అక్రిడిటేషన్ నుంచి ఐదేండ్ల నిషేధం

గుంటూరులోని కెఎల్ యూనివర్సిటీను ఐదేండ్ల పాటు అక్రిడిటేషన్ నుంచి నిషేధించారు. అనిల్ సహస్రబుద్ధే నేతృత్వంలోని నాక్ కార్యనిర్వాహక కమిటీ రెండ్రోజుల క్రితం అత్యవసర సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. అలాగే నాక్ కమిటీలోని ఏడుగురు సభ్యులపై కూడా జీవితకాలం పాటు నాక్, ఇతర కార్యకలాపాలలో నిషేధం విధించారు. నాక్ తనిఖీ బృందం సభ్యులకు అనుకూలమైన గ్రేడ్ కోసం లంచం ఇచ్చినందుకు సీబీఐ.. కెఎల్ యూనివర్శిటీ ఆఫీస్ బేరర్స్‌ను అరెస్టు చేసిన తర్వాత, ఆ సంస్థపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. 2018లో ఈ యూనివర్శిటీ నాక్ 'ఎం' గ్రేడ్‌లో అత్యధిక స్కోరును సాధించింది. 2013లో లభించిన ఎ గ్రేడ్ కంటే అప్పుడు రెండు గ్రేడ్‌లు ఎక్కువగా ఉంది. మళ్లీ ఇప్పుడు ఇప్పుడు నాక్ కెఎల్ యూనివర్సిటీని సందర్శించాల్సి ఉంది. 2024-29 కాలానికి నాక్ "పున్ణ గుర్తింపు" కోసం జనవరి 29 నుంచి 31 వరకు నాక్ ఇన్‌స్టిట్యూట్ తనిఖీకి షెడ్యూల్ చేశారు.

కాళేశ్వరం ఆలయంలో ఘనంగా కుంభాభిషేకం

- పాల్గొన్న మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్
- కాళేశ్వరం క్షేత్ర అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ : మంత్రి శ్రీధర్‌బాబు



నవతెలంగాణ-కాళేశ్వరం/ మహదేవపూర్

దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి ఆలయంలో మహా కుంభాభిషేక మహోత్సవ మహా ఘట్టం ఆదివారం ఘనంగా జరిగింది. 42 ఏండ్ల తర్వాత జరిగిన మహా కుంభాభిషేక మహాక్రతువు ఆదివారం ముగిసింది. గంగా, యమున, సరస్వతి సంగమమైన ప్రయాగరాజ్‌లో మహాకుంభమేళ జరుగుతున్న తరుణంలోనే కాళేశ్వరం త్రివేణి సంగమంలో మహాకుంభాభిషేక ఘట్టం ఆవిష్కృతమైంది. ఈ నెల 7 నుంచి 9వ తేదీ వరకు మూడు రోజుల పాటు జరిగిన క్రతువులో ఆదివారం చివరిరోజు ఉదయం 10.42 గంటలకు కుంభాభిషేక మహోత్సవ ఘట్టంలో వేద పండితులు, శృంగేరి పీఠానికి చెందిన తపోవన పీఠాధిపతి శ్రీ సచ్చిదానంద సరస్వతి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, రాష్ట్ర దేవాదాయశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజ రామయ్యర్, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అన్ని శాఖల జిల్లా అధికారులు హాజరయ్యారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్.. వేరువేరుగా ఆలయానికి రాగా రాజగోపురం వద్ద ఆలయ అధికారులు స్వాగతం పలికారు. అక్కడినుంచి హెూమశాలకు వచ్చి పూజలు చేశారు. కాళేశ్వర ముక్తేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారి ఆలయంలో విశేష పూజలు చేశారు.

కాళేశ్వరం క్షేత్ర అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ : మంత్రి శ్రీధర్‌బాబు

కాళేశ్వరం క్షేత్రంను మాస్టర్ ప్రణాళికతో అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కార్యాచరణ రూపొందించి నిధులు మంజూరు చేస్తున్నట్టు ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. జయశంకర్-భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలం కాళేశ్వరంలో ఆదివారం మహా కుంభాభిషేకం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావుతో కలిసి విలేకరులతో మాట్లాడారు. ఉత్తర భారతంలోని కాశీ, కేదార్‌నాథ్‌లోని శివుని క్షేత్రాల కంటే కాళేశ్వరం క్షేత్రం పాశస్త్యం కలదిగా పురాణాలు చెబుతున్నాయని తెలిపారు. గోదావరి, ప్రాణహిత నదుల సంగమంతో త్రివేణి సంగమంగా ప్రసిద్ధి చెందడంతో పాటు అంతర్వాహినిగా సరస్వతి నది వెలసిందన్నారు. మే 15వ తేదీ నుంచి సరస్వతి నది పుష్కరాలు 12 రోజుల పాటు నిర్వహించేందుకు నిర్ణయించినట్టు తెలిపారు. కాళేశ్వర క్షేత్రంలో అన్ని సౌకర్యాలు కల్పించడంతోపాటు అభివృద్ధి చేసేందుకు మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వాల సహాయం తీసుకుంటామని చెప్పారు. మూడు రాష్ట్రాలకు కూడలిగా ఉన్న కాళేశ్వరానికి ప్రతిరోజూ భక్తులు అధిక సంఖ్యలో వస్తున్నారని, పుష్కరాలకు లక్షల సంఖ్యలో భక్తులు వచ్చి పుణ్యస్నానాలు ఆచరిస్తారని భావిస్తున్నట్టు తెలిపారు. కాళేశ్వరం అభివృద్ధికి రూ.25 కోట్లు వివిధ శాఖల ద్వారా మంజూరు చేసినట్టు, అభివృద్ధి పనులు పురోగతిలో ఉన్నాయని అన్నారు.



వక్ఫ్ ఆస్తులను దుర్వినియోగం చేసేందుకే..

కేంద్ర ప్రభుత్వం చట్టానికి సవరణలు

- ఆవాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి. అబ్బాస్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

వక్ఫ్ చట్టం 1995 ను నిర్వీర్యం చేసి, ఖబ్రస్థాన్‌లను, దర్గాలను, మసీదు, అషూర్ ఖానాలను సులువుగా ఆక్రమించేందుకు అవకాశం కల్పించే విధంగా వక్ఫ్ చట్టానికి సవరణలు చేయాలని బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేస్తున్నదని ఆవాజ్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి అబ్బాస్ విమర్శించారు. వక్ఫ్ భూములను అక్రమార్కులకు కట్టబెట్టేందుకు బీజేపీ పెడుతున్న సవరణను పార్లమెంటు తిరస్కరించాలని డిమాండ్ చేశారు. మైనార్టీ సంఘాల ఆధ్వర్యంలో వక్ఫ్ చట్టం సవరణ బిల్లును పార్లమెంట్ తిరస్కరించాలని డిమాండ్ చేస్తూ ఆదివారం హైదరాబాద్ లోని ఇందిరాపార్క్ వద్ద భారీ ధర్నా నిర్వహించారు. దీనికి సూఫీ ఉలేమా కౌన్సిల్ అధ్యక్షులు ఖైరుద్దీన్ మౌలానా అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా అబ్బాస్ మాట్లాడుతూ వక్ఫ్ చట్టం 1995 ప్రకారమే వక్ఫ్ బోర్డుకు చాలా పరిమితమైన అధికారాలు ఉన్నాయనీ, అరకొర అధికారుల వల్ల లక్షలాది ఎకరాల వక్ఫ్ ఆస్తులు అన్యాక్రాంతమవుతున్నాయనీ, రాష్ట్రంలో 77 వేల ఎకరాల వక్ఫ్ భూములుంటే అందులో 55వేల ఎకరాల వక్ఫ్ భూములు ఆక్రమణకు గురయ్యాయంటే వక్ఫ్ బోర్డుకు ఉన్న అధికారాలు ఎంత బలహీనంగా ఉన్నాయో అర్థమవుతుందని విమర్శించారు. అలాంటి చట్టాన్ని మరింత బలహీనపరిచేందుకు బీజేపీ కుట్రలు చేస్తుందని ఆయన దుయ్యబట్టారు. వక్ఫ్ బోర్డుకు, దేవాదాయ బోర్డు తరహాలో జ్యుడీషియల్ అధికారాలు కూడా లేవని తెలిపారు. అయినా ఆ పార్టీ కావాలనే వక్ఫ్ బోర్డుకు అపరిమిత అధికారాలున్నాయని దుష్ప్రచారం చేస్తున్నదన్నారు. ఉన్న అరకొర అధికారాలను కూడా కుదించడానికి కుట్ర చేస్తున్నదని తెలిపారు. ఇది అత్యంత దుర్మార్గమని విమర్శించారు. వక్ఫ్ సమస్యల పరిష్కారం పేరుతో బీజేపీ ఏకపక్షంగా వక్ఫ్ చట్టానికి తూట్లు పొడవటం అన్యాయమన్నారు. దీనిని ప్రజలు, ప్రజాస్వామికవాదులు నిరసించాలని కోరారు. ధర్నా కార్యక్రమంలో ఇనాయత్‌అలీ బాక్రి, నయీముల్లా షరీఫ్, ఇన్సఫ్ రాష్ట్ర కార్యదర్శి మునీర్ పటేల్, సనావుల్లా ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ కరాటే పోటీలో మాస్టర్ అజిత్‌కు బంగారు పతకం

- ప్రశంసించిన సినీ నటుడు భానుచందర్



నవతెలంగాణ-హైదరాబాద్

నగరంలో ఆదివారం జరిగిన అంతర్జాతీయ కరాటే, కుంగ్‌ఫూ పోటీల్లో నగరానికి చెందిన సీనియర్ మాస్టర్ అజిత్ కుమార్ బంగారు పతకాన్ని కైవసం చేసుకున్నారు. సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో 'న్యూడ్రాగన్ ఫైటర్స్ కుంగ్‌ఫూ' సంస్థ ఆధ్వర్యాన 'నాలుగో ఇంటర్నేషనల్ ఓపెన్ టూ ఆల్ స్టైల్ కరాటే కుంగ్‌ఫూ ఛాంపియన్‌షిప్' పోటీలు జరిగాయి. సీనియర్ సిటిజెన్ మాస్టర్ స్థాయి పోటీలో మొత్తం ఆరు రాష్ట్రాలకు చెందిన 23 మంది సీనియర్ మాస్టర్స్ పాల్గొన్నారు. ఈ పోటీలో హైదరాబాద్ షావోలిన్ నింజా కుంగ్‌ఫూకు చెందిన సీనియర్ మాస్టర్ అజిత్ కుమార్.. వెపన్ విభాగంలో మొత్తం ఆరు రాష్ట్రాలకు చెందిన సీనియర్ మాస్టర్స్‌ను ఓడించి బంగారు పతకాన్ని సాధించారు. ముఖ్యంగా, తమిళనాడుకు చెందిన సీనియర్ మాస్టర్ ఆనంద్‌తో అజిత్‌కు హోరాహోరి పోరు జరిగింది. బంగారు పతకాన్ని కైవసం చేసుకున్న అజిత్ కుమార్‌కు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ సినీ నటుడు భానుచందర్ అభినందించి, పతకాన్ని అందజేశారు. ఈ పోటీల నిర్వాహకుడు పి.వి శ్రీరాములు మాట్లాడుతూ.. ప్రతి ఏడాదీ ఈ అంతర్జాతీయ స్థాయి కరాటే పోటీలను తాము నిర్వహిస్తున్నట్టు తెలిపారు.

ఔటర్ రింగ్ రోడ్డుపై కార్లతో హల్‌చల్

- గుర్తు తెలియని వ్యక్తుల నిర్వాకం
- శంషాబాద్-పెద్ద గోల్కొండ ఔటర్ రింగ్ రోడ్డుపై ఘటన
- దర్యాప్తు చేపట్టిన పోలీసులు



నవతెలంగాణ-శంషాబాద్

గుర్తు తెలియని వ్యక్తులు ఓఆర్ఆర్‌పై ఆదివారం తెల్లవారు జామున రెండు కార్లతో హల్‌చల్ చేసిన ఘటన రంగారెడ్డి జిల్లా శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. స్టేషన్ హౌస్ ఆఫీసర్ నరేందర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. శనివారం రాత్రి 9 గంటలకు ఔటర్ రింగ్ రోడ్డుపై పెట్రోలింగ్ వాహనం డ్రైవర్ రాజు, అతని సహాయకుడు మణిరాజ్‌తో కలిసి రాత్రి విధులు నిర్వహిస్తున్నారు. తెల్లవారుజామున 3గంటలకు వారు పెట్రోలింగ్ నిర్వహిస్తున్న సమయంలో శంషాబాద్ టోల్‌గేట్ ఎగ్జిట్ నెం.16, పెద్ద గోల్కొండ టోల్‌గేట్ ఎగ్జిట్ నెం. 15 మధ్య ఆర్‌హెచ్ఎస్ -136 కెఎం వద్ద ఓఆర్ఆర్ రోడ్డుపై ఇద్దరు గుర్తు తెలియని కార్ల డ్రైవర్లు తమ కార్లతో విన్యాసాలు చేస్తున్నారు. ఇతరులకు ఇబ్బంది కలిగించే విధంగా వారు కార్లను నిర్లక్ష్యంగా నడిపారు. ఈ విషయం పెట్రోలింగ్ సిబ్బందికి అందడంతో కరిగుల శ్రీరామ్‌గౌడ్ తన సిబ్బందితో కలిసి ఘటనా స్థలానికి చేరుకున్నారు. వీరిని చూసిన ఆ కార్ల డ్రైవర్లు తమ కార్లతో అక్కడి నుంచి పారిపోయారు. దాంతో వారు పోలీస్ స్టేషన్‌కు వచ్చి గుర్తుతెలియని వ్యక్తులు కార్లతో విన్యాసాలు చేశారని ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. ఘటనకు పాల్పడిన వారి కోసం గాలింపు చేపట్టారు. కార్లతో విన్యాసాలు చేస్తున్న దృశ్యాలు సీసీ కెమెరాల్లో రికార్డయ్యాయి.

ఎస్సీ రిజర్వేషన్లను 18శాతానికి పెంచాలి

- ఢిల్లీ ఎన్నికల్లో ఆప్ ఓటమికి బీఆర్ఎస్సే కారణం
- పార్టీ ఫిరాయింపులపై కోర్టు తీర్పును శిరసావహిస్తా
- ఉప ఎన్నికలు వస్తే ఎదుర్కొంటా : స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

2011 జనాభా ప్రకారం ఎస్సీల జనాభా 18 శాతానికి పెరిగినందున.. ఎస్సీ రిజర్వేషన్లను 18 శాతానికి పెంచి వర్గీకరణ చేయాలని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. ఆదివారం హన్మకొండ జిల్లా కేంద్రంలోని ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కడియం శ్రీహరి మాట్లాడారు. సర్వోన్నత న్యాయస్థానం తీర్పు వెలువడిన వెంటనే దేశంలో ముందు స్పందించింది సీఎం రేవంత్‌రెడ్డేనని గుర్తు చేశారు. కాలయాపన చేయకుండా వెంటనే ఎస్సీ రిజర్వేషన్లను పెంచి వర్గీకరణ అమలు చేయాలన్నారు. 1994లో మొదటిసారి తాను ఎమ్మెల్యేగా గెలిచానని, ఆనాడే వర్గీకరణ ఉద్యమం ప్రారంభమైందన్నారు. 30 ఏండ్లుగా ఈ ఉద్యమానికి అన్ని ప్రభుత్వాలు, రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు మద్దతి చ్చాయని తెలిపారు. అయినా వర్గీకరణకు 30 ఏండ్లు పట్టిందన్నారు. మాదిగ, మాదిగ ఉప కులాల పక్షాన సీఎం రేవంత్‌రెడ్డికి, రాష్ట్ర ప్రభుత్వానికి కడియం శ్రీహరి కృతజ్ఞతలు తెలిపారు. ఢిల్లీ ఎన్నికల్లో ఆమ్ ఆద్మీ పార్టీ ఓటమికి బీఆర్ఎస్సే కారణమని అన్నారు.

ఆప్ ఓడిపోయినందుకు బీజేపీ కంటే కేటీఆర్ ఎందుకు ఎక్కువ సంతోషపడుతున్నారో అర్థం కావడం లేదన్నారు. నీతివంతమైన పాలన నినాదంతోనే మొదటి సారి అధికారంలోకి వచ్చినప్పుడు ఆప్ పాలన బాగానే ఉందని, రెండో దఫా ఆప్, బీఆర్ఎస్‌తో స్నేహం చేసి లిక్కర్ కుంభకోణంలో ఇరుక్కుందని, దాంతో అధికారం కోల్పోవాల్సి వచ్చిందని తెలిపారు. ఆప్, కాంగ్రెస్ కలిసి పోటీ చేస్తే ఆప్ అధికారంలోకి వచ్చేదని, ఈ విషయంలో రాజకీయ పార్టీలు ఆలోచించుకోవాలన్నారు. పార్టీ ఫిరాయింపులపై మాట్లాడే నైతిక హక్కు బీఆర్ఎస్‌కు లేదన్నారు. సుప్రీంకోర్టు తీర్పును శిరసావహిస్తానని తెలిపారు. ఉప ఎన్నికలు వస్తే ఎదుర్కొంటానని, పారిపోయే ప్రసక్తే లేదన్నారు. ఫిరాయింపుల చట్టాన్ని ఉల్లంఘించి 10 ఏండ్లలో 36 మంది ఎమ్మెల్యేలను బీఆర్ఎస్ చేర్చుకున్న విషయాన్ని గుర్తు చేశారు. వాళ్ల పార్టీలకు రాజీనామా చేయకున్నా బీఆర్ఎస్‌లో చేర్చుకొని మంత్రి పదవులను సైతం ఇచ్చారన్నారు. వ్యవస్థను భ్రష్టు పట్టించిందే బీఆర్ఎస్ అని తెలిపారు. వాళ్లు చేస్తే సంసారం, ఇతరులు చేస్తే వ్యభిచారమా అని ప్రశ్నించారు. ఈ సమావేశంలో జనగామ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మెన్ మారజోడు రాంబాబు, రాజేశ్ తదితరులున్నారు.

బంగ్లాదేశ్‌లో 'ఆపరేషన్ డెవిల్స్ హంట్'

ఢాకా : బంగ్లాదేశ్‌లో మహమ్మద్ యూనస్ సర్కారు ఆపరేషన్ డెవిల్స్ హంట్ అనే కార్యక్రమం ప్రారంభించింది. మాజీ ప్రధాని షేక్ హసీనా మద్దతుదారులపై దాడులు చేసేందుకే దీన్ని మొదలుపెట్టింది. గత నిరంకుశ పాలకులకు చెందిన గ్యాంగ్‌లు కొన్ని విద్యార్థి బృదాలపై దాడులు చేస్తున్నాయని, అందుకే ఈ దీన్ని ప్రారంభించినట్లు తెలిపింది. ఇంటీరియర్ మినిస్ట్రీ అధిపతి జహంగీర్ ఆలమ్ చౌద్రీ మాట్లాడుతూ బంగ్లాదేశ్‌లో విద్యార్థి ఉద్యమం తర్వాత చేపట్టిన ఈ దాడులను ఆపరేషన్ డెవిల్స్ హంట్‌గా వ్యవహరిస్తున్నారు. దుష్టశక్తులను అంతం చేసేవరకు ఇది కొనసాగుతుందన్నారు. ఈ ఆపరేషన్ డెవిల్స్ హంట్‌ను గాజీపూర్‌లో మొదలు పెట్టి దేశం మొత్తం అమలు చేస్తామని హోం మంత్రిత్వ శాఖ పేర్కొంది. ప్రజ భద్రతలో భాగంగానే దీనిని అమలు చేస్తున్నట్లు వెల్లడించింది. దీనికి సంబంధించిన అదనపు వివరాలను లా ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీలు వెల్లడిస్తాయని తెలిపింది.

జగన్‌కు సబితమ్మ భరోసా



నవతెలంగాణ - దిల్‌సుఖ్‌నగర్

బీఆర్ఎస్ ఆర్కేపురం డివిజన్ నేత, ఉద్యమకారుడు ముచ్చింతల జగన్‌కు అండగా ఉంటానని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి హామీ ఇచ్చారు. గుండె పోటు రావడంతో అపోలో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న జగన్‌ను ఆదివారం సబితా ఇంద్రారెడ్డి పరామర్శించి భరోసా ఇచ్చారు. తర్వాత జగన్‌కు కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పిన సబితా ఇంద్రారెడ్డి.. వైద్య సేవల నిమిత్తం తనవంతుగా సహకారం ఉంటుందన్నారు. పార్టీకి అంకిత భావంతో పని చేసే శ్రేణులకు అండగా ఉంటానని ఆమె పేర్కొన్నారు. ఎమ్మెల్యే వెంట బీఆర్ఎస్ మహేశ్వరం నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ శర్మ, బీఆర్ఎస్ నేతలు ఉన్నారు.

వస్త్రాలయ సెంటర్‌ను ప్రారంభించిన సబితమ్మ

నవతెలంగాణ - దిల్‌సుఖ్‌నగర్

ఆర్కేపురం డివిజన్ గ్రీన్ హిల్స్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన వస్త్రాలయ సెంటర్‌ను ఆదివారం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదగడానికి స్వయం ఉపాధి అవకాశాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.



ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మెన్ ఆయచితం శ్రీధర్, బీఆర్ఎస్ మహేశ్వరం నియోజక వర్గం ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ శర్మ, వి. రాంనర్సింహగౌడ్, బీఆర్ఎస్ డివిజన్ నేతలు సాజిద్, పెంబర్తి శ్రీనివాస్, కొండ్రు శ్రీనివాస్, గొడుగు శ్రీనివాస్ ముదిరాజ్, సిద్ధగౌని వెంకటేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

చిరు వ్యాపారస్తులను కాపాడాలి



సీఐటీయూ నాయకులు

నవతెలంగాణ - ఎల్బీనగర్

వనస్థలిపురం రైతు బజార్ ఎదుట ఉన్న చిరు వ్యాపారస్తులను కాపాడాలని సీఐటీయూ నాయకులు కోరారు. కాలనీ సంక్షేమ సంఘాల నాయకులు, ప్రతినిధులు తోపుడు బండ్లకు మద్దతు ఇవ్వాలని సీఐటీయూ ఎల్బీనగర్ సర్కిల్ కన్వీనర్ ఆలేటి ఎల్లయ్య అధ్యక్షతన ఆదివారం వనస్థలిపురం రైతు బజార్ వద్ద చిరు వ్యాపారస్తులతో సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.చంద్రమోహన్ హాజరై మాట్లాడారు. 40ఏండ్ల నుండి వనస్థలిపురం ఎదుట చిరు వ్యాపారం చేసుకుంటూ దాదాపు 130 కుటుంబాలు జీవనం సాగిస్తున్నారని అన్నారు. ఐదు నెలల కిందట చుట్టుపక్కల కాలనీవాసులు, సంక్షేమ సంఘాల నాయకులు ట్రాఫిక్‌కు ఇబ్బంది అవుతుందని జీహెచ్ఎంసీ అధికారులకు, ట్రాఫిక్ అధికారులకు ఫిర్యాదు చేయడంతో చిరు వ్యాపారస్తులను, తోపుడు బండ్లను తొలగించారని గుర్తు చేశారు. సీఐటీయూ ఆధ్వర్యంలో ఎల్బీనగర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి రాష్ట్ర ప్రచార కార్యదర్శి మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్‌కి ప్రభుత్వం తరఫున ప్రత్యామ్నాయం చూపాలని కోరినట్లు తెలిపారు. జీహెచ్ఎంసీ, ట్రాఫిక్ పోలీస్ అధికారులతో మాట్లాడి ఈ నెల 7న తిరిగి తోపుడు బండ్లను పెట్టించడం జరిగిందన్నారు. మళ్లీ చిరు వ్యాపారస్తుల్ని తొలగించాలని సంక్షేమ సంఘాల పేరుతో కాలనీవాసులు కాంగ్రెస్ పార్టీ ఎల్బీనగర్ ఇంచార్జి మధుయాష్కి గౌడ్‌ను విమర్శిస్తూ వార్తలు పెడుతున్నారని వివరించారు. దయచేసి రాజకీయాలను వ్యాపారస్తుల పైన రుద్దవద్దని కోరారు. ఎమ్మెల్యే జోక్యం చేసుకొని బీఆర్ఎస్ పార్టీకి సంబంధించిన నాయకులతో వార్తలు ఇప్పించవద్దని డిమాండ్ చేశారు. ప్రజలకు చిరు వ్యాపారస్తులకు ట్రాఫిక్ అంతరాయం కలగకుండా, ఇబ్బందులు రాకుండా, చూడాలని ఎమ్మెల్యేని కోరారు. ఈ కార్యక్రమంలో భారతమ్మ, చిన్న, శ్రీను, కోటేశ్వరరావు, జయమ్మ, నరసమ్మ, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

నేడు ఇందిరా పార్కులో

'కేంద్ర బడ్జెట్ వ్యతిరేక ప్రదర్శన'

సీపీఐ(ఎం) రంగారెడ్డి జిల్లా కార్యదర్శి యాదయ్య

తెలంగాణ-హయత్‌నగర్

ఇందిరా పార్కులో నేడు(సోమవారం) నిర్వహించనున్న కేంద్ర బడ్జెట్ వ్యతిరేక ప్రదర్శనను విజయవంతం చేయాలని సీపీఐ(ఎం) రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య కోరారు. మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని జడ్జెస్ కాలనీలో భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) హయత్ నగర్ సర్కిల్ జనరల్ బాడీ సమావేశం సుదర్శన్ రెడ్డి అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు దేశంలో బీజేపీ ప్రభుత్వము తన రూ.55లక్షల కోట్ల బడ్జెట్లో 12 లక్షల కోట్లు వడ్డీలకే సరిపోతుందన్నారు. తెలంగాణ రాష్ట్రానికి ఎలాంటి కేటాయింపులు లేవన్నారు. ఉపాధి హామీ పథకానికి రెండున్నర లక్షలు కేటాయించాలని డిమాండ్ చేస్తుంటే 25 వేల కోట్లకు తగ్గించిందన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మికుల సంక్షేమానికి, ప్రజల సంక్షేమానికి ఒక్క రూపాయి కూడా కేటాయించలేదని, రైతాంగానికి గిట్టుబాటు ధరలు లేవు, గిట్టుబాటు ధరల కొరకు కేటాయింపులు లేవు అన్నారు. ప్రజా వ్యతిరేకమైనది ఈ బడ్జెట్, రైతులకు కానీ, వ్యవసాయ కూలీలకు కానీ, ప్రజలకు కానీ ఎలాంటి ప్రయోజనాలు లేకుండా బడ్జెట్ ప్రవేశపెట్టిందని మండిపడ్డారు. ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రానికి వ్యతిరేకమైన బడ్జెట్‌గా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ 'ప్రజా వ్యతిరేకమైన బడ్జెట్‌కు వ్యతిరేకంగా 10న జరిగే నిరసన ప్రదర్శనలో ప్రజలు, ప్రజాతంత్ర వాదులు, రైతులు, వ్యవసాయ కార్మికులు మొత్తం పాల్గొని జయప్రదం చేయాల్సిందిగా పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) సర్కిల్ కార్యదర్శి కీసరి నర్సిరెడ్డి, సర్కిల్ కమిటీ సభ్యులు బి.భాస్కర్, సిహెచ్ కృష్ణయ్య, సిహెచ్ మల్లేశం, సంధ్య కనకయ్య, శాంతి కుమార్, రాజు, శ్రీనివాస్, మూర్తి, ఏ బూసి నరసింహ తదితరులు పాల్గొన్నారు.



పాలించే వారీగా బడుగు, బలహీన వర్గాలుండాలి



కటికం నర్సింగ్ రావు

నవతెలంగాణ-ఎల్బీనగర్

పాలించే వారీగా బడుగు, బలహీన వర్గాలు ఉండాలని మన ఆలోచన వ్యవస్థాపకులు కటకం నర్సింగ్ రావు అన్నారు. ఆదివారం నాగోల్‌లోని మన ఆలోచన ప్రధానకార్యాలయంలో మన ఆలోచన వ్యవస్థాపకులు కటకం నర్సింగ్ రావు ఆధ్వర్యంలో యాదవ కులస్తుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని కులాలకు పాలించే అవకాశం ఉండాలన్నారు. పేదలు, బడుగు బలహీన వర్గాలకు పాలన లో భాగస్వామ్యం ఉన్నప్పుడే అన్ని వర్గాలు అభివృద్ధి చెందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో పోలె బోయిన సత్తయ్య, బచ్చనబోయిన శ్రీనివాస్ యాదవ్, ప్రతేక ఆహ్వానితులుగా కదిరే కృష్ణ యాదవ్, పిడికిలి రాజు, జాతీయ అధ్యక్షులు డా. ఆవుల వెంకట్ యాదవ్, పిల్లి వెంకటేష్ యాదవ్, బాసబోయిన లింగస్వామి యాదవ్, కన్నెబోయిన సత్తయ్య యాదవ్, చిమల శ్రీనివాస్ యాదవ్, వాసు యాదవ్, బాలరాజ్ యాదవ్, దామోదర్ యాదవ్, బొల్లిగార్ల వీరాంజయనేయులు యాదవ్, మేధావులు, విద్యావేత్తలు, బీసీ ఉద్యమ కారులు పాల్గొన్నారు.

విజయ్‌నేత ఆధ్వర్యంలో వైద్య శిబిరం



నవతెలంగాణ - ఎల్బీనగర్

మల్కాజిగిరి టీడీపీ పార్లమెంట్ హాడ్ హాక్ కమిటీ సభ్యులు బీఎన్‌రెడ్డి టీడీపీ కంటెస్టెంట్ కార్పొరేటర్ గద్దె విజయ్ నేత ఆధ్వర్యంలో బీఎన్‌రెడ్డి డివిజన్‌లోని స్వామి వివేకానంద పార్క్ ఆవరణలో ఆదివారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ముత్తూట్ సంస్థ హైదరాబాద్ వారి సౌజన్యంతో ఏర్పాటు చేశారు. కిడ్నీ, గుండె, లివర్, షుగర్ టెస్టులను ఉచితంగా చేశారు. 18 సంవత్సరాలుగా గద్దె విజయ్‌నేత ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాలు, ఎన్నో సామాజిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు జై సింహా గౌడ్, బత్తుల రవీందర్ రెడ్డి, నందికొండ రవీందర్ రెడ్డి, శివ, సాగర్, అరుణ్, వెంకటేష్ గౌడ్, వెంకట్ రెడ్డి, సుధాకర్, నాగేశ్వరరావు, చంద్రశేఖర్, ముత్యాల రెడ్డి, జంగారెడ్డి, కాలనీ నాయకులు పాల్గొన్నారు.

'గిరిజన సమస్యలు పరిష్కరించాలి'



నవతెలంగాణ-ఎల్బీనగర్

తెలంగాణ గిరిజన సమాఖ్య ఎల్బీనగర్ నియోజకవర్గ సమితి సర్వసభ్య సమావేశం ఎస్ఏ డాంగే భవన్‌లో రమావత్ సక్రునాయక్ అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీపీఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్ర చారి, సీపీఐ పార్టీ ఎల్బీనగర్ నియోజకవర్గం కార్యదర్శి సామిడి శేఖర్ రెడ్డి, గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి జర్పుల శివ నాయక్, సీపీఐ పార్టీ సరూర్‌నగర్ మండల కార్యదర్శి భాతరాజు నరసింహ, సరూర్‌నగర్ మండల సహాయ కార్యదర్శి కందుల సుధాకర్, సీపీఐ పార్టీ హయత్‌నగర్ మండల కార్యదర్శి శ్రీదేవి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనులకు ఇచ్చిన హామీలను నెరవేర్చి వారి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పాలకవర్గాలు ఎస్టీ సబ్ ప్లాన్ దేశవ్యాప్తంగా అమలు చేయాలని, గిరిజనులకు రిజర్వేషన్ 10 శాతం అమలు చేయాలని కోరారు. ఆడపిల్లల అమ్మకాలు అరికట్టాలని, మూఢనమ్మకాలను పారద్రోలాలని పేర్కొన్నారు. బ్యాక్ లాగ్ పోస్టులను భర్తీ చేయాలని, వివిధ శాఖల వారీగా గిరిజన వర్గాల అభివృద్ధి కోసం కేటాయించిన నిధులు దారి మళ్లించకుండా గిరిజనులకే ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు. వివిధ శాఖల వారీగా బకాయిలు గిరిజన నిధులను వెంటనే విడుదల చేయాలని పేర్కొన్నారు. అటవీ హక్కుల చట్టం, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం, గిరిజన చట్టాలను పగడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. తండాల గూడెంల అభివృద్ధికి మరియు గిరిజన ప్రాంతాలకు ప్రత్యేక నిధులు కేటాయించి గిరిజన అభివృద్ధికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలో ఇల్లు లేని నిరుపేద గిరిజన కుటుంబాలకు ప్రభుత్వం ఇండ్ల స్థలాలు, ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గిరిజన సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లేందుకు వీలుగా ఖాళీగా ఉన్న గిరిజన శాఖ మంత్రి పదవిని భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఎస్టీ కమిషన్ వెంటనే ఏర్పాటు చేయాలని, గిరిజన సమస్యలు పరిష్కరించాలని కోరారు. గిరిజన సమస్యలు పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. అందుకు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జైపాల్ నాయక్, సుశీల, శంకర్ నాయక్, శీను, హరీష్, రమేష్, రేణుక, మాధవి, మౌనిక, లక్ష్మి, చందన, అనిత, శోభ, కృష్ణ, రజిత, స్వప్న, రాధిక, చంద్రకళ, ఉప్పలమ్మ, పార్వతమ్మ, లింగస్వామి, రవి,నరేష్, రామచందర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు హయత్ నగర్‌లో
45 ఎలక్ట్రికల్ బస్సులు ప్రారంభం

నవతెలంగాణ-హయత్‌నగర్

నేడు (సోమవారం) హయత్‌నగర్ డివిజన్ పరిధిలో ఉన్న హయత్ నగర్ డిపోలో తొలి విడతగా 45 ఎలక్ట్రిక్(మెట్రో) బస్సులను 1వీ, 156వీ, 158ఎఫ్/వీ, 156/290.290యూ.290.290యూ/229. రూట్లలో ప్రవేశ పెడుతున్నట్లు డిప్యూటీ రీజనల్ మేనేజర్ సూచరిత ఆదివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. పర్యావరణం కాపాడేందుకు గాను, వాతావరణం కాలుష్యం కాకుండా కాలుష్య రహిత ప్రయాణాన్ని ప్రయాణికులకు అందించాలనే ఉద్దేశంతో వాటిని ప్రారంభిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ బస్సులను అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

కుల గణనను 'రీ సర్వే' చేయించాలి

సోషల్ జస్టిస్ పార్టీ అధ్యక్షులు చామకూర రాజు



నవతెలంగాణ-హయత్‌నగర్

బీసీ జనాభాను సంపూర్ణంగా లెక్కించలేదని, ప్రభుత్వం కులగణను 'రీ సర్వే' చేయించాలని సోషల్ జస్టిస్ పార్టీ అధ్యక్షులు చామకూర రాజు డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన కుల గణన లెక్కలు తప్పుల తడకగా ఉందని ఆరోపిస్తూ ఆదివారం ఎల్బీనగర్‌లోని మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం దగ్గర సోషల్ జస్టిస్ పార్టీ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి సోషల్ జస్టిస్ పార్టీ అధ్యక్షుడు చామకూర రాజు హాజరై మాట్లాడారు. ప్రభుత్వం 2024 సామాజిక, ఆర్థిక, విద్య ఉద్యోగ, రాజకీయ, కుల సర్వే రిపోర్ట్‌లో లోపాలున్నాయన్నారు. తెలంగాణ రాష్ట్ర మొత్తం జనాభాతో పాటు బీసీల జనాభాను తగ్గించి చూపారని ఆరోపించారు. సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ కుల సర్వేను మళ్ళీ రీస ర్వే చేయాలని డిమాండ్ చేసారు. ఇకనైనా బీసీ సమాజం మేల్కోవాల్సిన అవసరం ఉన్నదని పిలుపు నిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన కుల సర్వే రిపోర్టును బూత్ లెవెల్, వార్డులు, గ్రామాలు, టౌన్స్, పట్టణాలు, మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు, మండలాలు, అసెంబ్లీ నియోజకవర్గం, పార్లమెంటు నియోజకవర్గం, జిల్లా, రాష్ట్ర స్థాయిలలో అందరికీ అందుబాటులో ఉంచాలని కోరారు. ఈ నిరసనలో సోషల్ జస్టిస్ పార్టీ ఇంచార్జి కేపీ గౌడ్, బీసీ ఇంటలెక్చువల్ ఫోరమ్ ప్రధాన కార్యదర్శి ఆలేటి శ్రీనివాస్ గౌడ్, సోషల్ జస్టిస్ పార్టీ స్పోక్స్ పర్సన్ కొండల్ గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు చెన్న శ్రీకాంత్, సంయుక్త కార్యదర్శి బాలస్వామి, యువజన విభాగం అధ్యక్షులు అనిల్ రజక, సంచారజాతుల సంఘం అధ్యక్షులు ఒంటెద్దు నరేందర్, బీసీ ఇంట లెక్చువల్ ఫోరమ్ రంగారెడ్డి జిల్లా కో ఆర్డినేటర్ గోర శ్యామ్ సుందర్ గౌడ్, బీసీ నేతలు, మేడిగ శ్రీధర్, బోయ పల్లి శ్రీరాములు గౌడ్, పుష్పగిరి, మారోజు రామాచారి, విశ్వనాథుల పుష్పగిరి, సల్వాచారి, నక్క మహేష్ యాదవ్, కాశంశెట్టి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

చంపాపేట్‌లో ఓపెన్ జిమ్ ప్రారంభం



నవతెలంగాణ-చంపాపేట్

ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ పరిధిలో మహంకాళి అమ్మ తోట నందు ప్రజలకు ఆహ్లాదంతో పాటు ఫిట్నెస్ అందించేందుకు ఓపెన్ జిమ్‌లు ఏర్పాటు చేసినట్టు కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి తెలిపారు. ఆదివారం మహంకాళి అమ్మతోటలో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌లను కార్పొరేటర్ ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆహ్లాదకరమైన వాతావరణం, బహిరంగ ప్రదేశాల్లో పేద మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉండేలా వీటిని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు యోగిరాజ్, గాజుల శేఖర్, రాంపురం శ్రీనివాస్, అంజి, బస్తీవాసులు వినీష్, వెంకటేష్, అమన్ సింగ్, శ్రీశైలం, దశరథ్, చంద్రశేఖర్, జగన్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యతో పాటు
వ్యక్తిత్వ వికాసం పెంపొందించడానికి కృషి

నాగార్జున విద్యాసంస్థల చైర్మెన్ విట్టల్ రెడ్డి

నవతెలంగాణ- సిటీ బ్యూరో

విద్యార్థులకు విద్యతో పాటు వ్యక్తిత్వ వికాసం, భావవ్యక్తీకరణ పెంపొందించడానికి నాగార్జున విద్యాసంస్థలు కృషి చేస్తున్నాయని ఆ సంస్థల చైర్మన్ విట్టల్ రెడ్డి తెలిపారు. కర్మన్‌ఘాట్‌లోని నాగార్జున ఐటీ కాన్సెప్ట్ స్కూల్ 11వ వార్షికోత్సవాన్ని చంపాపేటలోని లక్ష్మారెడ్డి గార్డెన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన నృత్య ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. తర్వాత గత ఏడాది పదవ తరగతి పరీక్షలలో జీపీఏ 10 పాయింట్లు సాధించిన 6 మంది విద్యార్థులకు పదివేల రూపాయల బహుమానాన్ని, మెమెంటోలను ప్రదానం చేశారు. అనంతరం చైర్మెన్ మాట్లాడుతూ మాట్లాడుతూ మార్కులు సాధించడానికి జవాబులను బట్టీ పట్టించే విధానం కాకుండా బోధనల విషయంలో పరిజ్ఞానానికి అధిక ప్రాధాన్యతను ఇస్తున్నందున ప్రతి ఏడాది పదవ తరగతిలో పరీక్షల్లో ఉత్తమ ఫలితాలను సాధిస్తున్నట్లు తెలిపారు. విద్యుత్‌తో పాటు విద్యార్థులలో వ్యక్తిత్వ వికాసం, భావవ్యక్తీకరణ పెంపొందించడానికి నాగార్జున విద్యాసంస్థలలో అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చిన్నారులు ప్రశాంతంగా చదువుకునేందుకు అవసరమైన వాతావరణాన్ని తల్లీదండ్రులు తమ ఇంటిలో కల్పించాలని కోరారు. చిన్నారులను మొబైల్ ఫోన్ వంటి పరికరాలకు, జంక్ ఫుడ్ కు దూరంగా ఉంచాలని సూచించారు. సీబీఎస్ఈ సిలబస్‌తో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన నార్త్ ఫీల్డ్ ఇంటర్నేషనల్ స్కూల్‌ను మేడ్చల్ కొంపల్లిలో ప్రారంభించినట్లు విఠల్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సి. హెచ్ సంగమేశ్వర్ గుప్తా, నాగార్జున విద్యా సంస్థల వైస్ చైర్ పర్సన్ జి రజినీ విఠల్ రెడ్డి, సీఏఓ ఏ. శేషారావు, అకాడమిక్ డీన్ ఎస్. రాజశేఖర్, పాఠశాల ప్రిన్సిపాల్ కట్టా రవీందర్ రెడ్డి, ఇంచార్జిలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



వాసవీ ఉచిత కుట్టు మిషన్
శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన ఉప్పల

నవతెలంగాణ- నాగోల్

నాగోలు డివిజన్‌లోని బండ్లగూడలో ఉన్న సహ భావన టౌన్‌లో మాడి శెట్టి నాగేంద్రయ్య గుప్త, బూరెల నవీన్ గుప్తల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాసవీ ఉచిత కుట్టు మిషన్ శిక్షణా కేంద్రాన్ని ఆదివారం టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్, అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రంతో మహిళలకు ఉపాధి కలుగుతుందన్నారు. ఈ సువర్ణ అవకాశాన్ని మహిళలు తప్పక సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కుట్టు మిషన్ దాతలు తాడేపల్లి వేంకటేశం, స్వర్ణ కుమారి, నవీన్ గుప్త, ప్రసన్న పాల్గొన్నారు.



ఆర్యవైశ్య మహాసభ
కార్యదర్శిగా మల్లికార్జున్ గుప్త



నవతెలంగాణ -చంపాపేట్

యాకుత్‌పురా నియోజకవర్గంలో ఉన్న వాసవీ కన్యకా పరమేశ్వరి దేవాలయానికి తెలంగాణ ప్రభుత్వం దేవాదాయ ధర్మ శాఖ వారు తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శి కొండ్లె మల్లికార్జున్ గుప్తను సింగిల్ ట్రస్టీగా నియమించారు. ఈ మేరకు ఆదివారం ఆయనకు ఎమ్మెల్సీ బుగ్గారపు దయానంద్ నియామక పత్రం అందజేశారు. అనంతరం పలువురు మల్లికార్జున్‌ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు సరాబ్ లక్ష్మణ్ గుప్త, మాజీ అధ్యక్షులు కాసనకోట రాజశేఖర్ గుప్త, కాశెట్టి పాండు గుప్త, కూర జయరాములు గుప్త, మ్యాడం దయాకర్ గుప్త, హైదరాబాద్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శి కటకం శివకుమార్, లాల్ దర్వాజా గౌలిపుర ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షులు శ్రీరామ్ కోటయ్య, శ్రీధర్, మల్లికార్జున, బెజుగం చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ మేడ్చల్ మున్సిపల్ మహిళా అధ్యక్షురాలిగా ప్రేమలత



నవతెలంగాణ- మేడ్చల్

కాంగ్రెస్ మేడ్చల్ మున్సిపల్ మహిళా అధ్యక్షురాలిగా పట్టణానికి చెందిన చెవిటి ప్రేమలత నియామకమయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తానని తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులైన ప్రజలందరికీ అందజేసేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. తనపై నమ్మకంతో మున్సిపల్ మహిళా కాంగ్రెస్ అధ్యక్ష పదవీ బాధ్యతలు కట్టబెట్టిన పార్టీ అధిష్టానానికి ధన్యవాదాలు తెలిపారు.

గుర్రం డెక్కను తొలగించి వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేస్తా

- కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్



నవతెలంగాణ - చర్లపల్లి

గుర్రం డెక్కను తొలగించి చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్ ఏర్పాటు కోసం కృషి చేస్తున్నట్లు కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ అన్నారు. నాచారం ఎర్రకుంట, పటేల్ కుంట చెరువులోపల గుర్రపు డెక్క పెరిగి దోమలు విపరీతంగా పెరిగాయని, ఇదివరకు చెరువులో నుండి తొలగించిన గుర్రపు డెక్కన్ చెరువు కట్టపై వదిలేయడంతో, పక్కనే ఆనుకొని ఉన్న ఎరుకల బస్తీలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, తక్షణమే గుర్రపు డెక్క తొలగింపు పనులు చేపట్టాలని స్థానిక బస్తీ వాసులు కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జీవన్ కుమార్, అనంతచారి, సయ్యద్ ఇబ్రహీం, సత్తార్, సలీం, రబ్బాని, రమేష్, సాయిజెన్ శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సైన్స్ ఫెయిర్ ఉపయోగపడుతుంది



- సీఆర్‌పీఎఫ్ అసిస్టెంట్ కమాండర్ డాక్టర్ నాగిరెడ్డి
- నారాయణ పాఠశాలలో ఘనంగా సైన్స్ ఫెయిర్ సంబరాలు



నవతెలంగాణ-కాప్రా

విద్యార్థుల్లోని ప్రతిభను వెలికి తీసేందుకు సైన్స్ ఫెయిర్ ఎంతగానో దుహదపడుతుందని సీఆర్‌పీఎఫ్ అసిస్టెంట్ కమాండర్ డాక్టర్ నాగిరెడ్డి, ఎన్ఐటీ వెంకటరామన్, బిరాయణ అన్నారు. ఈసీఐఎల్‌లోని నారాయణ పాఠశాలలో ప్రిన్సిపాల్ మంజు భార్గవి ఆధ్వర్యంలో విజ్ఞాన ప్రదర్శన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులు చేసిన విజ్ఞాన ప్రాజెక్టులు, పలు సాంస్కృతిక ప్రదర్శన, నమూనా ప్రాజెక్టును అందరికీ వివరిస్తూ ఆకట్టుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ.. విద్యార్థులలో విజ్ఞాన శాస్త్రం పట్ల ఆసక్తి పెంచడానికి, వారిలోని సృజనాత్మకతను వెలికితీయడానికి విజ్ఞాన ప్రదర్శనలు తోడ్పడతాయన్నారు. విద్యార్థులకు చిన్నప్పటి నుండి నాయకత్వ లక్షణాలు, సమాజం పట్ల అవగాహన, దేశభక్తిని పెంపొందించాలని సూచించారు. విద్యార్థులు వివిధ విభాగాలలో వందకుపైగా ప్రదర్శనలు చేశారు. సైన్స్‌కు సంబంధించిన విషయాలే కాకుండా సంస్కృతిని గురించి చారిత్రక విషయాలనుపై వరించారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం పురుషోత్తం రెడ్డి, హై స్కూల్ కోఆర్డినేటర్ ఈ కిడ్స్ ఈ చాంప్స్ కోఆర్డినేటర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎర్రజెండాతోనే సమ సమాజ స్థాపన

- సీపీ(ఐ) ఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ
- మేడ్చల్ జిల్లా కార్యదర్శి సత్యం ఆధ్వర్యంలో వెస్లీకి ఘనంగా సన్మానం



నవతెలంగాణ-ఉప్పల్

దేశంలో సమ సమాజ స్థాపన, నవ సమాజ స్థాపన ఎర్రజెండాతోనే సాధ్యమని తెలంగాణ సీపీ(ఐ)ఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు. ఆదివారం సీపీ(ఐ)ఎం ఉప్పల్ పార్టీ కార్యాలయంలో మేడ్చల్ జిల్లా కార్యదర్శి సత్యం ఆధ్వర్యంలో జాన్‌వెస్లీని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన కార్యకర్తలు ఉద్దేశించి మాట్లాడుతూ.. పేద ప్రజ సమస్యలపై సీపీఐ(ఎం) నాయకులు నిరంతరం, పోరాడుతూనే ఉండాలని పిలుపునిచ్చారు. ప్రజా సమస్యల ఉన్నంతవరకు ఎర్రజెండా ఉంటుందని అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు శ్రీరామ్ నాయక్, హిమబిందు, మేడ్చల్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.వినోద, రాజశేఖర్, ఉప్పల్ సర్కిల్ కార్యదర్శి జే. వెంకన్న, సర్కిల్ కమిటీ సభ్యులు ఊర్మిళ, లలిత, నాగరాజు, శేషు, భీష్మాచారి, వై. వెంకటేశ్వర్లు, పార్టీ ఉప్పల్ సర్కిల్ నాయకులు మురళీమోహన్, పట్టాభి రామయ్య, వెంకటేష్, ఊర్మిళ, కుమార్, పరశురాం, బాలయ్య, రవి, తదితరులు పాల్గొన్నారు.

బోడిగ బాలయ్య ట్రస్ట్ సేవలు అభినందనీయం

- మల్కాజిగిరి అడిషనల్ డీసీపీ వెంకటరమణ



నవతెలంగాణ - చర్లపల్లి

బోడిగ బాలయ్య ట్రస్టు సేవలు అభినందనీయమని మల్కాజిగిరి అడిషనల్ డీసీపీ వెంకటరమణ అన్నారు. చర్లపల్లి డివిజన్ పరిధిలోని ఈసీ నగర్ కమ్యూనిటీ హాల్‌లో బొడిగ బాలయ్య ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ ఓపెన్ చెస్ చాంపియన్షిప్-2025 ప్రారంభమయ్యాయి. కాగా ఆదివారం బహుమతుల ప్రదానోత్సవానికి డీసీపీ హాజరై ప్రసంగిస్తూ.. తల్లిదండ్రులు చనిపోయాక వారి జ్ఞాపకార్థం సమాజసేవ చేస్తున్న బోడిగ బాలయ్య ట్రస్ట్‌ను అభినందించారు. తెలంగాణ ఓపెన్ చెస్ చాంపియన్ షిప్ టోర్నమెంట్ నిర్వహించి క్రీడాకారులను ప్రోత్సహించడం, బాలింతలకు గుడ్లను అందజేయడం, అంతిమయాత్రకు రథం అందజేయడం, స్కూల్ విద్యార్థులకు టై, బెల్టు, షూ, యూనిఫామ్ అందజేయడం అభినందనీయమన్నారు. అనంతరం ట్రోఫీలో ఓపెన్ కేటగిరిలో గెలుపొందిన క్రీడాకారులు సాత్విక్, విజయ్ కుమార్, మహేందర్ బహుమతులను, ప్రశంసా పత్రాలను అందజేశారు. అనంతరం వివిధ విభాగాలలో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమానికి చర్లపల్లి కాలనీల సమాఖ్య సీసీఎస్ అధ్యక్షుడు ఎంపల్లి పద్మారెడ్డి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో చర్లపల్లి పోలీస్ స్టేషన్ ఎస్ఐ హరివేందర్, బీఆర్ఎస్ నాయకులు, కాంటెస్ట్ కార్పొరేటర్ నేమూరి మహేష్ గౌడ్, బోడియా బాలయ్య ట్రస్ట్ చైర్మన్ రవీంద్ర గౌడ్, అధ్యక్షుడు రాజు గౌడ్, ట్రస్ట్ సభ్యులు వందన గౌడ్, పి.సంజయ్, కె.బాల్ రాజ్ పాల్గొన్నారు.

సుబ్రహ్మణ్యస్వామి విగ్రహ ప్రతిష్టకు రావాలని ఆహ్వానం



నవతెలంగాణ - చర్లపల్లి

చర్లపల్లి డివిజన్‌లోని చర్లపల్లి శ్రీ సీతారామ చంద్ర స్వామి దేవస్థానం సుబ్రహ్మణ్యస్వామి ప్రతిష్ఠ మహోత్సవానికి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్‌ను ముఖ్యఅతిథిగా హాజరు కావాలని ఆదివారం రామాలయ గుడి కమిటీ సభ్యులు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో చర్లపల్లి డివిజన్ కాంగ్రెస్ నాయకులు జోన్ల సత్తిరెడ్డి, రామాలయ గుడి అధ్యక్షులు సంజీవరెడ్డి, కొమ్ము సురేష్, బాల్ రెడ్డి, అనిల్ కుమార్ పాల్గొన్నారు.

కుషాయిగూడ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ భాస్కర్‌రెడ్డికి సన్మానం



నవతెలంగాణ-కాప్రా,చర్లపల్లి

కుషాయిగూడ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన భాస్కర్‌రెడ్డిని కుషాయిగూడ రెడ్డి సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఆధ్వర్యంలో కార్యవర్గ సభ్యులు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువాతో సన్మానించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు నాగిళ్ల బాల్ రెడ్డి, కార్యదర్శి మొగిలి రాఘవరెడ్డి, ఉపాధ్యక్షులు బీవీ నరసింహారెడ్డి, సుడిగు మహేందర్ రెడ్డి, సామ వెంకరెడ్డి, తోటకూర సురేష్ రెడ్డి, రావిపల్లి రవీందర్ రెడ్డి, పి మైపాల్ రెడ్డి, వెంకట్ రెడ్డి, బొల్లంపల్లి రామచంద్రారెడ్డి, సెంచు రెడ్డి, ఎం జగన్ మోహన్ రెడ్డి, హనుమంత రెడ్డి, జైపాల్ రెడ్డి తదితర రెడ్డి సోదరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా నడవాలి

- కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్



నవతెలంగాణ - జవాహర్ నగర్

ప్రతి ఒక్కరూ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలని జవహర్ నగర్ కాంగ్రెస్ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ అన్నారు. ఆదివారం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని స్థానిక బాలాజీ నగర్ చౌరస్తాలో భారత రాజ్యాంగ పరిరక్షణ సమితి నిర్వాహకులు మహంకాళి భిక్షపతి ఆధ్వర్యంలో అంబేద్కర్, జగ్జీవన్‌రాంలకు 26వ జ్ఞానమాల సమర్పణ కార్యక్రమానికి హాజరై పూలమాలలు సమర్పించారు. జ్ఞానమాల నిర్వాహకులు భిక్షపతి అంబేద్కర్ ఫోటోను శ్రీకాంత్ యాదవ్‌కు బహుమతిగా అందించారు. కులాలకు మతాలకు, పార్టీలకు, అతీతంగా, భారత రాజ్యాంగం వర్ధిల్లాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బింగి సతీష్ గౌడ్, సోమ నర్సింగరావు ముదిరాజ్, కన్నెమైన రాజు యాదవ్, కళాకారులు గడ్డం గిరి, గాద రమేష్, తదితరులు పాల్గొన్నారు.

రెడ్డి సంఘం అభివృద్ధికి కృషి చేస్తా



- రెడ్డి సంఘం అధ్యక్షుడు రామిడి విజయ్ రెడ్డి

నవతెలంగాణ-కీసర

రెడ్డి సంఘం అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని రెడ్డి అసోసియేషన్ కీసరగుట్ట అధ్యక్షుడు రామిడి విజయ్ రెడ్డి తెలిపారు. ఆదివారం కీసరగుట్ట శ్రీ రామలింగేశ్వర స్వామి క్షేత్రం వద్ద రెడ్డి అసోసియేషన్ కీసరగుట్ట (రిజిస్ట్రేషన్ నం: 431/2009) నూతన భవనంలో జరిగిన ఎన్నికల్లో సభ్యుల ఏకగ్రీవ సమ్మతితో నూతన కమిటీ ఎన్నుకున్నారు. అధ్యక్షుడుగా రామిడి విజయ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా బండారి శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారిగా రామిడి సుధాకర్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా గుర్రం వరకాంత్ రెడ్డి, బలిజోని బావి అంజి రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా పన్నాల బాల్‌రెడ్డి, బలిజోని బావి రాజి రెడ్డి, కందాడి రామగోపాల్ రెడ్డి, సలహాదారులుగా బలిజోని బావి రాంరెడ్డి, పన్నాల బుచ్చి రెడ్డి, నల్ల వెంకట్ రెడ్డి, గుర్రం వెంకట్ రెడ్డి, సింగిరెడ్డి బాలకృష్ణ రెడ్డిలను ఎన్నుకున్నారు. అనంతరం రెడ్డి అసోసియేషన్ కీసరగుట్ట (కీసర) సంఘం అధ్యక్షుడు రామిడి విజయ్ రెడ్డి మాట్లాడుతూ సభ్యుల తనపై ఉంచిన నమ్మకానికి కృతజ్ఞతలు తెలిపారు.

సంఘం అభివృద్ధికి నిరంతరంగా కృషి చేస్తానని తెలిపారు. సంస్థ అభివృద్ధి కోసం సమిష్టిగా పనిచేస్తేనే మంచి ఫలితాలు సాధించగలమన్నారు. అందరి సహకారంతో ముందుకు సాగుదామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామిడి పుల్లారెడ్డి, గుర్రం బస్వ రెడ్డి, సుంకరి కృష్ణా రెడ్డి, బలిజోని బావి రఘుపతి రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, మేకల కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

మహనీయులకు జ్ఞానమాల సమర్పణ



నవతెలంగాణ-కాప్రా

డాక్టర్ ఏఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలోని జమ్మిగడ్డ బీజేఆర్ కాలనీ చౌరస్తాలోని మహనీయులు డాక్టర్ బీఆర్ అంబేద్కర్, మహాత్మ జ్యోతిరావు పూలే, బాబు జగ్జీవన్ రావు విగ్రహాలకు జమ్మిగడ్డ జ్ఞానమాల టీం కన్వీనర్ తాడూరి గగన్ కుమార్ ఆధ్వర్యంలో 141వ వారం పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం దమ్మాయిగూడ ఆదిత్య హాస్పటల్ వారు నిర్వహించిన ఫ్రీ హెల్త్ క్యాంప్‌లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టీటీడీపీ మాజీ కార్యదర్శి, ఉప్పల్ నియోజకవర్గం ఆడహాక్ కమిటీ మెంబర్ నీరుకొండ సతీష్ బాబు, నరసింహ చారి, దయానంద్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

కొండాపూర్‌లో ఉచిత వైద్య శిబిరం



నవతెలంగాణ-ఘట్కేసర్

కొండాపూర్ గ్రామంలో ట్రినిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని గోపాల్‌రెడ్డి ప్రారంభించారు. ఈ శిబిరంలో ద్వారా 138 మందికి రక్తపోటు, షుగర్, కొలెస్ట్రాల్ పరీక్షలు చేశారు. డాక్టర్ ఎస్.డి.ఎస్. రాజు, డాక్టర్ ప్రగతి నేతృత్వంలోని వైద్య బృందం రోగులకు అవసరమైన చికిత్స చేశారు. ట్రినిటీ హాస్పిటల్ మేనేజ్‌మెంట్ బృందం, ఎలిజబెత్ మేడం, అమృత్ రాజ్, శిబిర నిర్వాహకుడు కార్తీక్ సమన్వయంతో ఈ కార్యక్రమం నిర్వహించారు. కమ్యూనిటీ ఆరోగ్య పరిరక్షణలో ట్రినిటీ హాస్పిటల్ తన నిబద్ధతను మరోసారి రుజువు చేస్తూ, భవిష్యత్తులో ఇలాంటి మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు హాస్పిటల్ ప్రతినిధులు తెలిపారు.

గోపాల్ రావు కుటుంబానికి ఎంపీ ఈటల పరామర్శ



నవతెలంగాణ-ఘట్కేసర్

బీజేపీ మాజీ మండల అధ్యక్షుడు చలువాది ప్రవీణ్ రావు సోదరుడు ఇటీవల రోడ్డు ప్రమాదంలో ప్రమాదవశాత్తు మృతి చెందడంతో ఆదివారం ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని అంకుషాపూర్ గ్రామంలో ఆయన నివాసంలో నిర్వహించిన దశదినకర్మలో ఎంపీ ఈటల గోపాల్‌రావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు బుద్ధి శ్రీనివాస్, జనరల్ సెక్రెటరీ జిల్లాల తిరుమలరెడ్డి, ఉపాధ్యక్షుడు ఖమ్మం లక్ష్మారెడ్డి, బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడు కొమ్మిడి మహిపాల్‌రెడ్డి, మండలాధ్యక్షుడు బసవరాజ్, నాయకులు బద్దం నరసింహారెడ్డి, కృష్ణారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కాళిదాస్ బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

- బాలాజీ నగర్ ఏఈ సాంబశివ రావు



నవతెలంగాణ - జవహర్ నగర్

వేసవి కొరతను అధిగమించేందుకు చేస్తున్న మరమ్మతులలో భాగంగా సోమవారం 33 కేవీ బాలాజీ నగర్ నుండి వెలువడే ఆరు 11కేవీ ఫీడర్లు సంతోష్ నగర్, సాయిబాబా, శివాజీ నగర్, మహంకాళి, డెంటల్ కాలేజ్, లక్ష్మి నర్సింహా ఫీడర్లలో ఉదయం 11గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని, వినియోగదారులు సహకరించాలని బాలాజీ నగర్ ఏఈ సాంబశివ రావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను అమలు చేయాలి



- సీపీఎంఎల్ న్యూ డెమోక్రసి ప్రధాన కార్యదర్శి ఝాన్సీ
- 20న ప్రజా ప్రదర్శన బహిరంగ సభకు వేలాదిగా తరలిరావాలి
- మేడ్చల్ నాయకులు శివబాబు

నవతెలంగాణ - జవహర్ నగర్

రేవంత్ రెడ్డి సర్కార్ ఇచ్చిన అరు గ్యారెంటీలు, హామీలన్నింటినీ తక్షణమే అమలు చేయాలని సీపీఎంఎల్ న్యూ డెమోక్రసీ హైదరాబాద్ -రంగారెడ్డి-మేడ్చల్ జిల్లాల ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ ఝాన్సీ అన్నారు. ఆదివారం జవహర్ నగర్ అంబేద్కర్ విగ్రహం వద్ద సీపీఎంఎల్ న్యూ డెమోక్రసీ మేడ్చల్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో కామ్రేడ్ శివ బాబు అధ్యక్షతన ఈనెల 20న హైదరాబాద్‌లో సాగే ప్రజాప్రదర్శన బహిరంగ సభకు వేలాది మంది తరలిరావాలని ఆదివారం నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 14 నెలలు గడుస్తున్నా ఇచ్చిన హామీలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడ అన్నట్లుగా తయారైందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం మినహా మిగిలిన ఐదు గ్యారంటీలలో కొన్ని ఇంకా ప్రారంభమే కాలేదన్నారు. నిరంకుశ పాలనకు స్వస్తి చెప్పి ప్రజల ఆకాంక్షల మేరకు పూర్తిస్థాయి ప్రజాస్వామ్య పాలన అందించాలన్నారు. రేవంత్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు కోసం అన్ని వర్గాల ప్రజానీకం గొంతెత్తాలని సీపీఎంఎల్ న్యూ డెమోక్రసీ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షురాలు అరుణ, జిల్లా ప్రధాన కార్యదర్శి అనురాధ, పీవోడబ్ల్యూ జిల్లా ఉపాధ్యక్షులు జయసుధ, ఆటో యూనియన్ ప్రధాన కార్యదర్శి రామ్ రెడ్డి, పీడీఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షుడు తీగల శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

వెట్టి చాకిరీ నిర్మూలన చట్టంపై అవగాహన కల్పించాలి

- కాంగ్రెస్ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్
- దివ్యదిశ సంస్థ ఆధ్వర్యంలో వెట్టి చాకిరీ వ్యవస్థ నిర్మూలన దినోత్సవం



నవతెలంగాణ - జవాహర్ నగర్

వెట్టి చాకిరీ నిర్మూలన చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించాలని జవహర్ నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ అన్నారు. ఆదివారం వెట్టి చాకిరీ వ్యవస్థ నిర్మూలన దినోత్సవం సందర్భంగా జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అంబేద్కర్ విగ్రహం వద్ద దివ్యదిశ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటికీ వెట్టి చాకిరీ కొనసాగుతున్నదని వెట్టి చాకిరీ నిర్మూలన చట్టాన్ని పటిష్ఠంగా అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వం మరియు ప్రతి ఒక్క పౌరుడుపై ఉందన్నారు. మానవ అక్రమ రవాణా , మరియు బాల కార్మికులు అయి ఉండోచ్చు వారిని గుర్తించి వారిని హింసా కు దోపిడీ కి గురికాకుండా స్వేచ్ఛగా గౌరవం గా జీవించడం కోసం ప్రతి ఒక్కరం కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కుతాడి సాయికుమార్, బింగి సతీష్ గౌడ్, లేబర్ యూనియన్ గౌరవ అద్యక్షులు కొయ్యడ వెంకటేష్ , అద్యక్షులు నంగనూరి యాదయ్య కె .రాజు యాదవ్ , సాయి కృష్ణ, దివ్య దిశ సంస్థ వాలంటీర్లు దీపక్ శంకర్ నాగరాజు అరుణ్ ప్రియాంక సీమ పవన్ తదితరులు పాల్గొన్నారు.



కృష్ణానగర్ కాలనీలోని మైసమ్మ, పోచమ్మ ఆయల పదో వార్షికోత్సవం సందర్భంగా కాంగ్రెస్ నాయకులు రాజయ్య ఆహ్వానం మేరకు ఆలయ చైర్మెన్ సురేందర్ రెడ్డి, మల్లారెడ్డి, బాలయ్య గౌడ్, అంజయ్య గౌడ్‌తో కలిసి శ్రావణ్‌కుమార్ గౌడ్, వెంకటేష్‌లు అమ్మవారి ఆశీర్వాదం తీసుకున్నారు. వారి వెంట దినేష్, నరేందర్, రాజు ఉన్నారు.
-నవతెలంగాణ,కాప్రా

అడ్డగోలుగా చెట్లు నరికివేత

- అటవీ శాఖ అధికారులు చర్యలు చేపట్టాలని స్థానికుల డిమాండ్



నవతెలంగాణ - చర్లపల్లి

ఇంటికి అడ్డుగా ఉందని యంత్రాలతోని భారీ కొమ్మలను మొత్తంగా తెగ నరికేసి చెట్లును మోడుగా చేశారు. స్థానికులు ఇదేంటి అని ఎందుకు నరికేస్తున్నారని ప్రశ్నిస్తున్న క్రమంలోని వెంట తెచ్చుకున్న వాహనంలో కొన్ని కొమ్మలను నింపుకొని, మరికొన్ని కొమ్మలను అలాగే వదిలేసి వెళ్లిపోయారు. ఈ ఘటన ఆదివారం చర్లపల్లి డివిజన్ పరిధిలోని నాగార్జున నగర్ మెయిన్ రోడ్డులో కన్పించింది. ఎలాంటి విద్యుత్ తీగలు లేకున్నప్పటికీ పాత రిలయన్స్ వద్ద మూడు పెద్ద పెద్ద చెట్లు ఓ భవనం యజమానితో బేరం మాట్లాడుకుని మొదలు నరికేశారు. చెట్ల నరికివేత విషయమై మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అటవీశాఖ, కాప్రా సర్కిల్ ఉద్యానవనం శాఖ అధికారులు విచారణ జరిపి చర్యలు చేపట్టాలని చర్లపల్లి కాలనీల సమాఖ్య (సీసీఎస్) వేదికగా నాగార్జున నగర్ కుటుంబాల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.



అపురూపం.. పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ -శామీర్‌పేట

శామీర్ పేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1999-2000 విద్యా సంవత్సరం 10వ తరగతి అభ్యసించిన పూర్వ విద్యార్థులు ఆదివారం లియోనియా రిసార్ట్స్‌లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ముందుగా విద్యా, బుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా చిన్ననాటి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం నాగేశ్వర్ రావు, ఉపాధ్యాయులు లలిత, జనార్ధన్ చారి, కృష్ణారెడ్డి, వినల్, రవి, అనురాధ, పుష్పలత, పద్మ, శ్రీరాములు, కృష్ణ, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్
సోమవారం | ఫిబ్రవరి 10, 2025 | www.navatelangana.com

'ప్రత్యేక' పాలనకు 12 నెలలు



- ప్రజాప్రతినిధుల్లేక వెలవెలబోతున్న పంచాయతీలు
- గ్రామాల్లో ఎక్కడి సమస్యలు అక్కడే
- నిధుల్లేక కుంటుపడుతున్న అభివృద్ధి
- పట్టించుకోని ఇన్‌చార్జి డీపీఓ..!

నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రజాప్రతినిధులు కనిపించకపోవడంతో గ్రామాల్లో సమస్యలు తిష్ట వేశాయి. సర్పంచ్ పదవీకాలం ముగిసిన తర్వాత ప్రభుత్వం పంచాయతీలకు ప్రత్యేకాధికారులను నియమించి 12 నెలలు పూర్తయింది. జీపీలకు పాలకవర్గాలు లేకపోవడంతో ప్రభుత్వాలు పంచాయతీలకు నిధులు విడుదల చేయడం లేదు. దీంతో గ్రామాల్లో ఎక్కడి సమస్యలు అక్కడే పేరుకుపోయాయి. ప్రత్యేకాధికారులు చుట్టపు చూపుగా వచ్చి వెళ్తుండటంతో సమస్యలను ఎవరికి చెప్పుకోవాలో తెలియక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇన్‌చార్జి డీపీఓ సైతం పట్టించుకోవడం లేదని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

3 మండలాలు.. 34 గ్రామ పంచాయతీలు

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలోని 3 మండలాల పరిధిలో 34 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. గతేడాది ఫిబ్రవరి 1వ తేదీన పంచాయతీ పాలకవర్గాల గడువు ముగిసింది. 2వ తేదీన గ్రామపంచాయతీలకు ప్రత్యేకాధికారులను ప్రభుత్వం నియమించడంతో బాధ్యతలు స్వీకరించారు. మండలాలు, గ్రామాలకు దాదాపు గెజిటెడ్ అధికారులనే ప్రత్యేకాధికారులుగా నియమించారు. ఏడాదిగా ప్రత్యేకాధికారుల పాలన కొనసాగుతుండటంతో గ్రామాల అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు విడుదల చేయడం లేదు. దీంతో సమస్యలు పేరుకుపోయి. ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. గత డిసెంబర్ వరకు ఇంటి పన్నుల వసూళ్లతోనే పంచాయతీల పరిపాలన కొనసాగింది. కార్మికుల వేతనాలు సైతం పన్నుల వసూళ్లతోనే చెల్లించారు. జనవరి నుంచి ప్రభుత్వం నేరుగా కార్మికుల ఖాతాల్లో వేతనాలు జమ చేస్తోంది. పన్నుల రూపంలో వచ్చిన నిధులతోనే జీపీల్లోని పారిశుధ్య పనులు, క్లోరినేషన్, వీధిలైట్లు, ఇతర పనులు చేస్తున్నారు.

పట్టించుకోని ఇన్‌చార్జి డీపీఓ..!

జిల్లా పంచాయతీ అధికారి వెంకయ్య రెండు నెలల క్రితం నల్లగొండ జిల్లాకు బదిలీపై వెళ్లారు. దీంతో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారికే ఇన్‌చార్జి డీపీఓగా అదనపు బాధ్యతలను అప్పగించారు. ఇప్పటికే 'దిశ' సమావేశం, ఇందిరమ్మ మహిళా క్యాంటీన్ల ఏర్పాటు వంటి కార్యక్రమాల అమలులో డీఆర్‌డీఓ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్టు ఆరోపణలు ఉన్నాయి. ఈ అధికారికే పంచాయతీ బాధ్యతలను కూడా అప్పగించడంతో జీపీలను పట్టించుకోక పోగా.. ఒక్క రోజు కూడా గ్రామాలను తనిఖీ చేయలేదనే గుసగుస వినిపిస్తోంది. గ్రామాల స్థితిగతులు, అభివృద్ధి, పన్నుల వసూలు లాంటి వ్యవహారాలను పట్టించుకోకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మరి పంచాయతీ ఎన్నిక ఏర్పాట్లనైనా సరిగా చేస్తారో..? లేదో..? వేచి చూడాలి.

త్వరలో ఎన్నికలు..!

ఈ నెలాఖరులోగా గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఐదేండ్లకోసారి ప్రభుత్వం గ్రామ పంచాయతీ, జిల్లా పరిషత్, మండల పరిషత్ పాలకవర్గాల గడువుకు ముందే ఎన్నికలు నిర్వహించాల్సి ఉంటుంది. పంచాయతీ పాలక వర్గాల గడువు ముగింపునకు రెండు నెలల ముందే రాష్ట్రంలో శాసనసభ ఎన్నికలు జరిగి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. దీంతో అప్పటికప్పుడు జీపీ ఎన్నికల నిర్వహణ అసాధ్యమని తాత్కాలికంగా వాయిదా వేసి ప్రభుత్వం, ప్రత్యేకాధికారులను నియమించింది. 6 నెలల్లోగా ఎన్నికలు నిర్వహించాల్సి ఉండగా మరో 6 నెలలపాటు ప్రత్యేక పాలనను పొడిగించింది. ప్రస్తుతం ఏడాది పూర్తయి ఇటీవలే ప్రభుత్వం నుంచి జీపీ ఎన్నికలపై స్పష్టత వచ్చింది. మండల పరిషత్, జిల్లా పరిషత్ పాలకవర్గాల పాలన గతేడాది జూలైలో ముగిసింది. గ్రామాల్లో ప్రజాప్రతినిధుల పాలన లేకపోవడంతో తమ సమస్యలు ఎవరికి చెప్పుకోవాలో తెలియక ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రత్యేకాధికారుల నిర్లక్ష్యం మూలంగా అందకుండా పోతున్నాయని ప్రజలు విమర్శిస్తున్నారు.

ఆశావహుల ఎదురుచూపు

జీపీ ఎన్నికలు ఎప్పుడెప్పుడా అని ఆశావహులు ఎదురు చూస్తున్నారు. ఎన్నికల ఏర్పాట్లకు అధికార యంత్రాంగం సన్నద్ధమై ఉంది. ఇప్పటికే ఓటర్ల తుది జాబితా ప్రకటించి బ్యాలెట్ బాక్సులను సిద్ధం చేశారు. సర్పంచ్ అభ్యర్థుల గుర్తులను సైతం కేటాయించి బ్యాలెట్ పేపర్లను ముద్రించారు. ఫిబ్రవరి చివరి వారంలోపు ఎన్నికలు ఉంటాయని భావిస్తున్నప్పటికీ బీసీ రిజర్వేషన్లపై ఇంకా స్పష్టత రాకపోవడంతో ఆలస్యమయ్యే అవకాశాలు కనిపిస్తున్నట్టు సమాచారం. మార్చి, ఏప్రిల్ నెలలో పదో తరగతి, ఇంటర్ పరీక్షలు ఉండటంతో ఎన్నికలకు ప్రభుత్వం మొగ్గుచూపక పోవచ్చని అధికారులు చర్చించుకుంటున్నారు. జీపీ ఎన్నికల ముందే జిల్లా, మండల పరిషత్ ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉందని తెలుస్తోంది.

రూ. కోట్లలో బకాయిలు

జిల్లాలోని గ్రామ పంచాయతీలకు సుమారు రూ.కోట్లలో బకాయిలు పెండింగ్‌లో ఉన్నట్టు తెలుస్తోంది. గ్రామాల్లో సీసీ రోడ్లు, వీధిలైట్లు, తాగునీటి పైపులైన్ లీకేజీలకు మరమ్మతులు, పారిశుధ్య పనుల నిర్వహణ లాంటి పనులను మాజీ సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు చేపట్టారు. ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు అవుతాయనే ఆశతో గ్రామాల్లో పనులు చేయగా ఏడాది దాటినా నేటికీ వారికి బిల్లుల చెల్లింపు జరగలేదు. ప్రభుత్వం నిధులు మంజూరు చేయకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని వారు. ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డబ్బులు వడ్డీకి తీసుకొచ్చి గ్రామాల్లో అభివృద్ధి పనులు చేస్తే ఇప్పటి వరకు బిల్లులు రాలేదని వాపోతున్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి పెండింగ్ బిల్లులు చెల్లించాలని కోరుతున్నారు.

ఘనంగా సైన్స్ దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-బాలానగర్

బోరబండలోని అల్లాపూర్, గాయత్రి నగర్ కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో నాలెడ్జ్ హబ్ పేరిట "సైన్స్ ఫెయిర్" నిర్వహించారు. దీనిలో విద్యార్థులు అందరూ ఎంతో ఆసక్తిగా పాల్గొన్నారు. వారు చేసిన "ప్రోజెక్ట్" గురించి తల్లిదండ్రులకు వివరించారు. పాఠశాల ప్రిన్సిపాల్ తన్నీరు వేణుగోపాల్ మాట్లాడుతూ పిల్లలలోని సృజనాత్మకమైన టాలెంట్ వెలికితీసి వారిని ప్రోత్సహించడంలో కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ముందడుగులో ఉంటుందని అన్నారు."సైన్స్ ఫెయిర్" తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొని అభినందించారు.

పీఆర్‌టీయూటీఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుగా బాలాజీ



నవతెలంగాణ-సిటీబ్యూరో

పీఆర్‌టీయూటీఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులుగా బి.బాలాజీ నియమితులయ్యారు. ఈ మేరకు ఆదివారం ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పుల్గం దామోదర్ రెడ్డి చేతుల మీదుగా ఆయన నియా మక పత్రం అందుకున్నారు. ఈ కార్యక్రమంలో నల్గొండ, ఖమ్మం, వరంగల్ ఎమ్మెల్సీ అభ్యర్థి శ్రీపాల్ రెడ్డి, కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ ఎమ్మెల్సీ అభ్యర్థి వంగ మహేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ మోహన్ రెడ్డి, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు మధుసూదన్ రెడ్డి, కొండల్ రెడ్డి, సత్తిరెడ్డి, జ్యోతి, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నగరంలోనే బెస్ట్ స్టోర్ ప్యూర్ ఓ నాచురల్



నవతెలంగాణ-కూకట్‌పల్లి

నగర ప్రజలకు తాజా పండ్లు, కూరగాయలతో పాటు గ్రాసరి సైతం అందుబాటులోకి తీసుకువచ్చి వినియోగదారుల మన్ననలు పొందుతున్న బెస్ట్ స్టోర్ ప్యూర్ ఓ నాచురల్ అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. కూకట్‌పల్లి వివేకానంద నగర్ కాలనీలో ప్రారంభమైన ప్యూర్ ఓ నాచురల్ 50 వ స్టోర్ యాజమాన్యం ఆహ్వానం మేరకు.. ఆయన స్టోర్‌కి విచ్చేశారు. ఈ సందర్భంగా ప్యూర్ ఓ నాచురల్ స్టోర్ యాజమాన్యం ,శివ రావు, మల్లికార్జున ప్రసాద్‌లు, మంత్రి పార్థసారథికి ఆహ్వానం పలుకుతూ.. శాలువాతో సత్కరించి, పుష్ప గుచ్ఛం అందజేశారు. మంత్రి వారిని అభినందిస్తూ.. ప్రస్తుత వినియోగదారుల అభిరుచికి తగ్గట్టుగా తాజా నాణ్యమైన పండ్లు, కూరగాయలు ఒకే చోట లభ్యమయ్యేలా అత్యంత ఆధునికంగా స్టోర్ నిర్వహిస్తున్నారని తెలిపారు. ఇలాగే మున్ముందు కూడా వినియోగదారుల మన్ననలు పొందుతూ, మరింత చేరువ కావాలని ఆకాంక్షించారు.

యువ డాక్టర్ గొప్ప మనసు





- మరణిస్తూ మరో ఐదుగురికి ప్రాణం పోసిన వైద్యురాలు

నవతెలంగాణ-సిటీబ్యూరో

చిన్న వయసులోనే తిరిగిరాని లోకాలకు వెళ్ళినా.. తన పెద్దమనసుతో అందరి గుండెల్లో కలకాలం నిలిచిపోయింది. తాను మరణిస్తూ మరో ఐదుగురి భవిష్యత్‌కు కొత్త బాటలు వేసింది. ఆమే.. డాక్టర్ నంగి భూమికారెడ్డి. సత్యసాయి అనంతపురం జిల్లా కదిరి నియోజకవర్గం, తలుపుల మండలం నంగివాండ్ల పల్లి గ్రామానికి చెందిన నంగి నందకుమార్‌రెడ్డి, లోహితల ఒక్కగానొక్క కూతురు డాక్టర్ భూమికా రెడ్డి (24) ఈ మధ్యే వైద్యవిద్య పూర్తి చేసి, ఎల్బీనగర్ కామినేని హాస్పిటల్‌లో హౌస్ సర్జన్‌గా వైద్య సేవలందిస్తున్నారు. భూమికారెడ్డి ఈ నెల 1వ తేదీన తెల్లవారుజామున నాలుగున్నర గంటలకు తను ప్రయాణిస్తున్న కారు, అనుకోకుండా రోడ్డు డివైడర్‌కు ఢీకొని తీవ్ర ప్రమాదానికి గురైంది. అపస్మారక స్థితిలో ఉన్న భూమికారెడ్డిని దగ్గర్లో ఉన్న నానక్‌రామ్ గూడలోని కాంటినెంటల్ హాస్పిటల్స్‌లో చేర్పించారు. కాంటినెంటల్ హాస్పిటల్స్ న్యూరో సర్జన్ డాక్టర్ శివానందరెడ్డి అండ్ టీమ్.. తనకు క్రానియాటరీ సర్జరీ చేసినా ఫలితం లేకుండా పోయింది. వారం రోజులపాటు మత్యువుతో పోరాడుతూ చివరకు తుదిశ్వాస విడిచింది. కూతురి కోరికను తీర్చాలనుకున్న తల్లిదండ్రులు అవయవదానం చేసి మరో ఐదుగురికి ప్రాణం పోశారు. (హార్ట్, లంగ్, లివర్, బోత్ కిడ్నీస్ అవయవదానం చేశారు)

భూమికారెడ్డి త్యాగం వెలకట్టలేనిది : డాక్టర్ గురు ఎన్ రెడ్డి

భూమికారెడ్డి మన మధ్య లేకపోయినా.. అమె చేసిన ఈ గొప్ప పని కలకాలం గుర్తుండిపోతుంది అని కాంటినెంటల్ హాస్పిటల్స్ చైర్మెన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ గురు ఎన్ రెడ్డి అన్నారు. భూమికారెడ్డి తల్లిదండ్రులకు తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. మంచి వైద్యురాలిని కోల్పోయామనీ, బాధను దిగమింగుకుని.. అవయవదానానికి ముందుకొచ్చిన తల్లిదండ్రులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

ప్రీ స్కూల్స్ ర్యాంకింగ్ అవార్డుల ప్రదానం



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఎడ్యుకేషన్ వరల్డ్ ఆధ్వర్యంలో నగరంలోని మారియట్ హోటల్ అండ్ కన్వెన్షన్ సెంటర్‌లో తన 12వ ఎర్లీ చైల్డ్‌హుడ్ ఎడ్యుకేషన్ నేషనల్ కాన్ఫరెన్స్-2025, ఎడ్యుకేషన్ వరల్డ్ ఇండియా ప్రీ స్కూల్ ర్యాంకింగ్స్ అవార్డ్స్ 2024-25 విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమం విద్యావేత్తలు, విధాన రూపకర్తలు, బాల్య విద్యారంగంలో ఉన్న నాయకులకు బాల్య సంరక్షణ విద్యను భవిష్యత్ తరాలను సిద్ధం చేసే లక్ష్యంతో జరిగిన ప్యానెల్ చర్చల్లో పాల్గొనడానికి ఒక వేదికగా ఉపయోగపడింది. భవిష్యత్ కోసం సిద్ధంగా ఉన్న నేటి తరానికి పునాదిలను నిర్మించడం" అనే థీమ్‌తో రోజంతా జరిగిన ఈ సమావేశంలో ప్రభావవంతమైన వక్తలు, నిపుణుల చర్చల్లో పాల్గొన్నారు. రాకెట్ లెర్నింగ్ సహ-వ్యవస్థాపకుడు సిద్ధాంత్ సచ్‌దేవా చేసిన ముఖ్య ప్రసంగం, డాక్టర్ స్వాతి పోపట్ వాట్స్, లీనా అషర్‌తో సహా ప్రముఖ వ్యక్తుల నేతత్వంలోని జ్ఞానయుక్తమైన సెషన్‌లకు ముందు, భావోద్వేగ మేధస్సు. ప్రపంచ ఈసీసీఈ అభ్యాసాల స్థానికీకరణ క్లిష్టమైన అంశాలపై దష్టి సారించింది. ఈ సమావేశంలో దేశంలోని130కి పైగా నగరాల నుంచి అగ్రశ్రేణి ప్రీ స్కూల్స్ పాల్గొన్నాయి. ఈ కార్యక్రమంలో బాల్య విద్యకు అత్యుత్తమ సేవలను గుర్తిస్తూ, దేశంలో ఈ రంగం వద్ధి, ప్రాముఖ్యతను ఎత్తిచూపుతూ 350 పైగా ప్రీ స్కూల్స్‌కు అవార్డులను అందించారు. ఈ సందర్భంగా ఎడ్యుకేషన్ వరల్డ్ సీఈఓ భవిన్ షా మాట్లాడుతూ 'నాణ్యమైన బాల్య విద్య ప్రాముఖ్యతను అతిగా చెప్పలేం. ఇది జీవితకాల అభ్యాసం, బాల్య విద్య అభివృద్ధికి పునాది వేస్తుంది' అని నొక్కి చెప్పారు. ఈ రంగంలో రాణిస్తున్న సంస్థలను గుర్తించడం ద్వారా, శ్రేష్ఠత కోసం కృషి చేయడానికి ఇతరులను ప్రోత్సహిస్తామనీ, ప్రతి విద్యార్థి నాణ్యమైన ప్రారంభ విద్యను పొందేలా చూస్తామని తెలిపారు.

నేడు ధర్నాను జయప్రదం చేయండి



- సీపీఐ(ఎం) కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలకని లక్ష్మణ్

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

ప్రజా వ్యతిరేక కార్పొరేట్ల అనుకూల బడ్జెట్‌కు వ్యతిరేకంగా ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నేడు (ఈ నెల 10న) హైదరాబాదులో జరుగు ధర్నాను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కీలుకానీ లక్ష్మణ్ పిలుపునిచ్చారు. పేదల కార్మికుల, రైతుల, పొట్ట గొట్టి కార్పొరేట్ల అనుకూలమైన బడ్జెట్‌కు వ్యతిరేకంగా నేడు జరగబోయే ప్రజాసంఘాల ఆధ్వర్యంలో జరిగే ధర్నాను జయప్రదం చేయాలని కుత్బుల్లాపూర్ మండలం షాపూర్ నగర్ రైతు బజార్‌లో ఆదివారం కరపత్రాల పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ...పార్లమెంట్లో కేంద్ర ఆర్థిక మంత్రి ప్రవేశపెట్టిన బడ్జెట్ పూర్తిగా ప్రజా వ్యతిరేక, కార్పొరేట్ అనుకూల బడ్జెట్ అని ఇందులో తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర ద్రోహం జరిగిందని కీలుకాని లక్ష్మణ్ విమర్శించారు. నేడు హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద ప్రజాసంఘాల ఆధ్వర్యంలో జరుగు నిరసన ధర్నాలో ప్రజలు, రైతులు కార్మికులు, అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పేర్కొన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా తన ప్రజా వ్యతిరేక రైతు కార్మిక వ్యతిరేక విధానాలను విడనాడాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు పసుల అంజయ్య, పార్టీ నాయకులు తిమ్మప్ప, కే.శీను, సాధులు, ప్రసాదు, మధు, వీరేష్ పాల్గొన్నారు.

ల్యాబ్ టెక్నీషియన్స్ గ్రేడ్ -2 పరీక్ష ఫలితాలు విడుదల చేయండి..



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

పారామెడికల్ ల్యాబ్ టెక్నీషియన్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర కమిటీ అధ్యక్షులు పి.వీరయ్య, ఉపాధ్యక్షులు సాంబారపు నాగరాజు, ఆధ్వర్యంలో శనివారం తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు దామోదర రాజనర్సింహని కలిశారు. ఎం.హెచ్.ఎస్.ఆర్.బి తెలంగాణ శాఖ వారు నవంబర్ మాసంలో నిర్వహించిన ల్యాబ్ టెక్నీషియన్ గ్రేడ్ - 2 పరీక్ష ఫలితాలను త్వరగా విడుదల చేయాలన్నారు. అలాగే ల్యాబ్ టెక్నీషియన్లకు కేటాయించిన 1284 పోస్టులతో పాటు ప్రభుత్వ హాస్పిటల్‌లో కాలేజీలలో ఉన్న అదనపు పోస్టులను గుర్తించి.. గతంలో నర్సులకు ఏ విధంగా అయితే అదనంగా పోస్టులు ఇచ్చారో అదే రీతిగా మా నిరుద్యోగులైన ల్యాబ్ టెక్నీషియన్స్ గుర్తించి.. వారికి మీ యొక్క మంచి మనసుతో పోస్టులు భర్తీ చేయాలని విన్నవించుకున్నారు. దీనికి మంత్రివర్యులు సానుకూలంగా స్పందించారు. అతి త్వరలోనే మీ రిజల్ట్స్ అనౌన్స్‌మెంట్ అవుతాయని, మీకు రావాల్సిన ఉద్యోగాలు 100 ఇస్తున్నాం, మీరు ధైర్యంగా ఉండండి అని భరోసా ఇచ్చినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ న్యాయ సలహాదారులు లాయర్ మల్లన్న వర్కింగ్ ప్రెసిడెంట్ కిన్నెర రవీందర్, జనరల్ సెక్రెటరీ దార్ల అజయ్, హైదరాబాద్ జనరల్ సెక్రెటరీ తగరం సైదులు, రంగారెడ్డి జిల్లా జనరల్ సెక్రెటరీ విశ్వ పాండు రంగారెడ్డి, కృష్ణ గౌడ్, పవన్ కుమార్ పాల్గొన్నారు.

మంత్రి దామోదర జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-బాలానగర్

తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహను నగరంలోని మినిస్టర్ క్వార్టర్స్‌లో సన్మానించిన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ మాదిగ సంఘాల నాయకులు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర్ ముఖ్య మంత్రిని ఒప్పించి దేశంలోనే మొదటగా తెలంగాణ రాష్ట్రంలో వర్గీకరణ చేయడానికి అసెంబ్లీలో డప్పులు కొట్టించి.. ఆమోదం తెలిపేందుకు కృషి చేసిన దామోదర్ రాజనర్సింహకు మాదిగలంతా మీ వెంట ఉంటారని దళిత నాయకులు అందరూ మరో జగ్జీవన్ రామ్ అంటూ ప్రశంసించారు. కూకట్‌పల్లి కంటెస్టెంట్ ఎమ్మెల్యే బి.సంజీవరావు, చింత స్వామి మాదిగ, అధికార ప్రతినిధి సతీష్ మాదిగ, మేరీ మాదిగ, విజయ్ కుమార్ మాదిగ, బాలానగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మట్టే ప్రసన్న కుమార్, కుసపార్టీ శీను మాదిగ, రాజు మాదిగ, ఉపకు లాల సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ మేరకు పది రోజుల్లో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డిని 10 లక్షల మందితో సభ నిర్వహించి దామోదర్ రాజనర్సింహ, ఇతర రాష్ట్ర దేశ నాయకుల సమక్షంలో ధన్యవాదాలు తెలిపారు.

ఘనంగా సూరారం కట్టమైసమ్మ జాతర





నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని సూరారం కట్టమైసమ్మ జాతరను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. భక్తుల అమ్మవారికి బోనాలు సమర్పించారు. భక్తులు భారీగా తరలివచ్చారు. స్థానిక ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, కాంగ్రెస్ కుత్బుల్లాపూర్ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్ రెడ్డి వివిధ పార్టీల ప్రజా ప్రతినిధులు, నాయకులు అమ్మవారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అమ్మవారి కృపతో ప్రజలు సుభిక్షంగా, ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం భక్తులతో మాట్లాడి, వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. అమ్మవారి జాతరలో భక్తులు అధిక సంఖ్యలో రావడం చూస్తుంటే చాలా సంతోషంగా ఉందన్నారు. రానున్న రోజుల్లో గుడి అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. జాతరను విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మంత్రి, సత్యనారాయణ, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో ఆపరేటివ్ సొసైటీ చైర్మెన్ మన్నె రాజు, నాయకులు వారాల వినోద్, వారాల మహేష్, వారాల రాజు కుమార్, వారాల శేషు, గ్రామ పెద్దలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రామలింగేశ్వర స్వామి ఆలయానికి వెళ్లేందుకు చర్యలు..



నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ పట్టణంలోని పురాతనమైన శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయానికి వెళ్లేందుకు తగిన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ బీజేపీ అధ్యక్షురాలు శైలజా హరినాథ్, పట్టణ నాయకుడు లక్ష్మణులు ఎంపీ ఈటల రాజేందర్‌ను ఆదివారం వారి నివాసంలో కలసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 26వ తేదీన మహా శివరాత్రి పండుగ సందర్భంగా శ్రీరామలింగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం, జాతర సందర్భంగా భక్తులకు ఆలయానికి విచ్చేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా.. రైల్వే అండర్ పాస్ బ్రిడ్జి వద్ద నుంచి తాత్కాలికంగా రాకపోకలు కొనసాగించేందుకు తగిన చర్యలు తీసుకునేందుకు కృషి చేయాలని కోరారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
10
సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్
సోమవారం | ఫిబ్రవరి 10, 2025 | www.navatelangana.com

అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీగణేష్



నవతెలంగాణ- కంటోన్మెంట్

ఓల్డ్ వాసవీనగర్‌లో నర్సింహులు, పుష్పలత దంపతులు సీతారామ సేవా సమితి పేరుతో నిర్వహించిన అన్నప్రసాద కార్యక్రమాన్ని ఆదివారం ఎమ్మెల్యే శ్రీ గణేష్ ప్రారంభించారు. ప్రతి నెల ద్వాదశి రోజున దంపతులు చేస్తున్న అన్న ప్రసాద కార్యక్రమానికి ఏడాది పూర్తయిన సందర్భంగా ప్రత్యేకంగా అన్నదానం చేశారు. అనంతరం నర్సిహులు పుష్పలత దంపతులు చేస్తున్న సేవను ఎమ్మెల్యే అభినందించారు.

డీఈఈ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా రవీందర్ నాయక్



నవతెలంగాణ-బేగంపేట్

రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ డీఈఈ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా రవీందర్ నాయక్‌ను ఎన్నుకున్నారు. సికింద్రాబాద్‌లోని బసేరా హెూటల్లో ఆదివారం జరిగిన డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ల సర్వసభ్య సమావేశంలో ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అసోసియేషన్ కార్యదర్శిగా సీహెచ్ భగవంతరావు, కోశాధికారిగా కాశీనాథ్ తదితరులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రవీందర్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలోని గృహ నిర్మాణ సంస్థలో పనిచేస్తున్న డీఈల సంక్షేమం కోసం తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తనపై నమ్మకంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్న డీఈలకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

తెలంగాణ రాష్ట్ర ఎలిజిబిలిటీ టెస్ట్‌లో గందరగోళం

- టీజీ సెట్ 2024 హిస్టరీ పేపర్ తిరిగి నిర్వహించాలి
- తిరిగి పరీక్ష నిర్వహించకుంటే ఆమరణ నిరాహార దీక్ష చేస్తాం
- వినతి పత్రం అందజేసిన పలువురు విద్యార్థులు

నవతెలంగాణ-ఓయూ

తెలంగాణ రాష్ట్ర ఎలిజిబులిటి టెస్ట్ -2024లో హిస్టరీ (చరిత్ర), పేపర్‌ను తిరిగి నిర్వహించాలని పలువురు విద్యార్థులు కోరుతూ ఉన్నత విద్యామండలి ఇన్వర్డ్‌లో వినతిపత్రం అందజేశారు. చరిత్ర పేపర్ 2 లో 25 క్వెషన్స్‌కి అంటే 50 మార్క్స్ కలిపారు. (టెక్నికల్ ఇష్యూ పేరుతో), అలాగే ఉన్న మరో 14 ప్రశ్నలను పట్టించుకోని అధికారులు..కమిటీ పేరుతో కాలయాపన చేసి వినతులను పట్టించుకోవడం లేదని అభ్యర్థులు ఆందోళన వ్యక్తం చేశారు. మొత్తంగా 39 ప్రశ్నలు తప్పుగా ఇవ్వడం జరిగిందని ఆరోపించారు. తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్‌కి గతంలో ఫిర్యాదు చేసిన్నట్టు వారు గుర్తు చేశారు. ఉస్మానియా యూనివర్సిటీ 10 సెప్టెంబర్ 2024న నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ఎలిజిబిలిటీ టెస్ట్ పరీక్షలో చరిత్ర శాఖకు సంబంధించి అనేక తప్పులు ఉన్నాయని పలువురు అభ్యర్థులు సెట్ కన్వీనర్‌గా ఉన్నటువంటి ప్రస్తుత ఉస్మానియా యూనివర్సిటీ రిజిస్ట్రార్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. సుమారు 39 ప్రశ్నలు తప్పుగా ఉన్నయని, అందులో 25 ప్రశ్నలకు ఏకగ్రీవంగా 50 మార్కులు ఇవ్వడం జరిగిందన్నారు. ప్రిలిమినరీకి ప్రకటించినప్పుడు అభ్యర్థులు చేసిన ఆబ్జెక్షన్‌ను సెట్ అధికారులు గానీ, చరిత్ర నిపుణుల కమిటీ గానీ అభ్యర్థులు చేసినటువంటి ఫిర్యాదును పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. యూజీసీ నిబంధన ప్రకారం ఐదు శాతం కంటే ఎక్కువ తప్పులు ఉన్నచో పరీక్షలు రద్దు చేయాలని నిబంధన ఉన్నది, కానీ ఉస్మానియా యూనివర్సిటీ అందరికీ 25 ప్రశ్నలకు (50 మార్కులు)మార్కులు ఇస్తూ రిజల్ట్ ప్రకటించడంతో మెరిట్ అభ్యర్థులు నష్టపోయామని వాపోతున్నారని వాపోతున్నారు. టీజీ సెట్ కన్వీనర్ కు ఫిర్యాదు చేసినటువంటి అభ్యర్థులను 18 జనవరి 2025 మధ్యాహ్నం మూడు గంటలకు టీజీ సెట్ ఆఫీసులో విచారణ చేపట్టి మళ్లీ అదే తీరుతో మేము ఇచ్చిన ఫైనల్ కీ కరెక్ట్ గా ఉంది అని రిపోర్ట్ తయార్ చేశారని చెప్పారు. అభ్యర్థులు హిస్టరీ పేపరు ఎగ్జామ్ నీ రద్దు చేసి తిరిగి నిర్వహించాలని అభ్యర్థుల డిమాండ్ చేస్తున్నారు. ఈ అవకతవకలకు పాల్పడిన టీజీ సెట్ అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో సెట్ ఆఫీసు ఎదుట అభ్యర్థులు అందరితో ఆమరణ నిరహార దీక్షకు దిగుతామని జి.వెంకట రమణ, కె.వెంకన్న వి.శరణ్య తదితరులు హెచ్చరించారు.

ప్రతిష్టాత్మక చర్చాగోష్ఠిలో ప్రొఫెసర్ శంకర్

నవతెలంగాణ-ఓయూ

న్యూఢిల్లీలో ఫిబ్రవరి 1 నుండి 9 వరకు నేషనల్ బుక్ ట్రస్ట్ నిర్వహిస్తున్న ప్రపంచ పుస్తక ప్రదర్శనలో థీం పెవిలియన్, హాలు నెంబర్ ఐదు నందు "ది రోల్ ఆఫ్ అన్ డివైడెడ్ ఆంధ్ర ప్రదేశ్ ఇన్ ద కాన్సిట్యూట్ అసెంబ్లీ" అనే అంశంపై నిర్వహించిన చర్చా కార్యక్రమంలో రెండు రాష్ట్రాల నుండి వివిధ యూనివర్సిటీలలో పనిచేస్తున్న 4 గురు ఆచార్యులతో చర్చా గోష్టి నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ చర్చా గోష్ఠిలో నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషనల్ ప్లానింగ్ అండ్ మేనేజ్మెంట్ న్యూఢిల్లీ, అసోసియేట్ ప్రొఫెసర్ పారిపెల్లి శంకర్, యోగివేమన విశ్వవిద్యాలయం నుండి ప్రొఫెసర్ సతీష్ బాబు, ఢిల్లీ విశ్వవిద్యాలయం దాని అనుబంధ కళాశాల నుండి ప్రొఫెసర్ రంగు రఘునీ, ప్రొఫెసర్ రెవ్వూరి నర్సయ్యలు పాల్గొన్నారు. సంధాన కర్తగా నేషనల్ బుక్ ట్రస్ట్ తెలుగు ఎడిటర్ పత్తిపాక మోహన్ వ్యవహరించారు.

రాజ్యాంగ పరిషత్‌లో తెలుగువారు అందించిన సేవలను ఈ సందర్భంగా గుర్తు చేయడం జరిగింది. 75 సంవత్సరాల వేడుకల సందర్భంగా భారత రాజ్యాంగం ఏ విధంగా నిర్మాణం చేయబడింది, దాని ద్వారా ప్రజాస్వామ్యం ఏ విధంగా పరిరక్షించబడి సమాన హక్కులు విధులు, బాధ్యతలు, బడుగు బలహీన వర్గాలకు రిజర్వేషన్లు, పౌరసత్వము, కార్మిక చట్టాలు, వ్యవసాయ సంస్కరణలు, సామాజిక న్యాయం, మహిళా సాధికారత వంటి అంశాలపై ఆనాటి ఉద్దండులైన తెలుగువారు కృష్ణస్వామి అయ్యర్ ప్రకాశం పంతులు దుర్గాబాయి దేశ్ముఖ, సర్వేపల్లి రాధాకృష్ణన్, సరోజినీ నాయుడు, ఎన్ జి. రంగా, కొండా వెంకట రంగాటడ్డి, వివి గిరి వంటి వారి సలహాలు, సూచనలు, రాజ్యాంగ నిపుణులు భారత రాజ్యాంగంలో పొందుపరిచిన విధానం గురించి చర్చ కొనసాగింది. అంటే నేటి రాజ్యాంగం ఎంత ప్రజాస్వామ్యబద్ధంగా రాయబడిందో నేటి తరం అర్థం చేసుకునే విధంగా చర్చ కొనసాగింది. నేటి కాలమాన పరిస్థితులకు అనుగుణంగా ఆనాటి రాజ్యాంగ నిర్మాతల దూరదృష్టి నేటితరానికి తీసుకొచ్చే విధంగా చేర్చను సంధానకుడు డాక్టర్ పత్తిపాక మోహన్ చర్చ నిర్వహించారు. అన్ని వర్గాల ప్రజల్ని రాజ్యాంగ పరిషత్తులో భాగస్వామ్యాన్ని చేయడం ద్వారా రాజ్యాంగం పూర్తి సాధికారతని సాధించింది అని వక్తలు అభిప్రాయపడ్డారు. బలమైన రాజ్యాంగ పునాదులపైనే ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్యం వెలుందని వక్తలు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా వక్తలను ఎన్ బి టీ, శాలువ, జ్ఞాపికలతో సత్కరించింది. ఎన్‌బిటి చైర్ పర్సన్ మిలింద్ మరాఠీ మరియు ఎన్‌బిటి డైరెక్టర్ పుస్తక ప్రదర్శన ఏర్పాట్లని చాలా ఘనంగా చేశారు.



నవతెలంగాణ - జూబ్లీహిల్స్

టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్, జూబ్లీహిల్స్ కంటెస్టెంట్ ఎమ్మెల్యే మహమ్మద్ అజారుద్దీన్ జన్మదినం సందర్భంగా బోరబండ కార్పొరేటర్, మాజీ డిప్యూటీ మేయర్ బాబా ఫసి పసివుద్దీన్ బంజారాహిల్స్‌లోని ఆయన నివాసంలో ఆదివారం మహమ్మద్ అజారుద్దీన్ కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

యశోద హాస్పిటల్స్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ పల్మనాలజీ సదస్సు



నవతెలంగాణ-బేగంపేట్

బ్రాంకస్ 2025 అంతర్జాతీయ ఇంటర్వెన్షనల్ పల్మోనాలజీ సదస్సు అండ్ లైవ్ వర్క్ షాప్‌లో 60మంది కంటే ఎక్కువ అంతర్జాతీయ అధ్యాపకులు, 150మంది కంటే ఎక్కువ జాతీయ అధ్యాపకులు మరియు 3000 కంటే ఎక్కువ మంది పల్మోనాలజీ వైద్యులతో ఇంటర్వెన్షనల్ పల్మోనాలజీపై అతిపెద్ద సదస్సు అండ్ లైవ్ వర్క్ షాప్‌ను వరుసగా నాలుగొవసారి యశోద గ్రూప్ అఫ్ హాస్పిటల్స్ నిర్వహించింది. ఈ రెండు రోజుల సదస్సు, లైవ్ వర్క్ షాప్ లో భాగంగా రెండవ రోజు ముఖ్య అతిథిగా యశోద గ్రూప్ హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్, డాక్టర్. జి. యస్. రావు, సదస్సును ప్రారంభించి మాట్లాడారు.

ఆధునికతను సంతరించుకుంటూ, తన పరిధిని విస్తరించుకుంటున్న ఊపిరితిత్తుల వైద్య విభాగం, వైద్య విజ్ఞాన శాస్త్రంలో చోటుచేసుకుంటున్న సరికొత్త ఆవిష్కరణలపై దృష్టిసారించేందుకు వివిధ దేశాల వైద్య నిపుణుల మధ్య వైద్య విజ్ఞానాన్ని పంచుకోవడానికి వేదికగా నిలిచిందని అన్నారు. యశోద హాస్పిటల్స్ "బ్రాంకస్ 2025" దేశంలోనే వరుసగా నాలుగవసారి అంతర్జాతీయ స్థాయిలో ఫిబ్రవరి 8 అండ్ 9 తేదీలలో నిర్వహించిన అత్యాధునిక ప్రపంచ స్థాయి 'అంతర్జాతీయ ఇంటర్వెన్షనల్ పల్మోనాలజీ సదస్సు, లైవ్ వర్క్ షాప్' ఇదే మొట్టమొదటిదని, అందుబాటులో ఉన్న గణాంకాల ప్రకారం ప్రతి సంవత్సరం ప్రపంచవ్యాప్తంగా 1.8 మిలియన్ల మరణాలకు కారణమౌతున్న ఊపిరితిత్తుల క్యాన్సర్ ఇతర క్యాన్సర్ మరణాలకంటే ఇది చాలా ఎక్కువ అన్నారు. దీనికి కారణం ఊపిరితిత్తుల క్యాన్సర్ చాలా ఆలస్యంగా 3 లేదా 4వ దశలలో నిర్ధారణ కావడమే అని అన్నారు. భారతదేశంలో అన్ని క్యాన్సర్ కేసులలో ఊపిరితిత్తుల క్యాన్సర్ దాదాపు 8.5% క్యాన్సర్ కేసులు ఉన్నాయన్నారు. భారతదేశంలో మూడు ప్రధాన క్యాన్సర్ కేసులలో ఊపిరితిత్తుల క్యాన్సర్ ఒకటి...నానాటికీ పుట్టుకొస్తున్న కొత్తకొత్త మహమ్మారులు, ఊపిరితిత్తుల వ్యాధులు, సుదీర్ఘకాలంగా వేధించే ఉబ్బస వ్యాధి నుంచి కరోన వైరస్ వరకు అనేక ఊపిరితిత్తుల వ్యాధులకు ఉపశమనం కలిగించే బ్రాంకియాల్ థర్మో ప్లాస్టీ, ఇంటర్వెన్షనల్ బ్రాంకోస్కోపిక్ థర్మల్ వెపొర్ అబ్లేషన్ లాంటి అత్యాధునిక వైద్య విధానాలను దక్షిణాదిలో తొలిసారిగా ప్రవేశపెట్టిన ఘనత యశోద హాస్పిటల్స్ వైద్యులకు దక్కిందన్నారు.

యశోద హాస్పిటల్స్ డైరెక్టర్ డా. పవన్ గోరుకంటి మాట్లాడుతూ కృత్రిమ మేధస్సు ఆధారిత ముందస్తు ఊపిరితిత్తుల క్యాన్సర్లను గుర్తించే పరికరం మరియు అనేక ఇతర కొత్త సాంకేతిక వైద్య విధానాలను అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు తెలిపారు. సదస్సు కార్యనిర్వాహక కార్యదర్శి, యశోద పల్మనాలజీ వైద్య నిపుణులు డాక్టర్.హరికిషన్ మాట్లాడుతూ వ్యాధి నిర్ధారణతోపాటు చికిత్సా పద్ధతులపై కూడా సదస్సు దృష్టికేంద్రీకరించిందని వివరించారు. ప్రపంచంలోని అన్ని ప్రముఖ అంతర్జాతీయ పల్మనాలజీ సొసైటీలచే ఆమోదం పొంది ఆసియా వేదికగా జరుగుతున్న తొలి వైద్య సదస్సుగా "బ్రాంకస్ 2025" గుర్తింపు పొందటం గర్వకారణం అని అన్నారు. ప్రపంచ పల్మనాలజీ అసోసియేషన్ తో పాటు యురోపియన్ అసోసియేషన్ ఫర్ బ్రాంకాలాజీ గుర్తింపు పొందడం అరుదైన ఘనత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రముఖ వైద్యులు ప్రొఫెసర్ ఫెలిక్స్ హెర్త్ - థొరాక్స్ క్లినిక్ (జర్మనీ), ప్రొఫెసర్ కైల్ హెూగార్త్ - యూనివర్శిటీ ఆఫ్ చికాగో (యుఎస్ఎ), డాక్టర్. మైఖేల్ ప్రిట్చెట్ (యుఎస్ఎ), డాక్టర్. పల్లవ్ షా (లండన్), డాక్టర్. మునవ్వర్ (లండన్), డాక్టర్. లోరెంజో (ఇటలీ), డాక్టర్. జమాలుల్ (మలేషియా), విదేశీ వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

క్లినిక్‌ను ప్రారంభించిన ప్రజా ప్రతినిధులు



నవతెలంగాణ - కంటోన్మెంట్

కంటోన్మెంట్ నియోజకవర్గం డైమండ్ పాయింట్ వద్ద ఆదివారం సంజీవని పాలిక్లినిక్ డయాగ్నస్టిక్స్ ఫార్మసీని ప్రజా ప్రతినిధులు ప్రారంభించారు. క్లినిక్ ఎండి రాజ్ కుమార్, డాక్టర్ సదాశివ యాదవ్ ఆహ్వానం మేరకు మల్కాజ్ గిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్, కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్, మాజీ, ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్, బేవరేజ్ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ గజ్జల నాగేష్, బీజేపీ నాయకులు భానుక నర్మద మల్లికార్జున్‌లు ఈ ప్రారంభ కార్యక్రమానికి హాజరయ్యారు. నియోజకవర్గ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి సంజీవని పాలీ క్లినిక్ ఎంతో ఉపయోగపడుతుందని, నియోజకవర్గ ప్రజలందరూ వినియోగించుకోవాలని ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యే శ్రీ గణేష్ సూచించారు. అనంతరం డాక్టర్ సదాశివ మాట్లాడుతూపేద ప్రజలకు మెరుగైన వైద్యం అందక, కార్పొరేట్ హాస్పిటల్ లో వైద్యం చేయించుకోలేక ఎంతోమంది ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. పేద ప్రజలందరికీ మెరుగైన వైద్యం అందించడం కోసం పాలి క్లినిక్‌ను ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ తహీమ్య నాజ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి, రాములు పాల్గొన్నారు.

కరాటే పోటీల్లో గౌరీ శంకర్ ప్రతిభ

నవతెలంగాణ- జూబ్లీహిల్స్

సీనియర్ జర్నలిస్ట్ గోనెల కుమారస్వామి ముదిరాజ్ కుమారుడు గోనెల గౌరీ శంకర్ ముదిరాజ్ కరాటే పోటీల్లో ప్రతిభ కనబరిచాడు. అమీర్ పేటలోని గురుగోబింద్ సింగ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో ఆదివారం జరిగిన పోటీల్లో పర్పుల్ బెల్ట్ గెలుచుకున్న గౌరీ శంకర్..గతంలో కూడా అనేక విజయాలను సాధించాడు. మాస్టర్ ముత్యాల మురళీధర్ ముదిరాజ్ శిక్షణలో మొదటినుండి ప్రతిభ కనపరుస్తున్నాడు. ఈ సందర్భంగా మాస్టర్ మాట్లాడుతూ ప్రస్తుతం గౌరీ శంకర్ ఏడో తరగతి చదువుతున్నాడని తెలిపారు. ప్రతి ఒక్కరు మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవాలని సూచించారు. కరాటే ద్వారా తమను తాము రక్షించుకోవడంతో పాటు, ఇతరులకు రక్షణ కల్పించే మానసిక ధైర్యం ఏర్పడుతుందన్నారు. అది స్వీయ భద్రతతో పాటు సమాజానికి కూడా మేలు చేస్తుందని పేర్కొన్నారు. బాల బాలికలు విద్యార్థి దశ నుంచే కరాటే, కుంగ్ ఫు, జూడో వంటివి నేర్చుకోవడం



వల్ల వారిలో సెల్ఫ్ కాన్ఫిడెన్స్, దేహ ధారుడ్యం, మానసిక పరిపక్వత పెరుగుతాయని వివరించారు. పాఠశాలల్లో కూడా అందుకోసం ప్రత్యేక తరగతులు ఏర్పాటు చేయాలని అభిప్రాయపడ్డారు. ఈ పోటీల్లో లాశ్వవి పర్పుల్, స్నేహ, అర్జున్ గ్రీన్ బెల్ట్, శశాంక్, కరిష్మా బ్రౌన్ బెల్ట్ అందుకున్నారని వెల్లడించారు. అనంతరం బాబు రాజ్, మోహన్‌లతో కలిసి బెల్ట్‌ను బాలుడికి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు మార్షల్ ఆర్ట్స్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

టీసీటీఏయూటీయూ అడహక్ కమిటీ నియామకం



నవతెలంగాణ - బంజారా హిల్స్

తెలుగు సినీ అండ్ టీవీ అవుట్ డోర్ యూనిట్ టెక్నీషియన్స్ యూనియన్ (టీసీటీఏయూటీయూ) అడహక్ కమిటీని నియమించారు. ఆదివారం మాదురానగర్లోని ఎస్ రామకృష్ణారాజు కమ్యూనిటీ హాల్లో యూనియన్ సర్వసభ్య సమావేశాన్ని ఏర్పాటు చేసి, ఫిలిం ఫెడరేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వల్లభనేని అనిల్ కుమార్, అమ్మిరాజు సమక్షంలో సమావేశం నిర్వహించారు. 1993వ సంవత్సరంలో యూనియన్ ఆవిర్భవించగా ప్రస్తుతం సుమారు 1800 పైచిలుకు సభ్యులు ఉన్నారు. చాలా కాలం పాటు కొంతమంది మాత్రమే యూనియన్‌లో కీలక పదువులలో ఉండటంతో అవకతవకలు జరిగినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో వల్లభనేని అనిల్ కుమార్ సమక్షంలో కలగర సుధీర్, మురళీమోహన్, కేశవరెడ్డి అలియాస్ సిసి రాజు, బొంగు నగేష్, నాగరాజులతో కూడిన ఐదుగురిని అడహాక్ కమిటీ సభ్యులు నియమించారు. నూతన కమిటీ 45 రోజులపాటు యూనియన్ జమ ఖర్చులపై నివేదికను రూపొందించి సమర్పిస్తుందని అధ్యక్షుడు కిషోర్ కుమార్ తెలిపారు.

ప్రేమ్‌కు ఘన సత్కారం



నవతెలంగాణ- ఓయూ

ఉస్మానియా విశ్వవిద్యాలయం పూర్వ విద్యార్థి ప్రేమ్ ఇటీవల సచివాలయ ఉద్యోగుల ఎన్నికల్లో జనరల్ సెకరేటరిగా నియమితులయ్యారు. ఈ మేరకు ఆదివారం ఓయూ దూరవిద్య కేంద్ర ఆడిటోరియంలో ప్రేమ్‌ను ఓయూ మిత్ర మండలి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ప్రేమ్ ఓయూలోనే విద్యార్థి సంఘంలో చురుకుగా పనిచేస్తు తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో పాల్గొన్నారని పలువురు కొనియాడారు. గ్రామీణ ప్రాంతాల్లో నుండి వచ్చి ప్రేమ్ విద్యార్థి సంఘాల్లో రాణిస్తు, ఉద్యోగం సాధించి నేడు సచివాలయంలో జనరల్ సేకరేటరిగా గెలుపొందటం హర్షణీయం అన్నారు. మరొక వైపు సచివాలయ ఉద్యోగుల ఎన్నికల్లో అధ్యక్షుడుగా శ్రీనివాస్ రెడ్డి, ఒక వైపు దేశసేవలో సైన్యం చేస్తు ఇలా పట్టుబడి జాబ్ కొట్టి నేడు అధ్యక్షుడు కావడం హర్షణీయం అన్నారు. రానున్న రోజుల్లో జీవితాన్ని ఇచ్చిన ఓయూను, గెలిపించిన సచివాలయం ఉద్యోగులను ఎప్పటికి మారువలేం అని ప్రేమ్ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ నారపరాజు, రామచంద్ర రావు , సచివాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు జి.శ్రీనివాస్ రెడ్డి, ట్రేజరర్ వి.కైలాసం, మాజీ ఎంపీ సీతారాం నాయక్, కార్యవర్గ సభ్యులు అయోష, రాము, శ్రీనివాస్ రెడ్డి, నిరాజాక్షి, వంశీధర్ రెడ్డి, యామిని, డా.రామకృష్ణ, కళ్యాణ్ నాయక్, డా.కృష్ణ, డా.వీరబాబు, డా.నరేందర్ రెడ్డి, సురేష్, డా.కిషన్ రావు, పలు విద్యార్థి సంఘాల ప్రతినిధులు, సచివాలయం ఉద్యోగులు, ప్రేమ్ మిత్రులు పాల్గొన్నారు.

'మెరీడియన్'లో మెరివాగంజా కార్నివాల్

నవతెలంగాణ-బంజారా హిల్స్

నగరంలోని మాదాపూర్ మెరీడియన్ స్కూల్‌లో ఆదివారం మెరివాగంజా-2025 కార్నివాల్‌ను సందడిగా నిర్వహించినట్టు పాఠశాల ప్రిన్సిపాల్ కరణం భవాని తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఈ భాగంగా విద్యార్థులు నిర్వహించిన ఫ్లాష్ మాబ్ కార్యక్రమాలు ఆకట్టుకున్నాయని పేర్కొన్నారు.

విద్యార్థులు ఒత్తిడిని అధిగమించి చదువుల్లో రాణించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు విద్యాసంస్థల ఫౌండర్ బుట్టా రేణుక తెలిపారు.



కార్నివాల్‌లో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారని, మెరివాగాంజ కార్నివాల్- 2025 లో అనంతరం పలు పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

'మలబార్ ఉద్యోగులకు క్రికెట్ పోటీలు'

నవతెలంగాణ- ఓయూ

ఈ నెల 10 నుండి 15వ తేదీ వరకు మల్బార్ షోరూంలో పనిచేస్తున్న ఉద్యోగులకు మలబార్ ప్రిమియం లీగ్ (ఎంపిఎల్) ను నిర్వహించనున్నట్లు హబ్సిగూడ స్టోర్ హెడ్ మహ్మద్ జాసిల్ అన్నారు. ఆదివారం ఆయన హబ్సిగూడ స్టోర్‌లో క్రికెట్ పోటీల జర్సీలు ఆవిష్కరించారు. బంగాలిగూడ, వివిఆర్ గ్రౌండ్స్‌లో ఈ పోటీలు నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా నిత్యం వృత్తి రీత్యా ఉన్న ఉద్యోగులకు ఈ ఆటలు కాస్త పోటీతత్వం పెంచి, సంపూర్ణ ఆరోగ్యాన్ని ప్రసాదించనున్నట్లు చెప్పారు.

తమ స్టోర్ ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్టోర్ హెడ్ మహమ్మద్ జాసిల్ , మేనేజర్ నిగేష్, అసిస్టెంట్ మేనేజర్ కె. గిరి బాబు రెడ్డి, గెస్ట్ రిలేషన్ మేనేజర్ షైని, కెప్టెన్ సురేష్ పాల్గొన్నారు.



తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి

- టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్ ఉప్పల్ శ్రీనివాస గుప్త

నవతెలంగాణ-నాగోల్

ప్రతి ద్విచక్ర వాహనదారుడు స్వీయ రక్షణ, కుటుంబ సంక్షేమం కోసం తప్పనిసరి హెల్మెట్ ధరించాలని టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్, అంతర్జాతీయ వైశ్య ఫెడరేషన్ జాతీయ కార్యనిర్వాక అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాసగుప్త అన్నారు. గోల్కొండలో కెఎస్ఆర్ సైక్లింగ్ నాగరాజు తెలంగాణ హిస్టారికల్చర్ 10 కిలోమీటర్ల పరుగు మరియు నడకలో ప్రారంభ కార్యక్రమానికి శ్రీనివాస్ గుప్త అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చార్మినార్ నుండి గోల్కొండ వరకు ఈ పరుగును నిర్వహించినట్టు తెలిపారు. రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని పేర్కొన్నారు. వాహనదారులు రోడ్డు నియమాలను పాటించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం రోడ్డు భద్రత నియమాలు పాటించకపోవడమే అని అన్నారు. ప్రతి ద్విచక్ర వాహనదారుడు తన స్వీయ రక్షణతో పాటు తన కుటుంబ క్షేమం కోసం హెల్మెట్ తప్పక ధరించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్-రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ ప్రమాదాల నివారణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ పది కిలోమీటర్ల పరుగులో 250మంది మహిళలు, పురుషులు పాల్గొన్నారని తెలిపారు. అనంతరం విజేతలకు ఉప్పల శ్రీనివాస్ గుప్త బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నిదురించు జహాపన సినిమా హీరో ఆనంద్, హీరోయిన్ నవమి, డైరెక్టర్ ప్రొడ్యూసర్ తదితరులు పాల్గొన్నారు.



తెలుగు భాషా సంపద రాయబారం పద్యాలు

నవతెలంగాణ-కల్చరర్

తెలుగు భాషా సంపద తిరుపతి వేంకట కవులు రచించిన కృష్ణ రాయబారం పద్యాలు అని బాల భవన్ పూర్వ డైరెక్టర్ డాక్టర్ ఎం. కె.రాము అన్నారు. త్యాగరాయ గానసభలోని కళా సంగీత నాట్య వేదిక పై డాక్టర్ కేవీ రమణ జన్మదిన సందర్భంలో వల్లూరి శ్రీహరి రావు భాస్కర రావు బందం కష్ణ రాయబారంలోని శయన దశ్యం ప్రదర్శించారు. గానసభ నత్య గురువు తులసి శిష్య బందం కూచిపూడి నృత్య అంశాలు ప్రదర్శించారు. అనంతరం జరిగిన సభా కార్యక్రమంలో డాక్టర్ రాము పాల్గొని మాట్లాడుతూ.. నత్యం నాటకం రెండు కళా ప్రక్రియలు తెలుగు వారు మరచిపోలేని అనుభూతి ఇచ్చేవని తెలిపేరు గానసభ అధ్యక్షుడు కళా జనార్ధన మూర్తి మాట్లాడుతూ.. గాన సభలో సంగీతంతో పాటు నాట్యం కూడా ఉచితంగా నేర్పుతున్నామని ఆసక్తి ఉన్న వారు చేరవచ్చునీ తెలిపారు.



మధుసూదన్ నగర్ కాలనీ అభివృద్ధికి కృషి



● ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

నవతెలంగాణ-నేరేడ్ మెట్

మల్కాజిగిరి నియోజకవర్గం పరిధిలోని అన్ని డివిజన్‌ల అభివృద్ధికి శాయశక్తుల కృషి చేస్తానని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని మధుసూదన నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక కమ్యూనిటీ హాల్‌లో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశానికి ఎమ్మెల్యే మర్రి రాజ శేఖర్ రెడ్డి, గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాలనీలో సుమారు 300 గజాలలో నిర్మించిన వార్డు కార్యాలయాన్ని మధుసూదన నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్‌కు అప్పగించాలని, కాలనీవాసులు కోరారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే మల్కాజిగిరి ఉప కమిషనర్‌తో మాట్లాడి తక్షణమే వార్డు కార్యాలయాన్ని మధుసూ నగర్ కమ్యూనిటీ హాల్‌కు అప్పగించాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మల్కాజిగిరి నియోజకవర్గంలో ఉన్న దీర్ఘకాలిక సమస్యలు, జయగిరి లక్ష్మీనర సింహస్వామి నగర్‌లో ఎండోమెంట్ స్థలంలో నివాసం ఉంటున్న ప్రజలకు ప్రత్యేక జీవో తీసుకోవచ్చు క్రమబద్దీకరణ చర్యలు చేపడతామని తెలిపారు. అలాగే మల్లికార్జున నగర్‌లో యూఎల్‌సిలో నివాసం ఉంటున్న ప్రజలకు 118 జీవో ప్రకారం తమవద్దీకరణ చర్యలు చేపడతామరి తెలిపారు. అలాగే గౌతమ్ నగర్ రైల్వే గేట్ వద్ద ఆర్‌యూబీ నిర్మాణానికి చర్యలు చేపడుతున్నట్టు తెలిపారు. మల్కాజి గిరిలో నెలకొన్న సమస్యలను ప్రణాళిక బద్ధంగా నెరవేరు స్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు రాము యాదవ్, స్థానిక కాలనీ వాసులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

వర సిద్ధి వినాయక దేవాలయ అభివృద్ధి కృషి

నవతెలంగాణ-నేరేడ్ మెట్

వర సిద్ధి వినాయక దేవాలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అన్నారు. ఆదివారం నేరేడ్ మెట్ డివిజన్ పరిధిలోని వరసిద్ధి వినాయక సాయిబాబా దేవాలయంలో నూతనంగా నిర్మిస్తున్న ముఖ మండప కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతు రావు పాల్గొని భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మైనంపల్లి మాట్లాడుతూ సుమారు 40 సంవత్సరాలుగా ఈ ప్రాంతములో ఆధ్యాత్మిక కేంద్రంగా ఈ దేవాలయం విరాజిల్లుతున్నదని, ఆలయ అభివృద్ధికి అన్ని విధాలుగా అభివృద్ధి పరుస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముత్యాలరావు కో-ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు డిఎల్‌ఎన్ రెడ్డి, బి.సుబ్బరాయుడు, పి.వేలు, కొండల్ రావు,



కాంగ్రెస్ నాయకులు వెంకటేష్ యాదవ్, ఎస్ ఆర్ ప్రసాద్, చంద్రశేఖర్, కపిల్, కె.చెన్నా రెడ్డి, కామేష్, ఎంఆర్. రాజేశ్వర్, సోమసుందర్, ఈశ్వర్, శాంతిరావ్, సూరి, జగన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

హిమాలయ వెల్‌నెస్ 'ముస్కాన్-2025'

● బసవతారకం ఇనిస్టిట్యూట్‌లో ప్రారంభం

నవతెలంగాణ-సిటీబ్యూరో

హిమాలయ వెల్‌నెస్ కంపెనీ, ముస్కాన్-2025 అనే తన కార్యక్రమం ద్వారా ఆనందాన్ని విస్తరించడానికి తన నిబద్ధతను పునరుద్ఘాటించింది. 2016లో ప్రారంభమైనప్పటి నుంచి కూడా ఈ ముస్కాన్ కార్యక్రమం చీలిక పెదవి, అంగిలితో జన్మించిన పిల్లల జీవితాలను మార్చడానికి అంకితం చేయబడింది. రాబోయే రెండు నెలల పాటు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ అంతటా విస్తతమైన అవగాహన ప్రచారాన్ని ప్రారంభించింది. హైదరాబాద్‌లోని బసవతారకం ఇండో-అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ అండ్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్‌లో ఇది ప్రారంభమైంది. పెద వి, అంగిలి చీలిక పరిస్థితుల గురించి అవగాహన పెంచ డం, ఉచిత శస్త్రచికిత్సల కోసం రిజిస్ట్రేషన్లను రూపొందించడం, ఈ రాష్ట్రాల మారుమూల ప్రాంతాలకు కూడా చేరుకోవడం లక్ష్యంగా పెట్టుకుంది. హిమాలయ వెల్‌నెస్ కంపెనీ కన్స్యూమర్ ప్రొడక్ట్స్ డివిజన్ బిజినెస్ డైరెక్టర్ రాజేష్ కష్ణమూర్తి మాట్లాడుతూ "'ముస్కాన్' మాకు ఒక కార్యక్రమం మాత్రమే కాదు, జీవితాలను మార్చడానికి ఇది హదయ పూర్వక నిబద్ధత. ఈ కార్యక్రమం ద్వారా పిల్లల్లో పునరుద్ధరించబడిన ఆనందం, ఆత్మవిశ్వాసాన్ని చూడటం దాని పరిధిని మరింత విస్తరించాలనే మా దఢ సంకల్పాన్ని మరింత పెంచింది. ఈ కార్యక్రమం ద్వారా చీలిక పెదవి ఉన్న ప్రతి బిడ్డకూ వారికి తగిన సంరక్షణ లభించేలా చూసుకోవడానికి మేం అంకిత భావంతో ఉన్నాం. ఈ ఆశయం మా బ్రాండ్ దార్శనికత, 'ప్రతి ఇం ట్లో ఆరోగ్యం, ప్రతి హదయంలో ఆనందం'తో లోతుగా అనుసంధానించబడింది. దేశవ్యాప్తంగా పిల్లలకు మరిన్ని చిరు నవ్వులను తీసుకురావడానికి మేం అవిశ్రాంతంగా కృషి చేస్తూనే ఉంటాం" అని అన్నారు.

శ్రీ కాశీ విశ్వనాథ దేవాలయంలో మూడు రోజులు మహాశివరాత్రి ఉత్సవాలు



నవతెలంగాణ-నేరేడ్ మెట్


మల్కాజిగిరి సర్కిల్ ఓల్డ్ నేరేడ్ మెట్‌లోని శ్రీ అన్నపూర్ణ సహిత, శ్రీ కాశీ విశ్వనాథ దేవాలయంలో మహాశివరాత్రి ఉత్సవాలను మూడు రోజుల పాటు ఘనంగా నిర్వహించాలని ఆలయ కమిటీ తీర్మానం చేశారు. ఆదివారం ఆలయంలో జరిగిన కమిటీ సమావేశంలో ఉత్సవాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ నెల 25, 26, 27 వరకు ఉత్సవాలు నిర్వహించాలని, దేవాలయం కు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా భారీ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ శ్రీ అన్నపూర్ణ సహిత శ్రీ కాశీ విశ్వనాథ దేవాలయం ఏర్పడి వంద సంవత్సరాలు అవుతున్న సందర్భంగా ఆలయం ధ్వజస్తంభం ముందు నిర్మించిన రాజగోపురం పనులు ఇంకా పూర్తి కాలేదని, దీంతో భక్తులకు ఇబ్బంది లేకుండా ప్రత్యామ్నాయంగా ఆలయంలోకి భక్తులను అనుమతించే విధంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఆలయం ఏర్పడి 100 సంవత్సరాలు అవుతున్న తరుణంలో నిర్మించిన రాజగోపురం ప్రారంభోత్సవం ఉగాది తర్వాత ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నట్టుత కమిటీలో చర్చించారు. ఈ నెల 25 మంగళవారం ఉదయం రుద్రహోమంతో మహాశివరాత్రి ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. 26 మహాశివరాత్రి సందర్భంగా ప్రత్యేక అభిషేకాలు, స్వామివారి స్పర్శ దర్శనం, రాత్రి 12 గంటలకు లింగోద్భవ కాల సమయంలో విశేషమైన అభిషేకాలు రాత్రి ఒంటిగంట నుండి శ్రీ శివపార్వతుల కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా జరగనున్నది. 27వ తేదీ బుధవారం రోజు వివిధ దేవాలయ కమిటీల ఆధ్వర్యంలో శ్రీ పార్వతీ పరమేశ్వరులకు ఓడి బియ్యం సమర్పించిన అనంతరం అన్నదాన కార్యక్రమం ఉంటుందన్నారు. సాయంత్రం 6 గంటలకు నేరేడ్ మెట్‌లోని పురవీధులలో శ్రీ శివపార్వతుల ఊరేగింపు కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు జీఎం రమేష్, బి ఎం.రాజారామ్, ఏ రాజు, గంగాధరి రాజు, సామల సత్యనారాయణ, గంగాధరి కృష్ణ, ఎలిమెల గణేష్, బి సువర్ణ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కన్నుల పండుగగా గండి చిత్తారమ్మ జాతర

నవతెలంగాణ-శామీర్ పేట

శామీర్ పేట్ మండలం పొన్నాల గ్రామంలో గండి చిత్తారమ్మ జాతర మహోత్సవం కన్నుల పండుగగా జరిగింది. మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్, నక్క ప్రభాకర్ గౌడ్ పలువురు ప్రముఖులు విచ్చేసి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాగా చుట్టు ప్రక్కల నుంచి భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

ఈ కార్యక్రమంలో మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మెన్ బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్, మూడు చింతలపల్లి మండల మాజీ వైస్ యంపీపీ మంద శ్రీనివాస్ రెడ్డి, తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు భీమిడి జైపాల్ రెడ్డి, గుండ్ల పోచంపల్లి మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు



సాయిపేట్ శ్రీనివాస్, కీసర మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోళ్ల కృష్ణ యాదవ్, మేడ్చల్ నియోజకవర్గ ఏ బ్లాక్ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు కోమలత, సీనియర్ కాంగ్రెస్ నాయకులు దోసకాయల వేంకటేశ్, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

'రమణాచారి' నేటి సివిల్ సర్వీస్ అధికారులకు ఆదర్శం



నవతెలంగాణ-కల్చరర్

అధికార దుర్వినియోగం చేయకుండా పాలనా దక్షతతో తన బాధ్యతలు నిర్వహిస్తూ మానవీయ సంబంధాలుకు ప్రాధాన్యత ఇచ్చిన సివిల్ సర్వీస్ విశ్రాంత ఉన్నత అధికారి డాక్టర్ కేవీ రమణను నేటి ఐఏఎస్ అధికారులు ఆదర్శంగా తీసుకోవాలని మహారాష్ట్ర పూర్వ గవర్నర్ సిహెచ్ విద్యాసాగర్ రావు అన్నారు. రాజకీయ నాయకులకు పావులుగా మారితే తదుపరి కాలంలో రాజకీయ నాయకులతో పాటు జైలుకి వెళ్లాల్సి వస్తుందని ఆయన తెలిపారు. రవీంద్ర భారతి ప్రధాన వేదిక పై వంశీ ఆర్ట్స్ థియేటర్స్ నిర్వహణలో డాక్టర్ కేవీ రమణ జన్మదిన సందర్భంలో వంశీ రమణ గ్లోబల్ మ్యూజిక్ అవార్డ్ ప్రముఖ గాయకుడు స్వరకర్త రామాచారి కి ప్రదానోత్సవం సభ జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న విద్యా సాగర్ రావు అవార్డ్‌ను రామాచారికి బహుకరించి మాట్లాడారు. దేశ సమైక్యత సమగ్రత కోసం ఐఏఎస్ ఐపీఎస్‌లను నాటి కేంద్ర హోం మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ ఏర్పరచారని, రమణాచారి అందుకు తగిన విధంగా తన ధర్మాన్ని నిర్వర్తించారని, సర్దార్ బిరుదుకు ఆయన అర్హుడు అని చెప్పారు. రామా చారికి మ్యూజిక్ అవార్డ్ రమణాచారి పేరిట బహుకరించటం బంగారానికి సుగంధం అబ్బినట్లు ఉందని అభివర్ణించారు. తెలుగు భాషలో సంస్కతిలో భాగమైన సంగీతంలో నిగ్రహ శక్తి ఉందని చెప్పారు. అధ్యక్షత వహించిన ప్రముఖ కవి డాక్టర్ ఎన్.గోపి మాట్లాడుతూ రమణాచారి ఏ పదవిలో ఉన్నా పదవికి వన్నె తెచ్చారని ప్రశంసించారు. రమణాచారి సభలకు వెలుగు అన్నారు. రామాచారి డాక్టరేట్‌కు అర్హుడు అని సంగీత సేవకుడు అని పేర్కొన్నారు. సాంస్కతిక పోషకుడు బొల్లినేని కష్ణయ్య, దైవజ్ఞశర్మ తదితరులు పాల్గొన్న సభలో వంశీ రామరాజు స్వాగతం పలికారు. డాక్టర్ తెన్నేటి సుధాదేవి నివేదిక సమర్పించారు. తొలుత రామాచారి శిష్య బృందం పాడిన పాటలు ఆకట్టుకున్నాయి.

వామనాకారం కళా ప్రక్రియలో బహుబలి బిన్ను



నవతెలంగాణ-కల్చరర్

బిన్నుగా పిలువబడే నరసింహా రావు వామనాకారం కాగా కళ ప్రక్రియలో బహుబలి అని పలువురు ప్రముఖులు కొనియాడారు. రవీంద్ర భారతిలోని సమావేశ మందిరంలో భాషా సాంస్కతిక శాఖ సౌజన్యంతో విఖ్యాత రంగస్థల ప్రయోక్త చిత్ర లేఖకుడు బుర్ర సుబ్రహ్మణ్య శాస్త్రి కళా పీఠం నిర్వహణలో సుబ్రహ్మణ్య శాస్త్రి 88వ జయంతి పురస్కరించుకొని చిత్రకారుడు కార్టూనిస్ట్ బిన్నింకు సుబ్రహ్మణ్య శాస్త్రి చిత్రలేఖన పురస్కార ప్రదానం సభ నిర్వహించారు. ముఖ్య అతిథిగా తెలుగు విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య కోట్ల హనుమంత రావు పాల్గొని పురస్కారం బహుకరించి మాట్లాడారు. సుబ్రహ్మణ్య శాస్త్రి స్త్రీ పాత్రలు ధరిస్తూ నాటకాల్లో ఖ్యాతి పొందారని, ఆయన చిత్ర కళలో కూడా అందెవేసిన చెయ్యి అని చెప్పారు. బిన్ను చిత్ర కళలో దిగ్గజం అని ఎన్నో నత్య రూపకాలకు ఆయన సాహిత్యం అందుచేరు అని వివ రించారు. కిన్నెర ఆర్ట్స్ థియేటర్స్ కార్యదర్శి రఘురాం అధ్యక్షత వహించి బిన్ను ప్రతిభను తెలిపారు. కార్టూనిస్ట్ శంకు నాట్య గురువు పసుమర్తి శేషుబాబు తదితరులు పాల్గొని తమ అభినందనలు తెలిపారు. సంస్థ అధ్యక్షుడు రేవతి రామకష్ణ స్వాగతం పలికిన సభలో కార్యదర్శి భాగి శాస్త్రి నివేదిక సమర్పించారు. ఈ సందర్భంగా రంగస్థల కళాకారులు మల్లాది గోపాల కృష్ణ, పరమేశ్వర్, వెంకట స్వామిలకు ఆత్మీయ సత్కారం చేశారు. తొలుత వైష్ణవి భరత నాట్య ప్రదర్శన ఆకట్టుకుంది.

దండుమైలారం గ్రామ సమస్యలు పరిష్కరించాలి..

● ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యేకు సీపీఐ(ఎం) వినతి

నవతెలంగాణ-రంగారెడ్డి ప్రతినిధి

దండుమైలారం గ్రామంలో పేరుకుపోయిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీపీఐ(ఎం) నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు వివిధ అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవానికి వచ్చిన ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) మండల నాయకులు జంగయ్య, మీసాల లింగస్వామి, నాయకులు తింక యాదగిరి, కాకి రమేష్ మాట్లాడుతూ దండు మైలారం గ్రామం నుంచి తూప్రాన్‌పేట వరకు వెళ్లే రోడ్డు అనేక ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయన్నారు. కల్వర్టు నిర్మాణం మధ్యలోనే ఆగిపోవడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని చెప్పారు. ఈ కల్వర్టు నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయాలని కోరారు. అదేవిధంగా 174 సర్వే నెంబర్ భూమిలో 2007 సంవత్సరంలో 70 మంది పేదలకు ఇండ్ల స్థలాల సర్టిఫికెట్లు జారీ చేశారని, ఆ భూమిని పేదలకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. అబీజ్ పూర్ రెవెన్యూ పరిధిలోని 36 సర్వే నెంబర్లలో పేదలకు అసైన్మెంట్ పట్టా సర్టిఫికెట్లు జారీ చేశారని చెప్పారు. ఒకటి నుంచి 46 సర్వే నెంబర్ల వరకు గల సర్వే నెంబర్లలో పేదలు అసైన్మెంట్ సర్టిఫికెట్లు పొంది సాగు చేసుకుంటున్నారని చెప్పారు. కానీ ప్రభుత్వం ధరణి పేరుతో భూముల్లో వివరాలు ఆన్‌లైన్‌లో నమోదు కాకుండా అడ్డుకున్నదని చెప్పారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత అసైన్మెంట్ పట్టాదారులకు హక్కులు కల్పిస్తామని చెప్పిందని ఎన్నికల హామీ మేరకు రైతులందరికీ పూర్తిస్థాయి హక్కులు కల్పించడమే కాకుండా భూమాత యాప్‌లో అసైన్మెంట్ రైతుల వివరాలు నమోదు చేసి రైతు భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు. అసైన్మెంట్ రైతుల నుంచి భూములు కాజేయాలని కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు చూస్తున్నారని రైతులకు పూర్తి హక్కులు కల్పిస్తే వారందరికీ చెక్కుపెట్టే ప్రయత్నం జరుగుతోందని చెప్పారు. ఇప్పటికే గ్రామంలో తాగునీటి ఎద్దడి తీవ్రమైందని ఆందోళన వ్యక్తం చేశారు. వేసవికాలం మరింత పెరిగేకొద్దీ తాగునీటి సమస్య జటిలమయ్యే ప్రమాదం ఉందన్నారు. గత సంవత్సరం ఇదే పరిస్థితి దాపురించిందని ఆందోళన వ్యక్తం చేశారు. వేసవికి ముందే తాగునీటి సమస్య పరిష్కారం కోసం కృషి చేయాలని ఎమ్మెల్యేను కోరారు. ఇప్పటికే గ్రామంలోని సింగిల్ ఫేస్ మోటార్లు అడుగంటి పోయాయని ఆందోళన వెలిబుచ్చారు. మిషన్ భగీరథ నీళ్ల సరఫరా సామర్థ్యాన్ని పెంచి ప్రతిరోజూ తాగునీటి నల్లాల ద్వారా సరఫరా చేయాలని కోరారు. ఐదు రోజులకో సారి భగీరథ నల్లాలు వస్తున్నాయని అవి ఒకటి రెండు బిందెల వరకే రావడం జరుగుతుందని ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. వెంటనే తాగునీటి సమస్యను పరిష్కరించి గ్రామస్తులను ఆదుకోవాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు బండారి కృష్ణ ఉన్నారు.

IN THE COURT OF THE HON'BLE XX JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, AT : HYDERABAD.
O.S. NO. 322 OF 2025

Between :
Radheyshyam Sharma ...Plaintiffs
AND
Tahsildar/M.R.O
Bahadurpura Mandal
Hyderabad, and another ...Defendants

To,
All concern

Please take notice that the above named Plaintiffs have filed the above O.S. against you and another to declare them as legal heir of DeceasedMooli bai @ Munni bai, who died on 29-10-2022 at Osmania General Hospital, Hyderabad and she is the permanent resident of H.no 19-5-8, Opp:Shivmandir, ShamshanGhat, Kishanbagh, Bahadurpura, Hyderabad, and the above case is posted to28-2-2025, for your appearance kindly appear before the above court on the above said date at 10:30 A.M. by person or through a pleader failing which the Hon'ble court will decide the matter on merits.

//BY ORDER OF THE COURT//
M/S.A.CHANDRA SHEKAR
T. ABHISHEK SINGH
Advocates & Associates
H.No. 14-10-151,
Lower Dhoolpet,
Hyderabad.
Cell: 939 130 1466
630 393 7822
Counsel For Plaintiff.

IN THE COURT OF THE HON'BLE XXV ADDL CHIEF JUDGE CITY CIVIL COURTAT AT: HYDERABAD.
M.V. O.P NO. 954 OF 2024

BETWEEN:
1.Dulapalli Sampoorna ...Petitioner
AND
Sravani and Others ....Respondent

To,
Sravani Aged about: Major, R/o H-No.8-372/A, Plot No.74, Saibaba Nagar, Suchitra, Medchal-Malkajgir District, Telangana state-500067. ......Respondent 1

Please take Notice that the above named Petitioner filed above O P against you and other for Compensation, Praying that the Hon'ble court for grant of compensation in favor of the petitioner. The Hon'ble Court posted the above case on **3-4-2025** .at 10.30 am for your appearance either in person or through an advocate, failing which the case will be heard and decided on merits in your absence.

(BY ORDER OF COURT)
K.HANMANDLU
K.BHARAT KUMAR
Advocates
6-3-354/8/6,Hindinagar, Panjagutta
Hyderabad-5000082.
Counsel for the Petitioners.

IN THE COURT OF THE HON'BLE XXV ADDL CHIEF JUDGE CITY CIVIL COURTAT AT: HYDERABAD.
M.V. O.P NO. 971 OF 2024

BETWEEN:
Padakanti Srikala and Others. ...Petitioner
AND
Sravani and Others ....Respondent

To,
Sravani Aged about: Major, R/o H-No.8-372/A, Plot No.74, Saibaba Nagar, Suchitra, Medchal-Malkajgir District, Telangana state-500067. ....Respondent 1

Please take Notice that the above named Petitioner filed above O P against you and other for Compensation, Praying that the Hon'ble court for grant of compensation in favor of the petitioner. The Hon'ble Court posted the above case on **3-4-2025** .at 10.30 am for your appearance either in person or through an advocate, failing which the case will be heard and decided on merits in your absence.

(BY ORDER OF COURT)
K.HANMANDLU
K.BHARAT KUMAR
Advocates
6-3-354/8/6,Hindinagar, Panjagutta
Hyderabad-5000082.
Counsel for the Petitioners.

IN THE COURT OF THE HON'BLE XIX JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT : HYDERABAD
O.S. NO. 96 OF 2025

Between:-
Mohammed Sanaullah Khan and 4 Others ....Plaintiffs
AND
1) The Tahsildar Saidabad Mandal
2) Sabiya Fatima Khatoon
3) All concerned ....Defendants

Please take notice that the Plaintiff Mohammed Sanaullah Khan and 4 Others has filed the above Original Suit for declaring themselves and the Defendant No. 2 as the Legal Heir of Iqbal Banu Begum.
The suit is posted for the appearance of the Defendants on **11-02-2025** at 10:30 AM. You are hereby directed to appear individually or through your counsel on the above mentioned date and time or else the suit will be heard in your absence.

BY ORDER OF THE COURT
SADIA KHATOON
ADVOCATE
16-2-698/699, Sarfekhas Palton,
Malakpet, Hyderabad – 500036
Cell : 9347041217

IN THE COURT OF THE HON'BLE II ADDL. JUNIOR CIVIL JUDGE, XIII ADDL METROPOLITAN MAGISTRATE RR DISTRICT AT: RAJENDRA NAGAR
OS. No. 152 of 2024

Between:
Smt. Golla Shoba & Others ...Plaintiffs
And
The Tahsildar Rajendra Nagar &
All Concerned ....Defendants

To,
All concerned
Please take notice that the Plaintiffs named above have filed the above suit to declare them as legal heirs of Late. Golla Narayana and the said matter is posted for appearance on **18-02-2025** at 10.30 AM. If any person/individual has got any sorts of objection or claim, they may appear before the Hon'ble court either in person or through pleader and submit their objections or claims, before the Hon'ble court, if any, on the above mentioned date and time. Otherwise, the matter will be heard and decided in your absence.

"By order of the court"
M/s Tekula Maheshwar Rao
G. Saritha Rani
Advocates
Flat No 102, Alekhya Residency
#10-4-35/3, Humayun Nagar,Hyd
COUNSEL FOR PLAINTIFFS

PUBLIC NOTICE

Public in General are hereby Informed that my client has entered into Agreement of **Sale from the law full owner Smt. Gaddam Sujatha** W/O G.Raju aged about 41years R/O Abdullahpur Village & Mandal, RR District T.S. in respect of piece and parcel of open land bearing Plot No. 40 Northern Part admeasuring 100 Sq. Yards or 83.61 Sq. Mtrs in Survey No.150/A,situated at Abdullapur V&M (earlier Hayathnagar Mandal), Ranga Reddy District TG., bounded by North:- Plot No.41, South:- Plot No.40 Southern Part,East :- Plot No.39, West :- 40 Ft Wide Road for a valuable consideration and my client has paid substantial amount and obtained Agreement of Sale. Any body or any financial institution having right, title, claim or objections over the above said property, they may contact the under signed with their relevant documents within (7) days from the date of this publication or else the sale transaction will be completed and any claim received after (7) days will not be entertained.

Sd/-
B.Manohar Reddy
Advocate
Plot No70&71,Sainath Colony,
Opp Panama Godowns,
Vanasthalipuram, Hyderabad-70.
Mob No:- 9848990006

IN THE COURT OF THE HON'BLE XXI JUNIOR CIVIL JUDGE, CITY CIVIL COURTS, AT: HYDERABAD
O.S. NO: 136 OF 2025

BETWEEN:
Smt. K. VASANTHA KUMARI & ANOTHER .....Plaintiffs
AND
THE TAHSILDAR & ALL CONCERNED ....Defendants

To,
All Concerned
Please take the notice in O.S No: 136 of 2025 filed by the Plaintiffs Smt. K. Vasantha Kumari & Another before the Hon'ble XXI Junior Civil Judge, City Civil Courts, at Hyderabad. You are hereby summoned to appear before this Hon'ble Court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the O.S on 13 th February, 2025 i.e., **13-02-2025** at 10.30A.M.

(BY ORDER OF THE HON'BLE COURT)
Sd/-
P. GOWRI DEVI,
Advocates & Associates,
24, 4-3-72/1/27, T.L. Kapadia Apts.
Kandaswamy Lane, Sultan Bazar,
Hyderabad – 500 029
Ph. 9848146963

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE, CHEVELLA, RANGA REDDY DISTRICT, AT: CHEVELLA
I.A.NO.361 OF 2024
IN
O.S.NO. 24 OF 2024

BETWEEN:-
SMT. DODLA CHENNAMMA & OTHERS
PETITIONERS/PLAINTIFFS
AND
NAREGUDEM CHANDRA SHEKAR & OTHERS
...RESPONDENTS/DEFENDANTS

1. I.V.S.N. RAJU S/O. SATYA-NARAYANA RAJU Aged about: 55 years, Occ: Business, R/o. H.No.8-3-222/B/4/G-2-54, Madhura Nagar, S.R. Nagar, Hyderabad. ....Respondent No.2
2. I.S. DILIP RAJU S/O. SATYA-NARAYANA RAJU Aged about: 49 years, Occ: Business, R/o. H.No.8-3-222/B/4/G-2-54, Madhura Nagar, S.R. Nagar, Hyderabad. ....Respondent No.3

NOTICE

Please take notice that the petitioner/plaintiff has filed suit for Declaration of Title and Consequential Reliefs and Recovery of Possession and to declaration of registered sale deed as null and void against the respondents/ defendants and the above I.A was posted on 21/02/2025 for your appearance. So you are hereby informed to appear before the said Hon'ble Court on **21/02/2025** at 10.30 AM, failing which the above matter will be decided in accordance with law.

(BY ORDER OF THE COURT)
SD/-
B. SRISAILAM, B.A. L.L.M,
Advocate
Office at Hyderabad Main Road,
Canara Bank Building, Ist Floor
Chevella, Ranga Reddy District.
CELL: 9908782261.

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE, CHEVELLA, RANGA REDDY DISTRICT, AT: CHEVELLA
O.S.NO. 24 OF 2024

BETWEEN:-
SMT. DODLA CHENNAMMA & OTHERS ....PLAINTIFFS
AND
NAREGUDEM CHANDRA SHEKAR & OTHERS ..DEFENDANTS

To,
1. I.V.S.N. RAJU S/O. SATYA-NARAYANA RAJU Aged about: 55 years, Occ: Business, R/o. H.No.8-3-222/B/4/G-2-54, Madhura Nagar, S.R. Nagar, Hyderabad. ...Defendant No.2
2. I.S. DILIP RAJU S/O. SATYA-NARAYANA RAJU Aged about: 49 years, Occ: Business, R/o. H.No.8-3-222/B/4/G-2-54, Madhura Nagar, S.R. Nagar, Hyderabad. ....Defendant No.3

NOTICE

Please take notice that the plaintiff has filed suit for Declaration of Title and Consequential Reliefs and Recovery of Possession and to declaration of registered sale deed as null and void against the defendants and the above suit was posted on 21/02/2025 for your appearance. So you are hereby informed to appear before the said Hon'ble Court on **21/02/2025** at 10.30 AM, failing which the above matter will be decided in accordance with law.

(BY ORDER OF THE COURT)
SD/-
B. SRISAILAM, B.A. L.L.M,
Advocate
Office at Hyderabad Main Road,
Canara Bank Building, Ist Floor
Chevella, Ranga Reddy District.
CELL: 9908782261.

ధర్నాకు సంబంధించి పోస్టర్ విడుదల



నవతెలంగాణ-ధూల్‌పేట్

ఎస్సీ, ఎస్టీ, మైనారిటీల జనభాకు అనుగుణంగా కేంద్ర బడ్జెట్‌లో కేటాయింపులు పేంచాలని నేడు ఇందిరాపార్క్ వద్ద ప్రజా సంఘాలు చేపట్టనున్నారు. ఈ ధర్నాను ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని దేవినగర్ బస్తీలో యువజన నాయకులు, గోషామహల్ సీపీఐ(ఎం) నాయకులు ధర్నాకు సంబంధించి పోస్టర్‌ను విడుదల చేశారు.

ఘనంగా సత్యనారాయణ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-అంబర్‌పేట్

సికింద్రాబాద్ గణపతి దేవస్థానం మాజీ చైర్మెన్ గ్రేటర్ హైదరాబాద్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఓదెల సత్యనారాయణ జన్మదినం సందర్భంగా మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌ని కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో నగర నాయకులు హనుమంతరావు, వినోద్, యరాజ్, ప్రకాష్, సందీప్, నిఖిల్, అజయ్, రాజు, ప్రవీణ్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

భవనంపై నుంచి దూకి వ్యక్తి ఆత్మహత్య



నవతెలంగాణ-ముషీరాబాద్

ట్రావెల్స్ నిర్వాకుడు భవనం పైనుంచి దూకి ఆత్మహత్య చేసుకున్న ఘటన చిక్కడపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్ఐ నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం చిక్కడపల్లిలోని పాపయ్య ఎస్టేట్ లో రెంట్ ఏ కార్ సర్వీస్ నడుపుతున్న ఎం శ్రీనివాస్ (50) అనే వ్యక్తి ఆదివారం సాయ ంత్రం తన షాప్ ఉన్న పాపయ్య ఎస్టేట్ బిల్డింగ్‌పై నుంచి దూకి ఆత్మహత్య చేసు కున్నాడు. స్థానికులు గమనించి వెంటనే చిక్కడపల్లి పోలీస్‌లకు సమాచారం అందించగా పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించగా శ్రీనివాస్ అప్పటికే మృతి చెందాడు. పోలీస్‌లు మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రి మార్చురీకి తరలించారు. ఘటన స్థలానికి చిక్కడపల్లి ఏసీపీ రమేష్ కుమార్ చేరుకొని విచారించారు. ఆత్మహత్యకు చేసుకోవడానికి గల కారణాలకై దర్యాప్తు చేపట్టారు.

డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి



- ప్రమాద బీమా రూ.5 లక్షల నుండి 10 లక్షలకు పెంచాలి
- కుల, మతాలు లేకుండా సబ్సిడీ వాహనాలు ఇవ్వాలి
- బైరగోని రాజు గౌడ్

నవతెలంగాణ-హిమాయత్‌నగర్

రాష్ట్రంలో అసంఘటిత కార్మికులుగా ఉన్న లక్షలాది మంది డ్రైవర్లకు వెంటనే సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని తెలంగాణ సెక్యూర్ డ్రైవర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బైరగోని రాజు గౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బైరగోని రాజు గౌడ్ మాట్లాడుతూ.. అసోసియేషన్ నూతన రాష్ట్ర కార్యవర్గాన్ని ప్రకటించారు. నూతన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా కొంతం మహేష్ ముదిరాజ్, ఉపాధ్యక్షుడిగా బి.ప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా పొడుగు శ్రీకాంత్, సంయుక్త కార్యదర్శులుగా జి.అనిల్, డి.పవన్, కోశాధికారిగా జె.కుమార్, సలహాదారులుగా వంగ కృష్ణకర్ గౌడ్, కార్యవర్గ సభ్యుడిగా నరసింహ, పి.మహేందర్, సిహెచ్.రమేష్, ఎన్.ఎం.మహేష్, వై.వీరన్నలు రాష్ట్ర సమితి సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు ఆయన వెల్లడించారు. డ్రైవర్ లైసెన్స్‌పై ఉన్న ప్రమాద బీమా రూ.5 లక్షల నుండి 10 లక్షలకు పెంచి, సాధారణ మరణం పొందితే వర్తింపజేయాలని కోరారు. కుల, మత బేధం లేకుండా అర్హులైన ప్రతి ఒక్క డ్రైవర్‌కు సబ్సిడీ వాహనాలు ప్రభుత్వం అందించాలని కోరారు. పెంచిన గ్రీన్ టాక్స్, క్వార్టర్ టాక్స్‌లను తగ్గించాలని, ఓలా, రాపిడో, ఉబర్‌లను నిషేధించి ప్రభుత్వమే రవాణా యాప్‌లను రూపొందించాలని డిమాండ్ చేశారు. పెరిగిన పెట్రోల్, గ్యాస్, డీజీల్ రేట్లకు అనుగుణంగా ఆటో, క్యాబ్ చార్జీలు పెంచాలని, అలాగే అర్హత కలిగిన ప్రతి డ్రైవర్లకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలని ఆయన సీఎం ఎ.రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు.

రజకుల ఉపాధి కల్పనకై ఫిషర్‌మెన్ రిజిస్ట్రేషన్ సొసైటీలకు అనుమతులు ఇవ్వాలి



- రజక ఫిషర్‌మెన్ రాష్ట్ర సొసైటీల కమిటీ రాష్ట్ర వ్యవస్థాపక చైర్మెన్ మనగంటి సైదులు

నవతెలంగాణ-ముషీరాబాద్

రజకుల ఉపాధి కల్పనకై ఫిషర్‌మెన్ రిజిస్ట్రేషన్ సొసైటీలకు అనుమతులు ఇవ్వాలని రజక ఫిషర్‌మెన్ రాష్ట్ర సొసైటీల కమిటీ రాష్ట్ర వ్యవస్థాపక చైర్మెన్ మనగంటి సైదులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రజక ఫిషర్‌మెన్ రాష్ట్ర స్థాయిలో కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మనగంటి సైదులు హాజరై మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలోని రజకులకు ఉపాధి కల్పనకై జీవో నెంబర్ 343 ప్రకారం గ్రామ సొసైటీలకు అనుమతులు ఇవ్వాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆయన కోరారు. తెలంగాణ రాష్ట్రంలో రజకులకు రాజకీయంగా ప్రాధాన్యత కల్పించాలని అదేవిధంగా రజక సొసైటీలు ఏర్పాటు చేస్తూ వారికి స్వయంకృషి ఆర్థిక భరోసా కల్పించే విధంగా ప్రభుత్వం ముందుకు రావాలని కోరారు. ఈ నెల 12న ఫిషర్‌మెన్ ఫెడరేషన్ చైర్మెన్ మెట్టు సాయికుమార్‌ను ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, బీసీ మంత్రి పొన్నం ప్రభాకర్ కలిసి ఆత్మీయ సంభాషణ పత్రాలు ఇవ్వనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కార్యదర్శులు దూదిగాని చంద్రశేఖర్, చాకలి రామస్వామి, రమేష్, నరసింహులు, నరేష్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్‌ను వ్యతిరేకిస్తూ ధర్నా

- ప్రజా సంఘాలు చేపట్టిన ధర్నాను విజయవంతం చేయాలి : సీఐటీయూ నాయకులు



నవతెలంగాణ-ధూల్‌పేట్

కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను, బడ్జెట్‌ను వ్యతిరేకిస్తూ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నాను విజయ వంతం చేయాలని సీఐటీయూ సౌత్ జిల్లా బీసీ డబ్ల్యూ కార్యదర్శి కే జంగయ్య, అధ్యక్షులు తుపాకీ అంజనేయులు, ఉప అధ్యక్షులు నెమ్మాది గోపాల్‌లు పిలుపునిచ్చారు. తెలంగాణ బిల్డింగ్ అధార్ కన్స్ట్రక్షన్స్ వర్కర్ ఫెడరేషన్ సీఐటీయూ రాష్ట్ర కమిటీ ముద్రించిన డైరీ క్యాలెండర్‌ను బేగం బజార్ లేబర్ అడ్డా వద్ద కార్మికులతో కలిసి వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విదానాలకు పాల్పడుతుందన్నారు. బీజేపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌ని వ్యతిరేకిస్తూ నేడు ఇందిరాపార్క్ వద్ద జరగబోయే ధర్నాలో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. సౌత్ జిల్లాలో 26 అడ్డాలు ఉన్నాయని ప్రతి అడ్డ నుంచి కార్మికులు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో బేగంబజార్ లేబర్ అడ్డ అధ్యక్షులు సి. బాలరాజు, కార్యదర్శి మేకల్ రాజు, కమిటీ సభ్యులు జి నారాయణ, కమిటీ సభ్యులు శివ రమేష్, నరేష్, చిన్న, సోమరాజు, రోహిత్, సింహాద్రి, లాలు, సందీపు తదితరులు పాల్గొన్నారు.

బీసీ రిజర్వేషన్‌లు ఏ,బీ,సీ,డీ వర్గీకరణతో అమలు చేయాలి

- బీఎల్పీ రాష్ట్ర అధ్యక్షులు దండి వెంకట్



నవతెలంగాణ-ముషీరాబాద్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన కుల గనణలో బీసీ కులాల జనాభా దామాషా ప్రకారం స్థానిక సంస్థలకు నిర్వహించబోయే ఎన్నికల్లో ఏ,బీ,సీ,డీ వర్గీకరణతో నిర్వహించాలని బహుజన లెఫ్ట్ పార్టీ (బహుజన కమ్యూనిస్టు) రాష్ట్ర అధ్యక్షులు దండి వెంకట్ డిమాండ్ చేశారు. ఆదివారం విద్యానగర్‌లోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన కుల గనణలో బీసీ కులాల జనాభా లెక్కల వివరాలపై సమగ్ర వివరాలు వెల్లడించాలని డిమాండ్ చేశారు. బీసీ (ఎ) జాబితా లోని 68 కులాల జనాభా సర్వే సమగ్రంగా జరుగలేదని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ప్రకారం కుల గనణ నిర్వహించి స్థానిక సంస్థల్లో 42 శాతం బీసీ కులాలకు రిజర్వేషన్ అమలు చేయబోతున్నట్టు కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడం పట్ల బీఎల్పీ రాష్ట్ర కమిటి స్వాగతిస్తుందిని, కానీ 42 శాతం స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏ,బీ,సీ,డీ వర్గీకరణ అమలు చేయకుండా జనరల్‌గా బీసీ రిజర్వేషన్లు అమలు చేస్తే బీసీ(ఎ) జాబితాలో ఉన్న 68 కులాలకు తీవ్రమైన నష్టం వాటిల్లుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థలకు అమలు చేయబోయే 42 శాతం బీసీ రిజర్వేషన్లను ఏ,బీ,సీ,డీ వర్గీకరణతో నిర్వహించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా బీఎల్పీ ఆధ్వర్యంలో కలిసి వచ్చే రాజకీయ పార్టీలతో, బీసీ కులాల మేధావులు, ఇతర సామాజిక న్యాయాన్ని కోరే వారితో కలిసి ఉద్యమిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బహుజన లెఫ్ట్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నల్లా సూర్యప్రకాష్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ సిద్ధి రాములు, రాష్ట్ర సహాయ కార్యదర్శి వడ్ల సాయి కృష్ణ, రాష్ట్ర కోశాధికారి మారోజు సునీల్ కుమార్‌లు పాల్గొన్నారు.

విద్యార్థులను గొప్ప క్రీడాకారులుగా తీర్చిదిద్దే బాధ్యత వ్యాయామ ఉపాధ్యాయులదే..!



- రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య

నవతెలంగాణ-హిమాయత్‌నగర్

రాష్ట్రంలోని గురుకుల విద్యా సంస్థల్లో చదువుతున్న విద్యార్థులను గొప్ప క్రీడాకారులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత వ్యాయామ విద్యా ఉపాధ్యాయులపై ఉందని రాజ్యసభ సభ్యులు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య అన్నారు. తెలంగాణ నిరుద్యోగ జేఏసీ చైర్మెన్ నీల వెంకటేష్, 2017 గురుకుల పీఈటీల సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం బషీర్‌బాగ్ ప్రెస్ క్లబ్‌లో రాష్ట్ర ప్రభుత్వానికి పీఈటీలు కృతజ్ఞత సభ నిర్వహించారు. ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య, ఎమ్మెల్సీ అభ్యర్థి గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డిలను శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. రాష్ట్రంలోని గురుకుల విద్యార్థులు అన్ని రంగాల్లో అగ్రస్థానంలో రాణించే విధంగా పీఈటీలు కృషి చేయాలన్నారు. విద్యార్థుల మానసిక వికాసానికి దోహదపడే విధంగా పీఈటీలు అంకిత భావంతో పని చేయాలని ఆయన చెప్పారు. ప్రతి హైస్కూల్‌లో వ్యాయామ విద్యా ఉపాధ్యాయుల పోస్టులు ఉండాలని, రాష్ట్రంలో ఖాళీగా 1,600 పోస్టులు ఉన్న వ్యాయామ విద్యా ఉపాధ్యాయుల పోస్టులు వెంటనే భర్తీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. నల్గొండ, వరంగల్, ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి నిరుద్యోగుల తరపున అధికార పార్టీలో ఉండి పోరాటం చేస్తున్న నాయకుడు చట్ట సభల్లో ఉండవలసిన అవసరం ఎంతైనా ఉందని ఆర్.కృష్ణయ్య పేర్కొన్నారు. అనంతరం టీపీసీసీ అధికార ప్రతినిధి, గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. ఖమ్మం, వరంగల్, నల్గొండ జిల్లాల టీచర్ ఎమ్మెల్సీగా భారీ మెజార్టీతో గెలిపించాల్సిందిగా ఆయన అభ్యర్థించారు. తెలంగాణ నిరుద్యోగ జేఏసీ చైర్మెన్ నీల వెంకటేష్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 25 వేల టీచర్ పోస్టులు, గురుకులాల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ పాఠశాలల్లో 12 వేల టీచర్ పోస్టులు, 1,600 పీఈటీ, 1,200 క్రాఫ్ట్ అండ్ డ్రాయింగ్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, వాటిని వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులపై కోర్ కమిటీ ద్వారా పోస్టులను భర్తీ చేసే విధంగా కార్యచరణ ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర జూనియర్ కాలేజ్ ఫిజికల్ డైరెక్టర్స్ అసోసియేషన్ డాక్టర్ బి.లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శి ఎం.పర్వతాలు గౌడ్, బీసీ యువజన సంఘం రాష్ట్ర నాయకులు జిల్లపల్లి అంజి, వేముల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సుశీలమ్మ సేవలు మరువలేనివి ఎమ్మెల్యే



నవతెలంగాణ-ముషీరాబాద్

దివంగత గురుస్వామి సుశీలమ్మ అయ్యప్పస్వాములకు చేసిన సేవలను మరువలేనివని ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. తలారి సుశీలమ్మ ముదిరాజ్ గురుస్వామి ప్రథమ వర్ధంతి ఆదివారం ముషీరాబాద్ డివిజన్ పార్శిగుట్ట వద్ద ఓ ఫంక్షన్ హల్‌లో జరిగింది. ఈ సందర్భంగా ఆమె కుమారులు తలారి వినోద్ కుమార్ ముదిరాజ్, తలారి శ్రీకాంత్ ముదిరాజ్ ఆధ్వర్యంలో పేదలకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఠా గోపాల్, బీఆర్ఎస్ యువజన విభాగం నాయకుడు ముఠా జైసింహాలు హాజరై సుశీలమ్మ చిత్ర పటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సుశీలమ్మ ప్రతి ఏడాది అయ్యప్ప మాలధారణ చేసి స్వాములకు సేవలందించారన్నారు. ప్రతి ఏడాది ఎంతో మంది స్వాములకు తన కుమారుడు వినోద్ కుమార్ ముదిరాజ్‌తో కలిసి స్వాములకు పడిపూజ సామాగ్రిని ఉచితంగా అందచేసేవారన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ముషీరాబాద్ డివిజన్ అధ్యక్షుడు కొండా శ్రీధర్‌రెడ్డి, డింభనవీన్, బాషపాక శ్రీనివాస్, జార్జ్, సుధాకర్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

భార్య, భర్తలను ఒకే చోటుకు బదిలీ చేయాలి

- తెలంగాణ సెంట్రల్ స్పౌజ్ ఫోరం



నవతెలంగాణ-హిమాయత్‌నగర్

కేంద్ర, రాష్ట్ర సంస్థలో పని చేస్తున్న భార్య, భర్తలను (స్పౌజ్) ఒకే చోటుకు బదిలీ చేయాలని తెలంగాణ సెంట్రల్ స్పౌజ్ ఫోరం రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు ఆదివారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఫోరం అధ్యక్షులు కుమారస్వామి, కార్యదర్శి రాందేవ్ జాదవ్, కోశాధికారి రవీందర్, సంయుక్త కార్యదర్శి నారాయణ, మహిళా విభాగం అధ్యక్షురాలు శైలజ, ఉపాధ్యక్షురాలు ప్రమీన తదితరులు మాట్లాడుతూ.. భర్త రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో పని చేస్తూ, భార్య కేంద్ర ప్రభుత్వ సంస్థల్లో పని చేస్తూ ఉండే వారిని, అలాగే భర్త రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో, భార్య కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల్లో పని చేయడం వల్ల వారిని స్పౌజ్ బదిలీలకు పరిగణించకపోవడం వల్ల తెలంగాణ స్థానికత కలిగి రాష్ట్ర ప్రభుత్వ పరిధిలో పని చేస్తున్న ఉద్యోగులు వారి స్థానిక క్యాడర్ కోల్పోయారని విచారం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత జీవో నెంబరు. 317లో కొన్ని సవరణలు చేసి 854 మంది రాష్ట్ర ప్రభుత్వ, ప్రభుత్వ రంగ ఉద్యోగులను ఒకే చోటకు బదిలీ చేసిందని చెప్పారు. కాగా కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల ఉద్యోగులను మాత్రం ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోకపోవడంతో ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత రెండు నెలలుగా కేంద్ర ప్రభుత్వ రంగ ఉద్యోగులు, ఉపాధ్యాయులు 317 జీవోపై క్యాబినేట్ సబ్ కమిటీని కలిసి అనేక సార్లు వినతి పత్రాలను సమర్పించడం జరిగిందన్నారు. తిరిగి క్యాబినేట్ సబ్ కమిటీ సానుకూలంగా స్పందించి, రాష్ట్ర సెంట్రల్ స్పౌజ్ కూడా స్టేట్ స్పౌజ్ ఏ విధంగా బదిలీలు చేశారో అదే విధంగా చేస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఈ హామీని రాష్ట్ర సీఎం ఎ.రేవంత్ రెడ్డి మానవతా దృక్పథంతో అమలు చేయాలని వారు కోరారు. ఈ సమావేశంలో ఫోరం ఉపాధ్యక్షులు వెంకటాచారి, సలహాదారులు కృష్ణయ్య, సభ్యులు కవిత, సంఘమిత్ర, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

టైక్వాండోలో ఉతమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను అభినందింన టైక్వాండో మాస్టర్



నవతెలంగాణ-ముషీరాబాద్

6వ ఓపెన్ స్టేట్ టైక్వాండోఛాంపియన్‌షిప్-2025 సబ్-జూనియర్, క్యాడెట్, జూనియర్ అండ్ సీనియర్ (బాలురు అండ్ బాలికల కేటగిరీలో ఉతమ ప్రతిభ కనబరిచి మెడల్ సర్టిఫికెట్ సాధించిన క్రీడాకారులను టైక్వాండో అకాడమీ మాస్టర్ షేక్ నాశిర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, రతన్, చక్రధర్, నిలదీప్, హమీర ఫాతిమా, మాస్టర్ లక్ష్మీనారాయణ, క్రీడాకారులు తదితరులు, పాల్గొన్నారు.

'కార్మిక సంక్షేమ నిధి' కార్మికులకు అందజేయాలి



- సీఐటీయూ చాంద్రాయణగుట్ట జోన్ కార్యదర్శి ఎస్.కిషన్

నవతెలంగాణ-చాంద్రాయణగుట్ట

కార్మిక సంక్షేమ నిధినీ కార్మికులకు అందజేయాలని సీఐటీయూ చాంద్రాయణగుట్ట జోన్ కార్యదర్శి ఎస్.కిషన్ డిమాండ్ చేశారు. చాంద్రాయణగుట్ట సీఐటీయూ కమిటీ ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మిక సంఘం చాంద్రాయణగుట్ట లేబర్ అడ్డా నూతన కమిటీని ఎన్నుకోన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. లేబర్ ఆఫీస్‌లో సేజ్ రూపంలో వచ్చే కార్మిక సంక్షేమ నిధి కార్మికులకు అందజేయడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. లేబర్ ఇన్సూరెన్స్ గుర్తింపు కార్డులు చేయడంలో అలసత్వం చూపిస్తు కార్మికులను ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. ఏ ఒక్క అడ్డలపై గుర్తింపు కార్డులు చేయించడానికి క్యాంపెన్ నిర్వహించ లేదని ఆరోపించారు. అడ్డాలపై కనీస సౌకర్యాలు కల్పిండంలో విఫలమైయ్యారన్నారు. చాంద్రాయ ణగుట్ట జోన్ కమిటీ హైదరాబాద్ పరిధిలో ఉన్న ప్రతి అడ్డలపై కనీస సౌకర్యాలు, కార్మికుల పని, నిలబడ్డాడనికి షెడ్లు, మంచినీటి, 5 రూపాయల భోజన, బాత్ రూమ్‌లకై సంక్షేమ బోర్డులో లక్షల రూపాయలు ఉన్నాయన్నారు. ఇప్పటికైనా క్యాంటీన్ లాంటి సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున కార్మికులతో ఆందోళన చేస్తామనీ హెచ్చరించారు.

నూతన కమిటీ..

నూతన కమిటిగా గౌరవ అధ్యక్షుడు కె. కృష్ణ, అధ్యక్షుడు నసెర్ పాషా, ఉపాధ్యక్షులు ఎం.యాదయ్య, బాబు రావు, ఎండీ అహమద్, సాయిలు, కార్యదర్శిగా మహమూద్, అష్రాఫ్, పి.కొండల్, ట్రేసరర్‌గా చాప నర్సింహా, ఇలియస్, సతీష్, అబ్దుల్లా, మౌలానా హజ్రత్, పతిమ, సుగుణమ్మ లను ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు.

బండారు నాగరాజుకు పార్టీ బీఫారం అందజేత



నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

వరంగల్, ఖమ్మం, నల్గొండ ఉపాధ్యాయ నియోజకవర్గం ప్రజా ఏక్తా పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా బండారు నాగరాజుకు పార్టీ జాతీయ అధ్యక్షులు బోనాల శ్రీనివాస్ బీఫారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బండారు నాగరాజుకు తమ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని ఉపాధ్యాయులను కోరారు.

ఘనంగా టైం కిడ్స్ 16వ అన్యువల్ డే వేడుకలు



నవతెలంగాణ-ముషీరాబాద్

రాంనగర్ బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆదివారం టైం కిడ్స్ 16వ అన్యువల్ డే వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. ముఖ్యంగా చిన్నారుల నృత్యాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. భగవద్గీత శ్లోకాలు మహాభారతం పాటలు రవీంద్రనాథ్ ఠాగూర్ పద్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో టైం కిడ్స్ నల్లకుంట బ్రాంచ్ డైరెక్టర్ శ్రీదేవి పాల్గొని మాట్లాడుతూ.. చిన్నారుల్లో అమోఘమైనటువంటి ప్రతిభ దాగి ఉందని దానిని వెలికి తీస్తే వారు ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుజాత, అరుంధతి, నీలాంజలి, పింకీ, దివ్య, శ్యామల తదితరులు పాల్గొన్నారు.

ఇరాన్ దేశ హైదరాబాద్ రాయభారిని కలిసిన నాయకులు



నవతెలంగాణ-ధూల్‌పేట్

ఇరాన్ దేశం స్వాతంత్రం ఏర్పడి 46 ఏండ్లనా సందర్భంగా హైదరాబాద్‌లోని ఇస్లామిక్ రిపబ్లిక్ అఫ్ ఇరాన్ కౌన్సిలేట్ కార్యాలయంలో ఇరాన్ దేశ హైదరాబాద్ రాయభారీ మహది షారోఖి ఆధ్వర్యంలో సంబురాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మైనారిటీ మోర్చా మాజీ అధికార ప్రతినిధి మీర్ ఫిరసత్ అలీ బాక్రి ఆయనను కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఉజమా షాకేర్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణను అమలు చేయడాన్ని ఖండిస్తున్నాం



- మాల మహానాడు జాతీయ అధ్యక్షులు పబ్బతి శ్రీకృష్ణ

నవతెలంగాణ-హిమాయత్‌నగర్

మతోన్మాద బీజేపీ సుప్రీంకోర్టు ద్వారా తీసుకువచ్చిన ఎస్సీ వర్గీకరణను సీఎం ఎ.రేవంత్ రెడ్డి అమలు చేయడాన్ని మాల మహానాడు జాతీయ కమిటీ తీవ్రంగా ఖండించింది. అసెంబ్లీలో క్రిమిలేయర్ విధానాన్ని వ్యతిరేకించిన మాల, మాదిగ ప్రజా ప్రతినిధులకు క్రిమిలేయర్ వర్తింపజేయాలని, అలాగే మాల, మాదిగలను ఓసీల జాబితాలో చేర్చాలని మాల మహానాడు జాతీయ అధ్యక్షులు పబ్బతి శ్రీకృష్ణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బీజేపీ, ఆర్ఎస్ఎస్ చెప్పు చేతుల్లో సీఎం రేవంత్ రెడ్డి పని చేస్తున్నారనే విషయం తాము గతంలోనే ప్రకటించడం జరిగిందని, జనాభా లెక్కలు, కులగణన, ఎస్సీ వర్గీకరణ విషయంలో బయట పడిందని ఆరోపించారు. ఇవి ప్రభుత్వ లెక్కలు కాదని, రెడ్లు రాసిచ్చిన లెక్కలని మండిపడ్డారు. అందుకే బీసీ, ఎస్సీ, ఎస్టీ జనాభా లెక్కల్ని లక్షల్లో తగ్గించి అగ్రకులాల వారిని పెంచుకున్నారని ఆయన విమర్శించారు. క్రిమిలేయర్‌ను వ్యతిరేకించిన వారు వర్గీకరణను వ్యతిరేకించాలని, రాజకీయ లబ్ది కోసం వర్గీకరణకు మద్దతు ఇచ్చి క్రిమిలేయర్‌ను వ్యతిరేకించడం సమంజసం కాదన్నారు. వర్గీకరణ చేసి మాలలను శత్రువులుగా చూపించిన రాజకీయ పార్టీల నాయకులు, పార్టీలపై ఎన్నికల్లో ఓడించడమే కాకుండా భౌతికంగా దాడులు చేయడానికి మాలలు సిద్ధంగా ఉన్నారని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో మాల మహానాడు నాయకులు నంకి ప్రసాద్, కిషన్, తలారి సురేష్, గాలి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

కొంతమందికి పుస్తకాలు చదవడమంటే ఇష్టం. మరికొందరు ఫొటోగ్రఫీపై ఆసక్తి చూపుతుంటారు. ఇంకొందరు కొత్త వంటకాలు ప్రయత్నిస్తూ రిలాక్స్ అవుతుంటారు. నిజానికి విటన్నింటినీ మనం కేవలం అభిరు చులుగా, అలవాట్లుగా భావిస్తుంటాం. ఎప్పుడో బోర్ కొట్టినప్పుడు వీటిపై దృష్టి పెడుతుంటాం. ఇవి కేవలం టైంపాస్ కోసమే అనుకుంటాం. కానీ వీటినే కెరీర్‌గా మలుచుకొని కోట్లు సంపాదిస్తున్న మహిళలు ఎందరో ఉన్నారు. మరి మీకూ అలాంటి హాబీ ఏదైనా ఉంటే దాన్నే మీ ఆదాయ వనరుగా మలుచుకోవచ్చు. అదెలాగో చూద్దాం...

హాబీలే ఆదాయ మార్గాలు



పుస్తకాలు చదవడమంటే కొందరికి ఎంత ఇష్టమంటే ఆ ధ్యాసలో పడిపోయి ఈ లోకాన్నే మర్చిపోతుంటారు. అది నవల కానీ, జీవిత కథ కానీ, ప్రేమ కథ కానీ... మొదలుపెట్టారంటే పూర్తయ్యే వరకు వదిలిపెట్టరు. మరి మీరూ ఇలాంటి పుస్తకాల పురుగైతే ఈ అలవాటును మీ కెరీర్‌గా మార్చుకోవడానికి నేడు ఎన్నో ఆప్షన్లు అందుబాటులో ఉన్నాయి. పుస్తకాలు చదివే వారికి ఎన్నో విషయాలు తెలుస్తాయి. ఏ పదం ఎక్కడ వాడాలి? దాని సరైన స్పెల్లింగ్, వ్యాకరణ నియమాలు, పదాలను చక్కగా కూర్చడం... ఇలా ఎన్నో అంశాలతో పాటు రాయడంలోనూ నిష్ణాతులవుతారు. ఇలాంటి వారు వెబ్‌సైట్స్, బ్లాగ్స్, పబ్లిషింగ్ కంపెనీలకు... ప్రూఫ్ రీడర్స్‌గా, కాపీ ఎడిటర్స్‌గా పని చేసే అవకాశం సొంతం చేసుకోవచ్చు. అలాగే పుస్తకాలు చదివి వాటిపై మీ అభిప్రాయాలనూ పంచుకున్నా అది కూడా ఉపాధి మార్గమే అని గుర్తు పెట్టుకోండి. లైబ్రేరియన్‌గా, ట్రాన్స్‌లేటర్లుగా, ఆడియోబుల్ నెరేటర్ (ఆడియో రూపంలో పుస్తకాలు చదివి వినిపించడం)గా... ఇలా మరెన్నో కెరీర్ ఆప్షన్లు పుస్తక ప్రేమికులకు అందుబాటులో ఉన్నాయి.

మొక్కలంటే ప్రాణమా

కొంతమందికి పచ్చటి ప్రకృతి మధ్య గడపడమంటే ఇష్టముంటుంది. ఇదే అభిరుచిని గార్డెనింగ్‌గా మార్చుకొని తమ ఇంటిని నందనవనంగా మార్చేసుకుంటుంటారు. మరి దాన్ని అక్కడితో ఆపకుండా చక్కటి కెరీర్‌గానూ మలచుకోవచ్చంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో మీరే స్వయంగా ఓ గార్డెనింగ్ సర్వీసెస్‌ను ప్రారంభించి ఇళ్లలో, హెూటళ్లలో, పబ్లిక్ పార్కుల్లో మీ క్రియేటివిటీని ప్రదర్శించవచ్చు. అంత పెట్టుబడి పెట్టలేమంటే ముందు కొన్నాళ్ల పాటు మంచి పేరున్న గార్డెనింగ్ సర్వీసెస్ కంపెనీలో పని చేసి ఆ తర్వాత మీ సొంత స్టార్టప్‌ను ప్రారంభించవచ్చు. అయితే ఈ క్రమంలో నానాటికీ గార్డెనింగ్‌లో వచ్చే మార్పులు, గార్డెనింగ్ ట్రెండ్స్ వంటి వాటిపై అవగాహన పెంచుకోవడం ముఖ్యం.

ఫొటోగ్రఫీ ఇష్టమా...

చాలా మంది అమ్మాయిలు ఫొటోలు, సెల్ఫీలు దిగడానికి ఆసక్తి చూపుతుంటారు. అయితే ఇలా తమని తాము ఫొటోల్లో బంధించుకోవడం కంటే ఎదుటివారిని, చుట్టూ ఉన్న ప్రకృతిని, వన్యప్రాణుల్ని... తమ కెమెరాతో క్లిక్‌మనిపించడానికి ఆరాటపడేవారు అరుదుగా ఉంటారు. అలాంటి వారిలో మీరూ ఉన్నారా? అయితే ఆ అలవాటునే చక్కటి కెరీర్‌గా మలచుకోవచ్చు. ప్రస్తుతం ఏ అకేషన్ అయినా ఫొటోలు, వీడియోలు తీయించుకోవడం, ప్రత్యేకంగా ఫొటోషూట్ చేయించుకోవడం ఓ ట్రెండ్‌గా మారిపోయింది. క్యాండిడ్ ఫొటోగ్రఫీకీ ఆదరణ పెరిగింది. కాబట్టి దీని ద్వారా బోలెడంత డబ్బూ ఆర్జించవచ్చు. అయితే ఇక్కడ మీరు చేయాల్సిందల్లా అప్‌డేట్ అయ్యే ఫొటోగ్రఫీ ట్రెండ్స్‌పై పట్టు సాధించడమే. ఇక దీంతో పాటు ఫొటో ఎడిటింగ్ సాఫ్ట్‌వేర్స్, గ్రాఫిక్ సాఫ్ట్‌వేర్స్, కొత్తగా పుట్టుకొస్తున్న ఏఐ ఫొటో ఎడిటింగ్ టూల్స్‌పై అదనపు నైపుణ్యాలు మెరుగు పరచుకుంటే ఫలితం ఉంటుంది.



వివిధ భాషలు వచ్చా

ఉద్యోగ రీత్యా, మనం ఉండే ప్రాంతంలో ఇమిడిపోవడానికి వివిధ భాషలు నేర్చుకుంటుంటాం. అయితే కొంతమందికి ఇదో అలవాటుగా ఉంటుంది. ఎన్ని భాషలు నేర్చుకున్నా ఇంకా ఇంకా నేర్చుకోవాలనుకుంటుంటారు. కేవలం ప్రాంతీయ, దేశీయ భాషలే కాదు... విదేశీ భాషలపైనా పట్టు సాధించాలనుకుంటారు. ఇలాంటి వారి కోసం 'ఫారిన్ లాంగ్వేజ్ స్పెషలిస్ట్', 'ట్రాన్స్‌లేటర్'... వంటి ఉద్యోగాలు అందుబాటులో ఉన్నాయి. వీటితో పాటు వివిధ రాష్ట్రాలు, దేశాల్లో టూరిస్ట్ గైడ్స్‌గానూ పని చేయవచ్చు. అదీ కాదంటే మల్టీనేషనల్ కంపెనీల్లోనూ ఉద్యోగాలు సొంతం చేసుకోవచ్చు. ఈ ఉద్యోగాల కోసం ఆ దేశమే వెళ్లాలని లేదు. ఆన్‌లైన్ ద్వారా కూడా పనిచేయవచ్చు. అలా భాషలతో ఆదాయం పొందవచ్చు.

ప్రయాణాలంటే మక్కువా..?

కొంత మంది విరామం దొరికితే చాలు ఏదో ఒక ప్రదేశానికి వెళ్లిపోతుంటారు. అక్కడి అందమైన ప్రదేశాలను చూస్తూ ప్రపంచాన్నే మర్చిపోతారు. అక్కడితే ఆగిపోకుండా వాటి గురించి బోలెడన్ని విషయాలు తెలుసుకునే దాకా ఆ ప్రాంతాన్ని వదిలిపెట్టరు. ఇక ఇంటికి తిరిగొచ్చాక తాము చూసిన ప్రదేశపు అందాల్ని తమ ఇంట్లో వాళ్లతో, ఫ్రెండ్స్‌తో పంచుకోవడంతో పాటు సోషల్ మీడియాలోనూ ఆ విశేషాలు, అక్కడ దిగిన ఫొటోల్ని పోస్ట్ చేస్తుంటారు. మీలో ఉన్న ఈ అభిరుచి 'ట్రావెల్ అండ్ టూరిజం' సంస్థల్లో పని చేసే అద్భుతమైన అవకాశాన్ని మీకు అందిస్తుంది. ట్రావెల్ ఏజెంట్‌గా, టూరిజం మేనేజర్‌గా, ట్రావెల్ కన్సల్టెంట్, కౌన్సెలర్‌గా, టూరిస్ట్ గైడ్‌గా పని చేయవచ్చు. కేవలం ప్రైవేటు సంస్థల్లోనే కాదు మీకున్న నైపుణ్యాలతో ప్రభుత్వ టూరిజం శాఖల్లోనూ ఉద్యోగం సంపాదించవచ్చు.

ఇవే కాదు... వీటితో పాటు వంటలు, డ్యాన్సింగ్, సింగింగ్, కళలు మొదలైన అభిరుచులనే తమ కెరీర్‌గా మార్చుకొని రాణిస్తున్న వాళ్లు ఎంతోమంది ఉన్నారు. మరోవైపు అయా అంశాల్లో ప్రతిభ కనబరుస్తూ డిజిటల్ స్టార్లుగానూ గుర్తింపు సంపాదించుకుంటున్నారు. ఇలాంటి వాళ్లను స్ఫూర్తిగా ముందుకు సాగొచ్చు. కెరీర్‌లో అభివృద్ధి సాధించవచ్చు.



కాలేయం జర భద్రం

కాలేయంలో కొవ్వు (ఫ్యాటీ లివర్) ఈ రోజుల్లో ఎక్కువ మంది ఎదుర్కొంటున్న సమస్య. ఒకసారి సమస్య మొదలయ్యాక పూర్తిస్థాయితో పరిష్కరించడం సాధ్యమౌతుందో లేదో చెప్పలేం. అయితే కొన్ని జాగ్రత్తలతో సమస్య పెరగకుండా నియంత్రించగలం.



అందుకు ప్రధానంగా మనం చేయవలసినది ఆహార నియంత్రణ. అనారోగ్య సమస్య ఏర్పడిన తర్వాత అన్ని రకాల పదార్థాలు, కూరగాయలు, పండ్లు తినేందుకు అవకాశం ఉండదు. అధిక కొవ్వు తప్పనిసరిగా తగ్గించుకోవాలి. లీన్ ప్రోటీన్లు, తృణధాన్యాలు, పండ్లు, కూరగాయలు, ఫైబర్ అధికంగా ఉండేలా చూసుకోవడం చాలా ముఖ్యం. ఇంకా ఏమేమి తీసుకోవచ్చో, తీసుకోకూడదో తెలుసుకుందాం.

పండ్లు, కూరగాయలు : వీటిలో విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి, ఇవి కాలేయ పనితీరును మెరుగుపరుస్తాయి. వీటిని ఎక్కువ మోతాదులో తీసుకోవచ్చు. ముఖ్యంగా ఆకుకూరలు ఎక్కువ ఉండాలి.

లీన్ ప్రోటీన్లు : చేపలు, పౌల్ట్రీ, బీన్స్, గింజలు వంటి లీన్ ప్రోటీన్లు ఎంచుకోవాలి.

ఫైబర్ : ఫైబర్ అధికంగా ఉండే చిక్కుళ్ళు, తృణధాన్యాలు వంటివి తీసుకోవాలి. ఫైబర్ రక్తంలో చక్కెర, కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది.

తృణధాన్యాలు : బ్రౌన్ రైస్, ఓట్ మీల్ లేదా హోల్ వీట్, పాస్తా వంటివి ఎంచుకోవచ్చు.

బ్రోకలీ : బ్రోకలీ థైరాయిడ్ పనితీరు, జీవక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది.

వాల్‌నట్‌లు : వాల్‌నట్స్‌లో ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్‌లు ఎక్కువగా ఉంటాయి. ఇవి ఫ్యాటీ లివర్ సమస్యను అదుపులో ఉంచుతాయి.

పసుపు : పసుపులో కర్కుమిన్ ఉంటుంది. ఇది కాలేయ హానికారకాలను నిరోధిస్తుంది.

పరిమితం చేయవల్సినవి..

చక్కెర, ఉప్పు, సంతృప్త కొవ్వు, శుద్ధి చేసిన కార్బోహైడ్రేట్స్ అధికంగా ఉండే ఆహారాలు, పానీయాలను పరిమితం చేసేందుకు ప్రయత్నించాలి. అందులో రెడ్ మీట్, కోల్డ్ కట్స్, బేకరీ పదార్థాలు, ప్రాసెస్ చేసిన మాంసాలు, మద్యం వంటివి తగ్గించడంతో పాటు వైద్యుల సూచనలు, సలహాలు పాటిస్తూ సమస్యను అధిగమించవచ్చు.

మణిపూర్ సీఎం బీరెన్ రాజీనామా

ఇంఫాల్ : ఢిల్లీలో బీజేపీ గెలిచినా.. ఇంతవరకూ సీఎం అభ్యర్థిని ఖరారు చేయలేదు. మరోవైపు, మణిపూర్‌లో రాజకీయ సంక్షోభం నెలకొన్నది. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్. బీరెన్ సింగ్ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశారు. బీజేపీ ఎంపీ సంబిత్ పాత్రా, మణిపూర్ ప్రభుత్వ మంత్రులు, ఎమ్మెల్యేలతో కలిసి రాజ్‌భవన్‌కు వచ్చిన ఆయన.. గవర్నర్‌కు రాజీనామా పత్రాలు సమర్పించారు. అయితే ఈ నిర్ణయానికి ముందు.. బీరెన్ సింగ్ ఢిల్లీలో కేంద్ర హెూంమంత్రి అమిత్ షాను కూడా కలిశారు. ఇంతలో, హెూం మంత్రిత్వ శాఖ అన్ని భద్రతా సంస్థలను హై అలర్ట్‌లో ఉండాలని ఆదేశాలు జారీచేసింది.చాలా కాలంగా, బీరెన్ సింగ్ పట్ల బీజేపీ ఎమ్మెల్యేల్లో ఆగ్రహం ఉన్నది. గతేడాది అక్టోబర్‌లో మణిపూర్‌లోని 19 మంది బీజేపీ ఎమ్మెల్యేలు బీరెన్‌సింగ్‌ను ముఖ్యమంత్రి పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ ప్రధాని మోడీకి లేఖ పంపారు. ఈ లేఖపై సంతకం చేసిన వారిలో అసెంబ్లీ స్పీకర్ తోక్‌చోమ్ సత్యబ్రత సింగ్, మంత్రులు తొంగం విశ్వజిత్ సింగ్, యుమ్నామ్ ఖేమ్‌చంద్ సింగ్ ఉన్నారు. మణిపూర్‌లో ఇంకా శాంతి ఎందుకు పునరుద్ధరించబడలేదని ఆ రాష్ట్ర ప్రజలు బీజేపీ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారని లేఖలో పేర్కొన్నారు. త్వరగా పరిష్కారం దొరకకపోతే, ఎమ్మెల్యేలు రాజీనామా చేయాలనే డిమాండ్ వస్తుందని వివరించార. మణిపూర్ హింసను చల్లార్చటానికి సత్వరమే చర్యలు తీసుకోవాలని మోడీని ప్రతిపక్షాలు డిమాండ్ చేసినా.. ఇంతవరకూ ఆయన అక్కడికి వెళ్లలేదు. పైగా, స్థానికులను అణగదొక్కటానికి భద్రతాబలగాలు మరింతగా పెంచి అక్కడి ప్రజల్లో అగ్గిరాజేశారు. దీనికితోడు సీఎం అల్లుడు, మంత్రుల ఇండ్లపై దాడులు పెరిగిపోవటంతో.. బీరెన్ రాజీనామా చేయక తప్పలేదు.

రెండేండ్లుగా కొనసాగుతున్న హింస

మణిపూర్‌లో జాతిహింస చాలా కాలంగా తీవ్రమైన సమస్యగా మారింది. రాష్ట్రంలో మెయితీ, కుకీ వర్గాల మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతలు అనేక హింసాత్మక ఘర్షణలకు దారితీశాయి, వందలాది మంది ప్రాణాలు కోల్పోయారనీ, వేలాది మంది తమ ఇండ్లను వదిలి పారిపోవాల్సి వచ్చింది. మెయితీ, కుకీ వర్గాల మధ్య భూమి, రిజర్వేషన్, రాజకీయ ప్రాతినిధ్యంపై చాలా కాలంగా వివాదం ఉంది. ఇంతలో, రాష్ట్రంలో ప్రభుత్వం పక్షపాత వైఖరిని అవలంబిస్తోందని ప్రజల్లో వ్యతిరేకత తీవ్రమైంది. గత కొన్ని నెలలుగా రాష్ట్రంలో పెద్ద ఎత్తున ఘర్షణలు జరిగాయి. వీటిలో చాలా మంది మరణించారు. అక్కడి పరిస్థితిని నియంత్రించడానికి కేంద్రం అదనపు భద్రతా దళాలను మోహరించింది.

బీరెన్ సింగ్ మెడకు ఆడియో క్లిప్‌ల వ్యవహారం



రాష్ట్రంలోని జాతి హింసకు ఆజ్యం పోసేలా బీరెన్ సింగ్ మాట్లాడినట్టు చెప్తున్న ఆడియో క్లిప్‌లు ఇప్పటికే బయటకు వచ్చాయి. ఈ విషయంపై సుప్రీంకోర్టులో ఇప్పటికే వాదనలు నడుస్తున్నాయి. ఆ ఆడియో క్లిప్‌లలో ఉన్న గొంతు, బీరెన్‌సింగ్ గొంతుతో 93 శాతం సరిపోలిందని ప్రయివేటు ల్యాబొరేటరీ 'ట్రూత్ ల్యాబ్' నుంచి సుప్రీంకోర్టుకు ఇప్పటికే నివేదిక అందిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో సర్వోన్నత న్యాయస్థానం సైతం సెంట్రల్ ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్(సీఎఫ్ఎస్ఎల్) నివేదికకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించింది. దీనిపై తదుపరి విచారణ వచ్చే నెల 24న జరగనున్నది. ఇంతలోనే సీఎం పదవికి బీరెన్‌సింగ్ రాజీనామా చేయటం ప్రాధాన్యతను సంతరించుకున్నది. దీంతో రాష్ట్రంలో కొన్ని నెలలుగా కొనసాగుతున్న అల్లర్లలతో ఆయన పాత్రపై పలు అనుమానాలు కలుగుతున్నాయి.

ట్రంప్ వైఖరిని ఖండించండి

(మొదటిపేజీ తరువాయి)

చెప్పారు. కానీ ట్రంప్ భారతీయుల పట్ల ఈ రకంగా వ్యవహరిస్తున్నా భారత ప్రధాని కనీసం స్పందించకపోవడం దారుణమన్నారు. పార్లమెంట్‌లో భారత విదేశాంగ మంత్రి జయశంకర్ అమెరికా వైఖరికి వత్తాసు పలికి 140 కోట్ల మంది భారతీయుల ఆత్మగౌరవాన్ని కించపరిచారని అన్నారు. దేశంలో నిరుద్యోగం పెరగడం వల్ల ఉద్యోగాలు లేక పేదలు ట్రావెల్ ఏజెంట్ల మాయలో పడి లక్షలు ఖర్చుచేసి అమెరికా వెళ్ళి ఇలాంటి పరిస్థితి తెచ్చుకున్నారని తెలిపారు. దేశంలో నిరుద్యోగం పెరగడానికి కారణం బీజేపీ అనుసరిస్తున్న విధానాలే కారణమని అన్నారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బండారు రవికుమార్ మాట్లాడుతూ.. బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా పోరాడి జలియన్ వాలాబాగ్‌లో అనేకమంది అమరులైన పోరాటాల గడ్డ పంజాబ్‌లోని అమృత్‌సర్ పట్టణంలో ఒక విదేశీ (అమెరికా) సైనిక విమానం దిగడం భారత సార్వభౌమత్వానికి మాయని మచ్చ అని అన్నారు. భారతీయ అక్రమ వలసదారులు అమెరికాలో ఉంటే మన దేశం నుంచి విమానం పంపించి సగౌరవంగా తీసుకురావాలని తెలిపారు.

ఐదు కోట్ల మంది జనాభా ఉన్న కొలంబియా, అమెరికా పక్కనే ఉన్న మెక్సికో, ఇతర చిన్న దేశాలు అమెరికా అధ్యక్షులు ట్రంప్ వైఖరిని వ్యతిరేకించాయని తెలిపారు. కనీసం ఆ దేశాలకున్న ధైర్యం మన భారత ప్రభుత్వానికి, ప్రధాని మోడీకి లేదని అన్నారు. పొద్దున లేస్తే హిందువుల జపం చేసే బీజేపీ..పేద హిందువులకు సంకెళ్లు వేసినా పట్టించుకోరా అని ప్రశ్నించారు. బీజేపీ దృష్టిలో హిందువులు అంటే కేవలం అదానీ, అంబానీ వంటి సంపన్నులేనా అని అన్నారు. ఇకనైనా భారత ప్రభుత్వం అనాగరికమైన డోనాల్డ్ ట్రంప్ చర్యలను ఖండించాలని, భారతీయులను సగౌరవంగా భారతదేశానికి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) గ్రేటర్ హైదరాబాద్ సెంట్రల్ సిటీ కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.శ్రీనివాస్, నగర కమిటీ సభ్యులు కుమారస్వామి, ఎం.అజయ్ బాబు, జి.నరేష్, కె.అజయ్ బాబు, సి.మల్లేష్, జి.కిరణ్, అశోక్ రెడ్డి, పి.విమల, ఎండీ జావేద్, టి.మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

లోకల్ పాలిట్రిక్స్

(మొదటిపేజీ తరువాయి)

హిందూత్వనే ప్రధాన అస్త్రంగా వాడుకుంటూనే పాటు భవిష్యత్ అవసరాల రీత్యా ఈ ఎన్నికల్లో యువతకు ఎక్కువ సీట్లు ఇచ్చేలా ఇప్పటి నుంచే అన్వేషణ మొదలుపెట్టింది. వార్డుల వారీగా వాట్సాప్ గ్రూపులు పెట్టి..ఆ వార్డుల్లో ప్రభావితం చేసే కుటుంబాలపై దృష్టి సారించి బలపడేందుకు ఆర్ఎస్ఎస్ స్కెచ్ వేసి ముందుకెళ్తున్నది.

బలమున్న ప్రాంతాలపై సీపీఐ(ఎం) దృష్టి

బలమున్న ప్రాంతాల్లో సొంతంగా పోటీచేయనున్నట్టు, అదే సమయంలో సీపీఐ, ఇతర వామపక్షాలు బలంగా ఉన్న చోట్ల సర్దుబాటు చేసుకుని ముందుకెళ్లనున్నట్టు సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ ప్రకటించిన విషయం విదితమే. ఉమ్మడి ఖమ్మం, నల్లగొండ, రంగారెడ్డి జిల్లాలతో పాటు ఇతర జిల్లాల్లోని పలు గ్రామాలకు విస్తరించడంపై ఆ పార్టీ దృష్టి సారించింది. అయితే, డబ్బులతో రాజకీయాలు నడుస్తున్న ఈ కాలంలో అందుకు భిన్నమైన విధానాలతో ప్రజల్లోకి చొచ్చుకెళ్లేందుకు తన శక్తికి మించి ప్రయత్నాలు చేస్తున్నది. ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడటమే కర్తవ్యంగా ముందుకు సాగుతున్నది. ఓట్లు, సీట్లు పొందడమే ప్రాధాన్యం కాకుండా వీలైనంత మేరకు కొత్త ప్రాంతాలకు, ప్రజల్లోకి పార్టీని తీసుకెళ్లేందుకు రాష్ట్ర నాయకత్వం సన్నద్ధమవుతున్నది.

తమిళనాడుపై ఓపెన్ బ్లాక్‌మెయిల్

(మొదటిపేజీ తరువాయి)

పేర్కొన్నారు. ఇది నిర్బంధం కాక మరొకటి కాదనీ, విద్యార్థుల హక్కులకు మద్దతుగా పోరాడినందుకు వారిని శిక్షించడం తగదని వివరించారు. ఒక రాష్ట్రంపై రాజకీయ ప్రతీకారం తీర్చుకునేందుకు భారతదేశ చరిత్రలో ఏ ప్రభుత్వమూ ఇంత నిర్దాక్షిణ్యంగా విద్యార్థుల గొంతు నొక్కలేదని సీఎం పేర్కొన్నారు. తమిళనాడు, ఆ రాష్ట్ర ప్రజల పట్ల విద్వేషం ఉందని ఈ చర్యతో బీజేపీ మరోసారి నిరూపించుకుందని వివరించారు.

ఒకే వ్యక్తి - ఒకే పార్టీ మోడీ రహస్య ఎజెండా అదే

(మొదటిపేజీ తరువాయి)

అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. తెలంగాణ రైజింగ్ నినాదం నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్ష అని తెలిపారు. సమగ్ర కుల సర్వే, ఎస్సీ వర్గీకరణ అంశాలను ప్రస్తావించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, బీజేపీ ప్రతి దాన్నీ తమ నియంత్రణలోకి తెచ్చుకోవాలని ప్రయత్నిస్తున్నారనీ, ఈ చర్యలు ప్రజాస్వామ్యానికి ముప్పు అని చెప్పారు. రాష్ట్రాల హక్కుల పరిరక్షణ కోసం దక్షిణాది రాష్ట్రాలైన కేరళ, తమిళనాడు, కర్నాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, పుదుచ్చేరి ప్రజలు ఏకమవ్వాలని అభిలషించారు. ప్రజలే కేంద్రాన్ని ప్రశ్నించేలా పోరాట స్ఫూర్తిని రగిలించాల్సిన అవసరం ఏర్పడుతున్నదని తెలిపారు. దీనికోసం అవసరమైతే తాను చొరవ తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నానని చెప్పారు. బీజేపీ విషయంలో విపక్ష పార్టీలకు ఒకే అభిప్రాయం ఉన్నా, కలిసి సాగలేకపోతున్నారనీ, దీనికి పరిష్కారం ఏమిటని సభికులు అడిగిన ప్రశ్నకు సీఎం రేవంత్ స్పందించారు. దానికోసమే ఇండియా కూటమి ఏర్పాటు చేశామనీ, అయితే అందరూ అన్నీ కోరుకోవడం వల్లే సమస్య ఏర్పడుతున్నదని విశ్లేషించారు. దీనికి ఢిల్లీ, హర్యానా ఎన్నికలను ఉదహరించారు. హర్యానాలో కేజ్రీవాల్ కాంగ్రెస్‌ను దెబ్బతీశారనీ, ఢిల్లీలో అది ఆయనకు ప్రతికూలమై, బీజేపీ లాభపడిందని విశ్లేషించారు. నియోజకవర్గాల పునర్విభజనలో రాష్ట్రాల్లో ఇప్పుడున్న సీట్లకు అదనంగా 50 శాతం సీట్లు పెంచాలని తాను ప్రధాని మోడీని కోరానని చెప్పారు. అలాకాకుండా జనాభా ప్రాతిపదికన సీట్లునిర్ణయిస్తే, ఇప్పుడున్న సీట్లను కూడా దక్షిణాది రాష్ట్రాలు కోల్పోతాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఉత్తరాది రాష్ట్రాల్లో పెరిగే సీట్లతోనే కేంద్రంలో అధికారంలోకి రావచ్చనీ, అప్పుడు దక్షిణాది అవసరం వారికి ఉండదనీ, ఇది పూర్తిగా ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీస్తుందని విశ్లేషించారు. ఒకే దేశం-ఒకే ఎన్నికను కాంగ్రెస్‌పార్టీ అంగీకరించబోదని స్పష్టంచేశారు. ఈ ప్రక్రియ ద్వారా రాష్ట్రాలను స్థానిక సంస్థలుగా మార్చాలని ప్రధాని మోడీ ఆకాంక్షిస్తున్నారని విమర్శించారు. ఇప్పటికే రాష్ట్రాల హక్కుల్ని కేంద్రం లాగేసుకుంటున్నదనీ, సెంట్రల్ యూనివర్సిటీలు ఉన్నా, రాష్ట్ర యూనివర్సిటీలకు వైస్ ఛాన్సలర్లను కూడా కేంద్రమే నియమిస్తామని ప్రతిపాదిస్తున్నదని చెప్పారు. నదుల అనుసంధానంలోనూ ఇదే విధానాన్ని కేంద్రం కొనసాగిస్తుందన్నారు. రాజ్యాంగంలో కేంద్ర జాబితా, రాష్ట్రాల జాబితా, ఉమ్మడి జాబితాలను నిర్ణయించారనీ, కానీ ప్రధాని మోడీ మాత్రం అంతా కేంద్రం చేతిలోనే ఉండాలనుకుంటున్నారని ఆక్షేపించారు. ప్రజలు, రాజకీయ పార్టీలు, మేధావులు దీనిపై ఆలోచన చేయాలని కోరారు. ఒకే దేశం-ఒకే ఎన్నిక వంటి విషయాలపై ప్రజా ఉద్యమాలు అవసరమని అభిప్రాయపడ్డారు. మాజీ ప్రధాని పీవీ నర్సింహారావుకు కాంగ్రెస్ పార్టీ సరైన గౌరవం ఇవ్వలేదని అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ, అదంతా బీజేపీ, నరేంద్ర మోడీ, వాట్సాప్ యూనివర్సిటీ సృష్టి అని కొట్టిపారేశారు. కాంగ్రెస్ పీవీ నర్సింహారావుకు గ్రామ సర్పంచ్ మొదలు రాష్ట్ర మంత్రి, ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రి, ప్రధానమంత్రి, ఏఐసీసీ అధ్యక్షునిగా అనేక అవకాశాలు ఇచ్చిందని గుర్తుచేశారు. ఏఐసీసీ అధ్యక్షులుగా, కేంద్ర హోం మంత్రిగా పనిచేసిన సర్దార్ వల్లభాయ్‌పటేల్‌కు కూడా ఆర్ఎస్ఎస్ ముద్ర వేసి, తాము ఆయన వారసులం అని బీజేపీ నేతలు ప్రచారం చేసుకుంటున్నారని చెప్పారు. ఢిల్లీ ఎన్నికల ఫలితాలపై స్పందిస్తూ, ఆ ఎన్నికలు పూర్తిగా ఒక జాతీయ పార్టీ, ఒక ప్రాంతీయ పార్టీ మధ్యే కేంద్రీకృతమైనాయన్నారు. ఇటీవలి కాలంలో ప్రజలు ప్రతిపక్షం, అధికారపక్షం వైపే మొగ్గుచూపుతున్నారనీ, మూడో పార్టీకి అవకాశం ఇవ్వట్లేదని విశ్లేషించారు.

తెలంగాణ సహా అన్ని రాష్ట్రాల్లోనూ రెండు పార్టీల మధ్యే పోరు నడుస్తున్నదని చెప్పారు. గతంలో చట్టసభల్లో ఎక్కువ పార్టీలకు ప్రజలు అవకాశం ఇచ్చేవారనీ, తమ ఓటు వృథా కాకూడదని ప్రజలు భావిస్తున్నారని అభిప్రాయపడ్డారు. దానివల్లే ఎన్నికల పోరు రెండు పార్టీలకే పరిమితమవుతున్నదని తెలిపారు. నాయకత్వ లక్షణాలపై స్పందిస్తూ పార్టీ క్యాడర్‌ను స్థానిక నాయకత్వం జాతీయ నాయకత్వాన్ని స్ఫూర్తిగా చూపి, ప్రేరేపించడం వల్ల ఫలితాలు మెరుగ్గా ఉంటాయని వివరించారు. బీజేపీ సర్పంచ్ ఎన్నికలు మొదలు అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల వరకు ప్రధాని మోడీని గెలిపించమని కోరే వ్యూహాన్నే అనుసరిస్తున్నదని చెప్పారు. ఈ విషయంలో కాంగ్రెస్‌పార్టీ కొంత వెనుకబడి ఉన్నదని అంగీకరించారు. కార్యక్రమానికి మాతృభూమి సంపాదకులు మనోజ్ కె దాస్ సమన్వయకర్తగా వ్యవహరించారు.

కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి అన్యాయం

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి జరిగిన అన్యాయానికి నిరసనగా తెలంగాణ ప్రజాసంఘాల పోరాట వేదిక సోమవారం ఇందిరాపార్కు వద్ద మహాధర్నా నిర్వహిస్తున్నది. బడ్జెట్‌ను సవరించాలని డిమాండ్ చేస్తున్నది. ధర్నా కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలిరావాలని వేదిక విజ్ఞప్తి చేసింది. కార్మిక, రైతు, కార్మిక, మహిళా, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు కేంద్రం బడ్జెట్‌లో భారీ కోతలు పెట్టింది. ముఖ్యంగా కార్మికులకు నెలకు వేతనం రూ. 26వేలు ఇవ్వాలనే డిమాండ్‌ను పట్టించుకోలేదు. ఉపాధి కూలీలకు బడ్జెట్ కేటాయింపుల్లో కోత పెట్టి ఆయా వర్గాలను ఉపాధికి దూరం చేస్తున్నది. వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్లకు అప్పగించి, రైతులను కూలీలుగా మార్చేందుకు కేంద్ర బడ్జెట్‌ను ఉపయోగించింది. మైనార్టీ, దళిత, గిరిజనుల అభివృద్ధిని నిర్వీర్యం చేసేలా బడ్జెట్ కేటాయింపులు చేసింది. ఈనేపథ్యంలో బడ్జెట్‌లో సవరణలు చేయాలనే డిమాండ్‌తో నేడు మహాధర్నాకు ప్రజాసంఘాల పోరాట వేదిక పిలుపునిచ్చింది. సీఐటీయూ, తెలంగాణ రైతు సంఘం, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, ఐద్వా, కేవీపీఎస్, టీజీఎస్, ఆవాజ్, తెలంగాణ వృత్తిసంఘాల సమన్వయ కమిటీ, డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ, పీఎన్ఎం, పట్నం, ఆదివాసీ గిరిజన సంఘం తదితర సంఘాల ఆధ్వర్యంలో ఈ మహాధర్నా జరుగుతున్నది.

ఛత్తీస్‌గఢ్‌లో నెత్తుటేర్లు

(మొదటిపేజీ తరువాయి)

దానిప్రకారం.. ఛత్తీస్‌గఢ్‌లో బీజేపీ ప్రభుత్వం ఏర్పడినప్పటినుంచి మావోయిస్టుల వ్యతిరేక ఆపరేషన్లు ఊపందుకున్నాయి. భద్రతా దళాలు జరిపిన ఎన్‌కౌంటర్లలో.. ఇప్పటివరకు 219 మంది మావోయిస్టులను హతమార్చినట్టు అధికారవర్గాలు పేర్కొంటున్నాయి.

కాంగ్రెస్ కులగణన తప్పుల తడక

(మొదటిపేజీ తరువాయి)

సిద్ధరామయ్యతో కాంగ్రెస్ పార్టీ చెప్పించింది. ఏడాది గడిచినా బీసీ డిక్లరేషన్ కోసం నయా పైసా కేటాయించలేదు. కొత్తగా బీసీ కులాలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేసి, ఒక్కో కార్పొరేషన్ రూ.50 కోట్ల బడ్జెట్ కేటాయిస్తామని చేసిన వాగ్దానం అమలుకు నోచుకోలేదు. 22 లక్షల మందిని బీసీ జాబితా నుంచి తొలగించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వారికి క్షమాపణ చెప్పాలి" అని కేటీఆర్ డిమాండ్ చేశారు. అసెంబ్లీ సమావేశాల్లో బీసీ బిల్లుకు చట్టబద్ధత కల్పిస్తామని ఇచ్చిన మాటను సైతం కాంగ్రెస్ నిలబెట్టుకోలేదని విమర్శించారు. ఉల్టా చోర్ కోత్వాల్‌కు డాంటే అన్నట్టు బీఆర్ఎస్‌ను విమర్శించడం ఆ పార్టీకే చెల్లిందని కేటీఆర్ ఎద్దేవా చేశారు. శాసనసభ ఎన్నికల్లో 34 సీట్లు బీసీలకు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ కేవలం 19 సీట్లు మాత్రమే ఇచ్చిందనీ, అసెంబ్లీ, పార్లమెంటుతో పాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో 50 శాతానికి పైగా బీఆర్ఎస్ బీసీలకు సీట్లిచ్చిందని గుర్తు చేశారు. బీసీలకు కాంగ్రెస్ చేసిన అన్యాయంపై నేటి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్నట్టు కేటీఆర్ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ బీసీ నేతలు మధుసూదనాచారి, తలసాని శ్రీనివాసయదవ్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు తదితరులు పాల్గొన్నారు.

కుల గణనలో పాల్గొనని కేటీఆర్.. రీ-సర్వే గురించి మాట్లాడుతారా? : పీసీసీ

హైదరాబాద్: తెలంగాణలో కులగణన సర్వే పారదర్శకంగా జరిగిందని.. కేటీఆర్ ఎలాంటి ఆధారాలు లేకుండా బీసీ కులగణనను తప్పుల తడక అనటం సరికాదని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ అన్నారు. ఎంతో శాస్త్రీయంగా లక్షకుపైగా సిబ్బందిని పెట్టి ఇల్లిల్లూ పరిశీలించి దేశానికే ఆదర్శంగా కులగణన చేపట్టామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి పేరు వస్తుంటే అది ఓర్వలేక కేటీఆర్ ఏదేదో మాట్లాడుతున్నారని, రాహుల్ గాంధీ ఆదేశానుసారం రాష్ట్రంలో కులగణన సర్వేను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేసిందని చెప్పారు.2014లో సమగ్ర కుటుంబ సర్వే చేసి కనీసం ఆ లెక్కలను కూడా బయటకు చెప్పలేని అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం ఇప్పుడు మాట్లాడటం అవివేకమన్నారు. కులగణన సర్వేలో పాల్గొనని కేటీఆర్, ఆయన కుటుంబ సభ్యులు రీ- సర్వే గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందని విమర్శించారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో బీసీలకు తీరని అన్యాయం జరిగిందన్నారు.



తెలంగాణ డబుల్ ధమాకా

జాతీయ క్రీడల్లో రెండు కాంస్య పతకాలు

డెహ్రాడూన్ : 38వ జాతీయ క్రీడల్లో తెలంగాణ అథ్లెట్లు పతక వేటలో సత్తా చాటుతున్నారు. ఆదివారం జరిగిన పోటీల్లో తెలంగాణకు రెండు కాంస్య పతకాలు దక్కాయి. మహిళల నెట్‌బాల్ (ట్రెడిషనల్) కాంస్య పతక మ్యాచ్‌లో ఉత్తరాఖాండ్, తెలంగాణ 42-42తో సమవుజ్జీగా నిలిచాయి. మ్యాచ్ టైగా ముగియంతో ఆతిథ్య జట్టుతో కలిసి తెలంగాణ కాంస్య పతకాన్ని పంచుకుంది. మహిళల 4,400 రిలే పరుగులో మన స్ప్రింటర్లు కాంస్య పతకం సాధించారు. తెలంగాణ అథ్లెట్లు నందిని అగసార, నిత్య సింధు, మైతిలి 47.58 సెకండ్లలో రిలే రేసును ముగించారు. ఈ విభాగంలో తెలంగాణకు ఇదే తొలి మెడల్. కర్ణాటక అమ్మాయిలు పసిడి, కేరళ అమ్మాయిలు సిల్వర్ మెడల్స్ దక్కించుకున్నారు.



రోహిత్ శతకబాదగా..

- రెండో వన్డేలో భారత్ ఘన విజయం
- 2-0తో వన్డే సిరీస్ టీమ్ ఇండియా వశం
- రాణించిన శుభ్‌మన్, శ్రేయస్, అక్షర్ పటేల్

హిట్‌మ్యాన్ సూపర్ సెంచరీ. కటక్‌లో ఇంగ్లాండ్‌పై భారత్ ఘన విజయం. కొంతకాలంగా పరుగుల వేటలో తంటాలు పడుతున్న కెప్టెన్ రోహిత్ శర్మ (119) ఎట్టకేలకు జూలు విదిల్చాడు. కటక్‌లో కసితో కొట్టిన రోహిత్ శర్మ 305 పరుగుల ఛేదనను ఆడుతూ పాడుతూ ముగించేలా చేశాడు. గిల్ (60), శ్రేయస్ (44), అక్షర్ పటేల్ (41 నాటౌట్) సైతం మెరవటంతో భారత్ 4 వికెట్ల తేడాతో గెలుపొందింది. మరో మ్యాచ్ ఉండగానే వన్డే సిరీస్‌ను 2-0తో సొంతం చేసుకుంది. భారత్, ఇంగ్లాండ్ మూడో వన్డే అహ్మదాబాద్‌లో బుధవారం జరుగనుంది.

నవతెలంగాణ-కటక్

రోహిత్ శర్మ (119, 90 బంతుల్లో 12 ఫోర్లు, 7 సిక్స్‌లు) దంచికొట్టాడు. 30 బంతుల్లోనే అర్థ సెంచరీ, 76 బంతుల్లోనే హిట్‌మ్యాన్ శతకం సాధించాడు. శుభ్‌మన్ గిల్ (60, 52 బంతుల్లో 9 ఫోర్లు, 1 సిక్స్), శ్రేయస్ అయ్యర్ (44, 47 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్స్), అక్షర్ పటేల్ (41 నాటౌట్, 43 బంతుల్లో 4 ఫోర్లు) రాణించటంతో 305 పరుగుల లక్ష్యాన్ని భారత్ 44.3 ఓవర్లలోనే ముగించింది. మరో 33 బంతులు ఉండగానే 4 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. మూడు మ్యాచుల వన్డే సిరీస్‌ను మరో మ్యాచ్ ఉండగానే 2-0తో దక్కించుకుంది. తొలుత బ్యాటింగ్ చేసిన ఇంగ్లాండ్ 49.5 ఓవర్లలో 304 పరుగులకు ఆలౌటైంది. జో రూట్ (69, 72 బంతుల్లో 6 ఫోర్లు), బెన్ డకెట్ (65, 56 బంతుల్లో 10 ఫోర్లు) అర్థ సెంచరీలతో మెరువగా.. జోశ్ బట్లర్ (34), లియాం లివింగ్‌స్టోన్ (41), హ్యారీ బ్రూక్ (31) రాణించారు. భారత బౌలర్లలో స్పిన్నర్ రవీంద్ర జడేజా (3/35) మూడు వికెట్లు పడగొట్టాడు. ఛేదనలో సూపర్ సెంచరీ బాదిన రోహిత్ శర్మ 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు అందుకున్నాడు.

హిట్‌మ్యాన్ షో

రోహిత్ శర్మ (119), శుభ్‌మన్ గిల్ (60) దంచికొట్టగా ఛేదనలో తొలి నుంచీ భారత్ దూకుడు చూపించింది. రోహిత్ శర్మ ఎక్కడా తడబాటుకు గురి కాలేదు. రెండో ఓవర్లోనే భారీ సిక్సర్‌తో దండయాత్ర మొదలుపెట్టాడు. రోహిత్ మెరుపులతో పవర్‌ప్లేలో భారత్ 77 పరుగులు చేసింది. నాలుగు ఫోర్లు, నాలుగు సిక్సర్లతో 30 బంతుల్లోనే ఫిఫ్టీ కొట్టిన రోహిత్ శర్మ.. సెంచరీని సైతం 76 బంతుల్లోనే బాదాడు. శుభ్‌మన్ గిల్ ఏడు ఫోర్లు, ఓ సిక్సర్‌తో 45 బంతుల్లో అర్థ సెంచరీ సాధించాడు. ఓపెనర్లు మెరువగా తొలి వికెట్‌కు భారత్ 136 పరుగులు చేసింది. విరాట్ కోహ్లి (5) విఫలమైనా.. శ్రేయస్ అయ్యర్ (44), అక్షర్ పటేల్ (41 నాటౌట్) రాణించారు. 30 ఓవర్ల పాటు క్రీజులో నిలిచిన రోహిత్ శర్మ విలువైన భాగస్వామ్యాలు నమోదు చేశాడు. శ్రేయస్ అయ్యర్ రనౌట్ తర్వాత కెఎల్ రాహుల్ (10), హార్దిక్ పాండ్య (10) నిష్క్రమించినా.. రవీంద్ర జడేజా (11 నాటౌట్) తోడుగా అక్షర్ లాంఛనం ముగించాడు. ఇంగ్లాండ్ బౌలర్లలో రషీద్ మినహా ఎవరూ ప్రభావంతంగా బంతులేయలేదు.



రాణించిన రూట్

టాస్ నెగ్గిన ఇంగ్లాండ్ తొలుత బ్యాటింగ్ ఎంచుకుంది. ఓపెనర్లు సాల్ట్ (26), డకెట్ (65) తొలి వికెట్‌కు 81 పరుగులు జోడించి శుభారంభం అందించారు. జో రూట్ (69), జోశ్ బట్లర్ (34), హ్యారీ బ్రూక్ (31) మెరవటంతో ఇంగ్లాండ్ 330-340 పరుగులు చేసేలా కనిపించింది. బట్లర్ నిష్క్రమణతో ఆఖర్లో లివింగ్‌స్టోన్ (41) సైతం వేగంగా ఆడలేకపోయాడు. 49.5 ఓవర్లలో ఇంగ్లాండ్ 304 పరుగులకు కుప్పకూలింది. జడేజా మూడు వికెట్లతో మాయ చేశాడు.

స్కోరు వివరాలు :

ఇంగ్లాండ్ ఇన్నింగ్స్ : ఫిల్ సాల్ట్ (సి) జడేజా (బి) వరుణ్ 26, బెన్ డకెట్ (సి) హార్దిక్ (బి) జడేజా 65, జో రూట్ (సి) కోహ్లి (బి) జడేజా 69, హ్యారీ బ్రూక్ (సి) గిల్ (బి) రానా 31, జోశ్ బట్లర్ (సి) గిల (బి) హార్దిక్ 34, లియాం లివింగ్‌స్టోన్ (రనౌట్) 41, జెమీ ఓవర్టన్ (సి) గిల్ (బి) జడేజా 6, గస్ అటిక్సన్ (సి) కోహ్లి (బి) షమి 3, ఆదిల్ రషీద్ (రనౌట్) 14, మార్క్‌వుడ్ (రనౌట్) 0, సకిబ్ మహమూద్ నాటౌట్ 0, ఎక్స్‌ట్రాలు : 15,

మొత్తం :(49.5 ఓవర్లలో ఆలౌట్) 304.

వికెట్ల పతనం : 1-81, 2-102, 3-168, 4-219, 5-248, 6-258, 7-272, 8-297, 9-304, 10-304.

బౌలింగ్ : మహ్మద్ షమి 7.5-0-66-1, హర్షిత్ రానా 9-0-62-1, హార్దిక్ పాండ్య 7-0-53-1, వరుణ్ చక్రవర్తి 10-0-54-1, రవీంద్ర జడేజా 10-1-35-3, అక్షర్ పటేల్ 6-0-32-0.

భారత్ ఇన్నింగ్స్ : రోహిత్ శర్మ (సి) రషీద్ (బి) లివింగ్‌స్టోన్ 119, శుభ్‌మన్ గిల్ (బి) ఓవర్టన్ 60, విరాట్ కోహ్లి (సి) సాల్ట్ (బి) రషీద్ 5, శ్రేయస్ అయ్యర్ (రనౌట్) 44, అక్షర్ పటేల్ నాటౌట్ 41, కెఎల్ రాహుల్ (సి) సాల్ట్ (బి) ఓవర్టన్ 10, హార్దిక్ పాండ్య (సి) ఓవర్టన్ (బి) అటిక్సన్ 10, రవీంద్ర జడేజా నాటౌట్ 11, ఎక్స్‌ట్రాలు : 8,

మొత్తం :(44.3 ఓవర్లలో 6 వికెట్లకు) 308.

వికెట్ల పతనం : 1-136, 2-150, 3-220, 4-258, 5-275, 6-286.

బౌలింగ్ : సకిబ్ మహమూద్ 6-0-36-0, గస్ అటిక్సన్ 7-0-65-1, మార్క్‌వుడ్ 8-0-57-0, ఆదిల్ రషీద్ 10-0-78-1, జెమీ ఓవర్టన్ 5-0-27-2, లియాం లివింగ్‌స్టోన్ 7-0-29-1, జో రూట్ 1.3-0-15-0.



ఫ్లడ్‌లైట్ల సమస్య

67 ఏండ్ల చరిత్ర కలిగిన కటక్ బారాబతి స్టేడియం 1982 నుంచి అంతర్జాతీయ మ్యాచులకు ఆతిథ్యం ఇస్తోండగా.. 2003 నుంచి డే నైట్ మ్యాచులకు వేదికగా నిలుస్తోంది. విజయవంతంగా భారత మ్యాచులకు ఆతిథ్యం అందించిన బారాబతి స్టేడియంకు ఆదివారం వన్డేతో ఓ మరక పడింది. భారత ఇన్నింగ్స్ సాగుతున్న సమయంలో స్టేడియంలోని ఆరు ఫ్లడ్‌లైట్ల టవర్లలో ఒకటి పనిచేయలేదు. పది నిమిషాల పాటు ఫ్లడ్‌లైట్ల కోసం ఎదురుచూసిన ఆటగాళ్లు.. ఆ తర్వాత మైదానం వీడారు. సుమారు 30 నిమిషాల తర్వాత ఫ్లడ్‌లైట్లను తిరిగి వెలిగించటంతో మ్యాచ్ పున ప్రారంభమైంది.ఒకరు తెలిపారు.

సిక్సర్ల వీరుడు

హిట్‌మ్యాన్ రోహిత్ వర్మ.. బారాబతి స్టేడియంలో బాణాసంచా పేల్చాడు. మెరుపు సెంచరీతో కదం తొక్కిన రోహిత్ శర్మ సిక్సర్ల పరంగా సరికొత్త రికార్డు నమోదు చేశాడు. వన్డే క్రికెట్‌లో అత్యధిక సిక్సర్లు కొట్టిన జాబితాలో హిట్‌మ్యాన్ రెండో స్థానానికి ఎగబాకాడు. ఇంగ్లాండ్‌పై ఆదివారం ఏడు సిక్సర్లు సంధించిన రోహిత్ శర్మ.. విండీస్ వీరుడు క్రిస్ గేల్ (331)ను దాటేశాడు. 336 సిక్సర్లతో.. షాహిద్ అఫ్రిది (351) తర్వాత స్థానంలో కొనసాగుతున్నాడు. రోహిత్ శర్మకు కటక్ సెంచరీ రెండో వేగవంతమైనది. 2023 అఫ్గాన్‌పై 63 బంతుల్లోనే సెంచరీ బాదిన రోహిత్.. ఇంగ్లాండ్‌పై 76 బంతుల్లో శతకం పూరించాడు.



చాంపియన్ ఎంఐ కేప్‌టౌన్

ఫైనల్లో సన్‌రైజర్స్‌పై ఘన విజయం
2025 ఎస్‌ఏ20 టీ20 లీగ్

జోహన్నెస్‌బర్గ్ : ఎస్‌ఏ20 టీ20 లీగ్‌లో సన్‌రైజర్స్‌కు చుక్కెదురైంది. వరుసగా రెండు సీజన్ల పాటు టైటిల్ సాధించిన సన్‌రైజర్స్ హ్యాట్రిక్ ముంగిట బోల్తా పడింది. ఆదివారం జరిగిన ఫైనల్లో ముంబయి ఇండియన్స్ (ఎంఐ) కేప్‌టౌన్ చేతిలో సన్‌రైజర్స్ ఈస్టర్న్ కేప్‌పై 76 పరుగుల తేడాతో ఏకపక్ష విజయం సాధించింది. టైటిల్ పోరులో తొలుత బ్యాటింగ్ చేసిన ఎంఐ కేప్‌టౌన్ 20 ఓవర్లలో 181/8 పరుగులు చేసింది. డెవాల్డ్ బ్రెవిస్ (38, 18 బంతుల్లో 2 ఫోర్లు, 4 సిక్స్‌లు), కానర్ (39, 26 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లు), రియాన్ రికెల్టన్ (33, 15 బంతుల్లో 1 ఫోర్, 4 సిక్స్‌లు) రాణించారు. సన్‌రైజర్స్ బౌలర్లలో మార్కో జాన్సెన్ (2/39), రిచర్డ్ గ్లీసన్ (2/22), లియాం డాసన్ (2/40) మెరిశారు. ఛేదనలో సన్‌రైజర్స్ ఈస్టర్న్ కేప్ చతికిల పడింది. కగిసో రబాడ (4/25), ట్రెంట్ బౌల్ట్ (2/9), జార్జ్ లిండె (2/20) నిప్పులు చెరగటంతో 18.4 ఓవర్లలో 105 పరుగులకే సన్‌రైజర్స్ కుప్పకూలింది. సన్‌రైజర్స్ బ్యాటర్లు డెవిడ్ (5), జోర్డాన్ (1), మార్క్రామ్ (6), స్టబ్స్ (15) తేలిపోయారు. టోనీ (26, 23 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్స్), టామ్ అబెల్ (30, 25 బంతుల్లో 4 ఫోర్లు, 1 సిక్స్) ఆ జట్టును మూడంకెల స్కోరు దాటించారు. ఏకపక్షంగా సాగిన ఫైనల్లో 76 పరుగుల తేడాతో ముంబయి ఇండియన్స్ కేప్‌టౌన్ ఘన విజయం సాధించింది. ఎంఐ కేప్‌టౌన్ పేసర్ ట్రెంట్ బౌల్ట్ 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా నిలిచాడు. ఎస్‌ఏ20 టైటిల్ సాధించటం ముంబయి ఇండియన్స్ కేప్‌టౌన్‌కు ఇదే తొలిసారి. మూడోసారి ఫైనల్‌కు చేరిన సన్‌రైజర్స్.. రన్నరప్‌తో సరిపెట్టుకుంది.

గాయంతో సింధు ఔట్

ఆసియా మిక్స్‌డ్ టీమ్ చాంపియన్‌షిప్స్

గువహటి : భారత స్టార్ షట్లర్, రెండు సార్లు ఒలింపిక్ పతక విజేత పి.వి సింధు 2025 ఆసియా మిక్స్‌డ్ టీమ్ చాంపియన్‌షిప్స్ పోటీల నుంచి తప్పుకుంది. గతంలో మెడల్ సాధించిన భారత జట్టులో పి.వి సింధు కీలక పాత్ర పోషించింది. గాయంతో బాధపడుతున్న పి.వి సింధు చైనా వేదికగా జరుగనున్న ప్రతిష్టాత్మక పోటీలకు దూరమైంది. ఫిబ్రవరి 11-16న ఈ టోర్నమెంట్ జరుగనుండగా.. భారత జట్టు గువహటిలో శిక్షణ శిబిరంలో సాధన చేస్తోంది. సింధుతో పాటు లక్ష్యసేన్, హెచ్.ఎస్ ప్రణయ్, సాత్విక్‌సాయిరాజ్ రాంకిరెడ్డి, చిరాగ్ శెట్టిలు సైతం శిక్షణ శిబిరంలోనే ఉన్నారు. ఆసియా చాంపియన్‌షిప్స్‌లో భారత్ కఠినమైన గ్రూప్-డిలో చోటుచేసుకుంది. గత సీజన్ రన్నరప్ దక్షిణ కొరియా, మకావులు ఈ గ్రూప్‌లో ఉన్నాయి. ఫిబ్రవరి 12న మకావు, 13న దక్షిణ కొరియాతో భారత్ తలపడనుంది.



'2025 బ్యాడ్మింటన్ ఆసియా మిక్స్‌డ్ టీమ్ చాంపియన్‌షిప్స్‌లో ఆడటం లేదు. శిక్షణ శిబిరంలో సాధన చేస్తుండగా గాయమైంది. ఎంఆర్‌ఐ స్కానింగ్‌లో గాయం నుంచి కోలుకునేందుకు సమయం పడుతుందని తేలింది. భారత జట్టుకు నా శుభాకాంక్షలు' అని సింధు సోషల్ మీడియాలో వెల్లడించింది.

నవచిత్రం

ప్రేమికుల రోజు కానుకగా రిలీజ్



హీరో సిద్ధు జొన్నలగడ్డ నటించిన రొమాంటిక్ కామెడీ మూవీ 'కృష్ణ అండ్ హిజ్ లీల'. కరోనా సమయంలో ఓటీటీలో నేరుగా విడుదలైన ఈ సినిమా విశేష ఆదరణ పొందింది. రవికాంత్ పెరెపు దర్శకత్వంలో రానా దగ్గుబాటి, సంజయ్ రెడ్డి నిర్మించిన ఈ చిత్రంలో శ్రద్ధా శ్రీనాథ్, సీరత్ కపూర్, షాలిని వడ్నికట్టి కీలక పాత్రల్లో నటించారు. అయితే ఈ చిత్రాన్ని 'ఇట్స్ కాంప్లికేటెడ్' అనే టైటిల్‌తోపాటు కొత్త ట్విస్ట్‌తో ఈనెల 14న ప్రేమికుల రోజు కానుకగా రిలీజ్ చేయబోతున్నారు.

ఈ సందర్భంగా హీరో సిద్ధు జొన్నలగడ్డ మాట్లాడుతూ,'ఈ సినిమా నాకు చాలా స్పెషల్. అభిమానుల కోరిక మేరకు ఈ సినిమాని థియేటర్స్‌కి తీసుకొస్తే బాగుంటుందనిపించింది. రానాకు చెబితే తక్కువ సమయంలోనే రిలీజ్ ప్లాన్ చేశారు' అని తెలిపారు. 'ప్రతి మనిషి జీవితంలో ఏదో ఒక కాంప్లికేషన్ ఉంటుంది. నా జీవితంలో డైరెక్టర్ రవికాంత్, తర్వాత సిద్దు కాంప్లికేటెడ్(నవ్వుతూ). రవికాంత్ చెప్పిన కథ మనసుకు చాలా దగ్గరగా ఉంది. అందరి జీవితంలో అది జరుగుతుంది. కానీ దాని గురించి ఎవరూ మాట్లాడరు. ఈ సినిమాని థియేటర్స్‌లో రిలీజ్ చేయడం చాలా ఆనందంగా ఉంది. ఓటీటీలో మాదిరిగానే థియేటర్లలో కూడా ఈ సినిమాని ప్రేక్షకులు ఆదరిస్తారనే నమ్మకం ఉంది' అని హీరో రానా దగ్గుబాటి చెప్పారు.



ఈ సక్సెస్ ఫ్యాన్స్‌కి అంకితం

- అల్లు అర్జున్

అల్లు అర్జున్, దర్శకుడు సుకుమార్ కలయికలో మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ నిర్మించిన చిత్రం 'పుష్ప-2' ది రూల్. దీనికి నవీన్ ఎర్నేని, యలమంచిలి రవిశంకర్ నిర్మాతలు. గత ఏడాది డిసెంబరు 5న విడుదలైన ఈ చిత్రం ప్రపంచస్థాయిలో ఎంతటి గొప్ప విజయం సాధించిందో అందరికి తెలిసిందే. భారతీయ సినిమాల్లో అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రంగా సరికొత్త రికార్డులు సృష్టించింది. ఈ నేపథ్యంలో నిర్వహించిన థ్యాంక్స్ మీట్‌లో నటీనటులకు, సాంకేతిక నిపుణులకు హీరో అల్లు అర్జున్, దర్శకుడు సుకుమార్, నిర్మాతలు నవీన్ ఎర్నేని, రవి శంకర్ చేతుల మీదుగా షీల్డులు బహుకరించారు.

ఈ సందర్భంగా అల్లు అర్జున్ మాట్లాడుతూ 'పుష్ప' అనేది ఓ ఎమోషన్. ఈ సినిమా సక్సెస్ క్రెడిట్ మొత్తం దర్శకుడు సుకుమార్‌దే. ఈ సినిమా కోసం మేం చేసిన 5 ఏళ్ల ప్రయాణం జీవితాంతం గుర్తుండిపోతుంది. ఈ సినిమా విజయాన్ని నా అభిమానులకు అంకితం చేస్తున్నాను. 'పుష్ప-3' ఏంటో తెలియదు. కానీ ఓ అద్భుతంలా కనిపిస్తుంది. నిర్మాతలు రవి, నవీన్ లేకుంటే పుష్ప సాధ్యమయ్యేది కాదు. దేవిశ్రీ ప్రసాద్ తన అద్భుతమైన సంగీతంతో సినిమాకు ఎనర్జీ ఇచ్చాడు' అని తెలిపారు.

'మైత్రీ మూవీస్ చెర్రీ సలహాతోనే 'పుష్ప'ను రెండు భాగాలుగా చేశాను. ఆయన సలహా ఈ విజయంలో కీలక పాత్ర పోషించింది. నాకు 'రంగస్థలం' నుంచి ఇప్పటి వరకు వరుస హిట్స్ రావడానికి మైత్రీ మూవీస్ కారణం. ఈ విజయం వాళ్లదే. నాపేరు సుకుమార్ కాదు.. సుకుమార్ దేవిశ్రీ ప్రసాద్. దేవి లేకుండా నేను సినిమా చేయలేను. ఈ ప్రపంచంలో నన్ను ఓ అద్భుతంలా భావించే వ్యక్తి అల్లు అర్జున్. నన్ను నమ్మే వ్యక్తి. ఈ సక్సెస్ క్రెడిట్ మొత్తం అల్లు అర్జున్‌దే' అని దర్శకుడు సుకుమార్ అన్నారు.

'యానిమల్ ఆరాధ్య'

ఓ వినూత్న ప్రయోగం : రామ్‌గోపాల్‌వర్మ

స్టిల్ ఫొటోగ్రాఫర్ నవీన్ కళ్యాణ్ భారతీయ సినీ చరిత్రలో తొలి సారిగా ఓ విప్లవాత్మక ఫోటో సిరీస్‌కి శ్రీకారం చుట్టారు. ఆరాధ్య దేవి ప్రధాన పాత్రతో రామ్‌గోపాల్ వర్మ నేతృత్వంలో తెరకెక్కిన 'శారీ' చిత్రం త్వరలో విడుదల అవుతున్న విషయం తెలిసిందే. ఆ చిత్ర హీరోయిన్ ఆరాధ్య దేవితో నవీన్ కళ్యాణ్ 'యానిమల్ ఆరాధ్య' టైటిల్‌తో ఫొటో సిరీస్ రూపొందించి సరికొత్త ప్రయోగం చేశారు. ఆదివారం దర్శకుడు రామ్‌గోపాల్ వర్మ ముఖ్య అతిథిగా హాజరై ఈ ఫొటో సిరీస్‌ని ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,'అడవి మృగలంటేనే అందరూ భయపడతారు. అలాంటిది మా హీరోయిన్ ఆరాధ్య ఎంతో ధైర్యంగా వాటిని కలుపుగోలుగా మచ్చిక చేసుకుని, ఈ ఫొటో సిరీస్ చేసింది. ఇలా అడవి జంతువులతో ఒక అమ్మాయి ఫొటో షూట్ చేయడం సమ్ థింగ్ స్పెషల్. భారతీయ సినీ చరిత్రలో ఇంత వినూత్న తరహాలో చిత్రీకరించిన ఫొటోగ్రాఫర్ నవీన్ కళ్యాణ్‌ను అభినందిస్తున్నాను. ఈ నెల 28న మా 'శారీ' విడుదలకు సన్నాహాలు జరుగుతున్నాయి' అని తెలిపారు. 'నేను ఆర్జీవీ వద్ద పదేళ్లుగా వర్క్ చేస్తున్నాను. ఓ రోజు నాకు 'శారీ' చిత్రంలోని పాటలను చూపించారు. ఆరాధ్య ఆ పాటల్లో చాలా అందంగా, హుందాగా కనిపించింది. అయితే ఆరాధ్యని ప్రత్యేకంగా ఓ ఫొటో షూట్ చేద్దామని అడిగాను. దానికి ఆర్జీవీ ఎప్పుడూ రెగ్యులర్‌గా ఉండే ఫోటోలు కాదు ఏదైనా డిఫరెంట్‌గా చేయమని చెప్పారు. అప్పుడు వైల్డ్ యానిమల్స్‌తో ఓ ఫొటో షూట్ చేస్తానని చెప్పాను' అని అన్నారు. ఆరాధ్య దేవి మాట్లాడుతూ, 'కొత్తదనం కోసం పరితపించే ఆర్జీవీ ఈ ఫొటో షూట్ గురించి చెప్పినపుడు, ఏ మాత్రం సంకోచించకుండా ఒప్పుకున్నాను. ఓ సరికొత్త ప్రయోగం చేశామని ఆనందంగా ఉంది. 'శారీ' సినిమా కూడా మిమ్మల్ని మెప్పిస్తుంది' అని తెలిపారు.



అమాయక ప్రజలు చనిపోవడం ఆగాలి

- పుతిన్ కోరుకుంటున్నది ఇదే : ట్రంప్



వాషింగ్టన్ : యుద్ధం కారణంగా అమాయక ప్రజలు చనిపోవడం ఆగాలని పుతిన్ కోరుకుంటున్నారని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తెలిపారు. తాను ఇటీవల రష్యా అధ్యక్షుడితో సంభాషించిన ఫోన్‌కాల్ వివరాలను ట్రంప్ తాజాగా వెల్లడించారు. ఎయిర్ ఫోర్స్ వన్ విమానంలో న్యూయార్క్ పోస్టు పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆ వివరాలు వెల్లడించారు. "ప్రజలు చనిపోవడం ఆపాలని ఆయన అనుకొంటున్నారు. మరణించిన వారంతా యువత, మంచివాళ్లు. వారు మీ పిల్లల్లాంటి వారే. అకారణంగా లక్షల మంది చనిపోయారు" అని ట్రంప్ వ్యాఖ్యానించారు. అలాగే, ఒక వేళ తాను 2022 సమయంలోనే అధ్యక్షుడిగా ఉండి ఉంటే.. ఈ యుద్ధం ఎప్పటికీ జరిగేది కాదన్నారు. అలాగే, తనకు రష్యా అధినేతతో ఉన్న బలమైన సంబంధాన్ని ఆయన గుర్తు చేశారు. "నాకు పుతిన్‌తో సత్సంబంధాలున్నాయి. దేశానికే బైడెన్ ఓ అవమానం" అని వ్యాఖ్యానించారు.

అదేవిధంగా, ఇరాన్ విషయాన్ని ట్రంప్ ప్రస్తావిస్తూ.. తాను సైనిక చర్యల కంటే చర్చలకే అధిక ప్రాధాన్యం ఇస్తానని వెల్లడించారు. ఇరాన్‌తో నాన్ న్యూక్లియర్ ఒప్పందం చేసుకోవాలని అనుకొంటున్నట్లు వెల్లడించారు. బాంబు దాడుల కంటే దీనిని తాను ఇష్టపడతానని చెప్పారు.ప్రస్తుతం ఉక్రెయిన్ యుద్ధాన్ని ఆపేందుకు చర్చలు జరుగుతున్నాయని ట్రంప్ తెలిపారు. ఉక్రెయిన్‌తో 500 మిలియన్ డాలర్ల డీల్‌ను ట్రంప్ ప్రతిపాదించారు. అయితే, కీవ్ ఆధీనంలో అరుదైన ఖనిజాలను దీని కింద అమెరికాకు ఇవ్వాల్సి ఉంటుంది. వీటితోపాటు గ్యాస్‌ను కూడా సరఫరా చేయాల్సి వస్తుంది. ఈవారం మ్యూనిచ్‌లో అమెరికా ఉపాధ్యక్షుడు జెడి వాన్స్ ఉక్రెయిన్ అధినేత జెలెన్‌స్కీతో భేటీ కానున్నారు. ఈ భేటీలో ట్రంప్ ప్రతిపాదనపై స్పష్టత రానుంది.

'ప్రెసిడెంట్ మస్క్'.. టైమ్ మ్యాగజైన్ కవర్ పేజీ

ప్రపంచ బిలీయనర్ ఎలాన్ మస్క్‌ను అమెరికా అధ్యక్షుడిగా పేర్కొంటూ టైమ్ మ్యాగజైన్ ఓ కవర్ పేజీని ప్రచురించడం సంచలనంగా మారింది. ఓవల్ ఆఫీస్‌లోని అమెరికా అధ్యక్షుడి స్థానంలో మస్క్ కాఫీ కప్‌తో కూర్చొని ఉన్నట్లుంది. అలాగే, "ఇన్‌సైడ్ ఎలాన్ మస్క్ వార్ ఆన్ వాషింగ్టన్" అనే పేరుతో కవర్ పేజీ కథనం రాసింది. ట్రంప్ అధ్యక్ష ఎన్నికల్లో పోటీ చేస్తున్నప్పటి నుంచి ఇప్పటి వరకు ట్రంప్ కోసం మస్క్ చేసిన కృషిని, ప్రస్తుత ట్రంప్ ప్రభుత్వానికి అందిస్తున్న సహకారాన్ని వివరించింది. దేశంలో ఉన్న మిలియన్ల మంది ప్రభుత్వ ఉద్యోగుల భవిష్యత్తు మస్క్ దయపై ఆధారపడి ఉందని టైమ్ తన కథనంలో తెలిపింది. మస్క్ ట్రంప్‌నకు తప్ప మరెవరికీ జవాబుదారీగా వ్యవహరించరని పేర్కొంది. తన అజెండాకు అనుగుణంగా ప్రభుత్వ విధానాలు ఉండేలా మస్క్ ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారని, ఈ నేపథ్యంలోనే యుఎస్‌ఎయిడ్‌ను మూసివేయించారని పత్రిక విమర్శించింది. కాగా, టైమ్ మ్యాగజైన్ మస్క్‌ను కవర్‌పేజీపై ప్రచురించడం ఇది రెండోసారి. గతేడాది జరిగిన అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ గెలుపునకు కీలకపాత్ర పోషించారని చెబుతూ మస్క్‌ను 'కింగ్ మేకర్'గా పేర్కొంది. 'సిటిజన్ మస్క్: ఆయన చేయవలసిన జాబితాలో తరువాత ఏంటి?' అనే టైటిల్‌తో కవర్ పేజీని ప్రచురించింది.

అయితే, ట్రంప్ కథనంపై ట్రంప్ వ్యంగ్యంగా స్పందించారు. 'టైమ్ మ్యాగజైన్ ఇంకా నడుస్తోందా..? ఇప్పటి వరకు అది ఉన్న విషయమే నాకు తెలియదు' అని వెటకారంగా అన్నారు. అలాగే, మస్క్ అమెరికాలో జన్మించలేదు కాబట్టి ఆయన ఎప్పటికీ దేశాధ్యక్షుడు కాలేరని ట్రంప్ స్పష్టం చేశారు. తన ఆదేశాలకు అనుగుణంగానే ఎలాన్ పని చేస్తున్నారని చెప్పారు.

'టైపింగ్ తప్పిదం'

- బీఫ్ బిర్యానీ వివాదంపై స్పందించిన ఏఎంయూ

అలీగఢ్ : భోజనంలో బీఫ్ బిర్యానీ వడ్డించారనే వివాదంపై అలీగఢ్ ముస్లిం విశ్వవిద్యాలయం (ఏఎంయూ) స్పందించింది. అది ఒక టైపింగ్ తప్పిదంగా వివరణ ఇచ్చింది. ఇందుకు బాధ్యులైన వారికి షోకాజ్ నోటీసు జారీ చేసినట్టు తెలిపింది. ఈ మేరకు ఎఎంయూ పరిపాలన విభాగం ఆదివారం ఒక ప్రకటన విడుదల చేసింది. అలీఘర్‌లోనిఎఎంయూలో ఆదివారం మధ్యాహ్న భోజన సమయంలో సర్ షా సులైమాన్ హాల్‌లో బీఫ్ బిర్యానీ వడ్డించారని సోషల్ మీడియాలో విస్తృతంగా వార్త ప్రచారమైంది. ఇందుకు సంబంధించిన ఒక ఫోటో కూడా వైరల్‌గా మారింది. ఈ ఫోటో ప్రకారం ఒక నోటీసులో 'ఆదివారం భోజన మెనూ మార్చబడింది. డిమాండ్ ప్రకారం చికెన్ బిర్యానీకి బదులుగా బీఫ్ బిర్యానీ వడ్డించబడుతుంది' అని ఉంది. దీనిపై సమాధానం ఇస్తూ 'ఈ విషయం మా దృష్టికి వచ్చింది. టైపింగ్ తప్పిదం కారణంగా ఇలాంటి నోటీసు ఏర్పాటయింది. ఈ నోటీసుకు ఎలాంటి అధికారిక సంతకాలు లేవు. ఈ నోటీసు తయారు చేసిన ఇద్దరు సీనియర్ విద్యార్థులకు షోకాజ్ నోటీసు జారీ చేశాం. విశ్వ విద్యాలయ నిబంధనలు కచ్చితంగా పాటించేలా మేం ఈ సమస్యను తీవ్రంగా పరిగణిస్తున్నాం' అని పరిపాలన విభాగం అధికారులు తెలిపారు.

గాజాకు కరవు తప్పినట్లే..కానీ..

- ఐరాస మానవతా విభాగం చీఫ్ టామ్ ఫ్లెచర్

జెనీవా : ఇజ్రాయిల్ భీకర దాడులతో గాజాలోని జనాభాలో సగం మంది ఆకలితో అలమటిస్తున్నారు. ఎట్టకేలకు గత నెలలో కాల్పుల విరమణ ఒప్పందం అమల్లోకి రావడంతో అక్కడి పరిస్థితుల్లో కొంత మార్పు కనిపిస్తోంది. ఇప్పటికే లక్షలాది మంది నిరాశ్రయులు స్వస్థలాల బాటపట్టారు. పెద్ద ఎత్తున సహాయ సామగ్రి గాజాలోకి ప్రవేశిస్తోంది. దీంతో స్థానికంగా కరవు దాదాపు తగ్గుముఖం పట్టిందని ఐక్యరాజ్యసమితి (ఐరాస) మానవతావాద విభాగం చీఫ్ టామ్ ఫ్లెచర్ వెల్లడించారు. శాంతి ఒప్పందం అమలులో అవాంతరాలు ఎదురైతే మాత్రం సమస్య పునరావృతం కావొచ్చని హెచ్చ రించారు.20 లక్షలకుపైగా ఉన్న జనాభాకు మరిన్ని ఆహార, వైద్య సరఫరాలు అవసరం. ఆస్పత్రులు, పాఠశాలలు, నివాసాలనే తేడా లేకుండా భవనాలన్నీ నేలమట్టమైన నేపథ్యంలో.. నిరాశ్రయులకు టెంట్ల వంటి తాత్కాలిక ఆవాసాలు అందించాలి. కాల్పుల విరమణ ఉల్లంఘనకు గురైతే మాత్రం మళ్లీ కరవు పరిస్థితులు ఏర్పడతాయి. ప్రస్తుత శాంతి ఒప్పందం అనేక మంది ప్రాణాలను కాపాడింది. హమాస్, ఇజ్రాయిల్‌లు దీనికి కట్టుబడి ఉండాలి" అని ఫ్లెచర్ ఓ వార్తా సంస్థతో మాట్లాడారు.గాజాలో రెండు రోజుల పాటు పర్యటించిన ఫ్లెచర్ అక్కడి దుస్థితిని వివరించారు. "బాంబు దాడులతో గాజా శిథిలాల కుప్పగా మారింది. ఇప్పుడిప్పుడే ఇండ్లకు చేరుకుంటున్న ప్రజలు.. శిథిలాల్లో తమవారి మృతదేహాల కోసం అన్వేషణ చేపడుతున్నారు. శవాల కోసం శునకాలూ తచ్చాడుతున్నాయి. అదంతా ఓ హారర్ సినిమాలా ఉంది. కిలోమీటర్ల మేర ఇదే దుస్థితి. అవన్నీ చూస్తుంటే హ దయం ద్రవించింది" అని స్థానిక పరిస్థితులను కండ్లకు కట్టారు. ఇదిలా ఉండగా.. గత నెల 19న కాల్పుల విరమణ ఒప్పందం అమల్లోకి వచ్చినప్పటి నుంచి 12 వేలకుపైగా సహాయ ట్రక్కులు గాజాలోకి ప్రవేశించినట్టు ఐరాస మానవతా విభాగం వెల్లడించింది.



Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.